

## వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ..

వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.7,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 52,30,939 మంది రైతన్నలకు రూ.3,923.21 కోట్ల రైతుభరోసా - PM KISAN సాయం.. కర్నూలు జిల్లా పత్తికొండలో నేడు బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM





## వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN
## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ..

ఇప్పుడు అందిస్తున్న సాయం రూ. 3,923 కోట్లతో కలిపి ఈ 4 ఏళ్లలో జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా - PM KISAN సాయం మాత్రమే రూ. 30,985 కోట్లు..



శ్రీకాకుళం : fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

1-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 121, పేజీలు : 10+6 వెల : 6.50


## వరుసగా ఐదో ఏడాది.. ఈ ఏడాదికి మొదటి విడతగా..

# వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN

వరుసగా ఐదో ఏడాది మొదటి విడతగా ఒక్కొక్కరికి రూ.7,500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 52,30,939 మంది రైతన్నలకు రూ.3,923.21 కోట్ల రైతుభరోసా - PM KISAN సాయం...

కర్నూలు జిల్లా పత్తికొండలో నేడు బటన్ నొక్కి నిధులు విడుదల చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి. బటన్ నొక్కిన వెంటనే రైతు భరోసా సాయం రూ. 5,500 రైతన్నల ఖాతాల్లో జమ.. పీఎం కిసాన్ క్రింద రావాల్సిన రూ. 2,000 కూడా ఆ నిధులు విడుదలైన వెంటనే మీ ఖాతాల్లో..

**4** ఇప్పుడు అందిస్తున్న సాయం రూ. 3,923 కోట్లతో కలిపి ఈ 4 ఏళ్లలో జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం వైఎస్సార్ రైతుభరోసా - PM KISAN సాయం మాత్రమే రూ. 30,985 కోట్లు..

**ఏళ్లు.. ఎన్నో మేళ్లు....**



ఇప్పుడు అందిస్తున్న రూ. 7,500 సాయంతో కలిపి జగనన్న ప్రభుత్వం కేవలం ఒక్క రైతు భరోసా -PM KISAN పథకం ద్వారా మాత్రమే ఇప్పటి వరకు ఒక్కో రైతన్నకు అందించిన మొత్తం సాయం రూ. 61,500

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న అర్హులైన రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే..

ఏటా 3 విడతల్లో రూ. 13,500.. ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ. 7,500, అక్టోబర్ నెల ముగిసేలోపే ఖరీఫ్ పంట కోత సమయం, రబీ అవసరాల కోసం రూ. 4,000, పంట ఇంటికి వచ్చే సమయాన, జనవరి/ఫిబ్రవరి నెలలో రూ. 2,000..

### చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..

- మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000
- జగనన్న ప్రభుత్వం ఇస్తున్నది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500
- మ్యానిఫెస్టోలో చెప్పినదానికన్నా రైతన్నకు అదనంగా అందిస్తున్న మొత్తం రూ.17,500

## ఇది జగనన్న ప్రభుత్వం, ఈ 4 ఏళ్లలో రైతన్నలకు అందించిన సాయం..

| పథకం | రైతుల సంఖ్య (లక్షల్లో) | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా - PM KISAN | 52.38 | 30,985.30 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 44.28 | 6,684.84 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం | 22.74 | 1,965.43 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | | 58,485.06 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | | 7,633.39 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 34,200.00 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 2,967.88 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700.00 |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 4.50 | 2,012.24 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.37 | 171.87 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 1,052.16 |
| విత్తన సబ్సిడీ | 62.16 | 1,055.00 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా) | 73.88 | 1,834.55 |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు | | 960.00 |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 |
| **మొత్తం సాయం** | | **1,61,236.72** |

వైఎస్సార్ రైతు భరోసా -PM KISAN కు సంబంధించి ఏమైనా సమస్యలుంటే టోల్ ఫ్రీ నెంబర్ 155251 కు ఫిర్యాదు చేయండి

# రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ..

## ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తామన్న మాట మరోసారి నిలబెట్టుకుంటూ..

2023 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలకు 30,382 హెక్టార్లలో పంట నష్టపోయిన 47,999 మంది రైతులకు రూ. 44.19 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ, పంట కోతల అనంతరం వర్షాల వల్ల కల్లాల్లో పంట దెబ్బతిన్న 3,469 మంది జొన్న, మొక్కజొన్న రైతులకు రూ.9.43 కోట్ల ప్రత్యేక పరిహారంతో కలిపి రూ. 53.62 కోట్ల పెట్టుబడి రాయితీ.. గ్రామ స్థాయిలోని ప్రతి ఆర్బీకేలో సోషల్ ఆడిట్ నిర్వహించి నష్టపోయిన రైతులను పారదర్శకంగా గుర్తించి బటన్ నొక్కి నేడు వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు జమ చేస్తున్న రూ. 53.62 కోట్లతో కలిపి జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన 22.74 లక్షల మంది రైతన్నలకు అందించిన మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాల రూ. 1,965 కోట్లు..

| మన ప్రభుత్వం | గత ప్రభుత్వం |
|---|---|
| రైతు భరోసా: ఏటా 3 విడతల్లో "రైతు భరోసా -PM KISAN" ద్వారా రూ.13,500 పెట్టుబడి సాయం.. ఈ నాలుగేళ్లలో 52,30,939 మంది రైతన్నలకు అందించిన రైతు భరోసా-PM KISAN సాయం రూ. 30,985 కోట్లు.. | లేదు.. రైతన్నకు సకాలంలో సాయం అందించాలన్న ఆలోచనే లేదు.. వారిని పట్టించుకున్న నాథుడు లేడు.. 87 వేల కోట్ల వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తామని 2014లో మాటిచ్చి దిగిపోయే నాటికి 15 వేల కోట్లు మాత్రమే చెల్లించిన దుస్థితి.. |
| రైతు భరోసా కేంద్రాలు: విత్తనం నుండి పంట అమ్మకం వరకు రైతన్నకు అన్ని సేవలు గడప వద్దనే అందించే వన్ స్టాప్ సెంటర్లుగా 10,778 ఆర్బీకేలు.. | లేవు.. గ్రామ స్థాయిలో రైతులకు కనీస సేవలు అందుబాటులో లేని పరిస్థితి.. |
| ఉచిత పంటల బీమా: రైతులపై భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను ప్రభుత్వమే తీసుకుని బీమా రక్షణ.. ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాక ముందే.. | బీమా క్లెయిమ్‌లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో, ఎంతమందికొస్తాయో కూడా తెలియని దుస్థితి..! ప్రీమియం సైతం రైతులే చెల్లించాల్సిన పరిస్థితి.. |
| పంట నష్ట పరిహారం: ఈ-క్రాప్ డేటా ఆధారంగా శాస్త్రీయంగా పంట నష్టాలు అంచనా వేసి ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగా పరిహారం.. | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. రైతన్నలు ఆఫీసులు, మధ్య దళారుల చుట్టూ తిరిగినా పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. |
| సున్నా వడ్డీ పంట రుణాలు: ఈ-క్రాప్ డేటా ఆధారంగా లక్ష రూపాయల లోపు రుణాలు తీసుకుని ఏడాది లోపు తిరిగి చెల్లించిన రైతన్నలకు పూర్తి వడ్డీ రాయితీ.. | రైతులకు రూ.1180 కోట్ల వడ్డీ బకాయిలు పెట్టి సున్నా వడ్డీ పథకాన్ని నిర్వీర్యం చేసిన దుస్థితి.. |
| వ్యవసాయానికి పగటిపూట 9 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్.. సరఫరాలో నాణ్యత పెంచేందుకు రూ. 1700 కోట్లతో ఫీడర్లు, సబ్ స్టేషన్ల ఆధునీకరణ.. | వేళాపాళా లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా.. నాణ్యత లోపం కారణంగా మీటర్లు కాలిపోయిన పరిస్థితి.. ఉచిత విద్యుత్‌ను నీరుగారుస్తూ రూ. 8,845 కోట్లు బకాయి పెట్టిన పరిస్థితి.. |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ: యూనిట్ విద్యుత్ కేవలం రూ.1.50కే.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన బకాయిలు రూ. 452 కోట్లతో కలిపి ఇప్పటికే రూ. 2,968 కోట్ల చెల్లింపు.. | ఎన్నికలకు 2 నెలల ముందు సబ్సిడీపై రూ. 2లకే యూనిట్ విద్యుత్ ఇస్తామని చెప్పి రూ. 451.77 కోట్లు ఎగ్గొట్టిన దుస్థితి.. |
| అమూల్ తో ఒప్పందం: పాడి రైతులకు మేలు చేస్తూ అమూల్ తో ఒప్పందం ద్వారా రైతన్నలకు ప్రతి లీటరుపై రూ. 10 నుండి 17 వరకు అదనపు ఆదాయం.. పశువులకు కూడా అంబులెన్స్ సేవలు, ఉచిత బీమా.. మహిళా పాడి రైతు సంఘాల బలోపేతం.. | పాడి రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.. తమ వర్గానికి చెందిన ప్రైవేట్ డెయిరీలకు మాత్రమే మేలు కలిగేలా చర్యలు.. పశువులకు అంబులెన్స్ వ్యవస్థ, ఉచిత బీమా లేవు.. |

శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా, రైతన్నలకి ఇన్‌పుట్ సబ్సిడీని 1 జూన్, 2023 ఉదయం 11 గంటలకు కర్నూలు జిల్లా పత్తికొండలో బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో జమ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

01-06Pg2exHMNWJQE:Layout 1 6/1/23 12:40 AM Page 1





భారత్ పర్యటనకు వచ్చిన నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్‌కు
బుధవారం న్యూఢిల్లీలో ఘనస్వాగతం పలికిన దృశ్యం

# ముందస్తు బెయిల్

≫కూడా రెండు రోజుల పాటు వాదనలు జరిగాక చివరగా ఈ కేసును తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో అత్యవసరంగా విచారించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈలోపు సిబిఐ అధికారులు అవినాష్ రెడ్డిని మూడు సార్లు విచారణకు పిలవగా అయన అనేక కారణాలు చూపుతూ డుమ్మా కొట్టారు. ఇదే సమయంలో అవినాష్ తల్లి అనారోగ్యం పాలవడంతో ఆమెను కర్నూలులోని విశ్వ భారతి ఆసుపత్రిలో వారం రోజుల పాటు చేర్చి చికిత్స అందించారు. ఇదే సమయంలో అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు సిబిఐ అధికారులు కర్నూలుకు వెళ్లగా అక్కడి పరిస్థితుల నేపథ్యంలో వెనుదిరిగారు. ఇలా అనేక నాటకీయ పరిణామాల మధ్య మే నెల 26వ తేదీన అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై తెలంగాణ హైకోర్టులో వాదన లు మొదలయ్యాయి. మొదట అవినాష్ రెడ్డి తరపు న్యాయవాది, ఆ తరువాత వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాది, చివరకు సిబిఐ తరపున అదన పు సోలిసిటర్ జనరల్ తమ వాదనలను వినిపించారు. ఈ వాదనలు ముగిసేసరికి రెండు రోజుల సమయం పట్టింది. దీంతో మే నెల 27వ తేదీన అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్‌పై వాదనలు పూర్తయిన తరువాత దీనిపై మే నెల 31వ తేదీన తీర్పును వెలువరిస్తామని, అప్పటి వరకు కడప ఎంపిని అరెస్టు చేయరాదని ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. దీంతో అవినాష్ రెడ్డికి తాత్కాలిక ఊరట లభించింది. కాగా దీనిపై హైకోర్టు ధర్మాసనం బుధవారం ఉదయం తీర్పును వెలువరిస్తూ వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డికి షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డికి హైకోర్టు ధర్మాసనం విధించిన షరతులు ఇలావున్నాయి. ఆయన దేశం విడిచి వెళ్లరాదు. ప్రతీ శనివారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సిబిఐ ఎదుట విచారణకు హాజరు కావాల్సి వుంటుంది. సిబిఐ విచారణకు అవినాష్ రెడ్డి సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయరాదని హైకోర్టు ఆదేశించింది. ఒకవేళ అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేస్తే ఐదు లక్షల రూపాయల పూచీకతుపై విడుదల చేయాలి. హైకోర్టు విధించిన షరతులను ఉల్లంఘిస్తే అవినాష్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేయవచ్చని హైకోర్టు పేర్కొంది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీంలో సిబిఐ సవాల్**

ఇదిలావుండగా అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడంపై సిబిఐ అధికారులు అసంతృప్తితో వున్నారని సమాచారం. దీనిపై వారు బుధవారం నాడు హైకోర్టు వద్ద న్యాయవాదులతో కలిసి వచ్చినా మీడియాతో ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే దీనిపై తీర్పు కాపీని పూర్తిగా పరిశీలించిన తరువాత సుప్రీం కోర్టులో సవాల్ చేయాలని వారు నిర్ణయించుకున్నట్లు సమాచారం

కాగా అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభించిన సమయంలోనే వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి బుధవారం నాడు తెలంగాణ హైకోర్టులో మెమో దాఖలు చేశారు. ఈ మెమోలో అవినాష్ రెడ్డి న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అవినాష్ రెడ్డి తల్లికి ఎలాంటి ఆపరేషన్ జరగలేదని, ఈ విషయంలో ఆయన తరపు న్యాయవాది అబద్ధం చెప్పారని సునీతా రెడ్డి తెలిపారు. ఇదే సమయంలో అవినాష్ రెడ్డిపైనా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అయితే సునీతా రెడ్డి మెమోను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదు.

# జగనన్న విద్యాకానుక

≫కాలు, వర్క్‌బుక్‌లు, బెల్టులు, చేరుకోనున్నాయి. యూనిఫాం, నోట్‌బుక్స్, బూట్లు, బ్యాగ్స్, యూనిఫామ్స్ తరలింపును సత్వరం పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. జగనన్న విద్యాకానుకపు తొలుత జిల్లా కేంద్రాలకు అక్కడ నుంచి 670 మండల కేంద్రాలకు తరలిస్తున్నారు. అనంతరం అక్కడ నుంచి రాష్ట్రంలోని 45,534 పాఠశాలలకు విద్యాకానుకను తరలిస్తారు. మొత్తం 39,96,064 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను అందజేస్తారు. విద్యాకానుకలో అందించే షూస్, బ్యాగ్, బెల్టు నాణ్యత విషయంలో సిఎం జగన్ ప్రత్యేకంగా పరిశీలించి, ఆమోదించిన తరువాతనే టెండర్ల ద్వారా వాటిని కొనుగోలు చేసారు. మిగిలిన వస్తువులైన పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు తదితరాల విషయంలో అత్యంత నాణ్యతకు ప్రాధాన్యతను ఇచ్చారు. పాఠశాల విద్యలోను రెండు సెమిస్టర్ల విధానాన్ని పాటిస్తున్నారు. పాఠ్యపుస్తకాలు తెలుగు, ఇంగ్లీషు మాధ్యమాల్లో విద్యార్థులకు సులభగ్రాహ్యంగా ఉండేందుకు వీలుగా ఏర్పాటు చేసారు. అందువలన సిఎం జగన్ పాఠ్యపుస్తకాలను రెండు సెమిస్టర్లును సమన్వయం చేయించుకోవాలన్నారు. సిఎం జగన్ ఇదే సందర్భంలో రాష్ట్రంలో పాఠశాల విద్య విధానం, స్కూళ్ల నిర్వాహణ అత్యంత సమర్ద వంతంగా అమలు కావాలని అధికారులను ఆదేశించారు.

మన బడి, నాడు, నేడు ద్వారా అభివృద్ధి చేసిన అన్ని స్థాయిల పాఠశాలలపై నిరంతరం గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి జిల్లా కలెక్టరు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ పాఠశాలలపై నెలకు ఒక పర్యాయం ఆడిట్ జరగాలన్నారు. విద్యా కానుకలోని వివిధ వస్తువులను, బూట్లు, బెల్టులు, పుస్తకాలను సిఎం జగన్ స్వయంగా పరిశీలించారు. బ్యాగులు, బూట్లు పూర్తిగా నాణ్యతో ఉండాలన్నారు. ప్రతి వస్తువులోను అత్యంత నాణ్యతగా ఉండాలన్నారు.

కానుక ఇస్తామన్నాం కాబట్టి ఇచ్చామన్నట్లు కాకుండా విద్యార్థులు ఎంత కాలమైన ప్రేమగా దాచుకునేట్లు ఉండాలన్నారు. విద్యావ్యవస్థలో మనం తెచ్చిన మార్పులు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ఆరు కేటగిరిల్లో స్కూళ్ల ఏర్పాటు–మ్యాపింగ్, విద్యా కానుక, పాఠ్యంశాల వారిగా ఉపాధ్యా యులు, ఇంగ్లీషు బోధన, డిజిటల్ లెర్నింగ్, పాఠశాల విద్య, ద్విభాషా పాఠ్యపుస్తకాలు, మనబడినాడు, నేడు, ఫౌండేషన్ విద్యాలయాలపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ద పెట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, మంచినీటి నాణ్యత నిర్ధారణంశాలను విలేజీ క్లినిక్‌ల పరిధిలోకి తీపసుకుని రావాలన్నారు వీటిపై ఎప్పటికప్పుడు విలేజ్‌క్లినిక్‌ల ద్వారా నివేదికలు పంపాలన్నారు. వీటిలో కచ్చితంగా పాఠశాలల్లో పారిశుద్ద నిర్వాహణ, మంచినీటి నాణ్యతపై సమాచారం ఉండాలన్నారు. అలా చేయడం వలన పారిశుద్ధ్యలోపం వల్ల, నీటిలో నాణ్యతాలోపం వల్ల వచ్చే రోగాలను చాలా వరకు నియంత్రించవచ్చునన్నారు. ప్రతి వారం గ్రామ సచివాలయ పరిధిలోని సంక్షేమ, విద్యా సహాయక అధికారి, మహిళా పోలీసు పాఠశాలలను సందర్శించాలన్నారు. నెలకు ఒక పర్యాయం ఆరోగ్యకార్యకర్త(ఎఎన్‌ఎం)తమ నిర్దేశిత పాఠశాలను సందర్శించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ విషయంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాకమిటీలు శ్రద్ద చూపించాలన్నారు. పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు. దీనిపై ఎస్‌ఓపీలను తయారు చేసుకోవాలన్నారు. నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని, ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు, పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సీబీఎస్‌ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు, ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు. ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య, ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యాచరణను చేపట్టిందన్నారు. వైఎస్సార్ ప్రీప్రైమరీ (పూర్వప్రాథమిక). ప్రైమరీ(ప్రాథమిక) స్కూల్స్ ద్వారా చిన్నతనం నుంచే విద్యార్థుల్లో తెలుగుతో పాటుగా ఆంగ్లపరిజ్ఞానం వృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సీఎం జగన్ అన్నారు. 22-23 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షల్లో కార్పోరేట్ పాఠశాలలను మించి సాధించిన ఫలితాలు మన ప్రయత్నాలకు అండగా నిలుస్తున్నాయన్నారు.



బుధవారం రాజస్థాన్‌లోని పుష్కర్‌లో బ్రహ్మజీ ఆలయాన్ని సందర్శించి
ప్రత్యేక పూజలు చేసిన ప్రధాని మోడీ

## కార్మికుల సమష్టి కృషితో
# రైల్వే ప్రగతి

**గుంతకల్లు రైల్వే, మే 31 ప్రభాతవార్త:** రైల్వే కార్మికుల సమిష్టికృషి ఫలితంగా భారతీయరైల్వే ఆర్థికాభివృద్ధిని సాధిస్తూ ప్రగతి పట్టాలపై పయనిస్తున్నదని వక్తలు పేర్కొన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో బుధవారం వివిధ విభాగాల్లో నపి చేస్తున్న 53 మంది రైల్వేసిబ్బంది ఉద్యోగ విరమణ గావించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాలలో జరిగిన వీడ్కోలు సభల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ.. ప్రాణాంతక కోవిడ్-19 లాక్‌డౌన్‌విపత్కర పరిస్థితుల్లో దేశ వ్యాప్తంగా ప్రజలంతా ఇళ్లలో నుంచే వర్క్ ఫ్రం హోం విధానంలో విధులు నిర్వర్తించగా, రైల్వే కార్మికులు మాత్రం.. ప్రయాణికుల రైళ్లు లేకపోయినా సరుకు రవాణా, శ్రామికుల ప్రత్యేక రైళ్లు, దూద్‌దురంతో, పార్సిల్, కిసాన్ వంటి ప్రత్యేక రైళ్లను తమతమ ప్రాణాలను, కుటుంబాలను సైతం లెక్క చేయకుండా రేయింబవళ్లు విధులు నిర్వర్తిస్తూ రైల్వేకు నష్టాల భారి నుంచి తప్పించి, రైల్వే ఆర్థికాభివృద్ధికై శ్రమించారన్నారు. ఈ సమయంలో దేశ వ్యాప్తంగా దాదాపుగా 314 మంది రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది కోవిడ్-19 భారినపడి మృత్యువాత పడగా, గుంతకల్లు రైల్వే డివిజన్‌లో తొమ్మిది మందితో కలిపి, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 25 మంది కోవిడ్-19తో ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇదిలా ఉండగా.. గుంతకల్లు రైల్వే డివిజన్ ప్రధాన కేంద్రంగా బుధశారం ఉద్యోగ విరమణ గావించిన వారి వివరాలు.. కెవి.రమణా రావు, ఎస్.జానకీ రామయ్య, ఎం.దశరథనాయక్, టి.ఆంజినేయులు, మల్లన్న, ఎర్రిస్వామి, గోపాల్ రెడ్డి, షేక్ మస్తాన్ వలీ, (చీఫ్ ఆఫీస్‌సూపరింటెండెంట్, సిడబూ ్యఎస్ ఆఫీస్, మజ్దూర్ యూనియన్ డివిజనల్ సహాయ కార్యదర్శి), వెంకటరామయ్య, ముస్తాఖ్ మహ్మద్, సురేష్‌బాబు అలాగే అత్యంత కీలకమైన భద్రతా కేటగిరీ భాగమైన లోకో రన్నింగ్ విభాగంలో మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లోకో పైలట్లు.. రమేష్‌రావు, వెంకటరమణ, చంద్రశేఖర్ రెడ్డి, జీలాన్ బాషా, ఎం.భాస్కర్, షౌఖత్ అలీఖాన్‌లతో, డివిజన్ పరిధిలోని, రేణిగుంటలో 5 మంది, రాయచూరు-3 నందలూరు-2, ధర్మవరం-3 తిరు పతి-7, గుత్తి-3 చిత్తూరు-2, పాకాల-4 కోడూరు, కృష్ణా, తాటిచెర్ల, అనంతపురం, ఆధోని, జమ్ముల మడుగు, రామలింగయ్యపల్లి రైల్వే స్టేషన్లలో ఒక్కొరు బొప్పున డివిజన్ పరధిలో మొత్తం 53 మంది రైల్వే సిబ్బంది బుధవారం ఉద్యోగ విరమణ చేశారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 438137
2nd Prize Rs.7000/- 75940
3rd Prize Rs.3500/-
05631 07474 14026 16132 18747
20224 31010 71336 92742 96089
4th Prize Rs.200/-
0414 1704 1945 2208 3100 6783 8910
8915 9171 9659
5th Prize Rs.100/-
0145 0229 0876 3009 3861 5007 7059
8436 9132 9328
6th Prize Rs.50/-
0044 1282 2975 5212 6130 7065 9174
0081 1410 3044 5274 6154 7291 9215
0132 1496 3203 5290 6318 7449 9433
0138 1611 3295 5311 6348 7487 9441
0225 1648 3492 5360 6365 7509 9495
0443 1827 3530 5412 6369 7548 9661
0485 1885 3836 5476 6380 7592 9695
0569 1916 4135 5511 6391 7614 9704
0704 2121 4168 5611 6433 7814 9714
1000 2369 4357 5630 6690 7909 9941
1115 2403 4422 5747 6693 8377
1121 2431 4475 5839 6710 8452
1167 2556 4527 5896 6748 8520
1217 2852 4837 5902 6794 8663
1236 2910 4982 6105 6950 8924

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 623994
2nd Prize Rs.7000/- 31364
3rd Prize Rs.3500/-
20153 21847 27931 34544 45670
54217 57485 64080 70026 78050
4th Prize Rs.200/-
0009 0029 0094 5638 6763 7558 7976
7999 8127 8510
5th Prize Rs.100/-
0332 0713 2586 5996 6950 7128 7302
8721 8801 9424
6th Prize Rs.50/-
0111 1506 3056 4265 6373 7414 9022
0162 1522 3170 4266 6436 7462 9100
0319 1640 3184 4525 6498 7477 9156
0455 1669 3253 4557 6500 7665 9279
0456 1682 3302 4891 6528 7897 9330
0545 1854 3351 5095 6638 7934 9457
0576 1890 3493 5143 6707 7989 9561
0580 2108 3655 5196 6756 8030 9645
0726 2128 3719 5209 6790 8063 9656
0875 2267 3858 5211 6877 8126 9762
0886 2488 3896 5303 7141 8165
1140 2538 3929 5369 7189 8397
1147 2650 4003 5457 7214 8608
1306 2777 4092 5845 7278 8850
1328 2881 4110 6255 7353 8851

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 721326
2nd Prize Rs.7000/- 71223
3rd Prize Rs.3500/-
05307 10255 24091 32254 35531
36855 51545 53123 80997 88204
4th Prize Rs.200/-
0183 1040 2112 2509 2571 3593 5184
5790 7822 9641
5th Prize Rs.100/-
0080 0661 2313 3854 4470 4885 5144
5616 6544 9030
6th Prize Rs.50/-
0105 2019 3391 4498 6256 7833 8908
0374 2408 3447 4506 6264 7847 8923
0606 2428 3505 4719 6334 7851 8985
0616 2598 3568 4788 6607 7983 9096
0918 2653 3707 4869 6734 8045 9221
0960 2669 3803 5094 6798 8098 9352
0985 2801 3806 5204 6946 8156 9559
1077 2853 3808 5266 6999 8262 9589
1262 2931 3871 5501 7130 8412 9702
1588 2938 4094 5520 7305 8459 9976
1614 3056 4156 5584 7332 8503
1694 3120 4199 5673 7383 8533
1767 3133 4429 5974 7540 8674
1998 3187 4436 6089 7642 8753
1999 3250 4454 6165 7709 8772

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 829541
2nd Prize Rs.7000/- 70796
3rd Prize Rs.3500/-
24187 30179 43913 51690 52489
61605 74326 79120 85087 94202
4th Prize Rs.200/-
1102 1296 1769 2876 3604 3659 4726
7833 8050 8451
5th Prize Rs.100/-
1472 2032 2230 3595 4528 6667 8426
8889 9706 9794
6th Prize Rs.50/-
0155 1751 2979 5122 6580 7918 9247
0193 1791 3222 5456 6587 8095 9581
0374 2001 3262 5557 6593 8150 9599
0467 2184 3297 5586 6604 8166 9675
0525 2385 3328 5591 6608 8308 9682
0566 2432 3384 5766 6681 8317 9782
0794 2499 3769 5807 6734 8448 9809
0914 2588 3794 5840 6804 8519 9875
1070 2676 3986 5894 6833 8565 9939
1149 2686 4072 6027 6858 8780 9955
1153 2725 4138 6028 6861 8911
1313 2765 4143 6043 7290 8916
1358 2778 4555 6357 7682 9081
1460 2803 4879 6572 7737 9169
1703 2893 4955 6578 7744 9222

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 962485
2nd Prize Rs.7000/- 38109
3rd Prize Rs.3500/-
05054 07704 18884 42787 55326
56668 60257 73958 86225 91522
4th Prize Rs.200/-
0158 0400 0591 1312 1591 2461 4923
5032 7116 7500
5th Prize Rs.100/-
1226 1752 2698 4488 4639 5164 5363
5548 7288 9619
6th Prize Rs.50/-
0149 1733 3082 4930 6701 7866 9163
0167 1745 3527 5016 6758 7902 9169
0240 2043 3542 5030 6782 7931 9356
0428 2121 3608 5516 6844 8042 9389
0433 2235 3712 5529 6852 8048 9418
0454 2311 3789 5787 6929 8315 9682
0526 2334 3806 6003 6963 8402 9689
0531 2422 3916 6170 7073 8485 9916
0570 2447 4057 6221 7106 8586 9944
0604 2570 4364 6400 7124 8640 9971
0712 2588 4567 6406 7230 8945
1282 2621 4583 6524 7447 9020
1324 2866 4586 6531 7473 9028
1388 2941 4606 6569 7673 9056
1462 3035 4710 6599 7682 9148

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 432753
2nd Prize Rs.7000/- 06050
3rd Prize Rs.3500/-
17184 42122 46832 61810 77031
78280 84173 86675 97424 97793
4th Prize Rs.200/-
1184 3010 3555 3932 6315 6868 7801
8365 8789 9327
5th Prize Rs.100/-
0017 1241 1878 3255 4267 5022 6666
7521 9049 9254
6th Prize Rs.50/-
0250 1390 2690 4219 5242 7258 8912
0387 1495 2996 4226 5565 7300 9180
0388 1544 3027 4371 5609 7371 9440
0402 1588 3128 4509 5824 7416 9600
0616 1652 3360 4591 5880 7532 9601
0667 1662 3382 4732 5923 7535 9607
0697 1870 3407 4746 5970 7935 9686
0729 1937 3427 4760 6123 8250 9731
0788 2273 3449 4764 6231 8319 9923
0934 2275 3456 4775 6268 8526 9990
1033 2329 3462 4866 6412 8538
1034 2336 3562 4892 6537 8554
1037 2352 3879 4895 6964 8624
1090 2401 3941 4922 7035 8715
1338 2618 4194 5116 7151 8800

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 237284
2nd Prize Rs.7000/- 47002
3rd Prize Rs.3500/-
08700 09514 14615 34094 58913
62783 71207 73007 84370 89630
4th Prize Rs.200/-
0746 2346 4075 4278 4986 5421 6067
6601 6965 9040
5th Prize Rs.100/-
0134 3748 3900 4679 5038 6843 7255
7535 9266 9623
6th Prize Rs.50/-
0396 2268 4078 5459 6834 8294 9048
0446 2354 4248 5907 6893 8326 9292
0618 2495 4322 6126 7026 8335 9369
0688 2544 4337 6173 7032 8390 9616
0941 2767 4376 6191 7118 8487 9622
0975 2846 4453 6198 7164 8515 9629
1273 2849 4828 6208 7339 8556 9656
1711 2934 4874 6393 7357 8564 9663
1798 3030 4880 6416 7375 8587 9870
1804 3111 4914 6466 7505 8781 9919
1887 3534 5059 6547 7814 8796
1892 3548 5070 6570 7845 8861
1972 3674 5278 6760 7851 8936
2063 3994 5338 6763 8078 8943
2091 4064 5367 6780 8184 9018

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 945988
2nd Prize Rs.7000/- 60081
3rd Prize Rs.3500/-
06132 14753 22763 41868 43871
55034 70490 78584 80951 92274
4th Prize Rs.200/-
2358 3388 3854 4176 4353 4700 5129
5686 9353 9562
5th Prize Rs.100/-
0796 1009 1884 2979 3736 3913 4224
4554 6905 7831
6th Prize Rs.50/-
0088 2047 3237 4900 6155 7626 8964
0137 2287 3350 4923 6412 7629 8972
0246 2329 3468 5064 6652 7630 9179
0345 2618 3507 5080 6734 7675 9372
0354 2688 3806 5180 6742 7858 9419
0766 2715 3981 5204 6794 7865 9636
0942 2816 4265 5369 6798 7880 9706
1093 2857 4313 5637 6825 7937 9733
1263 2874 4318 5638 6831 8315 9778
1273 3018 4434 5646 6855 8341 9810
1453 3040 4457 5661 6874 8391
1485 3043 4626 5779 6884 8434
1921 3102 4641 5875 7057 8441
1954 3107 4660 5969 7264 8510
1966 3154 4671 6092 7274 8637

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:31/05/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 166140
2nd Prize Rs.7000/- 56507
3rd Prize Rs.3500/-
15110 26070 31669 36386 57159
65383 69225 79973 84210 94404
4th Prize Rs.200/-
1455 2048 2322 3306 4316 4460 5024
5073 5838 6949
5th Prize Rs.100/-
0620 1211 1594 2609 4613 4628 5035
5408 7945 9189
6th Prize Rs.50/-
0035 1477 3109 4629 6605 7689 9030
0183 1549 3154 4631 6615 7712 9048
0260 1683 3221 4904 6641 7740 9073
0370 1755 3273 4928 6689 7888 9108
0534 1797 3428 5191 6826 7990 9175
0683 1970 3515 5230 6894 8027 9226
0767 2139 3687 5325 6986 8032 9348
0770 2258 3699 5361 7007 8299 9619
0808 2287 3742 5516 7119 8359 9655
0902 2467 3963 5637 7376 8520 9971
0923 2676 3994 5935 7432 8752
1115 2721 4098 5998 7561 8833
1151 2774 4248 6024 7577 8890
1203 3033 4301 6167 7668 8913
1237 3048 4461 6515 7676 9025

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 146822
2nd Prize Rs.7000/- 34112
3rd Prize Rs.3500/-
11326 16845 27104 51602 72109
77017 86208 90598 91979 95178
4th Prize Rs.200/-
0484 1862 2564 3630 4114 4876 5277
6587 7076 9322
5th Prize Rs.100/-
3915 3925 5046 6792 7773 7810 7814
8506 8726 9728
6th Prize Rs.50/-
0119 1553 2598 4335 5911 7194 8919
0166 1634 2781 4340 6085 7196 8926
0298 1639 2903 4344 6213 7265 9031
0350 1772 3065 4393 6254 7507 9088
0368 2020 3334 4474 6303 7561 9388
0751 2080 3447 4490 6365 7632 9496
0752 2098 3683 4529 6368 7699 9518
0783 2159 3729 4579 6506 8066 9565
0799 2185 3811 4631 6584 8309 9713
0853 2189 3857 4733 6610 8362 9997
0873 2230 3958 4837 6834 8365
1324 2326 3991 4921 6870 8737
1364 2374 4094 5012 7003 8833
1397 2452 4190 5250 7031 8882
1533 2558 4231 5343 7052 8885

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:31/05/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 824828
2nd Prize Rs.7000/- 79179
3rd Prize Rs.3500/-
13386 24210 35602 46530 57136
57810 68251 81426 81733 92441
4th Prize Rs.200/-
0930 1272 1464 1589 2322 3027 4475
7067 7750 9227
5th Prize Rs.100/-
1138 1779 3702 4903 5313 5608 6518
8462 9941 9974
6th Prize Rs.50/-
0015 2020 3526 5447 6631 7831 9331
0332 2180 3789 5527 6640 7885 9368
0358 2664 4254 5576 6645 8011 9416
0488 2737 4317 5627 6714 8075 9462
0661 2831 4321 5654 6984 8215 9475
0714 2877 4366 5686 7083 8491 9543
0863 2955 4602 5689 7178 8504 9587
1105 3054 4797 5833 7204 8755 9593
1198 3094 4953 5954 7272 8788 9631
1287 3121 5065 6116 7353 8789 9687
1324 3149 5227 6217 7457 8900
1372 3311 5246 6220 7521 8912
1490 3436 5290 6229 7586 9023
1977 3456 5322 6463 7747 9288
1978 3523 5372 6540 7782 9313

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 745509
2nd Prize Rs.7000/- 89214
3rd Prize Rs.3500/-
12388 23248 23590 34538 45830
56225 67375 78767 89450 91294
4th Prize Rs.200/-
0301 1538 2259 2588 2955 3606 4690
6013 8341 8705
5th Prize Rs.100/-
0489 2290 2408 3243 7144 7301 7398
7822 8710 8728
6th Prize Rs.50/-
0016 1374 2600 4611 5715 7369 8871
0143 1409 2902 4792 5722 7562 8948
0210 1445 2945 4805 5811 7689 8979
0421 1564 3153 4849 5839 7699 9090
0652 1717 3188 4894 5950 7726 9134
0658 1722 3254 4940 6335 7948 9542
0832 1845 3288 5027 6408 7950 9560
1093 1865 3579 5069 6430 8045 9665
1100 1875 3768 5184 6627 8291 9714
1161 1924 3773 5196 6669 8293 9841
1229 2165 3815 5231 6993 8441
1232 2392 3850 5463 7005 8564
1318 2454 3896 5496 7231 8731
1330 2466 4259 5526 7306 8795
1343 2536 4511 5554 7365 8867

# టెన్త్‌లో ఫెయిల్

≫ఎక్కువగా ఉండటానికి అక్కడి స్కూళ్లలో సరిపడా ఉపాధ్యాయుల లేమి, శిక్షణ పొందిన వారు లేకపోవడం కారణాలుగా కనిపిస్తున్నాయని తాజా అధ్యయనం పేర్కొంది. వివిధ స్టేట్ బోర్డుల ఫలితాల్లో వ్యత్యాసాలను పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్, అస్సాం, కర్ణాటక, కేరళ, మణిపూర్, ఒడిశా, పశ్చిమబెంగాల్, తెలంగాణ రాష్ట్రాల్లో 10,12వ తరగతుల ఫలితాలను తాజా అధ్యయనం విశ్లేషించింది. అయితే సెకండరీ, హైయర్ సెకండరీ బోర్డులను కలిపి ఒకే బోర్డుగా మార్చడం విద్యార్థులకు దోహదపడతాయని తెలిపింది. అంతేకాకుండా వివిధ బోర్డుల్లో సిలబస్ వేర్వేరుగా ఉండటం జాతీయ స్థాయి ఎంట్రెన్స్ టెస్టుల్లో విద్యార్థులకు ఆటంకంగా మారినట్లు గుర్తించింది. సైన్స్ సిలబస్‌ను సెంట్రల్ బోర్డులో కలపడం వల్ల జెఇఇ, నీట్ వంటి జాతీయస్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉంటుందని స్టేట్ బోర్డులకు తాజా అధ్యయనం సిఫార్సు చేసింది.

# మెయిన్స్ పరీక్షలు

≫నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఉదచం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 8,30గంటల నుంచి 9.30గంటల వరకు పరీక్షా కేంద్రాలో్లకి అనుమతినిస్తామన్నారు. కేవలం 15 నిమిషాలు మాత్రమే గ్రేస్ పిరియడ్ ఉంటుందన్నారు. ఆ సమయం దాటితే లోనికి అనుమతించబోమని స్పష్టం చేసారు. జూలైలో మెయిన్స్ ఫలితాలు వెల్లడించి ఆగస్టు చివరి నాటికి గ్రూప్-1 ఇంటర్వ్యూలు పూర్తి చేస్తామని గౌతమ్ సవాంగ్ తెలిపారు. త్వరలోనే గ్రూప్-1, గ్రూప్-2 పరిధిలోని పలు ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేస్తామని తెలిపారు. ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల, పోస్టుల భర్తీకి సీఎం జగన్ అనుమతినిచ్చినట్లు గౌతమ్ సవాంగ్ తెలిపారు.

# భూముల విలువ

≫ నుంచే భూముల ధర పెంపుకు అనుగుణంగా రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు మార్పులు చేర్పులు చేసేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం ఈ భూములు విలువ పెంపుదలను ప్రభుత్వం కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం చేసే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైతే రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరుగుతాయో, ఆ ప్రాంతాల్లో భూముల ధరలను పెంచే అవకాశం ఉందని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ అధికారులు తెలిపారు. ఈ పెరుగదల 10-15 శాతం మేర ప్రభుత్వం భూముల విలువలను పెంచే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి స్టాంప్స్ అండ్‌హ రిజిస్ట్రేషన్లు శాఖ విలువల పెంపుదలకు వీలుగా ప్రభుత్వం అధికారం జారీ చేసే జీవో కోసం ఎదురు చూస్తోంది. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే భూముల విలువ పెంపుదల జీవో విడుదల చేస్తామని అధికారులు తెలిపారు. ఇప్పటి సమాచారాన్ని అనుసరించి జూన్ 1 నుంచే భూముల విలువ పెరుగుదల అమలులోకి వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది జిల్లాల పునర్వ్యవస్థీకరణ తరువాత ప్రభుత్వం మార్కెట్ ధరలను పెంచేసింది. జిల్లా కేంద్రాలతో పాటు డిమాండ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ధరలను పెంచింది. ఇప్పుడు మరోసారి భూముల ధరలను పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునేందుకు సంసిద్ధమైంది. గతంలో ఏఏ ప్రాంతాల్లో భూముల ధరల పెంపు జరిగిందో ఈ పర్యాయం ఆ ప్రాంతాల్లో భూముల ధరలు పెంపు జరుగకపోవచ్చు. ఒక్కో జిల్లాల్లో ఒక్కో ప్రాంతలో భూముల ధరలు పెంపు వేర్వేరుగా ఉండనున్నట్లు అధికారులు చెబుతున్నారు. జిల్లా పునర్ వ్యవస్థీకరణ జరిగి కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రాల్లోను, నూతనంగా ఏర్పడిన పురపాలక, నగర పాలక సంస్థల పరిధిలోను భూముల విలువ పెరిగే అవకాశం ఉంది.

# గోడౌన్‌లో పేలుడు

≫ శాఖ సిబ్బంది మంటలు ఆర్పే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు.

**వేసవి ఎండలతో ప్రమాదం:**

ఎల్లకట్టవ గ్రామం పొలిమేరల్లో వీరయ్య అనే యజమాని టపాసుల తయారి చేస్తున్నారు. గ్రామానికి సమీపంలో పొంటపొలాల్లో టపాసుల తయారి కేంద్రాన్ని ఏర్పాటు చేసారు. త్వరలో సూళూరుపేటలో తిరునాళ్లు జరుగుతుండగా సమీప గ్రామాల్లో జాతరలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టపాసులు తయారి చేస్తున్నారు. గత 15రోజులుగా ఎండలు మండుతున్నాయి. ప్రతి రోజూ 44 డిగ్రీలు దాటుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం హఠాత్తుగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో అక్కడ పని చేస్తున్న నాగేంద్ర(30), పి.శంకరయ్య(45), ఏడుకొండలు (33) అక్కడికక్కడ మాడి మసి అయ్యారు. కాగా ప్రమాదంలో పవన్ కల్యాణ్, యజమాని వీరయ్యలు తీవ్ర గాయాలకు గురయ్యారు. ఈ విషాదకర సంఘటనతో గ్రామస్థులు హతాశులయ్యారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాల్లో విషాదం చోటు చేసుకుంది. హాహాకారాలు చోటు చేసుకున్నాయి.

**పరుగులు తీసిన అధికారులు:**

ఎల్లకట్టవ గ్రామంలో టపాసుల గోదాములో ప్రమాదం జరిగిన సంఘటనతో అధికారులు పరుగులు తీసారు. సత్యవేడు సిఐ శివకుమార్‌రెడ్డి, వరదయ్యపాళెం ఎస్‌ఐ నాగార్జున్‌రెడ్డి, వరదయ్యపాళెం తహశీల్దార్ గౌరీశంకర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందనే అంశాన్ని పరిశీలించారు. మంటలను ఆర్పటానికి సత్యవేడు, శ్రీకాళహస్తి అగ్నిమాపక శాఖ అధికారులు వాహనాలను రప్పించారు.

# కొత్త ముప్పు

≫ ఉగ్రవాదులతో ముప్పు ఉన్నట్లు కేంద్రానికి ఇంటెలిజెన్స్ వర్గాలు తెలిపి, ఆ మేరకు భద్రతను కోరాయి. తాజా ఎపి సిఎం జగన్ విషయంలోను వామపక్ష తీవ్రవాదులు, ఐఎస్‌ఐ ఉగ్రవాదులు, సంఘ విద్రోహశక్తులు నుంచి ముప్పు ఉందని, అందుకు అనుగుణంగా భద్రత ఇంటెలిజెన్స్ తెలిపింది.

## వారం - వర్జ్యం

**1-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
ద్వాదశి ఉ.10-59; స్వాతి తె.05-20
వర్జ్యం ఉ.10-27 ల 12-05
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థికాభివృద్ధి సంతృప్తికరం. శత్రు సమస్యలు తీరిపోతాయి.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మిథునం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**కర్కాటకం:** అదనపు ఆదాయ మార్గాలకై అన్వేషిస్తారు. ఉద్యోగులకు పనివత్తిడి.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** కుటుంబ సమస్యలు తీరుతాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా వుంటుంది. సామాన్య ధన లాభం.

**మకరం:** వృథా సంచారం చేస్తారు. పని వత్తిడి ఎక్కువగా ఉంటుంది.

**కుంభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు లాభదాయకం.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 121, పేజీలు : 10+6 వెల : 6.50

బృందావనానికి ప్రత్యేక రైళ్లు నెలాఖరుదాకా పొడిగింపు

దేవుడికే పాఠాలు చెప్పే ఘనుడు మోడీ: రాహుల్ 13



## వివేకా హత్య కేసు అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్

**ఎట్టకేలకు మంజూరు చేసిన హైకోర్టు**

**సుప్రీంలో సవాల్ చేయనున్న సిబిఐ**

**అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డి సహా ఈ కేసులో ఇప్పటికే పలువురి అరెస్టు**

**సుప్రీంకోర్టు, హైకోర్టులో తీవ్రస్థాయి విచారణ**

**సిబిఐ విచారణకు డుమ్మాకొట్టిన అవినాష్**

**అనేక నాటకీయ పరిణామాల మధ్య ముందస్తు బెయిలు మంజూరు**

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన ముందస్తు బెయిల్‌ను మంజూరు చేసింది. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభిస్తుందా...? లేదా...? అనే అంశంపై ఆరు రోజులుగా నెలకొన్న ఉత్కం ఠకు హైకోర్టు బుధవారం ఉదయం తెరదించింది. వివేకా హత్య కేసులో పలుమార్లు అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించడం తెలిసిందే. ఈ కేసులో అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి సహా ఆయన అనుచరులను కూడా అరెస్టు చేయడం విదితమే. అయితే అవినాష్ రెడ్డిని విచారణకు పిలిచిన ప్రతీసారి ఆయనను సిబిఐ అరెస్టు చేస్తుందనే వార్తలు వచ్చినా అలా జరగలేదు. ఈ నేపథ్యంలో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని అవినాష్ రెడ్డి మొదట తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా ఈలోపు హైకోర్టుకు వేసవి సెలవులు ప్రకటించారు. దీంతో అవినాష్ రెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే అక్కడా వేసవి సెలవులు ప్రకటించడంతో ఆయన వెకేషన్ కోర్టును ఆశ్రయించగా దీనిపై ఇప్పటి కిప్పుడు విచారించలేమని, తెలంగాణ హైకోర్టు వెకేషన్ కోర్టుకు వెళ్లమని సుప్రీం కోర్టు పేర్కొంది.

అయితే తన ముందస్తు బెయిల్‌పై విచారణ పూర్తయ్యే వరకు అయినా సిబిఐ అరెస్టు నుంచి మినహాయింపు ఇవ్వాలని అవినాష్ రెడ్డి కోరినా అందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. దీని తరువాత అవినాష్ రెడ్డి తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో మళ్లీ పిటిషన్ దాఖలు చేయగా దీనిని అత్యవసరంగా విచారించలేమని, సిబిఐ అరెస్టు నుంచికూడా మిన హాయింపు ఇవ్వలేమని ధర్మాసనం పేర్కొంది. దీంతో అవినాష్ రెడ్డి మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించగా అక్కడ ≫2



## భారీగా పెరగనున్న భూముల విలువ

**నేటి నుంచే పెరిగే అవకాశం**

**కొత్త జిల్లా కేంద్రాలలో ఎక్కువగా పెరిగే సూచన**

**విజయవాడ,మే31,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో భూముల విలువలు గణనీయంగా పెరుగనున్నాయి.ఆ మేరకు ప్రభుత్వం పూర్వరంగాన్ని సిద్ధం చేసింది. ఏ క్షణంలోనైనా ఇందుకు సంబందించిన ఉత్తర్వులు జారీ అవుతాయని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ అధికారులే చెబుతున్నారు.ఈ క్రమంలో ఇప్పటికి అమలులో వున్న భూముల విలువలను అనుసరించి రిజిస్ట్రేషన్లు చేయించుకునేందుకు క్రయ,విక్రయదారులు ఆరాటపడుతున్నారు.అయితే గత మూడు రోజులుగా సర్వర్లు నిలిచిపోవడంతో అన్‌లైన్ వ్యవస్థ పనిచేయక,రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యలు కారణంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో భూముల క్రయ, విక్రయదారులు పెద్ద ఎత్తున సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు బుధవారం మే నెల చివరి రోజున చేరుకు న్నారు. దీంతో ఉన్నతాధికారుల అనుమతితో పలువురు సబ్‌రిజిస్ట్రార్‌లు మాన్యువల్ పద్ధతిలో రిజిస్ట్రేషన్స్ చేస్తున్నట్లు సమాచారం. నేటి రాత్రి పొద్దుపోయే వరకు ఇవి జరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్లు శాఖ రాష్ట్రంలోని జిల్లా రిజిస్ట్రార్లుకు, సబ్ రిజిస్ట్రార్‌లకు జూన్ మొదటి వారం ≫2

## స్కూళ్ల ప్రారంభం నాటికే జగనన్న విద్యాకానుక



**12న విద్యాకానుక కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న సిఎం జగన్**

**7 నాటికే పాఠశాలలకు విద్యా కానుక కిట్లు చేరవేత**

**కిట్స్‌లో నాణ్యతా ప్రమాణాలతో కూడిన వస్తువులు**

**విజయవాడ,మే31,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలు జూన్ నెల 12వ తేది నుంచి పునః ప్రారంభమవుతున్నాయి.ఈ నేపథ్యంలో అదే రోజు విద్యార్థులందరికి జగనన్న విద్యాకానుక కిట్‌లు అందించే దిశలో ప్రభుత్వం కీలక కార్యచరణను చేపట్టింది.ఈ విషయంలో ఎక్కడా అలసత్వం ఉండకూడదని,ప్రతి విద్యార్థికి విద్యాకానుకను అందించే దిశలో చర్యలు చేపట్టాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు.ఇప్పటి వరకు జరిగిన ప్రగతిపై సిఎం జగన్ బుధవారం విద్యాశాఖాధికారులను సమాచారాన్ని రాబట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు.అన్ని స్థాయిల విద్యాశాఖాధికారుల నుంచి కీలక నివేదికను సిఎం జగన్ తీసుకున్నారు. ఇప్పటికే సీఎస్ జవహర్‌రెడ్డి ఈ అంశంపై అధికారు లతో సమీక్షలు నిర్వహించారు.

ఈ క్రమంలో సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణం గానే అధికారులు విద్యాకానుక కిట్స్‌ను సంసిద్ధం చేసారు.జూన్ నెల పాఠశాలలు తెరచే రోజునే సిఎం జగన్ లాంఛనంగా ప్రారంభిస్తారు.జగనన్న విద్యా కానుకకు సంబంధించి ప్రతి వస్తువును నిర్దిష్ట సమయంలోగా పాఠశాలలకు తరలించేలా తేదీలను నిర్ణయించారు. జూన్ 7వ తేది నాటికి విద్యాకానుక కిట్లు పూర్తి స్థాయిలో పాఠశాలలకు చేరుకునేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంది. జిల్లా, మండల కేంద్రాల్లోని స్కూళ్లకు తరలింపు ప్రక్రి యపై ప్రభుత్వ అధికారులు చర్యలు చేపట్టారు. జగనన్న కానుకలో ప్రతి వస్తువును మండల కేంద్రాల్లో నాణ్యత తనిఖీలుచేసేలా ఒక బృందాన్ని పర్యవేక్షణకోసం మరోబృందాన్ని ఏర్పాటు చేసారు. మండల స్థాయి బృందాలకు సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా స్థాయిలో బృందాలను సిద్దం చేసారు.రాష్ట్ర స్థాయిలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌తోపాటు కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేసారు. 26 జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిం చారు. జగనన్న విద్యాకానుకలో ఆక్స్‌ఫర్డ్ నిఘంటువు ఇప్పటిక స్కూళ్లకు తరలింపు పూర్తి కాగా మే31 నాటికి పాఠ్యపుస్త ≫2



## టపాసుల గోడౌన్‌లో పేలుడు

**ముగ్గురు మృతి, పలువురికి గాయాలు**

**శ్రీకాళహస్తి,మే 31 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి రెవెన్యూడివిజన్ పరిధిలోని సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాళెం మండలం కువ్వాకోలి పంచాయతీకి చెందిన ఎల్లకట్టవ గ్రామంలో నిర్వహిస్తున్న టపాసుల గోదాములో బుధవారం ఆగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా,ఇద్దరు తీవ్ర గాయాలతో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స జరిపి తిరుపతి రుయాకు మెరుగైన చికిత్స కోసం తరలించారు.ఈ ప్రమాదంలో రూ.10లక్షలు నష్టం వాటిల్లినట్లు సమాచారం. మధ్యాహ్నం 2.30గంటలకు సంభవించగా సాయంత్రం 7గంటల వరకు కూడా మంటలు ఎగసి పడుతుండగా ఆగ్నిమాపక ≫2



బుధవారం జెఎన్టియుకె స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న గవర్నర్ అబ్దుల్ నజీర్

## ఇంజినీరింగ్‌లో కొత్త పోకడలు

**ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా భారత్: గవర్నర్ అబ్దుల్ నజీర్**

**ఘనంగా జెఎన్‌టియు 9వ స్నాతకోత్సవం**

**కాకినాడ బ్యూరో, మే31,(ప్రభాతవార్త):** ఇంజనీరింగ్ విద్యార్థులు దేశాభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నారని, ఇంజనీరింగ్ అనేది ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న రంగం అని, ప్రతీ సంవత్సరం ఇంజనీరింగ్ ప్రపంచంలో నూతన పోకడలను మనం చూడవచ్చునని, సాంకే తికత రోజురోజుకు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో ఇంజనీరింగ్ విద్యార్థులు సాంకేతికతలో పురోగతిని తెలుసుకోవడం చాలా అవసర మని గవర్నర్, యూనివర్సిటీ చాన్స్‌లర్ ≫14

## దేశంలో 27.5 లక్షల మంది టెన్త్‌లో ఫెయిల్

**న్యూఢిల్లీ, మే 31:** దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యాశాఖల బోర్డులు అనుసరిస్తున్న విధానాల్లో వ్యత్యాసాల వల్ల ఆయా బోర్డుల పరిధిలో పిల్లల ఉత్తీర్ణత శాతాల్లోనూ భారీ తేడాలు ఉంటున్నట్లు తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రమాణాల పరంగా క్షేత్రస్థాయిలోనూ పరిస్థితులు కూడా ఒకే విధంగా లేకపోవడం ఈ సవాళ్లలో భాగమని పేర్కొంది. ఇలా పలు కారణాల వల్ల కేవలం ఏడాదిలో దేశవ్యాప్తంగా 35 లక్షల మంది 11వ తరగతిలోకి అడుగు పెట్టలేకపోయారని తెలిపింది. అందులో 27.5 లక్షల మంది 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించకపోగా మరో 7.5 లక్షల మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని కేంద్ర విద్యాశాఖ జరిపిన తాజా అధ్యయనం పేర్కొంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా విద్యాశాఖకు సంబంధించిన మూడు సెంట్రల్ బోర్డులు ఉన్నాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎగ్జామినేషన్స్, నేషనల్ ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్‌లు ఉన్నాయి. ఇవే కాకుండా అన్ని రాష్ట్రాల్లో వివిధ స్టేట్ బోర్డులు కలిపి మొత్తం 60 స్కూల్ బోర్డులు ఉన్నాయి.

వివిధ రాష్ట్రాల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతాల్లో స్పష్టమైన తేడాలు కనిపించడంతో దేశవ్యాప్తంగా ఉన్న బోర్డుల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనావేసేందుకు ఉపక్రమించామని కేంద్ర పాఠశాల విద్యాశాఖ సెక్రటరీ సంజయ్‌కుమార్ వెల్లడించారు. ఇందులో భాగంగా దేశంలో ఉన్న 60 బోర్డులను ప్రమాణాలను విద్యాశాఖ పరిశీలించింది. అందులో ఉత్తరప్రదేశ్, సిబిఎస్‌ఇ, మహారాష్ట్ర, బీహార్, పశ్చిమబెంగాల్‌లోనే 50 శాతం విద్యార్థులు నమోదై ఉన్నారు. మరో 50 శాతం మంది విద్యార్థులు మిగతా 55 బోర్డుల పరిధిలో ఉన్నట్లు విద్యాశాఖ తేల్చింది. ఈ క్రమంలో పది, పన్నెండో తరగతి ఫలితాల్లో తేడాలు, అందుకుగల కారణాలను విశ్లేషించగా సీనియర్ సెకండరీ ఎగ్జామ్స్‌లో మేఘాలయాలో ఉత్తీర్ణత 57 శాతంగా ఉండగా, కేరళలో అత్యధికంగా 99.85 శాతంగా ఉంది. దేశవ్యాప్తంగా 35 లక్షల మంది విద్యార్థులు 11వ తరగతికి చేరలేకపోతున్నారు. ఇందులో 27.5 లక్షల మంది విద్యార్థులు ఫెయిల్ అవుతుండగా 7.5 లక్షల మంది పరీక్షకు హాజరుకావడం లేదు. దేశవ్యాప్తంగా డ్రాప్‌ఔట్ అవుతున్న వారిలో 85 శాతం కేవలం 11 రాష్ట్రాల్లోనే ఉంది. ఉత్తర్‌ప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, తమిళ నాడు, రాజస్థాన్, కర్ణాటక, అస్సాం, పశ్చిమబెంగాల్, హర్యానా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లోనే విద్యార్థుల డ్రాప్‌ఔట్‌లు ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రస్థాయి బోర్డుల్లో ఫెయిలయ్యే రేటు ≫2

## చంద్రబాబు ఇల్లు జప్తు వ్యవహారంపై తీర్పు రేపటికి వాయిదా

**లింగమనేని ఇంటి జప్తు కోరుతూ సిఐడి దరఖాస్తు**

**విజయవాడ,మే31, ప్రభాతవార్తప్రతినిధి:** ఉండవల్లిలోని కరకట్టరోడ్డు సమీపంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివసిస్తున్న వ్యాపార వేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తుకు అనుమతినిచ్చే విషయంలో విజయవాడ ఎసిబి కోర్టు తీర్పును జూన్2కు వాయిదా వేసింది.ఈ ఇంటిని జప్తుకు అనుమతిని కోరుతూ ఎసిబి కోర్టులో ఎపి సిఐడి దరఖాస్తు దాఖలు చేసింది.బుధవారం ఈ దరఖాస్తుపై ఎసిబి కోర్టులో సీఐడీ, ప్రతివాదుల తరపు న్యాయవాదుల వాదనలు విన్పించారు.రాజధాని మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ మార్చడంలో అవినీతి చోటు చేసుకుందనే ఆరోపణలను ఎపి సిఐడి చేసింది.గత ఏడాది మే నెలల్లో ఇందుకు సంబంధించి సీఐడీ పలువురిపై కేసులు నమోదు చేసింది.ఈ అంశంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నవారు న్యాయస్థానాలను ఆశ్రయించారు.కేసుల విచారణను నిలిపివేయాలని కోరారు.అయితే సిఐడి కేసులను విచారించ వచ్చుననే సాంకేతాలు న్యాయస్థానాల పరంగా వచ్చాయి.ఈ క్రమంలో చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్‌కు చెందిన కరకట్ట రోడ్డులోని ఇంటిని, మాజీ మంత్రి పి.నారాయణ సంబంధీకులకు చెందిన ఆస్తులను ఎటాచ్ చేసేందుకు సిఐడి అనుమతిస్తు హోంశాఖ ఈ నెల 12 ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో కోర్టు నుంచి అనుమతిని పొందేందుకు సిఐడి విజయవాడ ఎసిబి కోర్టులో దరఖాస్తు దాఖలు చేసింది.న్యాయమూర్తి బిందుమాధవి ఈ వ్యవహారంలో ఉభయ వర్గాల న్యాయవాదులు వాదనలు విన్న ఎసిబి న్యాయమూర్తి బింధు మాధవి తీర్పును వచ్చే నెల 2వ తేదికి వాయిదా వేసారు.

## సిఎం జగన్‌కు కొత్త ముప్పు

**ఇంటెలిజెన్స్ హెచ్చరిక**

**విజయవాడ,మే31, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు కొత్త ముప్పు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ విభాగం పేర్కొన్నట్లు సమాచారం.. ఐఎస్ఐ ప్రేరేపిత ఉగ్రవాదులతో ఆయనకు ముప్పు ఉందని పేర్కొన్నట్లు ప్రచా రంలో కథనాలు చెబుతున్నాయి.ఈ విషయంపై ఇంటిలిజెన్స్ వరా ్గలు ఎటువంటి స్పష్టతను ఇవ్వలేదు.ఇటీవల సీఎం జగన్ ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్రానికి పంపిన నోట్‌లో ఈ అంశాలను ఇంటిలిజెన్స్ విభాగం స్పష్టీకంచి నట్లు సమాచారం.ఆయనకు వామపక్ష తీవ్రవా దులు, సంఘ విద్రోహ శక్తులు, వ్యవస్థీకృత నేరముఠాలు నుంచి ముప్పు ఉందని,జెడ్ ప్లస్ స్థా ్యి భద్రత కల్పించాల్సి ందిగా ఈ నోట్‌లో స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి జగన్‌కు కొత్త ముప్పు ఉన్నట్లు ఇంటిలిజెన్స్ వర్గాలు నిర్ధారించాయి.ఇప్పటి వరకు దేశంలోని ముఖ్యమంత్రుల్లో యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌కు మాత్రమే ≫2



## 3 నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు

**ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్‌సవాంగ్**

**విజయవాడ, మే31, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను జూన్ 3 నుంచి జూన్ 10వరకు నిర్వహిస్తారు. ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్‌సవాంగ్ విజయ వాడలో మీడియాకు ఈ విషయాన్ని వెల్లడిం చారు.గత ఏడాది సెప్టెంబరులో విడుదలైన గ్రూప్-1 మెయిన్ నోటిఫికేషన్ విడుదలయింది. ఈ ఏడాది జనవరిలో 8న ప్రిలిమ్స్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు జరిగిన 19 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించినట్లు గౌతమ్ సవాంగ్ తెలి పారు.మెయిన్స్‌కు 6,455 మంది అర్హత సాధిం చారన్నారు.జూన్ 3 నుంచి మెయిన్స్ పరీక్షలను 10 జిల్లాలోని 11 కేంద్రాల్లో ≫2

1-6Pg4 :Layout 1 6/1/23 12:41 AM Page 1



వార్త

నాలుకను అదుపులో ఉంచితే ప్రపంచమే నీ వశం అవుతుంది.

-సత్యసాయి బాబా

# పెరుగుతున్న పేదరికం

ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. మరొకపక్క పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశ సంపదలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం వేళ్లమీద లెక్కపెట్టగలిగే గుప్పెడు మంది చేతిలో చిక్కుకున్నదని నివేదికలు వెల్లడిస్తున్నాయి. చివరకు కరోనా కష్టకాలంలో పేదలు జీనోపాధి కోల్పోయి, అర్థాకలితో అల్లాడుతూ మరింత దారిద్ర్యంవైపు నెట్టబడితే లక్ష్మీపుత్రులు మాత్రం రోజుకూ వందలాది కోట్ల ఆదాయాన్ని ఆ సమయంలో పెంచుకున్నారంటే అర్థం చేసుకోవచ్చు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా కూడా ఈ అంతరాయం పెరిగిపోతున్నట్లు అనేక అధ్యయనాల్లో స్పష్టమయింది. మనిషి ఆకలితో అలమటించే పరిస్థితిని రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం కష్టసాధ్యమేనని తాజాగా ఐక్యరాజ్యసమితి నివేదిక వెల్లడిస్తున్నది. 2030నాటికి ఆకలి సమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడు సంవత్సరాలు మాత్రమే మిగిలి ఉంది.అయితే యేటా ఆకలితో అల్లాడిపోతున్న వారి సంఖ్య పెరిగిపోతుండడంతో ఈ లక్ష్యసాధన కనుచూపు మేరలో కన్పించడం లేదు. 2021లో ప్రపంచవ్యాప్తంగా ఎనభైరెండు కోట్లమందికిపైగా ఆకలి సమస్యను ఎదుర్కొన్నారు.ఆ సమస్యను పూర్తిగా రూపుమాపాలని 2015లో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. అప్పటి నుంచి ఆకలిబాధితుల సంఖ్య తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు చెప్తున్నా ఆనాటికంటే పద్దెనిమిది కోట్ల మంది ఎక్కువయ్యారు. 2019లోకరోనా రక్కసి విజృంభణతో దాదాపు పదిహేను కోట్లమంది అధికమైనట్లు రికార్డులు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద ప్రపంచంలో ప్రతిముగ్గురిలో ఒకరు అంటే దాదాపు 230 కోట్ల మందికిపైగా ఏదోరకమైన ఆహారభద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ప్రపంచంలో ఇదేపరిస్థితి కొనసాగితే 2030 నాటికి ప్రపంచ జనాభాలో ఎనిమిదిశాతంపైగా పోషకాహారాల లోపానికి గురవుతారని నివేదికలో స్పష్టమవుతున్నది. అదే పరిస్థితి వస్తే 2015 నాటి స్థాయికి తిరిగి చేరుకుంటామని ఆ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం మీద సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతుండడం తీవ్రప్రభావం చూపుతున్నది. ఏదిఏమైనా ఒక వైపు సంపన్నుల సంపదమరింత పెరిగిపోతుండడంపేదల సంపాదన దారుణంగా పడిపోతున్నదనేది వాస్తవం.ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్ తదితర దేశాల్లో ధనికుల సంపద ఇరవైయేళ్లలో పదిహేను శాతం పెరిగింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియా దేశాల మహిళలపై వివక్ష తీవ్రంగానే ఉంది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చేకూలి మహిళలకు ఇవ్వడం లేదు. వేతనాల చెల్లింపులో వివక్ష భారత్‌లోనే ఎక్కువగా ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అనేక కంపెనీలు బాలికలతో తక్కువ వేతనాలతో పనిచేయిస్తున్నారు. బాల కార్మికుల వెట్టిచాకిరి జరుగుతున్నతీరుపై ఎన్నోసార్లు కమిటీలు నివేదికలు అందించాయి. కానీ చట్టపరంగా ఏదో నామమాత్రంగా చర్యలుతీసుకుంటున్నారే తప్ప ఈ బాల కార్మిక వ్యవస్థను రూపుమాపలేకపోతున్నారు. దక్షిణాసియా, కొన్ని ఆఫ్రికా దేశాల్లో పేదరికం ఛాయలు చాలా తీవ్రంగానే ఉన్నాయి. ప్రపంచంలోనే పేదలు అధికంగా దక్షిణాసియా,సబ్‌సహారా ఆఫ్రికా దేశాల్లోనేఉన్నారు.రెండు దశాబ్దాల క్రితం లెక్కలు పరిశీలిస్తే ఆ దేశాల్లో జనాభా ఆనాటి నుంచి ఎంతపెరిగిందో పేదల సంఖ్య కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నది. భారత్‌లో కొంత పరిస్థితి మెరుగ్గా ఉన్నా పేదరికంపై పోరాటం చేస్తూ పెద్దఎత్తున లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తూ వివిధరకాల పథకాలను రూపొందించి అమలుచేస్తున్నా ఆశించినమేరకు ఫలితాలు కన్పించడంలేదు. స్వల్పవృద్ధి సాధించడం తప్ప పేదరికాన్ని ఆశించినస్థాయిలో నిర్మూలించలేకపోతున్నారు. పేదల కుటుంబాలకు ఆకలిబాధలు లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నో సబ్సిడీపథకాలు అటుకేంద్రం, ఇటురాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ఇందులో అతిపెద్దది. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకంకింద లబ్ధిపొందుతున్నారు. కానీ యేడాదియేడాదికి ఈ పథకంకింద లబ్ధిపొందేవారి సంఖ్య పెరుగుతుండడం పేదల సంఖ్య పెరుగుతుందని సంకేతాలు ఇస్తున్నది.కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు మరోలా ఉన్నాయి. గ్రామీణాభివృద్ధి సంస్థ లెక్కలకు ప్రజాపంపిణీ సంస్థ లెక్కలకు పొంతన ఉండడంలేదు. రెండూ ప్రభుత్వ విభాగాలే అయినా ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ వ్యవస్థ రికార్డుల ప్రకారం పేదల సంఖ్య ఊహించని విధంగా పెరిగిపోతున్నది. ఇక 1995లో ప్రారంభించిన మధ్యాహ్నభోజనం పథకం కింద దాదాపు పది,పన్నెండు కోట్ల మందికిపైగా పిల్లలకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నారు. ఇలాంటి ఎన్నో పథకాలకు లక్షలాది కోట్ల రూపాయల వ్యయం చేస్తున్నా పేదరికంపై పోరాటం ఆశించినస్థాయిలో ఫలితాలు ఇవ్వడంలేదు.పేదరికం దాన్నంతతట అదే తగ్గిపోతుందనుకోవడం కూడా ఒక భ్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్రపోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం టాంజేనియా అనుభవం చెప్తున్నది. ప్రభుత్వ విధానాలు ఇందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపదపంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు వైద్యసేవల విస్తరణ, విద్య, తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

నాలుక నుండి జారిన ఒక దురదృష్టకరమైన మాటను, ఆరు గుర్రాలతోనైనా వెనక్కు రాబట్టలేం.



గోల్డ్‌స్మిత్

మంచి పనిని మించిన పూజ లేదు. మానవతను మించిన మతం లేదు.



అంబేద్కర్

# రాజదండంపై ఇంత రాజకీయమా?

*దేశ ప్రతిష్ట-గౌరవాన్ని పెంచే ప్రతీకలను, చిహ్నాలను రాజకీయాలకు అతీతంగా గుండెల్లో దాచుకోవడం ప్రతిపౌరుడి ప్రాథమిక కర్తవ్యంగా భావించినప్పుడే దేశ ఔన్నత్యం పెరుగుతుంది. భవి ష్యత్ ఉజ్వలంగా వెలుగుతుంది. స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. రాజకీయ లబ్ధికోసం వెంపర్లాడటం సంకుచిత స్వభావమే తప్ప మరొకటి అనిపించుకోదు. ఐదు మిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో, ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటుతో దూసుకుపోతున్న భారతదేశం మరింత ఉజ్వలంగా, తలమానికంగా నిలిచేలా ఎదిగేందుకు అన్ని రాజకీయపక్షాలు పాటుపడతాయని, ఆకాంక్షిద్దాం. రేపు భారత్‌దే అని గుండెల నిండా ఊరిపి పీల్చుకుందాం. రాద్ధాంతాలకు సమయమిది కాదని చాటుదాం.*



పుష్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భవ్యమైన, రాజసం ఉట్టిపడుతున్న నూతన పార్లమెంట్ భవనంలో 'సెంగోల్' రాజదండానికి సముచిత స్థానం కల్పించడంపై పెద్దరాజకీయ రగడ కొనసాగింది. ఇంకా కొనసాగుతూఉంది. ఇది విషాదం,విచిత్రం. దేశ సంస్కృతి, సంప్రదాయ పరంపరంగా వేల సంవత్సరాలుగా వస్తున్న విధానంలో భాగంగా అందిన అధికార మార్పిడి చిహ్నం సెంగోల్ పట్ల ఇంత విముఖత, వ్యతిరేకత వ్యక్తం కావడం విడ్డూరం. ఏకంగా 21 రాజకీయ పార్టీలు దేశ నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవాన్ని బహిష్కరించడం బాధాకరం. ఎందరో హృదయాల్ని ఈ ఘటన గాయపరిచింది. రాజకీయం వేరు, దేశ, రాష్ట్ర పరువు, ప్రతిష్టగౌరవం వేరు అనిభావించిన అసంఖ్యాకులు ఖేదపడ్డారు. ప్రజాస్వామ్య పవిత్రను మందిరంగా భావించే పార్లమెంటు నూతన భవన ప్రారంభోత్సవాన్ని పట్టించుకోకుండా, మీడియాలో నానా రకాలవ్యాఖ్యలు చేస్తూ ఆ భవనాన్ని'శవపేటిక'తో పోలుస్తూ మాట్లాడటం, సామాజిక మాధ్యమాల్లో మరింత శృతిమించి వ్యవహరించడం వారికెవరికీ శోభనివ్వలేదు. ఇవ్వదు కూడా. ఈ అంశంపై ఏకమైన ప్రతిపక్షాలు కట్టిన జట్టును ఇలాగే కొనసాగించి వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మోడీని-బిజెపిని ఓడించాలని సంకల్పం చెప్పుకోవడం చిత్రవిచిత్రంగా ధ్వనించింది. కాని అప్పుడే ఆ జట్టులో బీటలు ఏర్పడటం గమనార్హం. నూతన పార్లమెంట్ భవనాన్ని ప్రధాని గాక రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే ప్రారంభింపచేయాలని తొలుత పట్టుపట్టారు. దేశ ప్రథమపౌరురాలిని కాదని ప్రధాని ఎలా ప్రారంభిస్తారని ప్రతిపక్షాలు ఒంటికాలిపై లేచాయి. కారాలు, మిరియాలు నూరాయి. అయితే అనూహ్యంగా కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రారంభోత్సవానికి నాలుగు రోజుల ముందు మీడియా, పత్రికా ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి 1947 ఆగస్టు 14న రాత్రి అప్పటి ప్రధాని పండిట్ నెహ్రూ అందుకున్న అధికార మార్పిడికి చిహ్నామైన 'సెంగోల్'ను అదే రోజు ప్రధాని స్పీకర్ స్థానం సమీపంలో ప్రతిష్టిస్తారని ప్రకటించడంతో ప్రతిపక్షాలు మరింతగా అగ్గిమీద గుగ్గిలంలా చిటపటలాడాయి. తీవ్రంగా చిర్రుబుర్రులాడాయి. అంతేగాక 'శవపేటిక' రాజకీయ తీవ్రతను పెంచాయి. చివరికి సెంగోల్ ఓ బోగస్ అని దురుసుగా నోరు పారేసుకున్నారు. నాస్తిక వాది సంశయవాది నెహ్రూ 75ఏళ్ల క్రితం శాస్త్రోక్తంగా సెంగోల్‌ను అందుకున్నారన్న ప్రకటనను కొట్టిపారేశారు. కట్టుకథ అల్లి ప్రచారం చేస్తున్నారని తీవ్రంగా దుయ్యబట్టారు. దూషణలకు దిగారు. అయితే ఆనాటి కొన్ని చిత్రాలు, ప్రమాణాలు, పత్రాలు తమిళనాడులోని ఆదీనం (మఠం)లోని స్వాములు చరిత్రను తవ్వితీసి చూపడంతో ప్రతిపక్షాలు ఆగ్రహజ్వాలలు కొంత చల్లబడినా పూర్తిగా సమిసిపోలేదు. ఆజాదీకా అమృత్ మహోత్సవం వేళ, ప్రపంచమంతా భారతదేశంవైపు చూస్తున్న సందర్భంలో గొప్ప జాతీయ వేడుకను ద్విగుణీకృత ఉత్సాహంతో గొప్ప ఉత్సవంలా



జరుపుకోవలసిన వారు ఇలా రాజకీయ ఆధిపత్యం కోసం బజారుకెక్కడం ప్రజలెవరు జీర్ణించుకోలేకపోయారు. గత 76 ఏళ్లుగా ప్రజల కెవరికీ తెలియని చరిత్రను, సంప్రదాయ సంస్కృతికి, అధికార మార్పిడికి ప్రతీక-చిహ్నాన్ని ఇలా అగౌరవపరుస్తూ కీచులాటకు దిగడం విలువల్ని మంటగలపడమే తప్ప మరొకటి కాదు. నిష్పక్షపాత పాలన, ప్రవర్తనను నిరంతరం పాలకులకు గుర్తుచేసే చిహ్నం సెంగోల్ అని తమిళంలోని అర్థ తాత్పర్యాలని పండితులు, విజ్ఞులు, చరిత్ర తెలిసిన వారు ఆ సెంగోల్‌ను తయారు చేయించిన ఆదీనం (మఠం) స్వాములు చెప్పినా, సాక్ష్యాలు, చిత్రాలు చూపినా ప్రతిపక్షాలు మాత్రం తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లని వాదిస్తూనే ఉండటం, గొంతు పెంచి మరీ వినిపించడం వింతగా ధ్వనించింది. ప్రపంచంలో ఏ దేశంలోనైనా తమ దేశం ఆచరించే మతపద్ధతులు కొన్ని రాజకీయాల్లో ప్రతిఫలిస్తాయి. ఇటీవల బ్రిటిష్ రాజు పట్టాభిషేకం సందర్భంగా వేల సంవత్సరాల క్రైస్తవమత సంప్రదాయ క్రతువు కనిపించింది.కదా? మతాతీత పూర్తి లౌకిక సమాజం ఎక్కడాలేదు. ముఖ్యంగా తూర్పుదేశాల్లో దీన్ని ఊహించలేం. కాని కుహనా లౌకికవాదులు మాత్రం ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ ఉండటం నిజంగా విచారకరం. అది ప్రజాప్రయోజనాలకు గాక వారి స్వప్రయోజనాలకు మాత్రమే ఉపకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజలు మనోభీష్టమే కీలకమన్న వాస్తవాన్ని కుహనా లౌకికవాదులు గ్రహించకపోవడం ఓ రకంగా అజ్ఞానమే! దేశంలో వేల సంవత్సరాలుగా ప్రజాస్వామ్య పవనాలు వీస్తున్నాయని, గణరాజ్యాలు గొప్పగా ప్రజాస్వామ్యాన్ని గౌరవించి కాపాడాలని చరిత్ర ఘోషిస్తున్నా, దాని కొనసాగింపుగానే సెంగోల్ అని స్పష్టంగా బోధపడుతున్నా, 'సెక్యులర్' ముసుగులో యుద్ధం చేయడం ఏమాత్రం సమంజసంకాదు. వాస్తవానికి ఉత్తర, దక్షిణ భారత ప్రజల్ని సెంగోల్ 1947లోగాని, వర్తమానంలో గాని మానసికంగా ఒకటి చేసింది, కలిపింది. ఆ శక్తి సహజసిద్ధంగా దానికుంది. అంతటి శక్తిమంతమైన వారధిని చిహ్నాన్ని ప్రతీకను తులనాడుతూ మాట్లాడటం, కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం సంస్కారమనిపించుకోదు. ప్రజాస్వామ్యంలో ప్రమాణాలు, తర్కం, హేతుబద్ధత, చాలాకీలకం. ఇవే ప్రజల సాధికారతను సజీవంగా నిలుపుతాయి. ప్రతిపక్షాలు సెంగోల్ విషయంలో ప్రమాణాలు, సాక్ష్యాలు, తర్కం, హేతుబద్ధతను తుంగలో తొక్కడానికి ప్రయత్నించడం, ఏమాత్రం విజ్ఞత గల చర్య అనిపించుకోదు. 76ఏళ్లు కనిపించని, అనామకంగా అగౌరవ పద్ధతిలో పడి ఉన్న రాజదండాన్ని ధర్మదండాన్ని ఇప్పుడు వెలుగులోకి తీసుకొచ్చి ఒకప్పుడు నెహ్రూ అందుకున్న తరహాలోనే ఇప్పటి ప్రధాని మోడీ అందుకోవడాన్ని ఆహ్వానించాల్సింది పోయి ఆగ్రహించడం, ఆక్షేపించడం ఏరకంగా ఆమోదనీయమవుతుంది? దేశ ప్రతిష్ట-గౌరవాన్ని పెంచే ప్రతీకలను, చిహ్నాలను రాజకీయాలకు అతీతంగా గుండెల్లో దాచుకోవడం ప్రతిపౌరుడి ప్రాథమిక కర్తవ్యంగా భావించినప్పుడే దేశ ఔన్నత్యం పెరుగుతుంది. భవిష్యత్ ఉజ్వలంగా వెలుగుతుంది. స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. రాజకీయ లబ్ధికోసం వెంపర్లాడటం సంకుచిత స్వభావమే తప్ప మరొకటి అనిపించుకోదు. ఐదు మిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థతో, ప్రపంచంలోనే అత్యధిక వృద్ధిరేటుతో దూసుకుపోతున్న భారతదేశం మరింత ఉజ్వలంగా, తలమానికంగా నిలిచేలా ఎదిగేందుకు అన్ని రాజకీయపక్షాలు పాటుపడతాయని, ఆకాంక్షిద్దాం. రేపు భారత్‌దే అని గుండెల నిండా ఊరిపి పీల్చుకుందాం. రాద్ధాంతాలకు సమయమిది కాదని చాటుదాం. ●

# చిన్నారుల భవిష్యత్తు అంధకారమేనా?



రాము కిష్టయ్య
సంగనభట్ల

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యేటాకోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యావ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులుగానే ఉండిపోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కరాణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు, బాలల తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడిపడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్తోమత లేక ఎందరో పేద తల్లి దండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాలలోపు పిల్లందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగంలోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసిపిల్లల బంగారు కలలు చెదిరిపోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక



చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతాసౌకర్యాలను కల్పించకపోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజ్యాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగచేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించుకోవడం అపరాధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియమించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశించింది. కఠిన చట్టాలు ఎన్నిఉన్నా చాలా మంది పిల్లలు బాలకార్మికులుగానే మిగిలిపోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలిపోతున్నది. ప్రపంచ బాలకార్మికుల్లో మూడవ వంతు మంది మనదేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి.ఐదు నుండి15 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.పాఠశాలలో నమోదుకాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువులపండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ 2003 సంవత్సరం నవంబర్ 4నుండి 29వరకూ బడిబయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలోచేర్పించే బృహత్‌కార్యక్రమాన్నిఅమలుచేశారు. ఆ తర్వాత ఏటా ఆకార్యక్రమాన్ని అమలు చేస్తూనే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నట్లు చెబుతున్నా బాలకార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి,నిర్బంధ ప్రాథమికవిద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసిఉంది.ముందుగావారి తల్లిదండ్రులకు చదువుపట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటుచేయాలి.నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలుచేయాలి. పిల్లల సంపాదనపై ఆధారపడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి. ●

# ప్రజావాక్కు



## శ్రుతిమించుతున్న ఫీజుల దందా!

**కార్పొరేట్** పాఠశాలల ఫీజుల దందా శృతిమించుతోంది. తల్లిదండ్రులపై ఇష్టానుసారంగా ఫీజుల భారాన్ని మోపుతున్న కార్పొరేట్ పాఠశాలలు ఇప్పుడు కొత్తగా నెలవారీ ఫీజులపై కూడా ఫైన్‌లు విధిస్తుండడం దారుణం. చెప్పేది మామూలు చదువే అయినా విద్యాసంస్థలకు ఇంటర్నేషనల్, కార్పొరేట్, టెక్నో అన్న పేర్లు పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల భారం ఎక్కువగా ఉన్నప్పటికీ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు వాటిలోనే చదివిస్తున్నారు. డొనేషన్స్, వార్షికఫీజులు చెల్లిస్తూనోట్‌బుక్స్, యూనిఫాం, షూస్, తదితర సామాగ్రికూడా అక్కడే కొనేలా నిబంధనలు ఉన్నాయి. యాజమాన్యాలు ఇప్పటికే తిరుపతిరావు కమిటీ సూచనలను ఉల్లంఘిస్తూ యేటా 15నుంచి20 శాతం ఫీజులను పెంచుతున్నాయి. కంప్యూటర్ ప్రాజెక్ట్ వర్క్, ఇండస్ట్రియల్ విజిట్ అంటూ అదనంగా వసూలుచేస్తోంది. నెలవారీ ఫీజుల చెల్లింపులు కొంత ఆలస్యమైతే ఫైన్ వసూలు చేస్తున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## అమరావతి మరిచారా?

**నూతన** పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా ప్రధాని ప్రజాకాంక్షల ప్రతిబింబంగా అభివర్ణించారు. మరి ఇదే ప్రధాని ఏడుసంవత్సరాల క్రితం విజయదశమిరోజున రాజధాని లేని, విడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కి నూతన రాజధానిగా అమరావతిలో భూమిపూజ నిర్వహించి పలు హామీలు గుప్పించారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తామని ఎన్నికల సందర్భంలో హామీ ఇచ్చారు.ఆతర్వాత అమరావతిపురోగతిని పట్టించుకున్న పాపాన పోలేదు.రాష్ట్ర పాలకుల బాధ్యతారాహిత్య దుందుడుకు నిర్ణయాలను ఏదశలోనూ అడ్డుకోలేదు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండుసార్లు అధికార పర్యటనకు వచ్చిన ప్రధాని అమరావతి పురోగతిని కనీసం విచారించలేదు.

-జి.భారతిదేవి, ఏలూరుజిల్లా

## నడుం బిగించాలి

**భూతాపం** అనుకున్నదానికంటే వేగంగా పెరుగుతుందని, పరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచంలో యేటా 560ఘోర విపత్తులు చోటుచేసుకుంటాయని ఐక్యరాజ్యసమితి తాజా నివేదిక హెచ్చరించింది. వ్యవసాయం, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, తవ్వకాలు కారణంగా యేటాలక్షల ఎకరాల్లో అడవులు కనుమరుగవుతున్నాయి.అడవుల పరిరక్షణ పట్లప్రజల్లో అవగాహన పెంచి వాటిని కాపాడేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆత్మవంచన తగదు

**దళిత** ఎమ్మెల్యేలకు అవమానం జరిగితే వైకాపాలోని అగ్రవర్ణ నేతలు స్పందించడంలేదని ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి వాపోతున్నారు.మాస్క్ అడిగిన నేరానికి దళిత డాక్టర్ సుధాకర రావుని పిచ్చివాడని ముద్రవేసి వేధింపులకు గురి చేశారు.ఒక దళిత డ్రైవరును కిరాతకంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీకి అధిష్టానం ఆశీస్సులతో వైకాపాశ్రేణులు బ్రహ్మరథం పడుతున్నారు.ఇసుక అక్రమరవాణాను అడ్డుకున్న ఓదళిత యువకుడికి శిరోముండనం చేసి అవమానించారు. ఎంతో మంది దళితుల భూములను దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటున్నారు. ఎస్సీ,ఎస్టీ, ఉపప్రణాళిక నిధులను దారి మళ్లించారు. చిత్తూరు జిల్లాలోనే దళితులు ఎన్నోరకాల వేధింపులకు గురవుతున్నారు. దళితుల సంక్షేమానికి గత ప్రభుత్వం అమలు పరిచిన 27 పథకాలు రద్దు చేశారు. మరి నారాయణస్వామికి ఇవేమీ దళితులకు జరిగిన అవామానంగా కనపడలేదా?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## జన్‌కి బాత్ వినాలి

**ఎప్పుడూ** కాకపోయినా అప్పుడప్పుడు అయినా పాలకులు ప్రజల వద్దకు వారు నివసించే చోటుకివెళ్లి మాట్లాడితే వారి కష్ట సుఖాలు తెలుస్తాయి. వారి స్థితిగతులు ప్రత్యక్షంగా చూసే అవకాశం కలుగుతుంది. పూర్వకాలంలో మహారాజులు చక్రవర్తులు ప్రజలు ఎలాజీవిస్తున్నారో తమ పాలనలో వారు సుఖంగా సంతోషంగా ఉంటున్నారో లేదో తెలుసుకోవడానికి మారువేషాల్లో వీరి వద్దకువెళ్లేవారు. అవసరమైన సాయం వెంటన చేసేవారు. ఇలాంటి చేతలతోఆనాటి పాలకులు ప్రజలకు చేరువయ్యేవారు. అయితే నేటి పాలకులు ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు చేస్తున్నారు. పేద ప్రజలకు దూరంగా ఉంటున్నారు. విదేశాలకు వెళ్లి తిరుగుతున్నారు. మాటలతోనే కాలాన్ని వెళ్లబుచ్చుతున్నారు. మాటలతో ప్రజలను మాయచేస్తున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## చెట్ల నరికివేత తగదు!

**రాష్ట్రంలో** ముఖ్యమంత్రి పర్యటిస్తున్న ప్రాంతాల్లో అధికార యంత్రాంగం చెట్లను విచక్షణారహితంగా నరికి వేయించడం సరికాదు. గతంలో ఎప్పుడూ ఇలా చెట్లను నరికివేసిన ఉదంతాలు లేవు.అసలు చెట్లవలన వచ్చే ఇబ్బంది ఏమిటి? అంత భద్రతా సమస్యలు ఉన్నాయనుకుంటే రాష్ట్ర సచివాలయం నుంచి బటన్ నొక్కి ప్రజలకు సందేశం ఇవ్వవచ్చు. గత ప్రభుత్వాలు కట్టినవేదిక,భవనాలేకాకుండా నాటించిన చెట్లను కూడా నరికివేసే అధికారం ఎవరిచ్చారు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

# జల వనరులే జీవకోటి పునాదులు

బి.మధుసూదనరెడ్డి

దేశవ్యాప్తంగా 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 2018-19లో కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నాయకత్వంలో శాస్త్రీయంగా నీటి వనరుల గణనను చేపట్టి పలు ఆసక్తికర ప్రజాప్రయోజన విషయాలను వెల్లడించింది. ఇండియాలో మొత్తం 24.25 లక్షల జలవనరులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. ఇందులో 97.1 శాతం గ్రామీణ ప్రాంతాల్లో, 2.9 శాతం పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయని తేలింది. దేశ జలవనరుల్లో 55.2 శాతం ప్రైవేట్, 44.8 శాతం జలవనరులు ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో ఉన్నాయి. భారత జలవనరుల్లో అత్యధికంగా 31 శాతం వనరులు పశ్చిమ బెంగాల్‌లోనే ఉన్నట్లు తెలుస్తున్నది. అదే క్రమంలో యూపీ 10 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అసొం రాష్ట్రాల్లో దాదాపు 1.7 లక్షల జల వనరులు ఉన్నాయి. జార్ఖండ్, తమిళనాడులో ఒక లక్ష వరకు జలవనరులు ఉన్నాయని తెలుస్తున్నది. దేశంలో ఉన్న మొత్తం జల వనరుల్లో 63శాతం వరకు నీటి వనరులు ఈ ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నాయని, 90.5 శాతం వాటార్ బాడీస్ 13 రాష్ట్రాల్లో నెలకొని ఉన్నాయని తెలుస్తున్నది. నీటి నిల్వకు అవసరమైన కట్టలు కట్టడం అడ్డుగోడలు సహజంగా లేదా మానవ నిర్మితంగా ఏర్పడి పళ్లెం లాంటి ఆకారాన్ని జలవనరుగా నిర్వచించవచ్చు. జీవవైవిధ్య సహకారం, జీవనోపాధి, ఆహార భద్రత, వరదల కట్టడి, నీటి సమతుల్యత కాపాడడానికి జలవనరులు ఎంతగానో తోడ్పడుతున్నాయి. ఒకప్పుడు నీటి సంపద మెండుగా ఉన్న భారతంలో జనాభా విస్ఫోటనం, ప్రణాళికారహితం పట్టణీకరణ పలు రెట్లు పెరగడంతో నీటి ఒత్తిడి క్రమంగా పెరుగుతూ రానున్న రోజుల్లో అత్యంత ప్రమాదకర స్థాయికి చేరనుందని హెచ్చరిస్తున్నారు. దేశంలో లభ్యమవుతున్న నీటిలో 70 శాతం వరకు మానవ వాడకానికి అర్హతను కోల్పోయి విషపూరితం అవుతున్నది. జాతీయ జల వనరుల గణన అధ్యయనంలో సహజ మానవ నిర్మిత నీటి వనరుల పరిమాణం,వాడకం, దురాక్రమణ, నీటి నిల్వ సామర్థ్యం, నీటి మూలాలు, పునరుద్ధరణ పనులు లాంటి పలు ప్రధాన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ జాతీయ నివేదికలో దేశ జలవనరుల వివరాలు, రాష్ట్రాల వారీగా వివరాలు అధ్యయనం చేయబడ్డాయి. నీటి వనరులతో వ్యవసాయం, పరిశ్రమలు, వినోద ప్రాంగణాలు, గృహ అవసరాలు, మత సంబంధ, భూగర్భ జలాల రీచార్జ్ లాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి. మంచు కొండలు కరగడం, ప్రవాహాలు, వర్షపు నీరు, డ్రైనేజ్ వాటర్, ట్యాంకులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లు, సరస్సులు మొదలగు సహజలేదా మానవ నిర్మిత జలవనరులుగా పేర్కొనబడుతున్నాయి. భారత జలవనరుల్లో 59.5 శాతం చెరు



వులు, 15.7 శాతం ట్యాంకులు, 12.1 శాతం జలాశయాలు, 2.5 శాతం ఇతర వనరులు, కేవలం 23000 సరస్సులు ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. జలాశయాల్లో పశ్చిమ బెంగాల్, చెరువుల్లో ఆంధ్రప్రదేశ్, చెక్ డ్యామ్‌ల్లో మహారాష్ట్ర, సరస్సుల్లో తమిళనాడు ముందంజలో ఉన్నాయని తెలుస్తున్నది. మహారాష్ట్రలో 93 శాతం నీటి వనరులు చెక్ డ్యామ్‌ల రూపంలోనే ఉండగా 96,343 వనరులు గ్రామీణంలో, కేవలం 719 మాత్రమే పట్టణ ప్రాంతాల్లోఉండటం గమనించారు. ప్రపంచ దేశాల్లో అత్యంత నీటి ఒత్తిడి కలిగిన దేశాల్లో భారతదేశం నిలవడం విచారకరం. ప్రపంచ జనాభాలో 18శాతం కలిగిన భారతదేశంలో నాలుగు శాతం మాత్రమే మంచినీటి వనరులున్నాయి.దేశంలోని నీటిలో 80శాతం వ్యవసాయానికి వినియోగపడుతూ, మిగిలినవి గృహ అవసరాలకు ఉపయోగించబడుతున్నాయి.ఇండియాలో 1951 వివరాల ప్రకారం వార్షికనీటి సగటు అందుబాటు 5,000క్యూబిక్ మీటర్లు.2001లో 1,816 క్యూబిక్ మీటర్లు, 2011లో 1,545 క్యూబిక్ మీటర్స్. 2021లో 1,486 క్యూబిక్ మీటర్లు ఉండగా, 2031 నాటికి 1,367క్యూబిక్ మీటర్లకు పడిపోనున్నదని సెంట్రల్ వాటర్ కమిషన్ తేల్చింది. అందుబాటులో ఉన్న నీటివనరులు కాలుష్యం,అతి వినియోగం,ప్రతికూల వాతావరణాల కారణంగా నీటి ఒత్తిడి పెరుగుతోంది. దేశవ్యాప్తంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అత్యధికంగా సౌత్ 24పరగనాస్ జిల్లాలో అత్యధికంగా 3.56 లక్షల జలవనరులు,ఎపిలోని అనంతపూర్‌లో జిల్లాలో 50,537,పశ్చిమబెంగాల్ లోని హౌరాజిల్లాలో 37,301 నీటివనరులు అధికంగా ఉన్నాయని తెలుస్తున్నది.దేశ జలవనరుల్లో 9.6శాతం గిరిజనప్రాంతాల్లో, 8.8శాతం వరద ప్రమాదప్రాంతాల్లో, 7.2శాతంకరవుప్రాంతాల్లో, రెండు శాతం నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో, 0.7శాతం ఎడారి ప్రాంతాల్లో, మిగిలిన 71.7 శాతం వనరులు ఇతర ప్రాంతాల్లో ఉన్నాయని నివేదిక స్పష్టం చేసింది. దేశ జలవనరుల్లో 78శాతం మానవ నిర్మిత, 22శాతంసహజంగా ఏర్పడినవిగా గుర్తించారు. భారతదేశంలో విస్తరించనున్న 24.25 లక్షల వనరుల్లో 83.7 శాతం జలవనరులు మాత్రమే మానవవినియోగానికి ఉపయుక్తంగా ఉన్నాయి.మిగిలిన 16.3శాతం జలవనరులు ఎండిపోవడం, పూడికతో నిండిపోవడం, పునరుద్ధరణకు వీలుకాని స్థితిలోకి జారడం, లవణశాతం అధికం కావడం, పారిశ్రామిక వ్యర్థాలతో కలుషితం కావడంతో మానవ వినియోగానికి అర్హతను కోల్పోయాయి.వాటర్ బాడీస్ సెన్సెస్‌తో లభించిన వివరాలతో నీటి వనరుల పరిరక్షణ, స్వార్థపూరిత దుర్వినియోగ కట్టడి,సరైన అవసరాలకు మాత్రమే వాడుకోవడం, పునరుద్ధరణకు అడుగులు పడడం,చట్టాలఅమలుతో కాపాడడం లాంటి లక్ష్యాలను అధిగమిస్తూనే ఆర్థిక, సామాజిక, పర్యావరణ సుస్థిరత సాధనకు కూడా ఉపయుక్తంగా ఉంటుంది. నీటివనరుల సుస్థిర నిర్వహణకు నీటివనరుల గణన వినియోగపడుతుంది. జలం లేనిదే జీవం లేదు.జలమే సమస్త జీవుల ప్రధాన అవసరం. జలవనరుల ప్రాధాన్యాన్ని అవగాహన చేసుకొని నీటి వనరులను కాపాడుకోవడం,జలకాలుష్యాన్ని కట్టడిచేయడం, నీటిని పొదుపుగా వాడుకోవడం, పూడికతీతను తరుచుగా చేయడం, చెక్ డ్యామ్‌లను నిర్మించడం,వర్షపు నీటిని ఒడిసిపట్టడం,చెరువు కట్టల్ని బలోపేతం చేయడం లాంటి పలు జాగ్రత్తలు తీసుకోవాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

వార్త

గురువారం, 1 జూన్, 2023




# వైఎస్సార్సీపీ పాలన ఏడాది నిండకుండానే కోవిడ్, వానలు, వరదలు

## ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార బాధ్యతలు చేపట్టి ఏడాది నిండడానికి రెండు నెలల ముందు కోవిడ్-19 మహమ్మారి దేశాన్ని చుట్టుముట్టింది దాన్ని కట్టడి చేయడానికి దేశవ్యాప్తంగా 2020 మార్చి 24 నుంచి తొలి దశ లాక్‌డౌన్ అమలులోకి వచ్చింది. అప్పటికి పది మాసాలుగా సామాన్య ప్రజానీకానికి అవసరమైన కొత్త పథకాలతో ముందుకు పరుగులు తీస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఎదురైన మొదటి అడ్డంకి ఇది అయితే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ప్రజలను పీడిస్తున్న కరోనా వైరస్ అత్యధిక ప్రజానీకానికి సోకకుండా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో తీసుకున్న చర్యలు మంచి ఫలితాలనిచ్చాయి. అప్పటికే పేదలు, దిగువ మధ్యతరగతి జనం కోసం అమలులోకి వచ్చిన ఆర్థిక సమాయ పథకాలకు అదనంగా కోవిడ్ లాక్‌డౌన్ కాలంలో పేదలకు ఉచిత రేషన్ వంటి తక్షణ తోడ్పాటు కార్యక్రమాలను వైఎస్సార్సీ సర్కారు ప్రవేశపెట్టింది. కోవిడ్-19 సృష్టించిన అనుకూల పరిస్థితులు ఏపీలో సామాజిక ఆర్థిక సంక్షోభాలకు దారితీయకుండా జాగరూకతతో చలన శీలతతో ప్రజలను ఆదుకోవడం మిగినిన అన్ని రాష్ట్రల కాన్నా ముందు నిలబడింది. ఈ వాస్తవాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం గుర్తించి ఆంధ్రప్రదేశ్ సర్కారును ప్రశంసించింది. లాక్‌డౌన్ వల్ల సాధారణ ప్రజాజీవితం స్తంభించింది. మామూలు ఉత్పత్తి, సేవలు వంటి ఉత్పాదక కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల్లో ఆదాయం కొల్పోయిన పేదలకు వైఎస్సార్ కాంగ్రెస్ సర్కారు అండగా నిలిచింది. మధ్య దళారులు లేని నగదు బదిలీ మిగతా 7లో





ఆర్కేబీచ్‌లో ఉన్న సి హారియర్ మ్యూజియంను జిల్లా కలెక్టర్ డా. ఎ.మల్లికార్జునతో కలిసి సందర్శించిన భారత నావికాదళ ప్రధాన అధిపతి అడ్మిరల్ ఆర్.హరికుమార్, ఈ కార్యక్రమంలో విఎంఆర్డీఏ అధికారులు, నావికాదళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## విశాఖ విమానాశ్రయంలో చంద్రబాబునాయుడుకు ఘన స్వాగతం పలికిన గంటా



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు బుధవారం ఉదయం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఘన స్వాగతం పలికారు.

## స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపిగా నాగేంద్రుడు బాధ్యతలు స్వీకరణ



విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర స్పెషల్ బ్రాంచ్ నూతన ఏడిసిపిగా ఈ.నాగేంద్రుడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ డా. సిఎం త్రివిక్రమ వర్మని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. 1985 బ్యాచ్‌నకు చెందిన ఈ నాగేంద్రుడు అనంతపురం జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు నిర్వర్తించి, బదిలీపై నగ ఏడిసిపి (ఎస్‌బి)గా వచ్చారు. పోలీసు శాఖలో పలు ప్రాంతాల్లో కీలక విభాగాల్లో బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉన్న నాగేంద్రుడు స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించాలి



- కాలేజీలు, హాస్టల్స్, హోటల్స్‌లో ప్రత్యేక డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలి
- డ్రగ్స్ వాడకంతో యువత భవిష్యత్తు అంధకారం : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

కాలేజీలు హాస్టల్స్ హోటల్స్ నందు అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి విద్యార్థులు మత్తు పదార్థాల వాడకాన్ని పూర్తిగా కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టర్ తన ఛాంబర్‌లో నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్స్టాన్సస్ (ఎన్‌డిపిఎస్) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల వినియోగం ఇందుకు గల కారనాలను విశ్లేషించి కట్టడి చేయాలని జిల్లా కలెక్టర్ పోలీస్, ఎస్ ఈ బ అధికారులను ఆదేశించారు. కాలేజీలు, హాస్టల్స్ హోటల్స్ నందు ఎక్కడి కక్కడ ప్రత్యేక తనిఖీలను నిర్వహించి కట్టడి చేయాలని అన్నారు. అన్ని కాలేజీల యాజమాన్యాలు తరచుగా తమ కాలేజీ ఆవరణలో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులను మత్తు పదార్థాలకు దూరంగా ఉండేటట్లు కౌన్సిలింగ్ చేయాలని అన్నారు. గంజాయి డ్రగ్స్ రవాణా చేసే వారిని జోన్ల వారీగా విభజించి వారందరిని కౌన్సిలింగ్ సెంటర్లకు పలిచి కౌన్సిలింగ్ చేయాలని అప్పటికి మారకపోతే పీడీ యాక్ట్ అమలు చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. డ్రగ్స్ ప్రభావం వలన తల్లిదండ్రులు కష్టపడి చదివించి గొప్పవాళ్ళను మిగతా 7లో

## రికార్డులు మెయింటెయిన్ చెయ్యాలి

హాస్టల్స్ నలువైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

- మహిళా పోలీసులు హాస్టల్స్‌ను సందర్శించి మహిళల సమస్యలు తెలుసుకోవాలి - నైట్ బీట్ సిబ్బంది ప్రతిరోజు రాత్రి హాస్టల్స్‌ను విజిట్ చేయాలి

మహిళా హాస్టల్స్ నిర్వాహకులతో సీపీ త్రివిక్రమ వర్మ సమావేశం




12లో

# రైల్వే సీనియర్ క్లర్క్ డిస్మిస్

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

వాల్తేరు డివిజన్ పరిధి లక్ష్మీపూర్ రోడ్డు స్టేషన్‌లో సీనియర్ క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న సంపత్తి రామచంద్రరావును విధులు నుంచి తొలగించినట్టు డీఆర్ఎం అనూప్‌కుమార్ సత్పతి తెలిపారు. 1997లో కలాసిగా విధుల్లో చేరిన రామచంద్రరావు సీనియర్ క్లర్క్‌గా ఎదిగారన్నారు. రైల్వే అధికారులపై తప్పుడు కేసులు పెట్టడం, సిబ్బందిని తప్పుతోవ పట్టించడం, అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ ఉండేవాడన్నారు. అవన్నీ రుజువు కావడంతో ఆయనను విధులు నుంచి తొలగించామన్నారు.



మెరిట్ సర్టిఫికెట్లు, అవార్డులు అందజేస్తున్న డిఆర్ఎం అనూప్ సత్పతి, ఇతర రైల్వే అధికారులు, అవార్డు గ్రహీతలు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## మట్టి తవ్వకాలను అడ్డుకున్న రైతులు

- పంట పొలాలు కాపాడండి...- చర్యలు తీసుకోండి

కాంగ్రెస్ నాయకులు యేసు డిమాండ్



12లో

## వరల్డ్ నో టోబాకో డే సందర్భంగా పోలీసులకు యోగా తరగతులు



12లో

## ఏపీ ఎఫ్‌యుఐడిసి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వైకాపా నేత వీసం



8లో





ఎమ్మెల్యే గణబాబు కుమారుని వివాహానికి హాజరైన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## ఎమ్మెల్యే గణబాబు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్



7లో

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు కేంద్రప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంచాలి



నక్కపల్లి, మే 31 ప్రభాతవార్త

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు కేంద్రప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంచాలని సంవత్సరానికి 200 రోజులు పనికల్పించాలని కోరుతూ బుధవారం నక్కపల్లి మండలంలోని దోసినాని లక్ష్మీపురం గ్రామంలో ఉపాధికూలీలతో ఎపిరైతుసంఘం అనకాపల్లి జిల్లాప్రధాన కార్యదర్శి అప్పలరాజు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేవిధంగా చట్టంలో ఉన్న సదుపాయాలను తగ్గించేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. గత బడ్జెట్లో లక్షకోట్లు కేటాయించాలని ప్రస్తుతం కూలీల సంఖ్య పెరిగిందని పనిడిమాండ్ పెరిగిందని దీంతో కూలిపెంచాల్సి ఉందన్నారు. ఈ సంవత్సరం కేంద్రబడ్జెట్లో 30వేల కోట్లు తగ్గించి కేవలం 70 వేల కోట్లు మాత్రమే కేటాయించి కూలీల నోటికాడ మట్టికొట్టారని చెప్పారు. ఉపాధిహామీ పథకానికి బడ్జెట్లో రెండులక్షలకోట్లు నిధులు పెంచాలని అలాగే 200 రోజులు పని రోజువేతనం 600రూపాయలు చేయాలన్నారు. ఈ డిమాండ్లను నెరవేర్చే విధంగా ప్రభుత్వంపై పోరాటనకు సిద్ధం కావాలని కూలీలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక జిల్లానాయకులు భరణికేలరాము, సిఐటియు జిల్లాకమిటీసభ్యులు ఎంనాజాజీ, రైతుసంఘం మండలఅధ్యక్షులు గింజాలశివాజీ, మరిణయ్య, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరంలో చట్టవ్యతిరేకంగా ఆక్వా చెరువుల సాగు

**పది రోజుల్లోగా చెరువుల తొలగించకపోతే చట్టప్రకారం చర్యలు - మత్స్యశాఖ సహాయ సంచాలకులు పి.ప్రసాద్**

**- చెరువుల సాగుకు సిద్ధమైన వ్యాపారి, అడ్డుకున్న గ్రామస్థులు**

పాయకరావుపేట, మే 31 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం వెంకటనగరం పంచాయితీ రాజానగరం గ్రామంలో 2005 కోస్టల్ ఆథారిటీచట్టంకు వ్యతిరేకంగా రొయ్యలచెరువులు సాగుచేస్తున్న వ్యాపారిని తక్షణమే చెరువులు తొలగించాలని లేకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆదేశాలమేరకు మత్స్యశాఖ సహాయసంచాలకులు పిప్రసాద్ ఆదేశాలు జారీచేసారు. దీనికి సంభందించిన నోటీసులను ఆక్వాచెరువులు వ్యాపారి పాయకరావుపేట మండలం రాజవరం గ్రామానికి చెందిన ఎరకరాజు సత్యనారాయణరాజు అందజేసారు. మే 16వ తేదిన ప్రభాతవార్త అధికారులు అవినీతి శీర్షిక వార్త ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ వార్తకథనాలకు స్పందించి గతంలోనే పదిరోజుల్లో సాగు నిలిపివేయాలని మత్స్య శాఖ సహాయసంచాలకులు పిప్రసాద్ చెరువుల వ్యాపారితో చెప్పారు. ఆయన చెరువుల వ్యాపారి అధికారి మాటలు లెక్కచేయకుండా కొంతమంది అండదండలతో చెరువులు సాగుకు చేసేపని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా రాత్రిసమయంలో చెరువులకు నీళ్ళుతోడుతూ ఉండగా సర్పంచ్ వంకాయలకుమరమణ ఆధ్వర్యంలో గ్రామస్తులు చెరువుల్లో నీళ్ళుతోడకాన్ని అడ్డుకున్నారు. పాయకరావుపేట శ్రీరాంపురం పరిధిలో సర్వేనెంబర్ 284/1 1281 29/ 1ఎ/ 2.290/1ఎ/ 1/బి 290/1లలో మొత్తం 13.4ఎకరాల్లో రాజానగరం గ్రామంలోగల ఆక్వాచెరువుల్లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా 2005 ఆక్వాఆథారిటీ చట్టంకు వ్యతిరేకంగా ఈచెరువులసాగుచేస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. నిభందన ప్రకారం ఏవ్యక్తిఅయినా చెరువుల సాగుచేయాలంటే కోస్టల్ ఆక్వాకల్చర్ ఆథారిటీ చట్టం రూల్ 13/1 ప్రకారం కోస్టల్ ఆథారిటీ పరిధిలోని ఆక్వాకల్చర్ సాగు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కానీ ఇవన్నీ లేకుండా అడ్డువచ్చే వ్యక్తులను మేనేజ్చేసుకుంటూ రాజావారు ఆక్వాసాగుచేస్తున్నారు. ఈయన చేస్తున్న ఆక్వాసాగువల్ల గ్రామమంతా ఉప్పునీరుగా మారిపోయి గ్రామస్థులకు అనేక రోగాలతో ఇబ్బందిపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఇటీవల ఈచెరువులరాజు తన చెరువుగు పూర్తయిన తరువాత చెరువులో నీరు బురద అంతా వెంకటనగరం గ్రామస్థులు త్రాగే నీటిపైపులైన్మీద వదిలేయడంతో పైపులైన్ పూర్తిగా పాడైపోయి మంచినీరంతా బురదమయంగా అయిన సంగతి తెలిసిందే. దీంతో నాలుగురోజులపాటు మంచినీళ్ళులేక కటిక ఎండలో గ్రామస్థులు నానాఅవస్థలు పడ్డారు. ఆర్డబ్లయూఎస్ అధికారులు తక్షణమే స్పందించి రూ4లక్షల50వేలతో కొత్తపైపులైన్వేసి గ్రామస్థులకు మంచినీరు అందించారు. ఈచెరువు యజమాని చేసిన పనివల్ల ప్రభుత్వధనం రూ4లక్షల50వేలు వృదాఅయ్యింది. ప్రభుత్వఅధికారులు పైపులు పాడైపోవడానికి కారణమైన చెరువుల యజమానితో ఈనిదులు కట్టించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ అధికారులు ఏవిధంగా స్పందిస్థారో మరి. పాయకరావుపేట మండలంలో నిభందనలకు విరుద్ధంగా అనేక చేపలచెరువుల్లో రొయ్యల చెరువుల్లో సాగుచేస్తున్నారు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి మిగిలిన ప్రాంతాల్లో కూడా అనుమతులు లేని చెరువులు చట్టప్రకారం పర్మిషన్ రద్దుచేయాలని ప్రజలు కోరుతున్నారు. కాగా కోస్థాకల్చర్ ఆథారిటీ 2005 చట్టప్రకారం రొయ్యలచెరువులుగాని చేపలచెరువులుగాని సాగుచేసుకోవాలంటే వ్యవసాయభూమికి గాని సాగునీటికాలువకు గాని 50నుంచి 100మీటర్ల దూరంలో చెరువు ఉండాలి. ఇలా లేకపోతే ప్రభుత్వనిభందనల ప్రకారం చెరువుల నిర్వాహకులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## వెంకటపతిరాజు చెరువు పనులను నిలిపివేసిన అధికారులు


**ఎన్ఆర్జిఎస్ ఫీల్డు అసిస్టెంట్కు అధికారుల ఆదేశాలు**

పాయకరావుపేట, మే 31 ప్రభాతవార్త

వార్త ప్రభావం



పాయకరావుపేట మండలం వెంకటపతిరాజు చెరువుపనులు అధికారులు నిలిపివేశారు. ఈనెల 29వ తేదీన నిభందనలకు విరుద్ధంగా వెంకటపతిరాజు పూడికతీత పేరిట ప్రభాతవార్తలో కథనం ప్రచురితమైన సంగతి తెలిసిందే. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న పనులు నిలిపివేయమని అధికారుల ఆదేశాలు జారీచేశారు. ఈ చెరువు పూడికతీత పనులు చేపట్టేందుకు పంచాయితీ సర్పంచ్ గారా కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తీర్మానం చేశారు. పూడికతీతతో పాటు ఈ చెరువులో మరోచెరువు తవ్వకం పనులు చేపట్టారు. చెరువులో మరోచెరువు త్రవ్వడం వల్ల రైతులకు నష్టంవాటిల్లుతుందని తక్షణమే పనులు నిలిపివేయాలని గ్రామంలోని రైతులు సర్పంచ్ ఎన్ఆర్జిఎస్ అధికారులకు, ఇరిగేషన్, ఎండీఓలకు పిర్యాదుచేసారు. ఈ నేపధ్యంలో ఇరిగేషన్ ఏఈలోకేష్, ఎన్ఆర్జిఎస్ ఏపీఓ హేమలత, ఎన్ఆర్జిఎస్ వీరబాబు తదితరులు హాజరై వెంకటపతిరాజు చెరువులను పరిశీలించారు. చెరువును పరిశీలించినప్పుడు పలువురు రైతులు చెరువులో చేపలకోసం తవ్వుతున్న మరోరెండు చెరువులు నిలిపివేయాలని వీనివల్ల రైతుల సాగునీటికి ఇబ్బంది ఏర్పడే అవకాశం ఉందని రైతులు పేర్కొన్నారు. ఇరిగేషన్ అధికారి సైతం చెరువును పరిశీలించి ఎన్ ఆర్జిఎస్ నిభందనల ప్రకారం చెరువులో చెరువు తవ్వేఅవకాశాలు ఉన్నప్పటికీ వెంకటపతిరాజు చెరువు చెరువులో త్రవ్వేందుకు అనుకూలం కాదని దీనికితోడు రైతులు కూడా చెరువులో మరోచెరువు త్రవ్వడానికి వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈనేఫధ్యంలో చెరువుత్రవ్వకం పనులు నిలిపివేయాలని ఎన్ఆర్జిఎస్ ఫీల్డుఅసిస్టెంటును ఆదేశించారు. దీంతో చెరువుపూడికతీత పనులు మాత్రం చేపట్టాలని సర్పంచ్ గారాకృష్ణప్రసాద్ కోరారు. అదేవిధంగా చెరువులోనికి కాలువద్వారా వచ్చేనీటిని కాలువ పూర్తిగా పూడికపోయి ఉన్నందున చెరువులోనికి నీరు చేరేందుకు ఈకాల్వ పూడికతీతపనులు కూడా చేపట్టాలని సర్పంచ్ కోరుతున్నారు.



## ప్రేమికురాలితో మనస్పర్థలు..

**బిటెక్ విద్యార్థి ఉరిపోసుకుని ఆత్మహత్య**

పాయకరావుపేట, మే 31 ప్రభాతవార్త



ప్రేమికురాలుతో వచ్చిన మనస్పర్థల కారణంగా పాయకరావుపేటలో బిటెక్విద్యార్థి ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక ఇందిరాకోలనీకి చెందిన జల్లిలోకేష్(22) తిరుపతిలోని కనిగిరి దగ్గర జెఎన్టీయూలో బిటెక్పూర్తిచేసాడు. బిటెక్చదివే సమయంలో లోకేష్ ఒకయువతిని ప్రేయించాడు. అయితే ఆయువతితో మనస్పర్థలు రావడంతో లోకేష్ ఆలోచనలో పడ్డాడు. బిటెక్పూర్తయినతర్వాత ఇంటికి చేరుకున్న లోకేష్ అదేపనిగా ప్రేమికురాలు గురించి ఆలోచిస్తూ తీవ్ర మనస్థాపంతో తాను నివశించే పెంకిటింట్లో ఉరిపోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్సనిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. మృతుడు తల్లి నాగమణి ఇచ్చిన పిర్యాదుపై పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుసాగిస్తున్నారు.

## ఘనంగా శ్రీవరమహాలక్ష్మి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ మహోత్సవాలు

పాయకరావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త



చిట్టూరిమెట్రోనందు వేంచేసి ఉన్న శ్రీవరమహాలక్ష్మి అమ్మవారి ప్రధమవార్షికోత్సవ మహోత్సవాలలో భాగంగా రెండవరోజు సుప్రభాతసేవ నిత్యార్చణ విశ్వక్షేనపూజ, భగవత్పుణ్యాహవాచనం నిత్యోపాసన శ్రీవరమహాలక్ష్మి సమేత వైకుంఠనారాయణ స్వామివారి వార్షికకళ్యాణం నిర్వహించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందజేశారు.

## రాబోయేకాలంలో మెగావైద్యశిబిరం ఎన్టీరామారావు పేరిట ఏర్పాటుచేస్తా

**-టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత**



పాయకరావుపేట రూరల్, మే 31 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కంటివైద్యశిబిరం కార్యక్రమంలో భాగంగా కంటిపరీక్షలు చేయించుకున్నవారిలో ఆఫరేషన్లు అవసరమైన వారిని 50మందిని గుర్తించిన సంగతి తెలిసిందే. ఈ నేపధ్యంలో హైమానేత్రాలయం సూఫర్స్పెషాలటీ ఆసుపత్రి నేతృత్వంలో జరిగిన కంటిఆఫరేషన్లు చేయించుకున్న వారిని గురువారం టిడిపి రాష్ట్రమహిళా అధ్యక్షురాలు వంగలపూడిఅనిత పార్టీనాయకుల సమక్షంలో కలిసి వారందరినీ పరామర్శించారు. వారితో మాట్లాడారు. ఈ సంధర్భంగా అనిత మాట్లాడుతూ వైద్యోనారాయణో హరి: అన్నారని వైద్యుడు దేవునితో సమానమని అటువంటి వైద్యవృత్తిలో ఉండి ఆఫరేషన్లు విజయవంతంగా నిర్వహించిన వైద్యాధికారి శివరాజప్రసాద్ను అభినందిస్తున్నట్లు అనిత చెప్పారు. పుట్టిన ఊరుకి పెరిగిన గడ్డమీద వైద్యవృత్తిని మంచిమనస్సుతో నిర్వహిస్తున్న డాక్టర్ శివరాజప్రసాద్ ఆదర్శవంతులుగా తెలిపారు. రాబోయేకాలంలో మెగావైద్యశిభిరం ఎన్టీరామారావు పేరిట ఏర్పాటుచేయనున్నట్లు అనిత అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 200మందికి పైగా ఉచితకంటివైద్యశిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 50మందికి నిర్వహించిన కంటిఆఫరేషన్లు ఉచితంగా చేయడం జరిగిందన్నారు. అలాగే మందులు కూడా ఉచితంగానే అందచేసినట్లు అనిత తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు, పెదిరెడ్డిశ్రీను, కంకిపాటివెంకటేశ్వరరావు, రమాకుమారి, జూరెడ్డిప్రసాద్, కురందాసుశివ, బత్తినఅచ్చిరాజు, గిరిధర్, గుల్లానాగరాజు, వేములపూడిఅప్పారావు, చిరుకూరిపేర్రాజు, బోడపాటిశ్రీను, పెన్నింటిసూరిబాబు, గంపలచినరాజు, కేశవరం తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముగ్గురమ్మవార్ల ఆలయాల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

**15వేల మందికి భారీ అన్నసమారాధన**

గాజువాక, మే31, ప్రభాతవార్త.



తుంగ్లాం గ్రామంలో శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ, కుంచాలమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల ఆలయాలలో బుధవారం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామిని తుంగ్లాం గ్రామస్తులు సుమారు 2వేల మంది భారీ బైకు ర్యాలీతో షీలానగర్కు వెళ్లి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట జరిగింది. 11గంటలకు అమ్మవార్ల తొలిదర్శనాన్ని భక్తులకు కల్పించారు.



అమ్మవార్లను దర్శించుకోవడానికి భక్తులంతా తండోపతండాలుగా తరలివచ్చారు. గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, వివిధ వార్డుల కార్పొరేటర్లు, నాయకులు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. వీరందరికీ స్థానిక కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి కండువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ ముగ్గురమ్మవార్లను కేవలం 4నెలల వ్యవధిలోనే ఆలయ నిర్మాణాలు చేసి విగ్రహ ప్రతిష్ట చేయడం అంటే మామూలు విషయం కాదని ఇందులో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సంకల్పంతో పాటూ గ్రామస్థుల సహకారం కూడా ఉందని వారందరి పై అమ్మవారి కృప ఉండాలని అన్నారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో సుమారు 15వేల మందికి భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు.



## కొడాలి నాని అనుచిత వ్యాఖ్యలు తగదు



గాజువాక, మే31, ప్రభాతవార్త

శ్రీ కృష్ణదేవరాయ గాజువాక కాపు సంక్షేమ సేవా సంఘం నడుపూరు కమ్యూనిటీలో జరిగిన సమావేశంలో అధ్యక్షులు జెర్రిపోతుల ముత్యాలు మాట్లాడుతూ ఇటీవల కొడాలి నాని కాపుల పై మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తూ కాపు సామాజిక వర్గాన్ని చులకన చేసి మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఒక ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తులు ఇలాంటి చౌకబారు చర్యలకు పాల్పడడం శోచనీయమని అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ఉన్న వ్యక్తులు రాజ్యాంగానికి లోబడి ఉండాలని, కాని కొడాలినాని లాంటి వ్యక్తులు వీది రౌడీలులాగా ప్రవర్తిస్తున్నారని ప్రజాస్వామ్యంలో ఇది సరైన విధానం కాదని అన్నారు. రాబోవు కాలంలో కొడాలి నాని తన విదానం మారకుంటే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తోందని హెచ్చరించారు. కార్యక్రమంలో గుడివాడ శ్రీను, నాగిరెడ్డి అప్పలనాయుడు, సియాద్రి అప్పారావు, కొత్తపల్లి పెంటయ్య, రాపర్తి శ్రీను, గొన్న రాంబాబు, కట్టా అప్పారావు, శనివాడ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు తప్పక గుర్తింపు ఉంటుంది:నాగిరెడ్డి

గాజువాక, మే 31, ప్రభాతవార్త



స్టీల్ప్లాంట్ పోర్జిరి షాప్లో సీనియర్ ఉద్యోగులు తోకాడ అప్పారావు, ఆర్ అప్పలరాజు జనరల్ ఫోర్మెన్లు ఉద్యోగాల విరమణ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ఇద్దరు ఒకే రోజు స్టీల్ప్లాంట్లో అడుగుపెట్టి 36 సంవత్సరాలు నుండి డిపార్టుమెంట్లో కార్మికలోకానికి ఎన్నో సేవలు అందించి యాజమాన్యం నుండి ఎన్నో ప్రశంసలు పొంది దేశంలో అతి పెద్ద కర్మాగారం అభివృద్ధి కోసం ఎంత గానో తోడ్పాటు అందిస్తూ అలాగే వైసీపీ రాష్ట్ర బీసీ కార్యదర్శిగా తన గెలుపులో కీలక పాత్ర పోషించిన నాయకుడు బీసీల యొక్క సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న నిస్వార్ధపరుడు తోకాడ అప్పారావు అని కొనియాడారు. కార్యక్రమంలో వై.మస్తానప్ప, మార్టుపూడి పరదేశి, నక్క వెంకటరమణ, పిట్టారెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, పులి రమణారెడ్డి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి వెంకటరమణారెడ్డి, గొర్సు సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజుపేటలో నూతన సీతారామ ఆలయం ప్రారంభం



మాకవరపాలెం మే 31 ప్రభాతవార్త

నూతన దేవాలయాలు నిర్మించి దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్టలు చేయడం వలన ప్రజల్లో అధ్యాత్మక చింతనతోపాటు ఐఖ్యత పెంపొందుతుందని తహశీల్దార్ ప్రసాద్రావు అన్నారు. ఈమేరకు బుదవారం మండలంలోని శెట్టిపాలెం శివారు వెంకన్నపాలెం (రాజుపేట) గ్రామంలో నూతన రామాలయం ఏర్పాటుచేసి సీతారామ లక్ష్మణ సహిత అంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం అత్యంత వైభవేపేతంగా సనాత హైదవ సాంప్రదాయ పద్దతిలో జరిగింది. రాజుపేట గ్రామస్తులు పెద్దలు సహకారంతో నిర్మాణం చేపట్టిన నూతన రామాలయం ప్రారంభోత్సవానికి ముందుగా అలయప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో వేధపండితులు పర్యవేక్షణలో మహాసంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక మండపాలల్లో హోమకృతులు చేపట్టి, గణపతిపూజ లక్షి గణపతి లక్ష్మిగణపతిపూజ మహారుద్రహోహం ముత్యుంజహోమం ఇత్యాది హోమకృతులు వేదపడింతులు మంత్రోచ్చరణ నడుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయస్వామి విగ్రహపత్రిష్ట, నూతన ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గోన్న తహశీల్ధార్ ప్రసాద్రావు సీతారాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో ఒక అధ్యాత్మక కేంద్రాలు ఉండవలసి అవశ్యం ఉందన్నారు. ఇటువంటి నూతన దేవాలయాలు నిర్మాణం పల్లెలకు ఎంతో శుభపరిణామమని అయన అభివర్ణించారు. కార్యక్రమంలో శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు నూతన ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గోని అయలయంలో పూజలు చేసారు. నూతన అలయ ప్రారంభోత్సవం సందర్భంగా రాజుపేటలో భారీ సత్పర్పణకార్యక్రమం నిర్వహించారు. నూతన అలయంలో సీతారాములను ఎంపిపి రుత్తల సత్యన్నారాయణ పలువురు పెద్దలు దర్శించుకున్నారు.



## పొగాకు రహిత సమాజం - ప్రతీ ఒక్కరి బాధ్యత

మాకవరపాలెం మే 31 ప్రభాతవార్త



దూమపాన రహిత సమాజం కోసం ప్రతీ ఒక్కరూ తనవంతు భాధ్యతగా భావించాలని పిహెచ్సి వైధ్యాకారి సీతామహలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక ప్రాధమిక ఆరోగ్యకేంద్రం పరిదిలో ప్రపంచ పొగాకు రహిత దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ నిర్వభహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పొగాకు నెమ్మదిగా శరీరంలో పనిచేసే విషపధార్ధమన్న విషయం గుర్తించాలన్నారు. పొగను పీల్చుతూ ఉపశయనం పొందుతున్న దూమపాప ప్రియులు దూమపానమే మిమ్మల్ని పీల్చుతుందన్న విషయం గుర్తించాలన్నారు. పొగతాగడం వలన ఊపిరి తిత్తులు పాడవడమే కాకుండా గుండె జబ్బులు కారణమౌతుందన్నారు. చుట్ట, బీడి, సిగెట్టు ఫ్రాణిని హానికరమన్న విషయం ప్రతీ దూమపాన ప్రిముడు గుర్తించుకోవాలని డాక్టర్ సీతామహలక్ష్మి తెలియజేసారు. కార్యక్రమంలో వైద్యాదికారి ధీరజ్ సి.హెచ్.ఓ రమేష్ ఎంపిహెచ్ఓ గంగరాజు జాన్సన్ పిహెచ్ఎన్ సరస్వతి సూపర్వైజర్ ప్రభాకర్ ఎంఎల్హెచ్పీలు సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు హెల్త్అసిస్టెంట్లు పాల్గోన్నారు.

## కామన్వెల్త్, ఏషియన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్కు సత్యా కళాశాల విద్యార్థిని ఎంపిక



మాధవధార, మే 31, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న కుమారి సేనపతి పల్లవి తేదీ జూలై 11 నుంచి 16వ తేదీ వరకు ఢిల్లీలో జరగనున్న కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్లో 64 కేజీల సీనియర్ విభాగం, తేదీ జూలై 28 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఇండియాలో జరగబోయే ఏషియన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 64 కేజీల జూనియర్ విభాగంలకు ఎంపిక అయినట్లు కోచ్ చల్లా రాము తెలిపారు. ప్రస్తుతం పల్లవి సీనియర్ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ క్యాంప్లో పటియాలాలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్లో శిక్షణ పొందుతున్నది. ఈ శిక్షణా కాలంలో జరిగిన ఎంపికలలో పల్లవి కామన్వెల్త్ ఛాంపియన్షిప్ లోను ఏషియన్ చాంపియన్షిప్ లోను పాల్గొనేందుకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మీ, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణరావు విద్యార్థిని అభినందిస్తూ సత్య విద్యాసంస్థల తరపున పల్లవికి ప్రోత్సహిస్తూ పౌష్టికాహారం నిమిత్తం ఆరు నెలలకు సరిపడ రూ.1,80,000 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ పల్లవికి మంచి భవిష్యత్తు ఉన్నదని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్లో బాగా రాణించి దేశానికి రాష్ట్రానికి అలాగే మన విజయనగరం జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. శశిభూషణ్ రావు మాట్లాడుతూ పల్లవి జిల్లా స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణిస్తున్నందుకు ఆ అమ్మాయిని ప్రోత్సహిస్తూ ఈ నగదు బహుమతిని ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో జరగబోయే పోటీలలో ఎన్నో పతకాలు సాధించాలని ఆశించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి పల్లవిని అభినందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్లో అనేక పతకాలు సాధించి మన భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని కోరారు.

## సీతంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

మాధవధార, మే 31, ప్రభాతవార్త



సీతం ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పొగాకు వ్యతిరేకదినోత్సవం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయనగరం కమ్యూనిటీ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సూర్యప్రభ కోన ముఖ్యఅతిథిగా హాజరయినారు. ఆమె మాట్లాడుతూ దాదాపు 4000 పొగాకు రకాలు మన ఆరోగ్యాన్ని పూర్తిగా పాడుచేసి మరణానికి దారితీస్తున్నాయని, ప్యాసివ్ స్మోకింగ్ వల్ల చాలా మంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలను, పొగాకు మానేయడానికి కొన్ని చర్యలను ఆమె వివరించారు. అలాగే మరో అతిథి డాక్టర్ ఝాన్సీ మాట్లాడుతూ పొగాకు వాడకాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వం మందులు అందిస్తోందన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణ్ రావు మాట్లాడుతూ పొగాకు పంటను ఎవరూ పెంచవద్దని, వాడవద్దని, రవాణా చేయవద్దని, వినియోగించవద్దని మీరంతా మంచి పౌరులుగా ఎదగాలి అని విద్యార్థులకు సూచించారు. సీతమ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి, విద్యార్థులు పొగాకుకు దూరంగా ఉండాలని, పొగాకు ఉత్పత్తులకు బానిసలు కాకూడదని సూచించారు. విద్యార్థులందరూ పొగాకు నియంత్రణ, నిర్మూలనపై ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథులను సీతం యాజమాన్యం సత్కరించింది. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విద్యార్థులు, సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఈ విధమైన అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు కళాశాల ఛైర్మన్, బొత్స సత్యనారాయణ, సెక్రటరీ, కరస్పాండెంట్ డా.బొత్స ఝాన్సీలక్ష్మి, తమ అభినందన సందేశం పంపారు.

## పొల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాలపై 47 కేసులు



మాధవధార, మే 31, ప్రభాతవార్త

మిషన్ లైఫ్ కార్యక్రమంలో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రవాణా కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు పొల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, 47 కేసులు నమోదు చేయడం జరిగింది. మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా బీచ్ రోడ్డు, హనుమంతువాక జంక్షన్ వద్ద పొల్యూషన్ సర్టిఫికేట్ లేని వాహనాలపై ప్రత్యేక క్రివ్ నిర్వచించారు. ఈ ప్రత్యేక తనిఖీలలో ఆర్.టి.ఓ ఐ.వేణుగోపాలరావు, మోటారు వాహన తనిఖీ అధికారులు కె ప్రవీణ్ కుమార్, సహాయక మోటారు వాహన తనిఖీ అధికారులు మాధవీ, పాల్గొన్నారు. మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా పోల్యూషన్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## చిన్నగెడ్డలో విలేజ్ హెల్త్ క్లినిక్ను ప్రారంభించిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

చింతపల్లి, మే 31, ప్రభాతవార్త



మండలంలోని చిన్నగెడ్డ గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ను పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి బుధవారం ప్రారంభించారు. రూ.20లక్షల వ్యయంతో నిర్మించిన ఈ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవంతో స్థానికులకు వైద్యపరమైన సమస్యల పరిష్కారానికి ఆస్కారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగం తర్వాత వైద్య రంగానికే అత్యధిక ప్రాధాన్యమిస్తున్న విషయం తెలిసిందేనని అన్నారు. డాక్టరే నేరుగా గ్రామాల్లో రోగుల వద్దకు వచ్చి వైద్య సేవలు అందించే వ్యవస్థను వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వం రూపొందించిందని ఎమ్మెల్యే తెలిపారు. గతంలో మాదిరిగా అనారోగ్యానికి గురైనప్పుడు విశాఖపట్నం, పాడేరు వైద్యం కోసం వెళ్లాల్సినటువంటి అవసరం లేదని ఆయా గ్రామ సచివాలయ పరిధిలో ఉన్నటువంటి విలేజ్ హెల్త్ క్లినికల్లోని ఆ సేవలను పొందవచ్చునని తెలిపారు. పేదల కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, 104లను తీసుకొస్తే ఆయన తనయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ను, విలేజ్ హెల్త్ క్లినిక్ కాన్సెప్ట్ను తీసుకొచ్చారని తెలిపారు. ఏ ఒక్క పేదవాడూ వైద్య సేవలు పొందలేక అనారోగ్యంతో చనిపోయే పరిస్థితులు రాకూడదని ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ రోజు ప్రతి 2000 మంది జనాభాకు ఓ విలేజ్ హెల్త్ క్లినిక్లను తీసుకొస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనుషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఎంపీటీసీ పద్మ, వైస్ ఎంపీపీ గోపీ నాయక్ శారదా, పార్టీ మండలాధ్యక్షుల మోరి రవి, గ్రామ సచివాలయ సిబ్బంది, మండలాధికారులు, వాలంటీర్లు, వైఎస్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ వ్యవస్థతో అవినీతి రహిత పాలన : పాడేరు శాసనసభ్యులు భాగ్యలక్ష్మి



చింతపల్లి,మే 31, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలతో పుట్టిన గ్రామ సచివాలయ వ్యవస్థ వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాధ్యమైందని పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. చింతపల్లి మండలం పెదబరడ గ్రామ సచివాలయాన్ని పాడేరు శాసన సభ్యులు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గాంధీజీ కలల కన్నా గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వ్యవస్థతో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల వద్దకే నేరుగా వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి అవకాశం ఏర్పడిందని అన్నారు. ఈరోజు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటినీ కూడా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నది గ్రామ సచివాలయ వ్యవస్థని దాంట్లో భాగమే వాలంటీర్లని ఆమె తెలిపారు. ప్రజలు గ్రామ సచివాలయ వ్యవస్థ సేవలను వినియోగించుకోవడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమిడి గోపాల్, ఎంపీటీసీ పొట్టిక లోవరాజు, ఎంపీపీ అనూష దేవి, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య ట్రై కార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, గ్రీవెన్స్ జిల్లా అధ్యక్షులు గొడ్డేటి మహేష్, సర్పంచ్ ఫోర్మ్ అధ్యక్షులు దురియా పుష్పలత, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ కురుస తిరుపతి, ఎంపీటీసీ కొర్ర సూరిబాబు, సర్పంచులు దాసరి ధారలక్ష్మి, పద్మ, బాబురావు, వైఎస్ఆర్సిపి నాయకులు మంజు, బొజ్జన్న దొర, మల్లేష్, చిన్నబ్బాయి, గంగరాజు, సుభద్ర, రామన్న దొర, కంఠం జానకి, జ్యోతి, సచివాలయ కన్వీనర్ వంతల మంజు, గృహసారథులు గోవింద, చంటిబాబు, చంద్రమ్మ, కుర్ర భగత్, స్థానిక పెద్దలు రవి, గుణ బాబు, తాంబేళ్ళ మోహన్రావు, రాజారావు, బన్నయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

## గోవులను లంపి స్కిన్ వ్యాధి నుండి రక్షించుకునే బాధ్యత వాటి యజమానులదే

**పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రశేఖర రావు**



చింతపల్లి, మే 31, ప్రభాతవార్త

గడచిన మూడు రోజులుగా వివిధ దినపత్రికలో మూగజీవాల మృత్యు ఘోష, లంపి స్కిన్ వ్యాధితో ప్రచురితమైన వార్తలతో పశుసంవర్ధక శాఖ కదిలింది. ఆ శాఖ ఏడి చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు లైవ్ స్టాక్ అసిస్టెంట్ అప్పారావు సూచనలతో కృష్ణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యం అంబులెన్స్లో గ్రామంలో మూడుసార్లు తిరిగి గ్రామంలో సంచరిస్తున్న పశువులకు లంపి స్కిన్ వ్యాక్సిన్తో పాటు ఇతర రుగ్మతలకు సంబంధించిన వ్యాక్సిన్ వేయడం జరిగింది. వారు మాట్లాడుతూ గోవులకు లంపి స్కిన్ వ్యాధి ప్రాణ సంకటంగా తయారయిందన్నారు. దీనితో పాటు ఇతర రుగ్మతలకు సైతం వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా చింతపల్లి, జీకే వీధి కొయ్యూరు మండలాల పరిధిలో ఉన్న పశువులకు వాక్సినేషన్ ప్రక్రియ 90శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. వైఎస్సార్ సంచార పశు ఆరోగ్యం హెల్ప్ లైన్ నెంబర్ 1962కి సమాచారం అందించినా తమ సిబ్బంది అనునిత్యం అందుబాటులో ఉండి వ్యాక్సినేషన్ చేయనున్నారని తెలిపారు. లంపి స్కిన్ వ్యాధి గోవులలో తొందరగా గుర్తించగలిగిన వ్యాధి అని, శరీరంపై చిన్న చిన్న పొక్కులు వచ్చినప్పుడే వ్యాక్సినేషన్ వేయించడం వలన ప్రాణాపాయం నుంచి గోవులను రక్షించుకోవచ్చని, తీవ్రతరం అయితే గోవులకు ఆ వ్యాధి ప్రాణాంతకమని పశుసంవర్ధక శాఖ ఏడి చంద్రశేఖరరావు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, 1962 వైఎస్సార్ పశుసంచార ఆరోగ్య సిబ్బంది, వెటర్నరీ అసిస్టెంట్ దీపిక, పశు ఆరోగ్యం శిక్షణ పొందుతున్న అభ్యర్థినిలు పాల్గొన్నారు.

# పోలవరం పాదయాత్రను జయప్రదం చేయండి

## నిర్వాసితులకు సిపిఎం పిలుపు

చింతూరు మే 31 ప్రభాతవార్త



పోలవరం నిర్వాసితుల సమస్యల తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20 నుంచి సిపిఎం చేపడుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితుల పట్ల దుర్మార్గమైన విధానాలు అవలంభిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పునరావాసం, పరిహారం చెల్లించకుండానే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నారని,ప్రాజెక్టు నిర్మాణంపై ఉన్న శ్రద్ధ మునిగిపోతున్న లక్షల మందిపై లేదని, ముంపు మండలాల్లో సంభవించిన వరదలకు గత ఏడాది ఇక్కడి ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, వరద ముంపు పరిహారం కూడా పూర్తిగా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, కాఫర్ డ్యాం బ్యాక్ వాటర్తో నిర్వాసితులు సర్వం కోల్పోయారని, కుటుంబానికి రూ॥2వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. తక్షణం ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని, పాదయాత్ర జూన్ 20న తోటపల్లిలో ప్రారంభమై ఏడు ముంపు మండలాలు తిరుగుతూ అమరావతి వరకు సాగుతుందని, దీనిని జయప్రదం చేయటానికి నిర్వాసిత ప్రజలు పెద్ద ఎత్తున కదిలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి.కిరణ్, జిల్లా కమిటి సభ్యులు పి.వెంకట్, సీసం సురేస్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసి వేగి రాజకుమార్, లక్ష్మి, మండల నాయకులు సుబ్బమ్మ, రంగమ్మ, రాజయ్య, లక్ష్మణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# చింతూరులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

చింతూరు మే 31 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చిత్రపటానికి బుధవారం చింతూరులో టిడిపి కార్యాలయం వద్ద పాలాభిషేకం చేశారు. మహానాడులో మహిళలకు అధిక ప్రాధాన్యత నిస్తూ మిని మెనిఫెస్టో విడుదల చేయటంతో హర్షం వ్యక్తం చేస్తున్న మహిళలు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమములో మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, మాజీ అధ్యక్షులు రామారావుచౌదరి, బొక్కిలి మల్లయ్య, గెడ్డం సురేష్, తదిదతరులు పాల్గోన్నారు.

# వేసవి శిక్షణ శిబిరంలో డైట్ పంపిణి

జగదాంబ, మే31, ప్రభాతవార్త



రాంబో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో గల ఇందిరాప్రియదర్శిని స్టేడియంలో వేసవి శిక్షణ శిబిరంలో ఎస్సీసెల్ లీడర్ కస్తూరి వెంకటరావు చేతుల మీదుగా వేసవి శిక్షణ శిబిరంలో డైట్ పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాంబో కిక్ బాక్సింగ్ కోచ్ 28వ వార్డు కాంగ్రెస్‌పార్టీ ప్రెసిడెంట్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల సహాయకులకు పది రూపాయలకే భోజనం వితరణ

జగదాంబ, మే31, ప్రభాతవార్త



వాల్టేరు రాయల్ రౌండ్ టేబుల్ సంస్థ, శ్రీస్వామి వివేకానంద సంస్థ సహకారంతోప్రతిరోజు ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో నాణ్యమైన, సుచి, రుచిగల భోజనాన్ని పదిరూపాయలకే ఘోషా ఆసుపత్రిలో గల పేషంట్ల అటెండర్లకు విజయ వంతంగా అందిస్తున్నారు. ఈ భోజనాలువల్ల అందరూ సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ సంస్థ ఛైర్మన్ మక్సుద్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూరప్రాంతాల నుండి వచ్చిన పేషెంట్ల సహాయకులకు సహాయం అందించాలని ఉద్దేశ్యంతో, తాము పది రూపాయలకే ఈ భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.

# అలరించిన సినీ సంగీత విభావరి

జగదాంబ, మే31, ప్రభాతవార్త

వల్లా వెంకటేష్ మ్యూజిక్ సినీ సాంస్కృతిక సంగీత సంస్థ ఆధ్వర్యంలో డేరింగ్ అండ్ డాషింగ్ నటశేఖర డాక్టర్ పద్మభూషణ్ సూపర్ స్టార్ కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని ద్వారకానగర్ పౌరగ్రంథాలయం కాన్ఫరెన్స్ హాల్లో సినీ సంగీత విభావరిని నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా వల్లా వెంకటేష్మాస్టారు, సోషల్‌మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్మూర్తి ఎంవిఆర్ నాగేశ్వరరావు తదితరులు జ్యోతివెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ గాయనీ గాయకులు వల్లా వెంకటేష్మాస్టార్, పి.అమ్మాజీరావు, ఎంవిఆర్నాగేశ్వరరావు, మహమ్మద్ఖాన్ వెంకట్, ఎజె నాయుడు పల్లాబాబ్జి, గాయనీమణులు కె.భాగ్యలక్ష్మి, శైలజామేరీ, కళ్యాణి, మాధురి, మనువల్లి, డాక్టర్ కృష్ణవేణి, గిరిజా శివరంజని పాల్గొని సూపర్‌స్టార్ కృష్ణ నటించిన పలు చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి సోమేష్ కీబోర్డు, ప్యాడ్స్ బి.బాబ్జి, సౌండ్స్ రాక్ అప్పారావు వాయిద్య సహకారం అందించారు.

# పేదలకు అన్నదానం

జగదాంబ,మే31, ప్రభాతవార్త



సూపర్‌స్టార్ నటశేఖర కృష్ణ 81వ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం విశాఖ సిటీ వైడ్ కృష్ణ మహేష్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంగమ్ శరత్ థియేటర్ ఎదురుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వద్ది రాజశేఖర్, కార్యదర్శి జె.మురళీకృష్ణ, కోశాధికారి రామచంద్రరావు, కృష్ణ అభిమానులు, పేదలు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# టిడిపి మేనిఫెస్టోను ఆవిష్కరించిన మాజీ సిఎం చంద్రబాబునాయుడు

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



మన భవిష్యత్కు గ్యారంటీ తెలుగుదేశంపార్టీ మేనిఫెస్టోలో యువతకు నిరుద్యోగభృతి మూడు వేలు,యువతకు 20 లక్షల ప్రైవేటుఉద్యోగాలు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ఆడపడుచులకు 18 నుండి 59 వయస్సు వరకు ఒక సంవత్సరానికి 15వేల రూపాయలు తదితర అంశాలతో కూడిన మేనిఫెస్టోను విశాఖ విమానాశ్రయంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతులమీదుగా మేనిఫెస్టోను రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి డా. ఈతలపాక సుజాత ఆవిష్కరింపచేసారు.

# ప్రతిష్టాత్మక మైలురాయిని సాధించిన శివనారాయణ్

జగదాంబ, మే 31, ప్రభాతవార్త

హైదరాబాద్‌లోని ప్రముఖ జువెలర్స్ శివనారాయణ్ ఎనిమిది గిన్నిస్ ప్రపంచ రికార్డులను సాధించింది. ఈ అసాధారణమైన గుర్తింపు పొంది చరిత్రలో అటువంటి ప్రతిష్టాత్మకమైలురాయిని సాధించిన మొదటి భారతీయ ఆభరణాల వ్యాపారసంస్థగా పేరు తెచ్చుకుంది. ఈ మహత్తర సందర్భాన్ని స్మరించుకోవడానికి, హైదరాబాద్‌లోని మంత్రముగ్ధులను చేసే తాజ్‌ఫలక్‌నుమా ప్యాలెస్‌లో గొప్ప వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్‌ఫ్యాషన్ ఐకాన్, దిశా పటాని శివనారాయణ్ బ్రాండ్ అంబాసిడర్ ర్యాంప్ వాక్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంతో మంది ప్రముఖులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్‌లో అంతర్జాతీయ ర్యాంకులు సాధించిన విశాఖ విద్యార్థులు

జగదాంబ, మే 31, ప్రభాతవార్త



2022-2023 ఎస్ఒఎఫ్ ఒలింపియాడ్ పరీక్షలో విశాఖపట్నంకు చెందిన ముగ్గురు విద్యార్థులు అంతర్జాతీయ ర్యాంకులు సాదించారు. ప్రియాంక విద్యోదయ హైస్కూల్‌లో నాల్గవ తరగతి చదువుతున్న కందనపు హోమచరణ్‌సాయిరెడ్డి, ఇంటర్నేషనల జనరల్ నాలెడ్జ్ ఇలింపియాడ్ర్యాంక్ 2 సాధించి ఇంటర్నేషనల్ సిల్వర్ మెడల్ , మెరిట్ సర్టిఫికేట్ అందుకోగా,అదే స్కూల్లో నాల్గొతరగతికి చెందిన లచ్చిరెడ్డిధర్లేష్ ఇంటర్నేషనల్ జనరలల్ సాదించాడు.నాలెడ్జ్ఒలింపియాడ్ ర్యాంక్3 అంతర్జాతీయ కాంస్యపతకం,మెరిట్ ను అందుకుంది. శ్రీకృష్ణగ్రామర్‌స్కూల్‌లో ఆరో తరగతి చదువుతున్న ఎం.హరిత్‌జైమిత్ర, నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ 3వ ర్యాంక్ సంపాదించి అంతర్జాతీయ కాన్‌యపతకం మెరిట్ సర్టిఫికేట్‌ను అందుకున్నాడు.ఎస్ఒఎఫ్ ఒలింపియాడ్ పరీక్ష 20022-23లో 79దేశాల నుండి సుమారు 65 లక్షల మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశాఖ నుంచి మాత్రమే 85 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఒలింపియాడ్ పరీక్ష విజేతలు, ఉపాధ్యాయులకు అవార్డులను ప్రదానంచేయడానికి ఢిల్లీలో ఈ వేడుకనునిర్వహించింది.ఈ శుభసందర్భంగా భారత మాజీ ప్రధానన్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా పాల్గొన్నారు.

# అనకాపల్లి సూర్యనారాయణస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త



అనకాపల్లి మండలం,రాజుపాలెంగ్రామంలో కొలువైన శ్రీసూర్యనారాయణస్వామి ఆలయంలో శ్రీమహాలక్ష్మి సమేతవైకుంఠనారాయణ విగ్రహ ఆవిష్కరణ , శ్రీవెంకటేశ్వర లక్ష్మీనారాయణసమేత ధ్వజస్తంభ ప్రతిష్టాపన, అవంతి ఆనంద నిలయం, పాలూరు సూర్యప్రకాష్ ఫంక్షన్ హాల్ మూడు రోజులపాటు ఈ కార్యక్రమాలు భాగంగా మొదటిరోజు బుధవారం ఆలయ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు దొడ్డిపట్ల కళా్యణ్‌కుమార్ ఆచారి పర్యవేక్షణలో సామూహిక దంపతులచే విఘ్నేశ్వర పూజ,పుణ్యావాచనం,దీక్షాదారణ, రుత్విక్ వరుణ, తీర్థగోష్టి, పసిడి కలశాలనికిజలాభిషేకం, కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కమిటి కార్యదర్శి గొల్లవిల్లి రామకోటేశ్వరరావు (నేవి), కోశాధికారి గొల్లవిల్లి రామకృష్ణప్రసాద్ (బుజ్జి), గొల్లబిల్లి నర్సింగరావు, బండారు వెంకటరమన, గొల్లవిల్లి చిరంజీవి,గొల్లవిల్లి రామకోటి (పిఎస్) దేవస్థానం కమిటి సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అసమర్ధ మంత్రి అమర్‌నాథ్ ఇలాకాలో అభివృద్ధి శూన్యం:బుద్ద నాగజగదీష్

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త



ఒక అసమర్థుడు అవినీతిపరుడు రాజ్యమేలితే ఎన్ని అనర్థాలు చోటుచేసుకుటాయో అరాచక శక్తులు ఏవిధంగా చెలరేగిపోతాయో ప్రజలు ఏవిధంగా దోపిడీకి గురవౌతారో 4 సంవత్సరాలలో జగన్‌రెడ్డి పరిపాలన వల్ల మద్యం మాఫియా ఇసుక మాఫియా మైనింగ్‌మాఫియా కలిసి పొలిటికల్ మాఫియాగా ఏర్పడి రాష్ట్రాన్నిదోచుకుతిన్నారని రాష్ట్ర అభివృద్ధి అంతా శూన్యమని మాజీ ఎమ్మెల్సీ బుద్దనాగజగదీశ్వరరావు వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఎన్నో ఆదర్శాలు వల్లించి సూక్తి ముక్తావలి వినిపించి జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నేటికి నాలుగు సంవత్సరాలు మాటలుకోటలు దాటేయనిచేతలు గడప కూడా ఆటలేదని ఆ యాత్ర ఈ యాత్ర అంటూ ఏళ్ళతరబడి జనంలోకి తిరిగిన జగన్‌రెడ్డిని చూసి జాలిపడి ఓట్లు వేసి గలిపించారని, అధికారంలోకి వచి . జగన్‌రెడ్డి అనకాపల్లి జిల్లాను అన్నింటిని తుంగలోకి తొక్కారని, అనకాపల్లి జిల్లాను సర్వనాశనం చేసారని జిల్లాలో ఉన్నషుగర్‌ఫ్యాక్టరీలు అన్నింటిని ఆధునికరణ చేసి రైతులు, కార్మికుల, ఉద్యోగులు ప్రయోజనాలుకాపాడుతామని చెప్పి వారందరినీ నట్టేట ముంచారని అనకాపల్లికి మంజూరైన ఉద్యానవన పరిశోదన కేంద్రాన్ని జగన్‌రెడ్డి సొంత నియోజకవర్గం పులివెందులకు తీసుకుపోయారని, జిల్లా ప్రయోజనాలను కడప జిల్లాకు తాకట్టుపెట్టినసా ్థనిక ఎమె ్మల్యేలు మంత్రిని అమర్నాథ్ నోరుమెదకపోవడం అతని అసమర్థతకు నిదర్శనం అన్నారు. అమర్నాథ్ చేష్టలు అబివృద్ధి నిరోధకులుగా చరిత్రలో మిగిలిపోతారని నాలుగు సంవత్సరాల్లో విశాఖజిల్లకు, అనకాపల్లి జిల్లాకు తీరని అన్యాయంచేసారని విమర్శించారు. ముఖ్యంగా పోలవరం ఎడమకాలవ, సాగునీరు తాగునీరు అందించే సృజల స్రవంతి ప్రాజెక్టు జిల్లాలో ఉన్న గ్రాయిన్లు, పంటకాలువల్లో షీల్డు కూడా తీయలేని చేతకాని కోడిగుడ్డు మంత్రిగా ప్రవచనాలకు మాత్రమే పనికొస్తాడని నాగజగదీష్ ఎద్దేవా చేసారు. ఉమ్మడి విశ్వాఖజిల్లలో సుమారు రెండు లక్షల పదివేల మంది డిఎస్సీపరీక్షకోసం , ఇతర పరీక్షల కోసం లక్షలాది రూపాయలు ఫీజులు చెల్లించిన నిరుద్యోగ యువతీ, యువకులుకు డిస్సీ ప్రకటించకపోవడం వల్ల జిల్లాలో నిరుద్యోగ యకుకులతా అటు ఉద్యోగం రాక ఇటు తల్లిదండ్రులను భారంగా మిగులుతున్నామని ఆవేదనతో ఉన్నారని నాగజగదీస్ పేర్కొనాను. జగన్‌రెడ్డి ఇచ్చిన హామి మిలలు 10 లక్షలు తీసుకుంటే సున్నా వడ్డీరాయితీ ఇస్తామన్నికటించి మహిళలనుమోసం చేశారని, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా ఒకవైపు రైతులు, కార్మికుల, మహిళలు, నిరుద్యోగ యువతను ఉద్యోగులను మోసగించారని ఆరోపించారు.

# తెలుగుమ్మాయి కిరీటాలు ఆవిష్కరణ

విశాఖపట్నం మే 31, ప్రభాతవార్త



అంతర్జాతీయ ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ ఆద్వర్యంలో లలితా జ్యువలరి తెలుగమ్మాయి తుది పోటీల కిరీటాలు ఆవిష్కరణ ద్వారకానగర్ వీరుమామ కార్యాలయంలో అట్టహాసంగా జరిగింది. జూన్ 3న జరగనన్ను మెగా ఫైనల్ చిల్డ్రన్ ఏరీనా లో జరగనుంది. వైజాగ్ ఇని స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ చైర్మన్ లక్ష్మీ మాట్లాడుతూ ఈకార్యక్రమం ఆడవారిలో ఆత్మ విశ్వాసం పెంచుతాయని అందరికీ అభినందనలు తెలిపారు. ఝాన్సి పద్మజ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. డోనార్ పాసెస్ కోసం 7207340513లో సంప్రదించాలని ఈవెంట్‌లో సుమారు 40,000రూపాయల లక్కి డ్రా బహుమతులు ఉంటాయని వీరుమామ తెలిపారు.

# పేదలపై విరుచుకుపడే జివిఎంసి అధికారులకు

# వైకాపా అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా

## -అక్రమంగా నిర్మిస్తున్న వైకాపా పార్టీ కార్యాలయాన్ని తొలగించండి:

## -వారంరోజుల్లోగా అక్రమనిర్మాణం తొలగించకుంటే ఉద్యమం తప్పదు:

## -మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త

కాపుల ఓట్లతో గెలిచిన మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇప్పుడు కాపులను నమ్మించి మోసం చేసారని మాజీఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ ఆరోపించారుప. టిడిపి ప్రభుత్వంలో సర్వేనెంబర్75-3లో కాపు భవనం కోసం కేటాయించిన స్తలాన్ని మంత్రి గుడివాడ అమర్నాథ్ దౌర్జన్యంగా వైకాపా పార్టీ కార్యాలయానికి ఇచ్చారని ఆరోపించారు. కెఎన్ఆర్ పేటలో వైకాపా పార్టీ అక్రమంగా నిర్మిస్తున్న పార్టీ కార్యాలయాన్ని వెంటనే తొలగించాలని డిమాండ్ చేసారు. పేదవాడు చిన్న షెడ్డుకట్టుకుంటే విరుపడే జివిఎంసి అధికారులకు ఇదేమి కనిపించడం లేదా అని ఆయన ప్రశ్నించారు. వారం రోజుల్లోగా వైకాపా నిర్మిస్తున్న అక్రమ నిర్మానాన్ని తొలగించకపోతే తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈరోజుజివిఎంసి 84 వార్డు కెఎన్ఆర్ పేటలో ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న వైకాపా పార్టీ కార్యాలయాన్నివెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తు జివిఎంసి జోనల్‌కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందచేసారు. విలీన గ్రామాల ప్రజలు ఎన్నిసార్లుచెప్పినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్కాపల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని అన్నారు. న్యాయస్థానాలను కూడావైకాపాప్రభుత్వం గౌరవించడం లేదన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే స్తల లీజునిరద్దేచేసిప్రజాఅవసరాలకు వినియోగిస్తామన్నారు. కోట్లాదిరూపాయల ప్రభుత్వ ధనాన్ని వృధా అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో 84వ వార్డు కార్పొరేటర్ మాదంశెట్టిచినతల్లి నీలబాబు, మళ్ళ సురేంద్ర, సిరసపల్లిసన్యాసిరావు, కసిరెడ్డి సత్యనారాయణ, బిఎస్ఎంకె జోగినాయుడు, సబ్బవరపు గణేష్, కనుమరెడ్డి గోవిందా, యర్రా సత్యనారాయణ, పోలారపు త్రినాథ్, సురేష్, తలారికాశీనాయుడు, సూరి సతీశ్‌కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ పాలన ఏడాది నిండకుండానే కోవిడ్, వానలు, వరదలు

5వ పేజీ తరువాయి

కార్యక్రమాలతో బలహీన వర్గాల ప్రజల కొనుగోలు శక్తిని క్షీణించిపోకుండా నిలబెట్టింది. ఇలా కరోనా వైరస్ సృష్టించిన బీభత్స వాతావరణంలో ప్రజలకు ఆసరాగా ప్రభుత్వం నిలుస్తూ ఏడాది కాల అలాగే ముందుకు సాగింది. కరోనా వైరస్ ఇక నెమ్మదించింది. కొంతవరకు ఆంధ్ర ప్రజలు ప్రభుత్వం ఊపిరి పీల్చుకోవచ్చనుకునే సమయానికి రాష్ట్రంలోని అనేక జిల్లాలను భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లు అల్లకల్లోలంలోకి విసిరేశాయి.

## కోవిడ్ మహమ్మారి మందగించాక భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లు :

2021 నవంబర్ మాసంలో ఆకాల వర్షాలు ఏపీని ముంచెత్తాయి నెల్లూరు నాలుగు రాయలసీమ జిల్లాలను మున్నెన్నడూ కనీవినీ ఎరగని భారీ వర్షాలు కుదిపేశాయి ప్రజాజీవితాన్ని ఊహించనలవి కానీ రీతిలో అతలాకుతలం చేశాయి. అయినా ప్రభుత్వం తక్షణ సహాయ పునరావాస చర్యలు తీసుకుంది. వాయివేగంతో ప్రభుత్వ సిబ్బందిని నీటమునిగిన ప్రాంతాలకు తరలించి ప్రజల ప్రాణాలు ఆరోగ్యాన్ని కాపాడగలింగింది. 2021లో వచ్చిన జల ప్రళయాల వల్ల రాష్ట్రంలో 46 మంది మరణించారు. దేశంలో 2021లో వచ్చిన వరదలు భారీ వర్షాలు, తుఫాన్లు సమయంలో వైఎస్సార్సీ ప్రభుత్వం ముందస్తు తక్షణ సహాయ కార్యక్రమాల ఫలితంగా జన నష్టంలో మన రాష్ట్ర ఐదో స్థానంలో నిలిచింది. ప్రభుత్వ జాగరూకత ముందు జాగ్రత్తల కారణంగా వేలాదిమంది ప్రజలు ప్రాణాలు కాపాడగలిగారు జలమయైన ప్రాంతాల్లోకి లక్షలాది మంది ప్రజలను అతి తక్కువ సమయంలో మూమూలు పరిస్థితిల్లోకి తీసుకురాగలిగారు. తర్వాత 2022లో కూడా అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే కోవిడ్-19 ముందు నాటి పరిస్థితులను రాష్ట్ర సర్కారు పునరుద్ధరించగలిగింది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలోకి పెద్ద మొత్తంలో వచ్చిన కొత్త పెట్టుబడులు ఆరంభమైన వివిధ పరిశ్రమల వల్ల రాష్ట్ర జీఎస్డీసీ అంచనాకు మించి పెరిగంది. అంతకు ముందు కేంద్రంలోకి గాని రాష్ట్ర ంలోగాని మంత్రిగా పనిచేసిన అనుభవం లేని యువ ముఖ్యమంత్రి హయాంలో ఇలా మొదటి నాలుగేళ్ళ విజయవంతంగా పూర్తయ్యాయి. చివరి, ఐదో ఏడాదిలో కూడా అనుకున్న అభివృద్ధి లక్ష్యాలు సాధించడం సాధ్యమేనని సూచనలు అందుతున్నాయి. ఇలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమ మొదటి ఐదేళ్ళ పదవీ కాలం జనరంజక పాలనతోముగించి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో రెండో వరస విజయం సాధించడానికి ముందుకు సాగుతోంది, నావ్యాంధ్ర ప్రదేశ్‌లో శాసనసభ ఎన్నికలల్లో కేవలం తన పనితీరుతో ప్రజల మనుస్సుల్ని పదేపదే గెలుచుకునే మొదటి రాజకీయపక్షంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టడానికి సన్నద్ధమౌతోంది.

# మాదకద్రవ్యాల అక్రమ రవాణా నిరోధించాలి

5వ పేజీ తరువాయి

చేయాలనుకున్న ఆశలు ఆడియాశలవుతున్నాయని వాటి బారిన పడితే భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. విద్యార్థులు యుక్త వయసులో చెడు అలవాట్లకు గురికాకుండా తమ అందమైన భవిష్యత్తును పాడు చేసుకోకుండా సక్రమమైన మార్గంలో నడవాలని కోరారు. తల్లిదండ్రులు యుక్త వయసులో ఉన్న తమ పిల్లాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల అలవాటు మానుకోలేని వారిని డి అడిక్షన్ సెంటర్లకు పంపి కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ వినియోగాన్ని తక్షణమే గుర్తించుటకు అవసరమైన సామాగ్రిని కోనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. గంజాయి డ్రగ్స్ కేసలులో షూరిటీలు సమర్పించు వారి వివరాలు క్షుణంగా తనికీ చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఎటువంటి సమాచారమైనా టోల్ ఫ్రీ నెంబర్ 14500 తెలియజేయాలని అన్నారు. గంజా రవాణా పూర్తి స్థాయిలో అరికెట్టందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోలీస్ పోర్ట్ కోస్ట్ గార్డు మెడికల విద్యా శాఖ అదికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. డిసిపి విద్యా సాగర్ నాయుడు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగానికి వ్యతరేకంగా జీవీఎంసీ ఆటో యూనియన్స్ తో సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల ద్వారా ఒడిశా నుంచి మనకు అధిక గంజా రవాణా జరుగుతున్నట్లు వివరించారు.గంజాయి మరియు ఇతర మతుత పదార్థాల బారిన పడిన యువకులు సత్ ప్రవర్తన మార్గంలో నడుచుకోవడానికి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అంతకు ముందుగా అడిషనల్ సూపరింటెండెంట్ ఎస్ ఈ బి, బి శ్రీనివాసరావు మాట్లాడుతూ 191కేసుల్లో 7547.7 కిలోల గంజాయి మరియు 27.4 కిలోల హాషీష్ ఆయల్ ను స్వాధీనం చేసుకున్నామని జనవరి 1 వ తారీఖు నుంచి మే 30 వరకు 474 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మొత్తం 183 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని 60 కేసులు ఛార్జ్ షీట్లు వేసినట్టు తెలిపారు. సింథటిక్ డ్రగ్స్ కేసుల్లో నగరంలో 85మంది డ్రగ్స్ ఎండ్ యూజర్లను గుర్తించినట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే గణబాబు కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్య, నిహారిక వివాహ వేడుకల్లో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. స్థానిక పోర్టు స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి వధూవరులను ఆశీర్వదించారు.

# క్యాన్సర్ రహిత జిల్లాగా అనకాపల్లి

## -పొగాకు లేని ప్రపంచ వైపు నడుద్దాం

## -పొగాకు నిరోధక దినోత్సవం ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్

## -జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి

అనకాపల్లి, మే 31, ప్రభాతవార్త



డాక్టర్ హోమీ బాబా క్యాన్సర్ హాస్పిటల్ సహకారంతో అనకాపల్లి జిల్లాను క్యాన్సర్ రహిత జిల్లాగా చేద్దామని జిల్లాకలెక్టర్‌రవిపట్టన్‌శెట్టి పిలుపునిచ్చారు. బుధవారం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ ఏర్పాటు చేసిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. పొగాకు వాడకం మూలంగా క్యాన్సర్ బారిన పడతారని ప్రజలలో లోతైన అవగాహన కలిగించాలన్నారు. అగనంపూడిలో గల డాక్టర్ మోమీబాబా క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్‌సెంటర్‌వారి సౌజన్యంతో ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు , ద్వాక్రా మహిళలకు క్యాన్సర్‌ను గుర్తించడం, మాన్పించడంపై అవగాహన కలిగించడంపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఒకక్యాన్సర్‌రోగి కారణంగా ఆ కుటుంబం ఆర్థికంగా సమాజికంగా మానసికగంగా ఎంతో కృంగిపోతుందన్నారు. 2019-2023 సంవత్సకాలంలో 8168 మందిపొగాకు వ్యవసనపరులకు కౌన్సిలింగ ఇవ్వడం జరిగిందని వారిలో 422 మంది వ్యసనాన్ని విడనాడగా 7746 మంది తగ్గించుకున్నారని చెప్పారు.హోమీ బాబా ఆసుపత్రి డైరెక్టర్ ఉమేష్‌మహంతిశెట్టి మాట్లాడుతు చాలామంది పొగాకువాడేవారు శిక్షణ, ముందస్తు వ్యాధి నిర్ధారణ అవగాహన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తర్వాత అందరితో ప్రతిజ్ఞచేయించారు. అనంతరం బాబా ఇనిస్టిట్యూట్ ఏర్పాటుచేసిన క్యాన్సర్ రోగి వారు ఏర్పాటు చేసి క్యాన్సర్ అవగాహన ఫోటో ఎగ్జిబిషన్‌ను కలెక్టర్ చూసారు. ర్యాలీ ఎన్టీఆర్ స్టేడియం నుండి నెహ్రూ చౌక్ వరకు అక్కడ నుంచి తిరగి స్టేడియంకు చేరింది. నె హ్రు చైక్‌లో మానవహారాన్ని ఏర్పాటు చేసి నినాదాలిచ్చారు. క్యాన్సర్ అవగాహన కార్యక్రమం పై వ్యాసరచన, వక్కతృత్వ, రంగోలీ పోటీలలో విజేతలయిన విద్యార్థులకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డిఆర్ఒ పి.వెంకటరమన,డిఎంఅండ్ హెచ్ఒ డాక్టర్ హేమంత్, డిసిహెచ్ఎస్ డాక్టర్‌శ్రావన్‌కుమార్, బాబా హోమీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ డోలో రోజా ఫెర్నాండేజ్, డాక్టర్ రోహిత్ , డాక్టర్ తరుణ్, జిల్లాలోని డాక్టర్లు ఎఎన్ఎంలు , ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

## కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట ్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

## కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్థమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది.

## పంపిణీకి సిద్ధమైన వైఎస్సార్ పెన్షన్ కానుగా 63.14 లక్షల మందికి 1739.75 కోట్లు విడుదల

### 2.66 లక్షల మంది వాలంటీర్ల ద్వారా పంపిణీ -ఐదు రోజుల్లో మొత్తం పంపిణీ : ఉప ముఖ్యమంత్రి బూడి



మాడుగుల, మే 31, ప్రభాతవార్త

జూన్ నెలకి సంబంధించి రాష్ట్రంలో వైఎస్సార్ ఫంక్షన్ కానుక పంపిణీకి సిద్ధమైందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. బుధవారం సాయంత్రం తారువ క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మొత్తం రాష్ట్రంలో 63.14 లక్షల మందికి రూ.1739.75 కోట్లు పంపిణీ చేస్తున్నట్టు చెప్పారు. ఈ మొత్తాన్ని 2.66 లక్షల మంది వాలంటీర్ ద్వారా ఒకటో తేదీ నుంచి 5 రోజులలో అందరికీ పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ పెన్షన్ పంపిణీ డిఆర్డిఏ కాల్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ జరపడం జరుగుతుందన్నారు. అలాగే ఆర్బిఐఎస్ ద్వారా పేన్షనర్ల ఒక గుర్తింపుతో పాటు, లబ్ధిదారులకు బయోమెట్రిక్, ఐరిష్, ఆధార్ వంటి ఒక ప్రమాణికకరణ ద్వారా కంచర్ల పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు. ఈ ప్రక్రియలో 15 వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, గ్రామ వార్డు సచివాలయ కార్యకర్తలు భాగస్వామి అవుతారని చెప్పారు. ఇప్పటికే ఈ మొత్తాన్ని సచివాలయాల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, సాంకేతిక కారణాలు మూలంగా ఏ ఒక్కరికి పెన్షన్ అందలేదన్న ఫిర్యాదు రాకుండా తగుచర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాబట్టి పేన్షనర్లు అందరూ జూన్ నెల కానుక పొందేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

## మహాజన సోషలిస్ట్ పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా రాజబాబు

చోడవరం, మే 31, ప్రభాతవార్త



మహాజన సోషలిస్ట్ పార్టీ చోడవరం నియోజకవర్గ ఇన్చార్జిగా కొత్తకోట అరుంధతి కాలనీకి చెందిన మంజటి రాజబాబునీ నియమిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మంగళవారం రాత్రి విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో నియమించారు. ఇప్పటివరకు ఆయన రావికమతం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా, ఎమ్మార్పీఎస్ చోడవరం నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా, పలు పదవులు చేపట్టారు. మంద కృష్ణ మాదిగ అప్పజెప్పిన బాధ్యతకు కట్టుబడి పని చేస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రాజబాబు తెలిపారు. రాజబాబు నియామకం పట్ల ఎంఎస్పి జిల్లా ఇన్‌చార్జ్ ఏలుచూరి ఘాటీలు మాదిగ, మాదిగ యువసేన అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలక మల్లిబాబు, ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ముర్త శ్రీనివాసరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు అభినందనలు తెలిపారు.

## పది సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త

జూన్ రెండవతేదీ నుండి నక్కపల్లి హైస్కూలు కేంద్రంగా ప్రారంభమవుతున్న పదవతరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్ రాణీలలిత అన్నారు. ప్రతీరోజూ ఉదయం 9.30 నుండి మద్యాహ్నం 12.45 గం. వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు అరగంట ముందుగానే చేరుకోవాలని, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షాకేంద్రంలోకి అనుమతించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, విద్యుత్ సదుపాయాలతో పాటు వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో నుంచుకుని వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. బుధవారం పరీక్షా సామగ్రి ని పోలీస్ స్టేషనులో భద్రపరిచామ న్నారు. గురువారం పరీక్ష లకు హాజరయ్యే ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వడంజరుగుతుందని ప్రతీ ఇన్విజి లేటర్ డిక్లరేషన్ సమర్పించాలన్నారు. ఈ నెల 8 వరకు పరీక్షలు జరుగుతాయని, మండల మేజిస్ట్రేట్ వారి ఆదేశాలు మేరకు పరీక్షలు జరిగే సమయంలో 144 సెక్షను అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పరీక్షా విభాగాధిపతి వై.అప్పారావు, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, గురుకుల పాఠశాల పరీక్షాధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ



ఎస్.రాయవరం, మే 31, ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.వాసంతి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని పొగాకు కాల్చిన, నమిలిన దానివలన ముఖ్యంగా ఊపిరితిత్తులకే కాకుండా నోటికి, జీర్ణాశయానికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అలాగే ఊపిరితిత్తులకు టి.బి సోకే అవకాశం ఉందని కావున ప్రతి ఒక్కరు ముఖ్యంగా యువత ఎక్కువ మంది ఈ వ్యసనానికి బానిసలు అవుతున్నారని దీని నిమిత్తం ఈ రోజు నుండి జూలై 31వ తేది వరకు ఈ అవగాహన శిబిరాలు, ర్యాలీలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావటం జరుగుతుందని ఆమె అన్నారు. వరల్డ్ యాంటీ టొబాకో డే సందర్భంగా పొగాకు వద్దు...ఆరోగ్యమే ముద్దు అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీలోపాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు కంటపరెడ్డి నాగేశ్వరరావు, బి.సత్యనారాయణ, పి.హెచ్.ఎన్.ఎం.రత్న సఖి, హెల్త్ విజిటర్ సి.హెచ్.రవణ, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్ క్లస్టర్ పర్యవేక్షకులు బి. ప్రేమ్ కుమార్,మలేరియా ఇన్చార్జి నోడల్ అధికారి పి.ఎన్.వి.ఎస్.ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌లు వీణ వాహిని, రమ, అషిషిన్ టోప్నో, ఫార్మా సిస్ట్ రీటా రత్నం, స్టాఫ్ నర్స్ అరుణ ఇతర ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఎస్.రాయవరం, మే 31, ప్రభాతవార్త

మండలంలో పెదగుమ్ములూరు గ్రామం వద్ద అక్రమ మద్యం తరలిస్తున్న గోకుల పాడు గ్రామానికి చెందిన సమ్మెంగి బాబ్జి అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ తెలిపారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిందుతుడిని అదుపులోకి తీసుకొని 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామని ఎస్ఐ ప్రసాద్ రావు తెలిపారు.

## ఏపీఎఫ్‌యుఐడిసి డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వైకాపా నేత వీసం

నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్‌గా బుధవారం వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ బాధ్యతలు చేపట్టారు. అమరావతి రాజధాని కేంద్రంగా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో రామకృష్ణ తన చాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మున్సిపల్ రాష్ట్రస్థాయి అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాను అని ఈ పదవికి న్యాయం చేస్తానని తెలిపారు.



## తృటిలో తప్పిన ప్రమాదం

యలమంచిలి, మే 31, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో నుండి రాంనగర్ పెద్దపల్లి వైపు వెళ్ళు మార్గంలో రైల్వే గేట్ ప్రమాదవశాత్తు టాటా ఏస్ వాహనం ఢీకొట్టడంతో రైల్వే గేట్ పూర్తిగా దెబ్బతింది. బుధవారం ఉదయం యలమంచిలి వైపు నుండి రాంనగర్ వైపు వెళ్తున్న టాటా ఏస్ వాహనం రైల్వే గేట్ దించే సమయంలో టాటా ఏస్ వాహనం డ్రైవర్ రైల్వే గేటు దిగదు అన్న ఆత్రుతలో లోపల ప్రవేశించాడు. ఈ క్రమంలో గేటు దిగిపోవడంతో టాటా ఏస్ వాహనంతో బలంగా ఢీకొనడంతో గేటు దెబ్బ తింది. ఈ ప్రమాదంలో టాటా ఏస్ వాహనం ముందుభాగం నుజ్జయ్యింది. ఎవరికి ఎటువంటి గాయాలు అవ్వకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలు తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వాహనాన్ని డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు. ప్రమాదం సంఘటనలో పాడైన గేటును రైల్వే అధికారులు వెంటనే మార్చారు.

## ఆహార భద్రతాధికారులు ఉన్నారా లేదా..?

### యలమంచిలి పట్టణంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న రెస్టారెంట్లు, హెూటల్స్

యలమంచిలి, మే 31, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో గత కొద్దికాలంలోనే రెస్టారెంట్లు హెూటల్స్ వారికి ఇష్టం వచ్చిన రీతిలో ఆహార భద్రత నియమాలు పాటించకుండా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని హెూటల్స్‌కి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పర్మిషన్ ఇస్తున్నారా లేదా అన్నది ఉన్నాయి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అనుమతులు ఇస్తున్నారా లేదా అనేది కొంతమందిలో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బ్రాండెడ్ లేని నిల్వ ఉంచిన సరుకులను కొన్ని హెూటల్స్‌లో వినియోగిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా ఆహార భద్రత అధికారులు తరచూ హెూటల్స్‌పై నిఘా పెట్టాలని పలువురు కోరుతున్నారు. రెస్టారెంట్లు మద్యం తాగడానికి పూర్తిగా నిషేధించారు కానీ కొన్ని రెస్టారెంట్లో మద్యం సేవించుచున్నారు. వీటివలన రెస్టారెంట్లకి కుటుంబంతో వెళ్లే వారికి కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ఇప్పటికైనా అధికారులు రెస్టారెంట్లను హెూటల్ లో పరిమాణాలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నర్సీపట్నం ఎఎస్పీగా అదిరాజ్ సింగ్ రాణా బాధ్యతలు స్వీకరణ

నర్సీపట్నం, మే 31, ప్రభాతవార్త



నర్సీపట్నం అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌గా అదిరాజ్ సింగ్ రాణా బుధవారం ఉదయం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన కర్నూలు జిల్లా ఆదోని నుంచి బదిలీపై నర్సీపట్నం వచ్చారు. ఆయనకు పోలీస్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో నేరాల నియంత్రణకు కృషి చేస్తానన్నారు. గంజాయి రవాణాపై దృష్టి పెడతానని తెలిపారు.

## నేడు పోలిపిల్లమ్మ అమ్మవారి విగ్రహ ఆవిష్కరణ



మాడుగుల, మే 31, ప్రభాతవార్త

మాడుగుల నవర వీధిలో ఉన్న నిర్మాణం చేపట్టిన శ్రీ పోలీ పిల్లమ్మ అమ్మవారి ఆలయంలో జూన్ ఒకటో తేదీన అమ్మవారి విగ్రహావిష్కరణ చేపట్టనున్నారు. ఇది సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అమ్మవారి ఆవిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించారు. సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కే జే పురం వెంకట జగన్నాథ్ కోలాటం బృందంచే కోలాట ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఆలయానికి స్థలం బహుకరణ, వ్యవస్థాపకులు నల్లబిడ్డి రమణ కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కాబట్టి పూర్వ ప్రజలందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ముగిసిన ఉచిత యోగ శిక్షణ శిబిరం

చోడవరం, మే 31, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఉషోదయ విద్యాసంస్థల ప్రాంగణంలో మే 1 నుండి మే 31 వరకు నెలరోజుల పాటు నిర్వహించిన ఉచిత యోగా శిక్షణ శిబిరం బుధవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో 60 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి యోగ శిక్షణ ముగింపు సందర్భంగా అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు సర్టిఫికెట్స్ అందజేశారు. యోగ గురువు పుల్లేటి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ శిక్షణ కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్ పిల్లల డాక్టర్ బంగారు కృష్ణ ఓరుగంటి రాంబాబు స్పార్క్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సతీష్ లాయర్ శ్రీనివాస్ యోగ టీచర్ బోగవిల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ భోగవిల్లి రవితేజ యోగ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మోదకొండమ్మ విగ్రహ ప్రతిష్ట



చోడవరం, మే 31, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్కవరం గ్రామంలో శ్రీ మోదకొం దమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పెద్ద ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని మామిడిపల్లి గ్రామ వాస్తవ్యులు పాకల కామేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు భమిడిపాటి సత్యనారాయణ పర్య వేక్షణలో అలాగే కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట ప్రారంభోత్సవం



మాడుగుల, మే 31, ప్రభాతవార్త

చీడికాడ మండలం బైలపూడి గ్రామంలో బుధవారం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు ఆదురై ఆలయం స్వామివారికిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన సభా కార్యక్రమంలో గతంలో ఆలయ నిర్మానానికి రూ.50వేలు విరాళంగా అందజేశారు. పైలా సేవలను ఆలయ కమిటీ, గ్రామస్తులు కొనియాడారు. అలాగే పైన ప్రసాద్ ని శాలువాతో సత్కరించారు. ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మాజీ కులపతి ముర్రు ముత్యాలునాయుడు, సర్పంచ్ జె సత్య నారాయణ, ఎంపీటీసీ గాడి ప్రసాద్ మాష్టారు, జెవి రమణ, జె గణేష్, గోకాడ కాసుబాబు, దేముడుబాబు సన్యాసి దేముడు, మరిడి బాబు, జె నారాయణ మూర్తి, గాడి దేముడు, జె రామారావు, కొచ్చెర్ల సన్యాసి రావు పాల్గొన్నారు.

## కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం

మాడుగుల, మే31, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గ పరిధిలో గల దేవరపల్లి మండలంలోని మారేపల్లి గ్రామం శారదా నది ఒడ్డున, పాండవుల మెట్ట (దేముని కొండ)పై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ పునః ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. కవిత అగ్రి ఫార్మ్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు సతీ సమేతంగా ముఖ్య అతిథిగా హాజరై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా వారిని సాలువుతో ఘనంగా సత్కరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న దేవరపల్లి మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, మాడుగుల ఎంపిపి వి.రామధర్మజ లను కూడా శాలువులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి వైసిపి అధ్యక్షుడు బూరె బాబురావు, పలువురు నాయకులు ఉన్నారు. దేవరపల్లి పరిసర ప్రాంతాలు చెందిన వందలాదిమంది భక్తులు స్వామివారి దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదని స్వీకరించారు. సామాన్య భక్తులతో మంత్రి ముత్యాల నాయుడు కూడా అన్నదానంలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ప్రశాంతమైన వాతావరణంలో శారదా నది ఒడ్డున దేవుని కొండపై ఈ ఆలయం పునర్నిర్మాణం జరగడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని మంత్రి అన్నారు. మే 29 నుంచి 31 వరకు ఈ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

## సబ్సిడీపై పచ్చి రొట్టె ఎరువులు

మాడుగుల, మే 31, ప్రభాతవార్త

త్వరలో తొలకరి ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన పచ్చిరొట్ట ఎరువునిచ్చే విత్తనాలు, వరి విత్తనాలు రాయితీపై కంపెనీకి సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు బుధవారం తెలిపారు. మాడుగుల మండలంలో గల అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ విత్తనాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. పచ్చిరొట్ట ఎరువులు అయినా జీలుగు జనము పిల్లి పెసర తో పాటు వరి విత్తనాలు అయినా సోనామసూరి సాంబ మసూరి ఇంద్ర అమర స్వర్ణ ఆర్‌జి ఎల్ 25 37, ఎంటియు 11 24 రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. మొత్తం 78 క్వింటాళ్ల వచ్చిన విత్తనాలు, 132 క్వింటాళ్ల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు ఆధార్ కార్డు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకొని రైతు భరోసా కేంద్రం వద్ద రాయితీ విత్తనాలు పొందవచ్చు అన్నారు.

## ఘనంగా వెంకన్న కళ్యాణోత్సవం

మాడుగుల, మే31, ప్రభాతవార్త



మాడుగుల మండలం కే జే పురం జంక్షన్‌లో వేంచేసి యున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక కళ్యాణ మహెూత్సవం బుధవారం ఘనంగా జరిగింది.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొని స్వామి వారి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదురు సన్నాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి వందలాది మంది భక్తుల హాజరై స్వామి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. చుట్టుపక్కల గ్రామాల చెందిన అనేకమంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్ రామకొండారావు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో కొందరికి స్వల్ప గాయాలు

యలమంచిలి, మే 31, ప్రభాతవార్త

యలమంచిలి పెద్దపల్లి జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి జరిగిన ప్రమాదంలో కొందరికి స్వల్ప గాయాలు అయ్యాయి. జాతీయ రహదారి ప్రదగురు జంక్షన్ వద్ద బస్సు ఆగిన సందర్భంలో వెనక నుండి పాసింజర్ వెహికల్తో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనకాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించినట్లు స్థానికులు తెలియజేశారు. పూర్తి వివరాలు తెలియవలసింది.

## నాడు-నేడు నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి



హుకుంపేట, మే 31, ప్రభాతవార్త

మండలంలో అంగన్వాడీ నాడు నేడు కార్యక్రమం ద్వారా జరుగుతున్న నిర్మాణాలు త్వరిత గతిన పూర్తి చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ ఎన్.సూర్యలక్ష్మి ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. బుధవారం అడపరాయి మరెల పనసపొట్టు సోడా గ్రామాలలో జరుగుతున్న బిల్డింగ్ పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలకు చాలీచాలని వసతులు ఉన్నాయని ఈ కార్యక్రమం ద్వారా త్వరితగతిన బిల్డింగ్ పనులు పూర్తి చేసి అప్పగించినట్లయితే పిల్లలకు వసతి పూర్తిస్థాయిలో కలుగుతుందని ఆమె తెలిపారు. అదే కాక గ్రామాలలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో వారానికి ఒక రోజు గ్రామ మహిళా పోలీసులు పర్యవేక్షించాలని ఆమె తెలిపారు. అంగన్వాడీ సెంటర్లకు గ్రామ మహిళా పోలీసులు వారానికి ఒకసారి పర్యవేక్షించినప్పుడు వాటి ఫోటోలు వెంటనే అప్లోడ్ చేయాలని ఆమె కోరారు. బిల్లింగ్ నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు బిల్డింగ్‌కు వాటరింగ్ పనులు ఆయా సెంటర్ల ఆయాలు చూసుకోవాలని ఆమె తెలిపారు. నాడు-నేడు కార్యక్రమాలలో జరుగుతున్న అంగన్వాడి బిల్డింగ్‌లకు ఎటువంటి క్వాలిటీ లేకపోయినా వారిపై తగు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ బాలచంద్రామనే తదితరులు పాల్గొన్నారు.

## నేడే శ్రీ రాజగోపాల స్వామి వారి కళ్యాణోత్సవం



కోటవురట్ల, మే 31, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ రాజగోపాల స్వామి వారి వార్షిక కళ్యాణ మహెూత్సవం బుధవారం రాత్రి ఏడు గంట లకు నిర్వహిస్తున్నారు. ఈరోజు ఉదయం విశ్వక్సేన పూజ, అంకురార్పణ, ధ్వజారోహణం, నిత్య పూజ, నిత్య హెూమంతో కళ్యాణోత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు రాత్రికి పాంచ రాత్రానుసారం పంచాహ్నిక దీక్షతో స్వామివారి కల్యాణో త్సవం అంగరంగ వైభవంగా జరుగునని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కళ్యాణోత్సవం తిలకించి ప్రసాదం స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యురాలు ఎక్కిరాల మణికుమారి కోరారు. ఈ కల్యాణోత్సవాన్ని వేద పండితులు ఆరవెల్లి సత్యనారాయణ ఆచార్యులు, ఎక్కిరాల రామాచార్యులు, ఎక్కిరాల భాస్కరాచార్యులు చార్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు.

## ధూమపానం వద్దు.. జీవితమే ముద్దు.. పొగాకు వ్యతిరేక దినోత్సవం

పీఎం పాలెం, మే 31, ప్రభాతవార్త




విశాఖపట్నం జిల్లా, కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఆదేశాలు మేరకు, నేషనల్ టోబకో కంట్రోల్ ప్రోగ్రామ్ ద్వారా విశాఖ జిల్లాలో ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను ప్రజలకు అవగాహన కల్పించేందుకు పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుతూ వస్తోంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదేశ్వర రావు మాట్లాడుతూ పొగాకు ఒక జీవితమే కాకుండా కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుందని అందుకే భారత ప్రభుత్వం పొగాకును కొన్ని బహిరంగ ప్రదేశాల్లో వినియోగించడం నిషేధించారని అందుకే ప్రతి సంవత్సరం పొగాకు, ధూమపానం చేయడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించేందుకు మే 31న పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. పొగాకు వినియోగాన్ని తగ్గించుకుంటూ పోవడమే ఈ దినోత్సవ ప్రధాన లక్ష్యమని డబ్ల్యూహెచ్ఓ పేర్కొంది. ఈ దినోత్సవ ప్రత్యేకత ఏంటో పొగాకు వినియోగం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడతారో మనం ఇప్పుడు తెలుసుకుందాం. పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అన్ని దేశాల్లో ప్రభుత్వాలు పొగాకును వినియోగించడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో ప్రజల్లో ప్రకటన రూపంలో అవగాహన కల్పిస్తారని అంతేకాకుండా పొగాకును వాడడం వల్ల భవిష్యత్తు తరాలకు ఎలాంటి నష్టాలు జరుగుతాయో ప్రజలకు ప్రభుత్వాలు తెలియజేస్తాయన్నారు. అంతేకాకుండా యువత పొగాకును వినియోగించకుండా పలు కార్యక్రమాలు కూడా ప్రభుత్వాలు ఈ దినోత్సవం సందర్భంగా చేపడతాయి. పొగాకు వల్ల వ్యాపార సంస్థలకు లాభాలు కలిగినా ఒక ఆరోగ్యకరమైన జీవితాన్ని గుగ్గిపాలు చేస్తుందని పొగాకు మీ జీవితాన్నే కాకుండా మీ కుటుంబాన్ని రోడ్డుపాలు చేస్తుందని సిగరెట్, తంబాకు వినియోగించడం ఫ్యాషన్ కాదు.. అది మీ మరణానికి దారి తీస్తుందని పొగాకు వినియోగించడం వల్ల వచ్చేది వ్యాధి.. కానీ దానిని మానుకోవడం వల్ల వచ్చేది కుటుంబలో సుఖ సంతోషాలని ధూమపానం మానుకుంటే మీరు జీవితం అంతా సుఖంగా గడపగలుగుతారు. అందుకే సిగరెట్, గుట్కా వద్దు.. జీవితమే ముద్దు.. అని ఆయన అన్నారు. జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్‌సిడి, ఆర్‌బిఎస్‌కె డా.సమత మాట్లాడుతూ పొగాకు నియంత్రణ కోసం అన్నీ డిపార్ట్‌మెంట్ కలిసి పనిచేయాలి అని చెప్పారు. జిల్లాలో ఈ కార్యక్రమం 60 రోజులు పాటు జరపబడునని ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని అలాగే గ్రామ పంచాయత్ మెంబర్స్, ఎన్‌జిఓ సంస్థలు, రైతులు, యూత్, స్టూడెంట్స్ అందరూ పాల్గొని పొగాకు రహిత భారత్ దేశ నిర్మాణం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్స్, జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయ సిబ్బంది, రీజనల్ ట్రైనింగ్ సెంటర్ విద్యార్థులు, స్టాఫ్ పాల్గొన్నారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



పీఎం పాలెం, మే 31, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, కప్పరాడ పట్టణ ఆరోగ్య కేంద్రంను సందర్శించి సిబ్బందితో సమీక్ష నిర్వ హించారు. కప్పరాడ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సిడి సర్వే, గర్భిణులను గుర్తించి టి.టి. అందచేయాలని, బర్త్ ప్లానింగ్ గురించి, హైరిస్క్ గర్భిణీలను గుర్తించి డాక్టర్స్ సలహా నిమిత్తం ఐరన్ ఫోలిక్ మాత్రలు, పోషకాహారం తీసుకునేటట్లు ప్రోత్సహించాలి. కుటుంబ డాక్టర్ విధానం గురించి అందరికి తెలియచేసి వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి సిబ్బంది క్యాజువల్ లీవ్స్ రిజిష్టర్ మైంటైన్ చేయాలని, క్యాజువల్ లీవ్స్ లెటర్స్ విజిటింగ్ అధికారులు వచ్చినపుడు చూపించాలని ఆదేశించారు. ఒకే దగ్గర 2 పట్టణ ఆరోగ్య కేంద్రములు విధులు నిర్వహిస్తున్నట్లయితే విడి విడిగా రిజిష్టర్ మైంటైన్ చేయాలని ఆదేశించారు. ఎవరైనా సిబ్బంది 2 క్యాజువల్ లీవ్స్ కన్నా ఎక్కువ తీసుకున్నట్లయితే సంబంధిత ప్రోగ్రాం అధికారి నుండి అనుమతి తీసుకోవాలని ఆదేశించారు. ఎవరైనా సిబ్బంది ఆఫీస్ సమయంలో వ్యక్తిగత పనుల మీద బయటకు వెళ్ళుటకు మెడికల్ ఆఫీసర్ అనుమతి ఇవ్వరాదు. అలా వెళ్ళాలనుకుంటే ఒక రోజు, ఒక పూట క్యాజువల్ లీవ్ పెట్టవలెనని ఆదేశించారు. స్పెషలిస్ట్ డాక్టర్స్ వారి సమయాలను పాటించేలా చూడవలెను. ఎవరైనా స్పెషలిస్ట్ డాక్టర్ వారి షెడ్యూల్ ప్రకారం విధుల కు హాజరు కానట్లయితే సంబందిత మెడికల్ ఆఫీసర్ అదే రోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారికి తెలియచేయవలెను. ప్రతీ రోజు ఉదయం 9:30 గంటలకు డేటా ఎంట్రీ ఆపరేటర్ సచివాలయం వారీగా మెడికల్ ఆఫీసర్ వారికి నివేదిక అందించవలెను. మెడికల్ ఆఫీసర్ ఆ నివేదిక అనుసరించి ఏమైనా ఖాళీలు ఉన్నట్లయితే తక్షణమే గుర్తించి పూర్తి చేయించవలెను. పనితీరు తక్కువగా ఉన్న ఎఎన్ ఎం ఫీల్డ్‌లో ప్రతి రోజు మధ్యాహ్నం నుండి మెడికల్ ఆఫీసర్ విధిగా సూపర్‌వైజ్ చేయవలెను. ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ మరింతగా అమలు చేయాలని, ప్రతి గర్భిణీకి ఈ కార్యక్రమం ద్వారా టెస్టు చేయించాలని ఆదేశించారు. అల్ట్రాసౌండ్ స్కానింగ్ అవసరం ఉన్న గర్భిణీకి దగ్గరలో గల పట్టణ ఆరోగ్య కేంద్రమునకు గైనకాలజిస్ట్ వచ్చే రోజు తీసుకువెళ్లాలని తెలియచేశారు. అందరు ఆశా కార్యకర్తలు వారి పరిధిలో గల 12 వారాలు గల గర్భిణీలను గుర్తించి నమోదు చేయవలెను. ప్రతి గర్భిణీకి అభ ఐడి తయారు చేయవలెను. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 60సం.లు దాటిన వయోవృద్ధులకు (అవ్వా,తాత) గుర్తించి కంటికి సంబందించినటువంటి వ్యాధులకు చికిత్స చేయుచూ అవసరమైన వారికి ఉచితంగా కళ్ళద్దాలు అందచేసే విధంగా ఆప్తాల్మిక్ సిబ్బందికి సహకరించవలెను. వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ ఎఫ్‌ఆర్‌ఎస్ హాజరు వేయాలని తెలియచేశారు. ఈపై విషయాలు అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అమలు చేయాలని ఆదేశించారు. డా.రమారెడ్డి, డా.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, పట్టణ ఆరోగ్య కేంద్ర సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్‌ఈఓలు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఐస్కానర్ల ద్వారా రేషన్ పంపిణీ

నర్సీపట్నం, మే 31, ప్రభాతవార్త



నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసిల్దార్ చందన ఎండి ఆపరేటర్లకు ఐస్కానర్లను పంపిణీ చేశారు. రేషన్ తీసుకునే సమయంలో వేలిముద్ర పడని వృద్ధుల కోసం ప్రభుత్వం ఐస్కానర్ల ద్వారా లబ్ధిదారులు ఐరిస్ గుర్తించి ఎండి ఆపరేటర్లు రేషన్ పంపిణీ చేస్తారని తెలిపారు. ఇంతవరకు వాలంటీర్లు వేసే వేలిముద్ర ఇప్పుడు అవసరం ఉండదని తెలిపారు. డివిజన్ పరిధిలో 300 మందికి ఐ స్కానర్లు పంపిణీ చేశామన్నారు.

## గజిట్ పత్రాలు, దరఖాస్తు ఫారాల్లో నో కులం, నో మతం కాలం ఏర్పాటు చేయాలి



### విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకులు యూనివర్స్

అరకులోయ, మే 31, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని గజిట్ పత్రాల్లోనూ, దరఖాస్తు ఫారాల్లోనూ నో కులం, నో మతం అనే కాలంను పెట్టాలని విశ్వం ఫౌండేషన్ వ్యవస్థాపకులు యూనివర్స్ అన్నారు. బుధ వారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కుల మతాలకు తావు లేకుండా ఉండాలన్నదే తన ఉద్దేశమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆ దిశగా ఆలో చించి అన్ని గజిట్ పత్రాల్లోనూ, దరఖాస్తు ఫారాల్లోనూ నో కులం నో మతం అనే కాలమును పొందు పరచాలని ఆయన కోరారు. భారతదేశం బాగుండాలి, సామాన్య ప్రజలకు మంచి జరగాలని, ప్రతి ఒక్క రూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. నో కులం, నో మతం అనే కాలంను ప్రత్యేకంగా పొందుపరచాలని అనేకమంది కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రత్యేక కాలం లేకపోవడం వలన చాలా జీవితాలు ముందుకు వెళ్లలేకపోతున్నాయన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని గజిట్ పత్రాల్లోనూ, దరఖాస్తు ఫారాల్లోనూ నో కులం, నో మతం అనే ప్రత్యేక కాలమును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విశ్వం ఫౌండేషన్ ప్రతినిధి హైడ్రోజన్ హీలియమ్ పాల్గొన్నారు.

## ముగిసిన ఉచిత యోగ శిక్షణ శిబిరం

చోడవరం, మే 31, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం ఉషోదయ విద్యాసంస్థల నందు మే 1 నుండి మే 31 వరకు నెలరోజుల పాటు జరిగిన ఉచిత యోగా శిక్షణ శిబిరం కార్యక్రమంలో 60 మంది విద్యా ర్థులు పాల్గొనగా వారికి యోగ శిక్షణ ముగింపు సందర్భంగా అనకాపల్లి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు సర్టిఫికెట్స్ అందజేశారని యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పతంజలి యోగ శిక్షణ కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్ పిల్లల డాక్టర్ బంగారు కృష్ణ ఓరుగంటి రాంబాబు స్పార్క్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ సతీష్ లాయర్ శ్రీనివాస్ యోగ టీచర్ బోగవిల్లి గణేష్ కొట్టాపు హరి కిరణ్ భోగవిల్లి రవితేజ యోగ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అండగా డిసిఎంఎస్ సేవలు

## – చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన



**విజయనగరం టౌన్, మే 31 ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ఆశయాల మేరకు, రైతుల ప్రయోజనార్థం జిల్లా సహాకార మార్కెటింగ్ సంఘం ఆధ్వర్యంలో, ఖరీప్ సీజన్ కు ముందునుంచే వరి విత్తనాల విక్రయం ప్రారంభించామని, ఉమ్మడి విజయనగరం జిల్లా డి.సి.ఎం.ఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన పేర్కొన్నారు. విజయనగరంలోని డి.సి.ఎం.ఎస్ కార్యాలయ ఆవరణలో బుధవారం వరి, మొక్కజొన్న విత్తనాల విక్రయాన్ని ఆమె ప్రారంభించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం,పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల యువజన విభాగం జోనల్ ఇన్ చార్జ్ అవనాపు విక్రమ్ గారు విత్తనాలను ప్రథమంగా కొనుగోలు చేశారు. అనంతరం విద్యార్థులకు అవసరమైన లేపాక్షి నోట్స్ పుస్తకాల విక్రయాలను కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవనాపు భావన మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం మార్కెట్ కంటే తక్కువ ధరలో నాణ్యమైన ఎంటియు 1121, సోనా మసూరి,సాంబమసూరి, ఫౌండేషన్ వరి విత్తనాలను అలాగే పయొనీర్ మొక్కజొన్న విత్తనాల విక్రయాలను డిసిఎంఎస్‌లో ప్రారంభించామన్నారు. గత సంవత్సరం విత్తనాలను వాడిన రైతులు దిగుబడి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మాజీ సర్పంచ్ లాగుడు శివాజీ, డిసిఎంఎస్ డైరెక్టర్ ఎస్.సన్యాసి నాయుడు, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు కృష్ణ, డి.సి.ఎం.ఎస్ బిజినెస్ మేనేజర్ సాయి కుమార్, డిసిఎంఎస్ సిబ్బంది రమేష్, రాఘవులు, సూరప్పడు, సీతారామ్, రాజు, వెంకటరావు, పద్మ, వైకాపా నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా

# విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన



**రామభద్రపురం, మే 31 ప్రభాతవార్త :**

శాఖా గ్రంథాలయం రామభద్రపురంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థులచే వారికి నచ్చిన వివిధ రకాల కథలు పుస్తకాలను చదివించడం జరిగింది.పుస్తక పఠనం చేయించిన తర్వాత లైబ్రేరియన్ వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం లో చదువుతో పాటు మానసిక ఉల్లాసం కోసం వివిధ రకాల ఆటల పోటీలు,శారీరక దృఢత్వం కొరకు యోగా క్లాసులు, విజ్ఞానం కొరకు స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు, సైన్స్ కు సంబంధించి క్లాసులు, నైతిక విలువలను పెంపొదించుకోవటానికి క్లాసులు ఇలా వివిధ రకా లైన శిక్షణా తరగతులను ప్రతీ రోజు నిర్వహించి, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జూన్ 11వ తేదిన బహుమతి ప్రధానం జరుగుతుందని, కాబట్టి ప్రతీ విద్యార్థి వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాన్ని వినియోగించుకొని విజ్ఞాన వంతులు కావాలని లైబ్రే రియన్ తెలియ జేయటం జరిగింది. ఈయొక్క వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో ఈరోజు 23మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అపర భగీరథుడులా ముందుకెళుతున్న చంద్రబాబు



## – మాజీ మంత్రి కోండ్రు

**రాజాం, మే31 (ప్రభాత వార్త) :**

రాజాం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పార్టీ నాయకులు, అభిమానులతో కలిసి మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కొండ్రు మురళీమోహన్ పాలభిషేకం చేశారు. అనంతరం మీడియా సమావేశంలో వైసీపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మహానాడు వేదికగా ప్రకటించిన మేనిఫెస్టో ప్రకటించగానే వైసిపి పార్టీ నాయకుల్లో గుబులు పెడుతుందని ఎద్దేవా చేశారు.

# యువనేత గొంప జన్మదిన వేడుకలకు ఏర్పాట్లు



**శృంగవరపుకోట, మే 31 ప్రభాతవార్త :**

ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ జన్మదిన వేడుకలను జూన్ ఒకటవ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు టీడీపీపార్టీ యువసేన సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.కోటలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో గొంప జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భారీ కేక్ కటింగ్ అలాగే మధ్యాహ్నం భోజనాల కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గంలలోని అయిదు మండలాల నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో యువనేత గొంపక్రిష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు యువసేన సభ్యులు తెలిపారు.

# గ్రామీణ మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ



**గరివిడి, మే 31 ప్రభాతవార్త :**

మహిళలు టైలరింగ్‌లో నైపుణ్యత సాధించి ఉపాధి పొందాలని జిల్లా ఉద్యోగ కల్పనా అధికారి మార్టిన్ అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా పురగోమించేందుకు టైలరింగ్ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు. టైలరింగ్‌లో ప్రావీణ్యత సాధించాలని కోరారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో భారత్ డైనమిక్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని మార్టిన్ సందర్శించారు. శిక్షణ పొదుతున్న మహిళలతో మాట్లాడారు శిక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. గ్రామీణ మహిళలు శిక్షణను సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ క్రాంతి పథం ఎపిఎం లోపింటి పద్మ, మండల సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



**సంతకవిటి, మే 31 ప్రభాతవార్త :**

మండలంలో మండాకురిటి గ్రామంలో గల జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో నాడు-నేడు పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో రఘునాథ ఆచారి అన్నారు. స్కూల్లో తెరవడం దగ్గర పడింది కాబట్టి పనులు తొందరగా చేయాలని ఆయన సూచించారు. మిర్తివలస గ్రామంలో ఇల్లు నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయని అడిగి తెలుసుకున్నారు.

# పిడిఎస్ బియ్యం వేలంలో సిండికేట్?



**గజపతినగరం, మే31 (ప్రభాత వార్త) :**

స్థానిక ఎం.ఎల్.ఎస్.పాయింట్ వద్ద బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన పట్టుబడిన పిడిఎస్ బియ్యం వేలంలో పాటదారులు సిండికేట్ అయ్యారు. పట్టుబడిన 229.40 క్వింటాల పిడిఎస్ బియ్యానికి పౌరు సరఫరాల ఉప తాసిల్దార్ రవిశంకర్ ఆధ్వర్యంలో బుధవారం వేలం పాట చేపట్టారు. ఈ పాటలో గజపతినగరంలోని ఒక ప్రముఖ రైస్ మిల్లుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులు, అలాగే విజయనగరానికి చెందిన మరో రైస్ మిల్ వ్యక్తి పాటలో పాల్గొన్నారు. ఈ పాటలో సత్యనారాయణ, సంతోష్, తాతాజీ అనే పాటదారుల మధ్య పోటీ ఉండగా, ముగ్గురు ఒకటయ్యారు. దీంతో సంతోష్ అనే పాటదారుడు కేజీ 23 రూపాయలు లెక్కన వేలంపాటను దక్కించుకున్నారు. గతంలో కేజీ 26 రూపాయలు లెక్కన పాటకు వెళ్ళగా, ఈ దఫా 23 రూపాయిలకే వెళ్లడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై సిఎస్‌డిటి రవిశంకర్ ప్రశ్నించగా, వేళం పాటలో ముగ్గురు పాల్గొనగా, అత్యధికంగా పాడిన సంతోష్‌కి వేలంపాట ఖరారు చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు. సిండికేట్‌కు ఆస్కారం లేదన్నారు.

# గరంగరంగా మున్సిపల్ సాధారణ సమావేశం



**సాలూరు, మే 31 ప్రభాతవార్త :**

సాలూరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ అధ్యక్షతన కమిషనర్ హనుమంతు శంకర్రావు నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. బుధవారం ఉదయం ఈ కౌన్సిల్ సమావేశంలో అజెండాలో ఉన్న అంశాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఇంటి పన్ను యజమాని పేరు మార్చినందుకు గతంలో కన్నా ఇప్పుడు భారీగా చలానా రుసుం మా దృష్టిలో పెట్టకుండా పెంచడంతో కమిషనర్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. ఇంతకుముందు 10 లక్షలకు పైగా ప్రాపర్టీ పై 3 వేలు చలానా రుసుం ఉండగా ఇప్పుడు 20 వేలు పెంచడం ధారుమన్నారు. ఏ ఇతర మున్సిపాలిటీల్లో కూడా ఎంత దారుణం లేదని ఎలక్షన్ దగ్గర పడడంతో ప్రజుత్వానికి చెడ్డ పేరు వస్తుందని దీనికి సమాధానం చెప్పాలని కమిషనర్ నిలదీశారు. ఇంతకుముందు జరిగిన సమావేశంలో ఆమోదించడంతో ప్రజుత్వానికి నివేదిక పంపించామని దీనికి మరి ఏవిధమైన సడలింపు ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. వైస్ చైర్మన్ జర్జాపు దీప్తి, గిరి రఘు, రాపాక మాధవరావు గొర్ల వెంకటరమణ, పప్పల లక్ష్మణ, మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ




**పార్వతీపురం, మే 31 ప్రభాతవార్త :**

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.జగన్నాథరావు అవగాహన ర్యాలీని బుధవారం జిల్లా ఆసుపత్రి నుండి ప్రారంభించారు. పొగాకు వ్యతిరేక నినాదాలతో ఈ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు నిర్వహించారు. అనంతరం డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ పొగాకు వల్ల కలిగే నష్టాలను అందరికీ తెలిపేందుకు, అవగాహన కల్పించే లక్ష్యంతో ర్యాలీ నిర్వహించడమైనదనీ, ప్రతి సంవత్సరం మే 31న పొగాకు వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటారని, పొగాకు వినియోగాన్ని తగ్గించకుంటూ పోవడమే దీని లక్ష్యమన్నారు. పొగాకు త్రాగడం వల్ల క్యాన్సర్‌కు గురై ప్రతి ఏటా చాలా మంది మరణిస్తున్నారని ముఖ్యంగా చుట్ట, బీడీ, సిగరెట్టు మొదలగు వాటిని తాగటం,వాటికి బానిస అవడం వల్ల ఊపిరితిత్తులు క్యాన్సర్,నోటి క్యాన్సర్ , గుండె వ్యాదులు సంభవిస్తాయని పొగ తాగే వారితో పాటు దానిని పీల్చడం వల్ల కుటుంబంలో ఇతరుల ఆరోగ్యం పైనా తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన ర్యాలీలు వైద్య సిబ్బంది నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి. వాగ్దేవి, డిఐఒ డాక్టర్ టి. జగన్మోహనరావు, డిసిఎమ్ భవాని, డెమోలు యోగేశ్వర రెడ్డి, సన్యాసిరావు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లే ప్రభుత్వ వారధులు : ఎంపిపి



**దత్తిరాజేరు, మే 31 ప్రభాతవార్త :**

గ్రామ వాలంటీర్లే ప్రభుత్వానికి వారదులని ఎంపిపి గేదెలు సింహాద్రి అప్పలనాయుడు అన్నారు. మండలంలో బుధవారం వంగర వి.కృష్ణాపురం సచివాలయ పరిధిలో నిర్వహించిన వాలంటీర్ల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రభుత్వానికి వాలంటీర్లే మూల స్తంభాలని ప్రభుత్వం రావాలన్న జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలన్నా వాలంటీర్లదే. ప్రధాన పాత్ర అన్నారు. గ్రామాల్లో ప్రజా ప్రతినిధుల కన్నా వాలంటరీ కే అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని జగన్మోహన్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాబోయే ఎన్నికల్లో ఇంటింటికి వెళ్లి ఓట్లు అడిగే బాధ్యత మీపై ఉందని మిమ్మల్ని నమ్ముకున్నారని తెలియజేశారు అనంతరం వాలంటీర్లకు సేవా మిత్ర అవార్డులు ఇచ్చి అభినందించి సాల్వాలుతో ఘనంగా. సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు. మంత్రి అప్పలనాయుడు, జెసిఎస్ కన్వీనర్ మహాదేవ ఫనీంద్ర. జిల్లా టెలికాం నెంబర్ చిరంజీవి. సర్పంచ్ దత్తి నారాయణ అప్పలనాయుడు రంభ చంద్రశేఖర్, శంకర్రావు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం



**కురుపాం, మే 31 ప్రభాతవార్త :**

కురుపాం గ్రామంలో ఫైనల్ వీధికి చెందిన భాస్కరరావు( బాసా ) ఇటీవల మృతి చెందారు. సంఘటన తెలుసుకున్న వైసీపీ పార్టీ నాయకులు బుధవారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, వైసిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు శెట్టి నాగేశ్వరరావు, వైసిపి వాణిజ్య విభాగాల జిల్లా అధ్యక్షులు అందవరపు కోటీశ్వరరావు నిత్యవసర సరుకులు, నగదును అందజేసి, కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# యూరియా, వరి విత్తనాలు సిద్ధం



**పాచిపెంట, మే 31 ప్రభాతవార్త :**

రైతులకు కావలసిన ఎరువులు కావలసిన విత్తనాలు అన్ని రైతు భరోసా కేంద్రాలలో 200 టన్నుల యూరియా 70 టన్నుల డిఏపి ఎరువులు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి తిరుపతిరావు తెలిపారు. 68 క్వింటాళ్ల పచ్చి రొట్ట విత్తనాలు 20 క్వింటాళ్ల నవధాన్య విత్తనాలు సిద్ధంగా ఉన్నాయి 700 క్వింటాళ్ల వివిధ రకాల వరి విత్తనాలు రైతు భరోసా కేంద్రాలకు చేరుకున్నాయి. రెండు, మూడు రోజులలో చిరుధాన్యాలు కూడా సిద్ధంగా ఉంచబడతాయని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు రైతు భరోసా కేంద్రాలలో సిద్ధంగా ఉంచబడిన విత్తనాలు ఎరువుల నిల్వలను పరిశీలించారు. సందర్భంగా గిరిజన రైతులకు విత్తనాలు 90 శాతం రాయితీపై ఇవ్వబడతాయని మిగిలిన రైతులకు జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా కిలో విత్తనానికి 10 రూపాయల రాయితీ ఇవ్వబడుతుందని రైతులందరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు గ్రామ వ్యవసాయ సహాయకులు అందరూ రైతు భరోసా కేంద్రాలలో విత్తనాలు ఎరువుల ధరలను ప్రదర్శించాలని నిల్వలను కూడా రైతులకు తెలియజేయాలని తెలిపారు. ఈ సంవత్సరం ఎరువులకు విత్తనాలకు ఎలాంటి కొరత ఉండదని ఈ సందర్భంగా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు.

# సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలి

## – నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్




**నెల్లిమర్ల, మే 31 ప్రభాతవార్త :**

సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, యూనిఫారం ధరించాలని నగర పంచాయితీ కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని జరజాపు పేట సచివాలయం-2ను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. సమస్యల పరిష్కారంపై ప్రగతిని సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి రోజు మద్యాహ్నం 3 గంటల నుంచి 5గంటల వరకు జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించి వినతులు స్వీకరించాలని సూచించారు

**మురుగునీటి సమస్యకు పరిష్కారం :** స్థానిక మొయిద జంక్షన్‌లో కల్వర్టులో చెత్త పేరుకు పోయిన కారణంగా మురుగు నీరు రోడ్డుపై నుంచి ప్రవహించడంతో ఆ ప్రాంతాన్ని కమీషనర్ బాలాజీ ప్రసాద్ బుధవారం సందర్శించారు. పేరుకు పోయిన చెత్తను తొలగించి మురుగు నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలని శానిటరీ ఇనస్పెక్టర్ బి.శ్రీనివాసరావును ఆదేశించారు. వెంటనే ఆయన స్పందించి పారిశుద్య కార్మికులతో సమస్యను పరిష్కరించారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years
గురువారం, 01 జూన్ 2023

# నాడూ-నేడు పనులను త్వరగా పూర్తి చేయాలి

## – విద్యాకానుక కిట్లను పంపిణీకి సిద్దంగా ఉంచాలి

## – గుర్ల, చీపురుపల్లి మండలాల్లో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన




**గుర్ల/చీపురుపల్లి, మే31 (ప్రభాత వార్త) :**

నాడూ-నేడు పనులను త్వరగా పూర్తి చేసి, పాఠశాలలను పునఃప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. ఆమె బుధవారం గుర్ల, చీపురుపల్లి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, సచివాలయాలను తనిఖీ చేశారు. ట్రైనీ కలెక్టర్ సహాదిత్ వెంకట త్రివినాగ్, చీపురుపల్లి ఆర్‌డిఓ అప్పారావు, ఇతర అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

**గుర్ల మండలంలో.. :** కెల్ల గ్రామం మెంటు చెరువులో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులను కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి సిబ్బందితో, మేట్లతో మాట్లాడారు. హాజరైన వేతనదారులు, మస్తర్లు, సగటు వేతనం, పంచాయితీ రిజిష్టర్, వర్కు ఎస్టిమేట్ తదితర అంశాలను పరిశీలించారు. కెల్ల జిల్లాపరిషత్ హైస్కూలులో జరుగుతున్న నాడూ-నేడు పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగంగా నిర్వహించి, పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పదోతరగతి ఫెయిలైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతులను పరిశీలించారు. గుర్ల గ్రామ సరిహద్దుల్లో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. గ్రౌండ్ ట్రూతింగ్, డ్రోన్ ఫ్లై, ప్రభుత్వ భూముల నమోదుపై ఆరా తీశారు. గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీని కలెక్టర్ సందర్శించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను, పూర్తి చేసిన ఇళ్లను పరిశీలించారు. గుర్ల మండల పర్యటనలో డిఎల్‌డిఓ లక్ష్మణ్, ఎంపిడిఓ కళ్యాణి, తాశిల్దార్ సూర్య, ఎపిఓ హరనాథ్, ఎంఈఓ భానుప్రకాష్, హౌసింగ్ డిఇ శంకరరావు, ఏఈ శ్రీనివాసరావు, డిఐఓఎస్ పి.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ శివ, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఇతర మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**చీపురుపల్లిలో.. :** ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాలను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఆంజేయపురంలో నిర్మాణంలో ఉన్న 4వ నెంబరు సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఎన్నిరోజుల్లోగా భవనం పూర్తి చేస్తారని సిబ్బందిని ప్రశ్నించారు. ఆర్‌బికె, వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణంపై ఆరా తీశారు. విజయరాంపురం మండల పరిషత్ పాఠశాలలో చేపట్టిన నాడూనేడు పనులను ఆమె పరిశీలించారు. కిచెన్ షెడ్, టాయిలెట్ల నిర్మాణాన్ని పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పెచ్చులూడిపోయిన సీలింగ్‌కు మరమ్మతులు చేయాలని సూచించారు. విద్యాకానుక పంపిణీకి ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖాధికారులను, ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. చీపురుపల్లి తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆమె సందర్శించారు. రీసర్వే వెక్టరైజేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. చీపురుపల్లి మండల పర్యటనలో డిప్యూటీ సిఈఓ, మండల ప్రత్యేకాధికారి కె.రాజ్‌కుమార్, తహాశీల్దార్ ఎం.సురేష్, ఎంపిడిఓ కె.రామకృష్ణరాజు, ఎంఈఓ ఎస్.భానుప్రకాష్, ఇతర మండల స్థాయి అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చంద్రబాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, మే 31 ప్రభాతవార్త :**

టీడీపీపార్టీ అధినేత చంద్రబాబును బుధవారం విశాఖ ఎయిర్ పోర్టులో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. విశాఖలోని ఎమ్మెల్యే గణబాబు కుమారుడు వివాహ వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి ముందుగా ఎయిర్ పోర్టులో అధినేత చంద్రబాబును కలుసుకుని పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పలబాలాజీ రాంప్రసాద్, టీడీపీ నేతలు పాల్గొన్నారు.


# ముందస్తు కొలతలు ఇవ్వాలి : ఏపిడి శ్రీనివాసరావు



**తెర్లాం, మే31 (ప్రభాత వార్త) :**

ఉపాధి కూలీలకు కనీస వేతనం రూ 272/గిట్టుబాటు అయ్యేవిధంగా ముందుస్తు కొలతలు ఇవ్వాలని రాజాం క్లస్టర్ ఏపిడి మీసాల శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం మండలపరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి ఏపిఓ, సాంకేతిక సహాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, క్షేత్ర సహాయకులతో సమావేశం ఏర్పాటు చేసారు. లేబర్ బడ్జెట్ శతశాతం పూర్తిచేయాలన్నారు. పని అడిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. వ్యక్తి గత పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి పంచాయతీలో ఉద్యాన వనాలకు అంచనాలు తయారు చేయాలన్నారు. ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాలకు విధిగా పని కల్పించాలన్నారు. కూలీలకు సగటు వేతనంపై అవగాహన అవసరమన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు నీరు, నీడ, ప్రథమ చికిత్స పెట్టే ఉండాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, రికార్ధులను ఎప్పటికప్పుడు, పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ, ఈసీ నరేంద్రకుమార్, ఏపిఓ జక్కు జగదేశ్వరరావు ఉన్నారు.

# ఏఎంసీ నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరణ



**గజపతినగరం, మే31 (ప్రభాత వార్త) :**

గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏ.ఎం.సి)నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం నిరాడంబరంగా జరిగింది. స్థానిక మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని కార్యదర్శి చక్రపాణి నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాల నాయుడు, వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు లతోపాటు సభ్యుల చేత కార్యదర్శి చక్రపాణి ప్రమాణం చేయించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గానికి ఎంపీపీ చల్లచల్లమనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ,ఎంపిటిసి రాపాక సూర్యప్రకాశ్‌లతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు , వైకాపా నాయకులు, అధికారులు అభినందనలు తెలిపారు.

**అన్నదాతకు అండగా ఉంటా... చైర్మన్ వేమలి**

ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ ముత్యాల నాయుడు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్నదాతలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, అండగా ఉంటానని అన్నారు. నియోజవర్గంలోని రైతన్నల సాధక, బాధలు తనకు బాగా తెలుసని, ఒక పర్యాయం చైర్మన్గా పనిచేసిన అనుభవం తనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రైతన్నల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు .ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం రైతులకు అందేలా చేస్తానన్నారు .తనపై నమ్మకంతో రెండో పర్యాయం చైర్మన్ పదవి అప్పగించిన మంత్రి బొత్స సత్యనారాయణ ,ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్న వమ్ము చేయనన్నారు. ఈ సమావేశంలో బండపల్లి ఎంపీపీ చల్లా చల్లమనాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ ,మార్కెట్ కమిటీ సెక్రటరీ చక్రపాణి, వ్యవసాయ అధికారిని సి.హెచ్.ధనలక్ష్మి, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీతోనే అభివృద్ధి జరుగుతోంది

## – జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు



**శృంగవరపుకోట, మే31 (ప్రభాత వార్త) :** వైసీపీ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు (చిన్నశ్రీను) తెలిపారు. బుధవారం జామి మండలం అలమండలో నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయం, రైతు బరోసా కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ రాష్ట్రాభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనువాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు, ఎమ్మెల్సీ రఘురాజు, ఎంపీపీ సబ్బవరపు అరుణ, జడ్పీటీసీ గొర్లె సరయు, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలను మెరుగుపరచాలి



## – ఎంపీడీవో సుబ్రహ్మణ్యం

**దత్తిరాజేరు, మే 31 ప్రభాతవార్త :** గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలును.ప్రజలుకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆఫీసులో విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్.అధికారులకు రివ్యూ.చేసారు దత్తిరాజేరు మండలం వైద్య సేవలో వెనుకబడి ఉందని నన్ను నిలదీసి అడిగారు. ముఖ్యంగా కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల చివరి స్థానాన్ని కైవసం చేసుకున్నామని తెలిపారు. వైద్య సిబ్బంది వచ్చేది వర్షాకాలం కాబట్టి సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య సేవలును ప్రజలకు అన్ని రకాలైన రక్త పరీక్షలు చేసి వైద్యం అందించాలన్నారు. వైద్యాధికారి అత్యవసర. పరిస్థితుల్లో కూడా అందుబాటులో ఉండటం లేదని కనీసం ఫోన్లు కూడా ఎత్తడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా వైద్య సిబ్బంది ప్రజలకువైద్య సేవలు అందించి మండలాన్ని వైద్యరంగంలో మొదటి స్థానంలో నిలబెడతారని ఆశిస్తున్నానన్నారు.

# నగరంలో సర్వాణి స్వీట్స్ ఔట్లెట్ ప్రారంభం



**విజయనగరం టౌన్, మే31 (ప్రభాత వార్త) :** సాంప్రదాయ, ఆధునిక భారతీయ స్వీట్లు, స్నాక్స్‌లో అగ్రగామిగా ఉన్న సర్వాణి స్వీట్స్ విజయనగరంలో తన మొదటి అవుట్లెట్‌ను ప్రారంభించింది. సాంప్రదాయ ఏటికొప్పాక బొమ్మలను పునరుద్ధరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సి.వి.రాజు సనాయి మరియు సాంప్రదాయ మంత్రాల మధ్య అవుట్లెట్‌ను ప్రారంభించారు. 2,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ దుకాణం విజయనగరంలోని సన్ స్కూల్ పక్కన ఔటర్ రింగ్ రోడ్డు వద్ద ఉంది. ఈ సందర్భంగా సర్వాణి స్వీట్స్ డైరెక్టర్ ఎన్ఎస్ఆర్ ప్రభాకర్ వర్మ మాట్లాడుతూ.. విజయనగరంలో తమ కొత్త అవుట్లెట్ను ప్రారంభించినందుకు ఇది గొప్ప రోజుగా భావిస్తున్నాను. మా బ్రాండ్ స్వచ్ఛమైన పదార్థాలతో చేసిన ఒరిజినల్, సాంప్రదాయ స్వీట్లను మీకు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. మాది అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్, ఇది విజయనగరంలోని ప్రతి ఇంటి హృదయాన్ని తాకుతుంది మరియు మన సాంప్రదాయ స్వీట్లు ప్రతి పండుగ సీజన్లు మరియు సందర్భాలలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి అని తెలియపరిచారు. సర్వాణి స్వీట్స్ 1993లో వైజాగ్లో సీతమ్మధారలో పాల ఆధారిత స్వీట్లతో మొదటి దుకాణాన్ని ప్రారంభించింది. సంవత్సరాలుగా, భారతీయ డెజర్టు, సాంప్రదాయ స్నాక్స్ కాల్చిన ఉత్పత్తుల కలగలుపును అందిస్తూ విశాఖపట్నం అంతటా 11 అవుట్లెట్లకు విస్తరించింది. చంద్ర కళ, పనీర్ జిలేబీ, నెయ్యి గోధుమ కోవా, డ్రై ఫ్రూట్ హల్వా, పూతరేకులు, సున్నుండలు, నెయ్యి అరిసెలు, బొబ్బట్లు, బక్లావ వంటి సంప్రదాయ స్వీట్లను తయారు చేయడం మా ప్రత్యేకతని వివరించారు.


# జగనన్న గెలుపు కోసం కృషి చేయాలి

## – వాలంటీర్ల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



**లక్కవరపుకోట, మే31 (ప్రభాత వార్త) :** మండలంలోని గ్రామ సచివాలయ వాలంటీర్లను బుధవారం ఎల్ కోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో 7 సచివాలయాలకు చెందిన మొత్తం 82 మందిని ఘనంగా ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుల అద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాతుడుతూ వై.ఎస్. జగన్ సీఎం అయిన వెంటనే 2.6 లక్షల మంది నిరుద్యోగ యువతని వాలంటీర్లుగా నియమించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించే ఏర్పాటు చేసారని కనుక రాజకీయా నాయకులకంటే మీకే ప్రజలతో అవినాభావ సంబంధాలు ఉన్నాయని ప్రతి ఇంటితో పరిచయం వున్న వాలంటీర్స్ ఇకనుంచి ప్రతి నెల పెన్షన్ ఇచ్చే టప్పుడు ఇది జగనన్న పంపినట్లు చెబుతూ వారికీ జగన్ మోహన్‌రెడ్డిని  గుర్తుండే లా చూడాలని మళ్లీ జగన్ సీఎం అయ్యేందుకు ఇప్పటి నుంచే కృషి చేసి మీ విధేయత చూపాలని సూచించారు. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతు దేశం లో అవినీతి ఎదో మూల కనిపిస్తూనే ఉందని ఇటువంటి గడ్డు పరిస్థితి లో అవినీతి లేని వ్యవస్థను స్తాపంచాలని సీఎం జగన్ మాతో అనేవారని మేము కూడా ఇది సాధ్యమేనా అనుకునే వాళ్లమని కాని వాలంటీర్స్ వ్యవస్థ ద్వారా ఎటువంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందజేసి చూపించారని ఈ విసయంలో వాలంటీర్ల పాత్ర కీలకం అన్నారు ఒకప్పుడు రేషన్ కార్డు, పెన్షన్, ఇంటిస్థలం, ప్రభుత్వ ఇల్లు ఇతర ఏ పథకం కావాలన్న చాలా అవినీతి జరిగేది అని సీఎం జగన్ ఈ అవినీతి ని అరికట్టడంలో వాలంటీర్లు ను సైనికులు గా వినియోగించి విజయం సాధించారన్నారు ఇంత గొప్పగ తక్కువ గౌరవ వేతనం తీసుకుంటూ పని చేస్తున్న వాలంటీర్స్‌ను ఈ విధంగా సన్మానించుకోవడం చాలా గొప్ప విషయంగా అభివర్ణించారు. ఇప్పటి నుంచి సీఎం చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూ పదకాలు అందిస్తేనే సీఎం జగన్ మల్లి సీఎం అవుతారని మళ్లీ మీ ద్వారా ప్రజలకు మేలు జరిపిస్తారని టీడీపీ అధికారంలోకి వస్తే ఈ వాలంటీర్ వ్యవస్త సచివాలయ వ్యవస్థ నిర్వీర్యం చేస్తారని హెచ్చరించారు. ఎంపీపీ గేదెల శ్రీనువాసరావు ఎస్ కోట సభలో చంద్రబాబు మాట్లాడిన తీరును విమర్శించారు. పేదల ఇళ్లను సమాదులుగా అభివర్ణించ డా న్నీ తప్పు పట్టారు సంక్షేమ పథకాల అమలు చూసి టీడీపీ నాయకుడు ఓర్వలేకున్నాడన్నారు వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలనే పేరు మార్చి టీడీపీ మెనూ పెస్టో గా ప్రక ప్రకటించుకున్నారని ఎద్దేవా చేసారు జడ్పీటీసీ టి వరలక్ష్మి వాలంటీర్ల సేవలని కొనియాడారు ఈ సందర్భంగా సేవా రత్న అవార్డ్స్ పొందిన ఎల్ కె ఎస్ పురం ,ఎల్ కోట ,గోలజామ్ వాలంటీర్లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినదించారు. సీనియర్ వైసీపీ నాయకులూ వాలంటీర్ల కు తప్పితే ప్రజా ప్రతినిధులకు ప్రజల వద్ద విలువ  లేదని జగన్ గెలిపించే భాద్యత వాలంటీర్ల తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ  జ్ఞానేశ్వర రావు వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల వైసీపీ నాయకులు కూరాకుల సూర్యారావు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ముఖ్య నాయకులూ సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

# అసంఘటత కార్మికులకు ఆసరా ఈ-శ్రమ



**రాజాం, మే31 (ప్రభాత వార్త) :** అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు ఈ-శ్రమ  పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని రాజాం సహాయ కార్మిక అధికారి బి.కొండలరావు తెలియజేశారు. రాజాం రైతు బజార్ ఆవరణలో ఈ-శ్రమ నమోదుపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు మరణిస్తే 2 లక్షలు, ప్రమాదంలో గాయపడి అంగవైకల్యం కలిగిన వారికి లక్ష రూపాయలు బీమా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9492555 044 నంబర్‌కు సంప్రదించాలని తెలియపరిచారు.

### పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు

# లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలి

## – జిల్లా రెవెన్యూ అధికారి గణపతి రావు



**విజయనగరం, మే31 (ప్రభాత వార్త) :** పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి గణపతిరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఛాంబర్‌లో పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో వచ్చేనెల 2వ తేదీ నుంచి  10వ తేదీ వరకు జరగనున్న టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలకు 33 కేంద్రాల్లో 5610 మంది విద్యార్థులు  హాజరవుతున్నారని, పరీక్షల నిర్వహణకు ఎక్కడా ఇబ్బంది లేకుండా అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ పరీక్షల తనిఖీల కోసం 3 ఫ్లైయింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు భద్రత ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యాలు ఉండేలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు మంచి ప్రతిభను చాటాలి : ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మే 31 ప్రభాతవార్త :** క్రీడాకారులందరూ మంచి ప్రతిభను కనబరచాలని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని కేంబ్రిడ్జ్ నారాయణ పాఠశాలలో నెల రోజులుగా నిర్వహిస్తున్న బాడ్మింటన్ శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవాలలో ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ గత 18సంవత్సరాలుగా బాడ్మింటన్ చీఫ్ కోచ్ ధర్మవరం జిల్లా పరిషత్ హైస్కూల్ పీడీ పి.శ్రీరాములు క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి ప్రోత్సాహిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. శ్రీరాములు అందిస్తున్న శిక్షణలో చాల మంది క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగారని తెలిపారు. శ్రీరాములు సేవలను ఎప్పటికీ మరిచిపోలేమని ఎమ్మెల్సీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు ఎస్వి సత్యశేఖర్,స్నేహ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అట్లూరి వెంకటరావు, మల్లా రామకృష్ణ, ఆనాల మోహన్, షేక్సిసిలార్, నాని పలువురు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణం



**విజయనగరం టౌన్, మే 31 ప్రభాతవార్త :** ప్రముఖ భారతీయతత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా శ్రీనివాస కళ్యాణం నిర్వహించారు. బుధవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి శ్రీనివాస రమేష్ ఆచార్యులు, శ్రీనివాస రమేష్ ఆచార్యులు సంయుక్తంగా వేదమంత్రాల నడుమ వేంకటేశ్వరస్వామికి కళ్యాణం గావించారు. అనంతరం ప్రపంచ శాంతిని కోరుతూ సుదర్శన హోమం గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ మన్నే, భక్తులు పాల్గొన్నారు.

### తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో చూసి

# వైసిపి నేతల్లో భయం పట్టుకుంది

## – కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం మే 31 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన తొలి మేనిఫెస్టో చూసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతల్లో భయం పట్టుకుందని కురుపాం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి అన్నారు. ఆమె తమ స్వగృహంలో బుధవారం స్థానిక విలేఖర్లతో  సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కు చంద్రబాబు ను విమర్శించే అర్హత లేదని అన్నారు ఒకరి మేనిఫెస్టో చూసి పెట్టాల్సిన అవసరంతెలుగుదేశం పార్టీకి అవసరం లేదు అన్నారు.రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పథకాలు పునాదివేసిందే తెలుగుదేశం పార్టీ అని జగదీశ్వరి గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్కరికి సమానంగా చూసి ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే అని ఆమె స్పష్టం చేశారు తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాలను తెలుసుకొని మొదటి విడతగా మేనిఫెస్టోను తయారు చేయడం జరిగిందన్నారు. ఈ మేనిఫెస్టోను చూసి రాష్ట్రంలో మహిళలు చంద్రబాబుకి బ్రహ్మరథం పడుతుంటే వైసిపి నాయకులు చూసి ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. కుప్పం నుంచి కురుపాం వరకు ఎక్కడైనా ప్రాజెక్టులు అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటున్న స్థానిక ఎమ్మెల్యే కురుపాం నియోజకవర్గంలో ఎన్ని ప్రాజెక్టులు, వంతెనలు, చెక్ డ్యాములు  కట్టారో, ఎంత అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని జగదీశ్వరి అన్నారు. కురుపాం నియోజకవర్గంలో పేదలకు ఇల్లు నిర్మాణాలు ఎన్ని చేపట్టారో తెలపాలని ఆమె డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం శంకుస్థాపనకే పరిమితమైందని గతంలో శంకుస్థాపన చేసిన వాటికి ఈ నాలుగేళ్ళ గాలికి వదిలేసి మళ్లీ ఇప్పుడు శంకుస్థాపనలు చేసి అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో డోలి మోతలు ఉన్నాయన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పాడంటే చేస్తాడు అంటున్నారుగా జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, సిపిఎస్ రద్దు, మద్యపాన నిషేధం ఎప్పుడు చేస్తారని జగదీశ్వరి ప్రశ్నించారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకురాలు కళావతి, పోలూరు శ్రీనివాసరావు, జానకి, వెంపటాపు భారతి, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# మోడీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళతాం

## జిల్లా బీజేపీ నాయకులు



**వంగర, మే31 (ప్రభాత వార్త) :** భారత ప్రధాని నరేంద్ర  మోడీప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలపై ప్రచారం చేయనున్నట్లు భారతీయ జనతా పార్టీ విజయనగరం జిల్లా ప్రధన కార్యదర్శి ఉత్తరావెల్లి మోహన రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నం నాయుడులు తెలిపారు. బుధవారం వంగరలో వారు విలేఖర్లతో మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత తొమ్మిదేళ్లలో ప్రజా సంక్షేమ పాలనపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. భారత ప్రధానిగా తొమ్మిదేళ్ల పూర్తి చేసిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తీరును ప్రజలకు తెలియజేయడానికి కార్యకర్తలు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. ఇంటీ  ఇంటికీ వెళ్ళి బీజేపీ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నటు  వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కూడా ఈ సందర్భంగా ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రధానమంత్రిగా మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత సామాన్యులకు ఎన్నో ప్రజనాలు కల్పిస్తున్నారన్నారు. నిరుపేదలకే కాకుండా సామాన్యులకు ఎన్నో ప్రజనాలు కల్పిస్తున్నారన్నారు. ఆరోగ్య బీమా పథకాలను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారని, ప్రజలకు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం విషయంలో ఆర్థికంగా ఆదుకునేందుకు ఆరోగ్య బీమా పాలసీను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం వచ్చేలా రూపొందించారన్నారు. పెన్షన్ పథకం లాంటివి కూడా ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాల వల్ల ప్రజలు ఎన్నో ప్రయోజనాలు అందుకోవచ్చునన్నారు. సెప్టెంబర్ 17న ప్రధాని నరేంద్ర మోడీ పుట్టిన రోజు ఈ సందర్భంగా మోడీ ప్రవేశపెట్టిన పథకాలు ఎన్నో ఉండగా, కొన్ని పథకాల గురించి  ప్రస్తావిస్తామన్నారు.

### డిప్యూటీ మేయర్ పదవికి రేవతీదేవి రాజీనామా

# జూన్ 8న కొత్త డిప్యూటీ మేయర్-1 ఎన్నిక



**విజయనగరం కార్పొరేషన్, మే31 (ప్రభాత వార్త) :** విజయనగరం నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్-1 ఇసరపు రేవతీదేవి తన పదవికి రాజీనామా చేశారు. తమ రాజీనామా లేఖను ఏప్రిల్ 17వ తేదీన మేయర్ వెంపడాపు విజయలక్ష్మికి అందజేశారు. వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేసినట్లు ఆ లేఖలో ఆమె పేర్కొన్నారు. రేవతీదేవి రాజీనామా లేఖను మేయర్ విజయలక్ష్మి ఆమోదించారు. రాజీనామా లేఖను రాష్ట్ర ఎన్నికల సంఘానికి నగర పాలక సంస్థ అధికారులు నివేదించారు. రేవతీ దేవి రాజీనామాతో ఖాళీ ఏర్పడిన డిప్యూటీ మేయర్-1 పదవికి జూన్ 8వ తేదీన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నిక నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. జిల్లా కలెక్టర్‌గాని, జాయింట్ కలెక్టర్‌గాని నేతృత్వంలో ఎన్నిక నిర్వహించాలని, ఈమేరకు పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫిషియో సభ్యులకు 4వ తేదీలోగా నోటీసు ఇవ్వాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**డిప్యూటీ మేయర్‌గా లయ, మాలతి పేర్లు పరిశీలన?**

నగర పాలక సంస్థ కొత్త డిప్యూటీ మేయర్‌గా ఒకటవ వార్డు సభ్యురాలు ముచ్చు లయ, 7వ వార్డు సభ్యురాలు పొంతపల్లి మాలతి పేర్లు పరిశీలనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. డిప్యూటీ మేయర్‌గా కొనసాగిన ఒకటో వార్డు సభ్యురాలు ముచ్చు నాగలక్ష్మి 2021 మే 19వ తేదీన మరణించడంతో అదే సంవత్సరం ఆగస్టు 4వ తేదీన నిర్వహించిన ఎన్నికలో అదే సామాజిక వర్గానికి చెందిన (యాదవ) రేవతీ దేవిని డిప్యూటీ మేయర్-1గా ఎన్నుకున్నారు. అయితే జూన్ 8వ తేదీన నిర్వహించే ఎన్నికలో అదే సామాజిక వర్గానికి చెందిన ఏడో వార్డు సభ్యురాలు మారుతితో పాటు ముచ్చు లయలలో ఒకరిని డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ నాయకులు సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మాలతీ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది.

### కోమటిపల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా

# వంగపండు ప్రమాణ స్వీకారం



**బొబ్బిలి, మే31 (ప్రభాత వార్త) :** కోమటిపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా వంగపండు శ్రీరాములునాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. కోమటిపల్లి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. కోమటిపల్లి సహకార సంఘం పరిధిలోకి వచ్చే కోమటిపల్లి, కింతలివానిపేట, జగన్నాధపురం, లింగంవలస, కుముందానపేట గ్రామాలకు సంబంధించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా వంగపండు శ్రీరాములునాయుడు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వంగపండును డైరెక్టర్లు పూడి గంగునాయుడు, పొట్నూరు అప్పారావు, ఎక్స్ సిడిసి చైర్మన్ మర్రాపు సూర్యనారాయణ, ఎక్స్ సర్పంచ్ గొట్టాపు అప్పారావు, డీసీఎంఎస్ డైరెక్టర్ గొట్టాపు సూర్యనారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతన్నకు అండగా జగనన్న సర్కార్

## – నేడు వైఎస్సార్ రైతుభరోసా పి.ఎం.కిసాన్ పథకం ఆర్థిక సహాయం విడుదల
## – బొబ్బిలిలో జిల్లాస్థాయి సహాయం పంపిణీ కార్యక్రమం
## – పాల్గొంటున్న మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరం, మే31 (ప్రభాత వార్త) :** రాష్ట్రంలో గత నాలుగేళ్ల పాలనలో వ్యవసాయ రంగానికి, కర్షకులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వరుసగా ఐదో ఏడాది రాష్ట్రంలోని రైతాంగానికి వైఎస్సార్ రైతుభరోసాపి.ఎం.కిసాన్ పథకం సహాయం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. కర్నూలు జిల్లా పత్తికొండలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ గురువారం రాష్ట్రస్థాయిలో ఈ సహాయం విడుదల చేస్తుండగా, జిల్లా స్థాయిలో బొబ్బిలి ఎంపిడిఓ కార్యాలయంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లా రైతాంగానికి రైతుభరోసా సహాయం విడుదల చేయనున్నారు. రైతుభరోసా తొలివిడత సహాయం కింద జిల్లాలో ఒక్కో రైతుకు రూ.7500 వంతున 2,58,324 మంది రైతులకు రూ.193.743 కోట్ల మొత్తాన్ని గురువారం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సహాయం అందుకుంటున్న వారిలో 2,55,147 మంది భూయజమానులతో పాటు, 1,115 మంది అటవీ భూమి సాగుదారులు, 2,062 మంది కౌలు రైతులు వున్నారు. జిల్లాలో గత ఐదేళ్లలో వైఎస్సార్ రైతుభరోసా పి.ఎం.కిసాన్ పథకం కింద రైతులకు రూ.1466.96 కోట్ల సహాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యింది. 201920లో 2,03,451 కుటుంబాలకే అందిన ఈ సహాయం 202324 నాటికి 2,58,324 కుటుంబాలకు పెరిగింది. అంటే దాదాపుగా గత నాలుగేళ్ల కాలంలో కొత్తగా 55 వేల రైతు కుటుంబాలకు ఈ సహాయం అందింది. జిల్లాలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతాంగానికి కూడా ముఖ్యమంత్రి పెట్టుబడి రాయితీ విడుదల చేస్తున్నారు. జిల్లాలో 395.75 హెక్టార్ల విస్తీర్ణంలో మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని అందిన నివేదికల మేరకు జిల్లాలోని పది మండలాల్లోని 1595 మంది రైతులకు రూ.49.469 లక్షలు పెట్టుబడి రాయితీగా అందించనున్నారు. మొక్కజొన్న పంటకు హెక్టారుకు రూ.12,500 చొప్పున పెట్టుబడి రాయితీని ప్రభుత్వం మంజూరు చేసింది.

### పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా

# నాడు-నేడు పనులు పూర్తి కావాలి

## – నాడు-నేడు పనులను  సమీక్షించిన జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం, మే31 (ప్రభాత వార్త) :** పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా నాడు-నేడు పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. టాయిలెట్స్, కిచెన్ షేడ్స్, మేజర్ మైనర్ రిపేర్స్ పనులన్నీ వచ్చే పది రోజుల్లో వేగంగా జరగాలని, పిల్లలు వచ్చే నాటికి పనులన్నీ పూర్తి చేయాలన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎంఈఓలు, డిఈలు, ఎఈలతో నాడు-నేడు పనుల పురోగతిపై కలెక్టర్ మండల వారీగా సమీక్షించారు. లేబర్, సిమెంట్ లేని చోట పక్క మండలాల నుండి సర్దుబాటు చేసుకోవాలని, పనులు ఎట్టి పరిస్థితుల్లో ఆగకూడదన్నారు. పనులన్నీ పేరెంట్స్ కమిటీలతోనే జరగాలని స్పష్టం చేసారు. గత సమీక్ష 15 రోజుల క్రితం జరిగిందని, ఈ 15 రోజుల్లో కొన్ని మండలాల్లో ఎలాంటి పురోగతి కనపడ లేదని, ఇలాగే ఉంటే చర్యలు తప్పవన్నారు.  సిబ్బంది లేరని, సిమెంట్ లేదని కథలు చెప్పొద్దని, సచివాలయ ఇంజనీరింగ్ సహాయకులతో పనులు చేయించాలన్నారు. పూర్తి చేసిన పనులకు సంబంధించి బిల్లులను వెంట వెంటనే అప్లోడ్ చేయాలన్నారు.  ఎంఈఓలు ఈ పది రోజుల్లో వారి పరిధిలోనున్న అన్ని పాఠశాలలను సందర్శించి పనుల తీరుపై దృష్టి పెట్టాలన్నారు. వ్యక్తిగత శ్రద్ధ తీసుకొని పనులు వేగంగా జరిగేల చూడాలని సూచించారు. పాఠశాలల ప్రారంభం తర్వాత విద్యార్థుల నమోదు, రోజు వారీ హాజరు పరిశీలిస్తానని, విద్యార్థుల హాజరు ఖచితంగా ఉండాలన్నారు. అదేవిధంగా డ్రాప్ ఔట్ల వివరాలను కూడా దగ్గర పెట్టుకోవాలని, రెగ్యులర్‌గా బడికి పిల్లలు వచ్చేలా చూసే బాధ్యత టీచర్ల దేనన్నారు. మధ్యాహ్న భోజనం క్వాలిటీ, మెనూ తప్పనిసరిగా పాటించాలని,  తనిఖీల్లో నేను కూడా భోజనం చేస్తానన్నారు. తాగు నీరు, టాయిలెట్స్ అన్ని స్కూల్స్‌లో ఉండాలన్నారు. సబ్జెక్ట టీచర్స్ విద్యార్థులకు బోధించేతప్పుడు వారికి ఆసక్తి కలిగేలా బోధించాలని, ఏ తరగతి లోనైనా ఏ విద్యార్థినైన రాండమ్‌గా చదివిస్తానని, విద్యార్థులు చదవలేకపోయిన, ప్రశ్నలు చెప్పలేకపోయినా సంబంధిత ఉపాధ్యాయులే బాధ్యత వహించాలన్నారు. 10వ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత చెందేలా మొదటి రోజు నుండే ప్రణాళికాబద్ధంగా బోధించాలన్నారు. వచ్చే ఏడాది ఫలితాలు మెరుగుపడాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఈఓ లింగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిండ్రంగి గ్రామంలో ఘనంగా పైడిమాంబ అమ్మవారి పండుగ సంబరాలు



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

కె.కోటపాడు మండలం, పిండ్రంగి గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండుగ సంబరాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా జరిగాయి. ఈ సంబరాలకు ముఖ్యఅతిధిగా ప్రియతమ



నాయకురాలు జెడ్‌పిఎస్ సభ్యురాలు ఈర్లె అనురాధ హాజరై అమ్మవారికి పసుపు కుంకుమలు, పూలదండలతో మొక్కు చెల్లించుకున్నారు గ్రామ ప్రజలు అనురాధమ్మకి పుష్పగుచ్చాలతో సాదర స్వాగతం పలికారు.



అను రాధమ్మ గ్రామ ప్రజలందరితో మమేకమైన ఆప్యాయాను రాగాలతో పలకరించారు. ఈ కార్యక్రమంలో లంకవాని పాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు, ఎంపిటీసీ గోపి, అనురాధమ్మ యువసైన్యం కారకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీగణపతి శ్రీదత్తాత్రేయ సహిత సాయిబాబా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం







విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

కూర్మన్నపాలెం మాతృశ్రీ నగర్‌లో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ గణపతి శ్రీ దత్తాత్రేయ సహిత శ్రీసాయిబాబా వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఉదయం ఎనిమిది గంటలకు వేద పండితులచే ఆగ్రా _క్తంగా జరిగినది. ఈ ప్రతిష్టా కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు ఇంచార్జి దామా సుబ్బారావు దామా దమయంతి దంపతులు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులకు భారీ అన్నసమారాధన జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## వేడుకగా పోర్టు వెంకన్న కళ్యాణం



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

పోర్టు ఏరియాలోని శ్రీవెంకటేశ్వర స్వామివారి దివ్య తిరుకళా ్యణోతసవం వేడుకలు బుధవారం సాయంత్రం నేత్రపరంగా జరిగాయి దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కె శిరిషా శ్రీస్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. వేదమంత్రాలు మంగళవాయిద్యాలు మధ్య స్వామివారి కళ్యాణ మహోత్సవం వేడుకగా జరిగింది. అంతకు ముందు సాయంత్రం నాలుగున్నర గంటలకు కొట్నాల ఉత్సవం ఎదురు సన్నాహం అద్భుతంగా జరిగింది. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు అర్చకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

## శంకర్ ఫౌండేషన్ సేవలను సద్వినియోగం చేసుకొండి

### హాస్పటల్స్ ఇన్‌చార్జి ఉష ఆత్మకూరి

ఆరిలోవ, మే 31, ప్రభాతవార్త



ఎన్ఎబిహెచ్ గుర్తింపు పొంది 25 పడకల మరియు రోగులకు వివిధ రకాల నాణ్యమైన అత్యుత్తమ సేవలను అందజేస్తున్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో నేటి నుంచి ఈనెల 30వ తేదీ వరకు సీనియర్ సిటిజన్‌లు మరియు తెల్లరేషన్ కార్డు హోల్డర్‌లకు ఉచిత కన్సల్టేషన్‌ను అందించనున్నట్టు ఆసుపత్రి ఇన్‌చార్జి ఉష ఆత్మకూరి అన్నారు. ఈమేరకు బుధవారం మద్దిలపాలెంలో ఉన్న శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నగర ప్రజలకు నాణ్యమైన కంటి సంరక్షణ సేవలు కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడమే లక్ష్యంగా ఫార్మసీ పై 10శాతం తగ్గింపు, ఆప్టికల్స్‌పై 15శాతం తగ్గింపు, కంటి శుక్లం శస్త్రచికిత్సల యొక్క వివిధ ప్యాకేజీలపై 10శాతం తగ్గించనున్నట్టు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సౌకర్యాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీనియర్ నేత్ర వైద్య నిపుణులు డా॥ రేష్మిరత్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, సీజీహెచ్ఎస్, టీపీఐ తదితర రోగులకు చికిత్స అందించేందుకు జనరల్ ఆప్తాల్మాలజీ, గ్లాకోమా, రెటీనా, పీడియాట్రిక్స్, ఆర్బిట్ తదితర అన్ని రోగనిర్ధారణ సౌకర్యాలు ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ కె.బంగారురాజు పాల్గొన్నారు.


**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.37/2023/జెఎ/యుఎల్‌సి/తేది.04.03.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ వి.పరమేశ్వర రావు, తండ్రి:సత్యనారాయణ (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 164 పడమర పార్టు | 71/2డి2బి | 221 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక


## అంబికాబాగ్‌లో వైభవంగా శ్రీస్వామి వారి కళ్యాణం



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

అంబికాబాగ్‌లో వైభవంగా శ్రీస్వామి వారి కళ్యాణం శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయమం (అంబికాబాగ్)లో జరుగుతున్న వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీస్వామివారి కళ్యాణోత్సవం వేదమంత్రాలు మంగళవాయిద్యాల మధ్య శాస్త్రోక్తముగా అత్యంత వైభవంగా వైఖానస సాంప్రదాయ బద్ధంగా జరిగింది. ఈకార్యక్రమలో ఆలయ ఉపకమిషనర్ కార్యనిర్వహణాధికారి కె శిరీష ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం, ధర్మకర్తలు అనురాధ, బి సత్యరూపవాణి, ఎస్ సతీస్, ఆలయసహాయ కార్యనిర్వహణాధికారి తిరుమలేశ్వరరావు పర్యవేక్షకులు టి తిరుపతిరావు, సిబ్బంది శ్రీస్వామి వారి కళ్యాణమహోత్సవ ఉభయదాతలు నిర్ణీత రుసుము చెల్లించిన భక్తులు పాల్గొన్నారు. వార్షిక బ్రహ్మోత ్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం మహాశాన్తిహోమం నిర్వహిస్తారు.

## ఆడారి ఆనంద్‌కుమార్‌కు ఘనస్వాగతం పలికిన పశ్చిమ నియోజకవర్గం నాయకులు

విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త







వ్యక్తిగత పనుల మీద అమెరికా వెళ్లి తిరిగి విశాఖ వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ బుధవారం సాయంత్రం విశాఖ విమానాశ్రయంకు చేరుకున్న ఆయనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మర్రిపాలెం వుడా లేఔట్‌లోని పార్టీ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్, మార్కెటింగ్ కమిటి చైర్మన్ ఆల్ఫా కృష్ణ, పశ్చిమ నియోజకవర్గం కార్పొరేటర్లు, నాయకులు కార్యకర _లు అధిక సంఖ్యలో వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లా డుతూ నియోజక వర్గం అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నియోజక వర్గంలో సంక్షేమ పథకాలు అమలు తీరుపై ఆయన ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఆటంకాలు కలగకూడదని ఆయన నాయకులు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గీతం దంత వైద్యుల పొగాకు వ్యతిరేక ర్యాలీ

రుషికొండ, మే 31, ప్రభాతవార్త



ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం సందర్భంగా గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి వైద్యులు వైద్య విద్యార్థుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బీచ్ రోడ్డులో పొగాకు వ్యతిరేక ర్యాలీని నిర్వహించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) గణంకాల ప్రకారం పొగాకు బారిన పడి ఏటా ప్రపంచ వ్యాప్తంగా 8మిలియన్ల జనాభా ప్రాణాలు కోల్పోతోందన్నాఉ. పొగాకు ఉత్పత్తి ద్వారా ఏటా 3.5మిలియన్ల హెక్టార్ల భూమి నాశనం అవుతోందన్నారు. దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు మాట్లాడుతూ గీతం దంత ఆసుపత్రికి ప్రతీ నెల 25మంది రోగులు నోటి కేన్సర్ సమస్యలతో వస్తున్నారని వీరిలో అధిక శాతం మంది పొగాకు సంబంధ ఉత్పత్తులను వాడటం వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని పేర్కొన్నారు. పొగాకు మరియు పొగాకు సంబంధ ఉత్పత్తులు గుట్కా వంటివి వాడకం ద్వారా నోటి కేన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య ఎక్కువడా ఉందన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలో అడ్డ పొగాకు వాడడం అనర్ధాలకు కారణం అవుతోందన్నాఉ. దంత వైద్యులు బాధ్యతగా దీనిపై ప్రజలను చైతన ్య పరుస్తున్నారని పేర్కొన్నారు. కాళీమాత ఆలయం సమీపం నుంచి వైఎమ్‌సిఎ వరకు కొనసాగిన ఈ ర్యాలీలో 350దంత వైద్య విద్యార్థులు వైద్యులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్ భారధ్వాజ దంత కళాశాల సామాజిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ మనీష్‌కుమార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పెదవాల్తేరులో గీతం దంతచికిత్స విభాగం



రుషికొండ, మే 31, ప్రభాతవార్త

స్థానిక పెదవాల్తేరులోని జాలరి పేట పరిసర ప్రాంతాల ప్రజలకు ఇకపై నిరంతరం ఉచిత దంత వైద్య పరీక్షలు నోటీ ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడానికి వీలుగా గీతం దంత వైద్య కళాశాల అసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం దంత వైద్య చికిత్స విభాగాన్ని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్,స్థానిక తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ దంత సంరక్షణ ద్వారా శారీరక ఆరోగ్యం సహితం మెరుగుపడుతుందని, జాలరిపేట వాసులకు వైద్య సేవలకు స్థానికంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రితో పాటు నూతనంగా ఏర్పాటు చేస్తున్న దంత వైద్య సేవలు ఉపయోగపడగలవన్నారు. నిలపుణలైన గీతం వైద్యులు ఉచితంగా స్థానిక ప్రజలకు వైద్యం అందిస్తారని పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లలేని స్థానిక పేద ప్రజలకు కోసం గీతం ఆసుపత్రి సేవలతో పాటు దంత వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఆసుపత్రి సేవలు స్థానికలు ఉపయోగించుకోవాలని కోరారు. గీతం దంత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సీతారామరాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసిన దంత విభాగంలో దంతాల సంరక్షణ, ఫిల్లింగ్ మరియు స్కేలింగ్ పాడైన దంతాలను తొలగించడం ఉచితంగా వైద్యులు పర్యవేక్షణలో నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్ భరధ్వాజ గీతం ఆసుపత్రి ప్రొవైస్ ఛాన్సలర్ బి గీతాంజలి, దంత కళాశాల సామాజిక వైద్య విభాగం అధిపతి డాక్టర్ మనీష్‌కుమార్, ప్రెవింటివ్ మెడిసన్ విభాగం అధిపతి డాక్టర్ ఎన్‌జి నాగమాని తదితరులు పాల్గొన్నారు.

## ఆహారం పండిద్దాం పొగాకు మానేద్దాం

### -అనిల్‌నీరుకొండ దంతవైద్య కళాశాల

విశాఖపట ్నం, మే 31, ప్రభాతవార్త



ఈ సంవత్సరం మే 31న ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆహారం పండిద్దాం పొగాకు మానేద్దాం అనే సందేశం ఇవ్వడం జరిగింది. ప్రతి సంవత్సరం పొగాకు వల్ల దుష్ప్రభావాలు మరియు ఆరోగ్యం పై అదిచూపించే పరిణామాలు పట్ల అవగాహన కల్పించడానికి ఈ వేడుక ని ఉపయోగిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనిల్‌నీరుకొండ దంత వైద్య కళాశాల ప్రజా ఆరోగ్య దంత వైద్య విభాగం మరియు జాతీయ సేవా పథకం వారు భీమిలి నందు పొగాకు వ్యతిరేకంగా వివిధ పొగాకు వ్యతిరేక సందేశం ఉన్న బోర్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈకార్యక్రమంలో ప్రధాన అధ్యాపకులు డాక్టర్ ఎల్ వంశీకృష్ణారెడ్డి అధ్యాపకులు డా.అవినాష్, డా.యశ్వంత్, 20మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రధాన అధ్యాపకులు మాట్లాడుతూ పొగాకు వలన ప్రతి సంవత్సరం 1.35మిలియన్ల ప్రజలు మరణించడం జరుగుతుంది అని చెప్పారు. దీని ప్రభావం మొత్తం కుటుంబం పైన చూపుతుంది అని తెలిపారు.

## మంచి ఆరోగ్యం కోసం శారీరక ధృఢత్వం కీలకం

### హెచ్‌సీజీ అంకాలజిస్ట్ డాక్టర్ సంకేత్‌కోట్నే



ఆరిలోవ, మే 31, ప్రభాతవార్త

మంచి ఆరోగ్యం కోసం శారీరక ధృఢత్వం చాలా కీలకమని హెచ్‌సీజీ అంకాలజిస్ట్ డాక్టర్ సంకేత్‌కోట్నే అన్నారు. ఈ మేరకు బుధవారం పొగాకు రహిత జీవితాన్ని ప్రోత్సహిస్తున్న హెచ్‌సీజీ క్యాన్సర్ సెంటర్ వారు ఆర్‌కె బీచ్ రోడ్డులో కాళీమాత మందిర్ సమీపంలో స్టార్ట్ ప్లాంటింగ్ అండ్ స్టాప్ స్మోకింగ్ అనే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పర్యావరణ సుస్థిరత మరియు మొక్కలు నాటడం యొక్క ప్రాముఖ్యతను ప్రోత్సహించడానికి మొక్కల పంపిణి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సంకేత్‌కోట్నే మాట్లాడుతూ మేమందరం కలిసి నిర్వహించే జుంబా ఫిట్‌నెస్ కార్యక్రమం ఆరోగ్యకరమైన జీవనశైలి ఎంపికలను అవలంబించడం మరియు క్రమం తప్పకుండా శారీరక శ్రమలో పాల్గొనడం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి తమ జీవితంలో సానుకూల మార్పులను తీసుకురావడానికి వ్యక్తులను ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీజీ సీఈఓ డాక్టర్ ఆదిత్య కౌరా, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా॥ పి. జగధీష్, కార్మిక శాఖ జాయింట్ కమీషనర్ ఎం. రామారావు, రీజనల్ కమీషనర్ -1 పిఎఫ్ ఆఫీస్ విజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. పొగాకు రహిత జీవితం యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అన్ని రంగాలకు చెందిన జుంబా ఔత్సాహికులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. దూమపాన సంస్కృతిని ప్రోత్సహించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

## కృత్రిమ శ్వాస తీసుకుంటూ ఆకర్షిస్తున్న రోబో బాబా



ఆరిలోవ, మే 31, ప్రభాతవార్త

చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో బాబా విగ్రహం మాట్లాడటంతో పాటు ఒక ముఖ కవళికిలో మార్పులు, కృత్రిమ శ్వాస తీసుకుంటూ దర్శనమిస్తూ అందరిని ఆశ్చర్యం కలిగిస్తుంది. సాయిబాబా ఆలయంలో ఈ రోబో విగ్రహాన్ని రవిచంద్ర భక్తులు ప్రదర్శన కోసం ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ రోబో వివరాన్ని దర్శించుకుని తన్మయత్వం చెందుతున్నారు. పది రోజుల పాటు విగ్రహాన్ని చినగదిలి సాయిబాబా ఆలయంలోని ఉంచినంతరం వేరే దేవాలయానికి శాశ్వతంగా తరలిస్తామన్నారు విగ్రహం తయారు చేయడానికి ఆరు నెలలు తీసుకుందని, విదేశీ పరిజ్ఞానాన్ని ఉపయోగిం తయారు చేసినట్లు రవిచ ంద్ర తెలిపారు. ప్రతి రోజు ఉదయం 6 నుండి మధ్యాహ్నం 12.30 వరకు సాయంత్రం 5 నుండి 8.30 గంటు వరకు భక్తులు దర్శించుకోవచ్చునని ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు.


**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.38/2023/జెఎ/యుఎల్‌సి/తేది.04.03.2023

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ పి.మహేష్ కుమార్, తండ్రి: అప్పలరాజు గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 164 తూర్పు పార్టు | 71/2డి2బి | 204 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.73/2023/జెఎ/యుఎల్‌సి/ తేది.13.04.2023,

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీమతి పెంటపాటి జయలక్ష్మి, భర్త : పి.యం.రావు, తండ్రి : జి. సత్యనారాయణ గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 14 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.1007/2018/తేది.02.11.2019, 2018-యుఎల్‌సి నెం.సి-2837

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ శ్రీగాకోళపు సురేష్ కుమార్, తండ్రి : కామరాజు (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 18,19 | 71/2డి2బి | 850 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం, గాజువాక**

ఎస్.ఎల్.నెం.1008/2018/తేది.25.10.2019, 2018-యుఎల్‌సి నెం.సి-2838

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లం గ్రామ కాపురస్తులు శ్రీ శ్రీగాకోళపు సురేష్ కుమార్, తండ్రి : కామరాజు (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లం | 5 | 71/2డి2బి | 425 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గాజువాక

## పద్మాపురం గార్డెన్లో రెస్టారెంట్ పనులు సకాలంలో పూర్తి చేయండి : పాడేరు ఐటీడీఏ పిఓ అభిషేక్



అరకులోయ, మే 31, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని ప్రముఖ సందర్శిత ప్రాంత మైన పద్మాపురం గార్డెన్‌లో నిర్మాణం జరుపు కుంటున్న రెస్టారెంట్ పనులను బుధవారం పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్ పనులను త్వరగా పూర్తి చేయాలని పద్మపురం మేనేజర్ బొంజుబాబు, గిరిజన మ్యూజియం మేనేజర్ మురళిని ఆదేశించారు. అలాగే రెస్టారెంట్ పనులు నాణ్యతతో కూడిన విధంగా జరపాలన్నారు.

## చీడిగుమ్మలల్లో ఘనంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట



గొలుగొండ, మే 31, ప్రభాతవార్త

మండలంలో చీడిగుమ్మల గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట మహొత్సవం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు యజ్ఞ హెూమాలు నిర్వహించి బుధవారం ఉదయం 8 గంటల తొమ్మిది నిమిషాలకు ప్రతిష్ట మహొత్సవం మాజీ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు పద్మావతి దంపతులు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ మహొత్సవాలకు గ్రామ పెద్దలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు. నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహొత్సవంను తిలకించి అనంతరం సీతారాముల వారిని దర్శించుకున్నారు. గ్రామ పెద్దలు భీమిరెడ్డి సత్యనారాయణ, కామిరెడ్డి గోవింద ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు అనపిండి ఫణి కుమార్, కిషోర్ వర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పెద్దకాలువ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : జోనల్ కమిషనర్ బి.రాము



భీమునిపట్నం, మే 31, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు భీమిలి జోనల్ కమిషనర్ బి.రాము జీవీఎంసీ 2వ వార్డు జీరుపేట మెయిన్ రోడ్‌లో ఉన్న పెద్ద కాలువ వాటర్ బ్లాక్ అయింది. ఆ వాటర్ గడ్డ ద్వారా వెళ్ళే పరిష్కారం మార్గం కోసం కమిషనర్‌కి జీరు వెంకటరెడ్డి, చిల్లబాబాయి రెడ్డి కాలువ ఎక్కడ ఎక్కడ ఆగిపోతుందో చూపించారు. 15 రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మి నాయుడు, సచివాలయం పైడిరాజు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ధూమపానంపై అవగాహన కార్యక్రమం

ఆనందపురం, మే 31, ప్రభాతవార్త

ప్రపంచ ధూమపాన వ్యతిరేక దినం సందర్భంగా బుధవారం సొంత్యాం ఆరోగ్య ఉప కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి పి.సాంబమూర్తి పాల్గొని మాట్లాడుతూ పొగాకు మన శరీరంలో ప్రతి అవయవాన్ని నాశనం చేస్తుందన్నారు. తల లేక మెదడు, ఊపిరితిత్తులు, జీర్ణ కోసం, మూత్రపిండాలు, పేగు, మూత్ర సంచి గర్భాశయంలో క్యాన్సర్ వస్తాయన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు వలన పక్షవాతం, అంధత్వం, చిగురువాపు, గుండె వ్యాధులు, రక్తనాళం సంతానోత్పత్తి తగ్గిపోవడం నష్టాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరివేక్షకులు పి.సన్యాసిరావు, సిహెచ్ఓ ఎం.ఇందు, ఆరోగ్య కార్యకర్త గొర్లి సత్యవతి, ఆశా కార్యకర్తలు బూస అన్నపూర్ణ, బద్ధపు శివ శంకరి, ప్రజలు పాల్గొన్నారు.

## మద్ది కళ్యాణమండపానికి 13 ఫ్యాన్లు వితరణ



పద్మనాభం, మే 31, ప్రభాతవార్త

పద్మనాభం మండలం మద్దిగ్రామంలో ఉన్న కళ్యాణ మండపంనకు బందేవుపురం పిఎసిఎస్ చైర్మన్ బుగత శ్రీనివాసరావు తన తల్లి కీ.శే.బుగత వరాహలమ్మ జ్ఞాపకార్థం రూ.25వేలు విలువ చేసే 13 సీలింగ్ ఫ్యాన్స్ ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు ఎంపీపీ కే.రాంబాబు పిఎసిఎస్ చైర్మన్ బి శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సత్యనారాయణ బి.ఎర్రినాయుడు ఇటుక బట్టి యజమానులు బి.అప్పన్న బి.అప్పలనాయుడు బి మధు పంచాయతీ వార్డు మెంబర్లు వాలంటీర్లు ప్రకాష్ పాల్గొన్నారు.

## మద్ది గ్రామంలో నూతన వధూవరులను ఆశీర్వదించిన భీమిలి ఎమ్మెల్యే



పద్మనాభం, మే 31, ప్రభాతవార్త

పద్మనాభం మండలం మద్ది గ్రామ పంచాయతీలో బుధవారం జరిగిన కనకల చిన్న అప్పలనాయుడు (రంగయ్య) మనవరాలి పెళ్లి వేడుకలలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించుట జరిగినది. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు కే లక్ష్మణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నేడు రెడ్డిపల్లి ఎంపీపీ స్కూల్ వద్ద ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



పద్మనాభం, మే 31, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎంపీపీ స్కూల్ వద్ద శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి విశాఖపట్నం వారిచే పద్మ నాభం మండల మాజీ జడ్పిటిసి కే.దామోదర్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో అన్ని కంటి వ్యాధులకు ఉచితంగా కంటి పరీక్షలు జరుపబడునని శుక్లము ఆపరేషన్‌కు ఎంపికైన నిరుపేదలకు డాక్టర్ సలహా మేరకు కాటరాట్ శస్త్ర చికిత్స అమర్చి ఉచితంగా ఆపరేషన్ చేయబడినని కంటిమీద కండ మెల్లకన్ను సరి చేయుట, కంటి శుక్లాలు ఉన్న పెద్దలకు పిల్లలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడినని తెలిపారు. కంటి శిబిరమునకు వచ్చువారు తప్పని సరిగా వారి ఆరోగ్యశ్రీ కార్డు ఆధార్ కార్డు ఇతర గుర్తింపు కార్డు ఫోన్ నెంబరు, రెండు జతల బట్టలు కంచం, గ్లాసు తప్పనిసరిగా తీసుకు రావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగిం చుకోవాలని పద్మనాభ మండలం మాజీ జడ్పిటిసి కే.దామోదర్ తెలిపారు.

## ధూమపానానికి దూరంగా ఉండాలి



పాడేరు, మే 31,ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.జమాల్ బాషా ఆధ్వర్యంలో వరల్డ్ నో టొబాకో డేను బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ఎన్‌సిడిపీఓ డాక్టర్ భారతీ కుమారి దేవి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. బుధవారం ఉదయం 9గం.కు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తూ, జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అలాగే పాత బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి పెద్ద ఎత్తున నినాదలు చేశారు. ఎన్‌సిడి పీఓ డ్రగ్ అడిక్షన్ సెంటర్ డాక్టర్ మాట్లాడుతూ పొగాకు వాడటం వలన కలిగే దుష్ప్రభావాలను వివరిస్తూ ప్రజలందరికీ పొగాకు ఉత్పత్తులు వాడకమునకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఏ.ఎస్.ఆర్ జిల్లాలో పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని గణనీయంగా తగ్గించడానికి వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ కృషి చేయాలని దీనికోసం ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు, డిప్యూటీ డెమో రవి, వైద్యాధికారులు, డ్రగ్ అడిక్షన్ సెంటర్ స్టాఫ్, ఎంఎల్‌హెచ్‌పిఎస్ పాడేరు గవర్నమెంట్ నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్, ఆశా వర్కర్స్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, నైస్ ఫౌండేషన్ స్టాఫ్, డిస్ట్రిక్ట్ ఎన్‌టిసిపి సోషల్ వర్కర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## చంద్రబాబుకు ఘన స్వాగతం



పాడేరు, మే 31,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి విశాఖ పట్నంలో ఒక కార్యక్రమానికి బుధవారం విశాఖ వచ్చారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో పార్టీ అధినేత చంద్ర బాబుకు మాజీమంత్రి కిడారీ శ్రావణ్ కుమార్ పూల బొకేను అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ మాజీ ఎమ్మెల్యేలు తెలుగు దేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా పాడేరు అదనపు ఎస్పీగా అనీల్ బాధ్యతలు స్వీకరణ



పాడేరు, మే 31, ప్రభాతవార్త

పాడేరు అదనపు ఎస్పీ(పరిపాలన)గా పి.అనీల్ బుధవారం భాద్యతలు స్వీకరించారు. ఈయన గుంటూరు అదనపు ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అదనపు ఎస్పీగా బదిలీపై పాడేరు వచ్చారు. గతంలో చింతపల్లి డిఎస్పీగా విధులు నిర్వహించడంతో గిరిజన ప్రాంతంపై అవగాహన ఉంది.

## దామనపల్లి ఆర్బీకెలో విత్తనాల పంపిణి కార్యక్రమం

### రాయితీ విత్తనాలను అందరూ సద్వినియోగం చేసుకోండి : దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ



గూడెంకొత్తవీధి, మే 31, ప్రభాతవార్త

మండలంలో దామనపల్లి పంచాయితీ సచివాలయం పరిధిలోగల ఆర్బికే కేంద్రంలో కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా రైతులకు విత్తనాలు పంపిణీ చేయడం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ 90% రాయితీతో ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమాయ్యే విత్తనాలు అందుబాటులో ఉన్నాయని త్వరలో వేరుశనగ రైతులకు అవసరమైన పలురకాల అందుబాటులోకి రానున్నాయని సర్పంచ్ అన్నారు. రైతులకు పంటలకు అవసరమైన సలహాలు సూచనలు ఆర్బికే కేంద్రానికి సంప్రదించి తెలుసుకోవాలని సూచించారు. జగనన్న ప్రభుత్వం అధికారంలో రైతులకు రైతు భరోసా ఇవ్వటంతో పాటు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ సబ్సిడీ రుణాలతో పాటు ఆర్బికే కేంద్రాల ద్వారా పంటలకు అవసరమైన సలహాలు సూచనలు. పంటనష్టపోకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం కోసం అగ్రికల్చర్ అసిస్టెంట్ కూడా నియమించడం జరిగింది. కాబట్టి మన ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సేవలను కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ జోసెఫ్, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత..

నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా అక్రమ మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిపై నక్కపల్లి పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. మండలంలోని చందనాటికి చెందిన మేడిశెట్టి అప్పలరాజు ఇంట్లో మద్యం విక్రయిస్తుండగా ఎస్సై శిరీష ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి పట్టుకున్నారు.

## మొదలైన రిజిష్ట్రేషన్లు...సందడిగా రిజిస్టర్ కార్యాలయం...



నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త

రెండు రోజులుగా సర్వర్ల సక్రమంగా పనిచేయకపోవడంతో నిలిచిపోయిన రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మూడో రోజు అయిన బుధవారం యధావిధిగా మొదలు కావడంతో నక్కపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం సందడిగా మారింది. రెండు రోజులు ఎదురు చూసిన క్రయవిక్రయదారులు పనిచేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రధానంగా గురువారం నుంచి రిజిస్ట్రేషన్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కడ మూడో రోజు కూడా సర్వర్లు ఇబ్బందులతో రిజిస్ట్రేషన్లకు ఆటంకాలు ఏర్పడతాయని భయాందోళనలతో ఉన్న క్రయ విక్రయదారులు మూడో రోజు పనిచేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు సబ్ రిజిస్టర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజులు నిలిచిపోయిన 92 రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగిందని క్రయ విక్రయదారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేందుకు సహకరించారని తెలిపారు. ఇదిలా ఉండగా గురువారం నుంచి రిజిస్ట్రేషన్ ధరలు అమల్లోకి రానున్నాయి. నక్కపల్లి సబ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో 19 గ్రామా లకు ఈ పెరిగిన ధరలు 25 శాతం మొదలుకొని పెరగనున్నాయి. నక్కపల్లి మండలంలో ఏడు రెవెన్యూ గ్రామాలు, ఎస్ రాయవరం మండలంలో 8 రెవెన్యూ గ్రామాలు, పాయకరావుపేట మండలంలో నాలుగు రెవెన్యూ గ్రామాలు, ఈ ధరల పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీని దృష్టిలో ఉంచుకొని రిజిస్టర్ కార్యాలయంలో పెరిగిన ధరలకు అనుగుణంగా వివరాలు అందుబాటులో ఉంచారు. జూన్ 1 నుంచి యధావిధిగా అమలులోకి వస్తాయి.



## మట్టి తవ్వకాలను అడ్డుకున్న రైతులు...

### పంట పొలాలు కాపాడండి.... చర్యలు తీసుకోండి : కాంగ్రెస్ నాయకులు యేసు డిమాండ్



నక్కపల్లి, మే 31, ప్రభాతవార్త

గుట్టు చప్పుడు కాకుండా జెసిబిలతో మట్టిని తరలించిపోతున్న నిర్వాహకులను ఆ చుట్టూ ఉన్న రైతులు బుధవారం సాయంత్రం అడ్డుకున్నారు. మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట ఆవ పరిధిలో మట్టి తవ్వకాలను చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు బూర్తి ఏసు ఆవ చుట్టూ ఉన్న రైతులను తీసుకొని త్రవ్వకాలు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు ఏసు మాట్లాడుతూ ఆవలో అత్యంత దారుణంగా మట్టి తరలించకు పోతున్నారని, వెళ్లి చూడగా జెసిబి లతో ఎనిమిది ట్రిప్పర్లు సహకారంతో తరలించి పోతున్నారని అన్నారు. ఒక్కొక్క లారీకి 5000 చెల్లించి మట్టి తీసుకుపోతున్నారని అన్యాయం అన్నారు. ఆవను ఈ విధంగా త్రవ్వికపోతే చుట్టూ ఉన్నా పంట పొలాలు రైతులు తీవ్ర స్థాయిలో నష్టపోతారని వర్షాకాలంలో పంటలు ముంపు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత దారుణంగా రాత్రి పగలు లెక్కచేయకుండా మట్టి తరలించకపోతుంటే రెవెన్యూ అధికారులకు మైనింగ్ అధికారులకు తెలియకపోవడం దారుణం అన్నారు. ఈ విషయంపై జిల్లా అధికారులు దృష్టి పెట్టాలని తక్షణమే జెసిబిలను ట్రిప్పర్లను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## రికార్డులు మెయింటెయిన్ చెయ్యాలి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో కుప్పలు తెప్పలుగా లేడీస్ హాస్టళ్లు వెలుస్తున్నాయి. వీటిలో అధికశాతం హాస్టళ్లకు సరైన అనుమతులు ఉండవు. ఎలాంటి భద్రతా ప్రమాణాలూ పాటించవు. చాలామంది యాజమాన్యాలకు తమ హాస్టళ్లలో ఉండే మహిళలు, విద్యార్థినుల సంఖ్య, వారి చిరు నామాలు కూడా తెలియవు. ఇలాంటి హాస్టళ్లలో ఉండే మహిళలకు భద్రత అంతంత మాత్రమని చెప్పొచ్చు. ఈ నేపథ్యంలో మహిళలకు పూర్తి భద్రత కల్పించే దిశగా నగర పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ పూర్తి కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. అందులో భాగంగా లేడీస్ హాస్టల్స్ నిర్వాహకులతో బుధవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ త్రివిక్రమ వర్మ హాస్టల్స్ యాజమాన్యంతో మాట్లాడుతూ ప్రతి రోజూ నగరానికి వేర్వేరు ప్రాంతాల నుంచి మహిళలు ఉన్నత చదువుల కోసం, ఉద్యోగాల నిమిత్తం వస్తున్నారనీ, అలంటి వాళ్ళు హాస్టల్స్‌లో చేరడానికి వచ్చినప్పుడు వారి పూర్తి వివరాలు తీసుకోవాలని, వివరాలకు సంబంధించిన రికార్డులు భద్రపరచాలని, విజిటర్స్ రిజిస్టర్, ఫ్యామిలీ లేదా గార్డియన్స్ రిజిస్టర్, వారు బయటకి వెళ్తున్న సమయం, తిరిగి వచ్చిన సమయాన్ని నమోదు చేసే రిజిస్టర్స్ మెయింటెయిన్ చేయాలన్నారు. హాస్టల్ చుట్టూ ఉండే ప్రాంతాలు నాలుగు వైపులా కనపడేలా సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి హాస్టల్లో రిక్రియేషన్ రూమ్, విజిటర్స్ రూం ఉండాలని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ అంతస్తుల్లో ఉండే హాస్టల్స్ భవనాలలో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు.ప్రతి హాస్టల్ ప్రవేశద్వారం వద్ద నోటీస్ బోర్డ్ ఏర్పాటు చేసి అందులో ఖచ్చితంగా వారికి దగ్గరలో ఉండే పోలీస్ స్టేషన్, హాస్పిటల్‌కు సంబంధించిన ఫోన్ నంబర్స్ ఉండాలన్నారు. అదే విదంగా హాస్టల్ యాజమాన్యం ఫోన్ నంబర్స్ కూడా తెలియజేయాలనీ చెప్పారు. హాస్టల్లో ఉన్నటువంటి ప్రతి ఒక్కరికీ దిశ యాప్ పైన అవగాహనతో పాటు, వారి మొబైల్ లో యాప్ కలిగి ఉండేలా బ్యానర్స్‌ను ప్రదర్శించాలి అని తెలిపారు. ప్రతి హాస్టల్లో సెక్యూరిటీ గార్డును ఏర్పాటు చేసుకోవాలి అని తెలిపారు. సాధ్యమైనంత వరకు మహిళలను సెక్యూరిటీ గార్డుగా ఏర్పాటు చేసుకోవాలనీ, ఒకవేళ మగవారిని సెక్యూరిటీ గార్డ్ గా నియమిస్తే లోకల్ పోలీస్ స్టేషన్ నుంచి క్యారెక్టర్ సర్టిఫికెట్ పొందిన వారిని మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి మహిళా పోలీసు తమ పరిధిలో ఉన్నటువంటి హాస్టల్స్ కు ప్రతి 15 రోజులకు ఒకసారి వెళ్లి అక్కడ ఉన్నటువంటి స్టూడెంట్స్ లేదా వర్కింగ్ ఉమెన్స్ సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ వారు తమ పరిధిలో వుండే హాస్టల్స్ వద్ద నైట్ బీట్ బుక్ ఏర్పాటు చేసి ప్రతి రోజు రాత్రి హాస్టల్స్ ను విజిట్ చేయాలని ఆదేశించారు. అదే విధంగా హాస్టల్స్ యాజమాన్యంతో పలు అంశాలను చర్చించి, వారికి వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డీ.సీ.పీ-2 (ఎల్ అండ్ ఓ) కే.ఆనంద్ రెడ్డి, డీసీపీ (క్రైమ్స్) జీ. నాగన్న, దిశ ఏసిపి సి.హెచ్ వివేకానంద, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆర్ శ్యామల, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్) నుండి టీ.ఎల్ ప్రసన్న, అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత... వ్యక్తి అరెస్ట్



ఎస్.రాయవరం, మే 31, ప్రభాతవార్త

మండలంలోని గెడ్డపాలెం గ్రామంలో అక్రమంగా మధ్యాన్ని అమ్ముతున్న వ్యక్తిని తన సిబ్బందితో దాడి చేసి అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ ప్రసాదరావు తెలిపారు. వివరాల్లోకి వెళ్తే విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రాత్రి సుమారు తొమ్మిది గంటల ప్రాంతంలో గెడ్డపాలెం గ్రామానికి చెందిన కర్రి గణేష్ అనే వ్యక్తి దగ్గర అక్రమంగా ఉన్న 87 మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.13050 ఉంటుందని, నిందితుడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు.

## వరల్డ్ నో టోబాకో డే సందర్భంగా పోలీసులకు యోగా తరగతులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీసు కమిషనర్ డా.సి.ఎం.త్రివిక్రమ వర్మ అదేశాల మేరకు వరల్డ్ నో టోబాకో డే సందర్భంగా బుధవారం సిటీ ఆర్మెడ్ రిజర్వ్ మైదానంలో ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ అధ్వర్యంలో నగర సివిల్, ఏ.ఆర్ సిబ్బందికి యోగా తరగతులు నిర్వహించారు. నగరంలో నిత్యం పలు రకాల విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా, మానసికంగా ధృడంగా ఉండేందుకు సహాయపడుతుందనే ఉద్దేశంతో పోలీసు సిబ్బందికి ప్రత్యేక యోగ తరగతులు గత నెలలో ప్రారంభించిన విషయం విధితమే. సిబ్బంది ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా విధులను అదేవిధముగా కుటుంబాన్ని ఉత్తమముగా నిర్వహించేందుకు పలు మెలుకువలను తెలియజేసారు. బ్రహ్మ కుమారీస్ వారు నిర్వహించిన ఈ తరగతిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా పొగాకు వల్ల కలిగే దిష్పరినామాలను వివరించి, కొన్ని క్షణాలు ఆనందముగా ఉండడం కోసం ఎంతో విలువైన జీవిత కాలాన్ని తగ్గించుకుంటారని, కాబట్టి పొగాకుకు దూరంగా ఉండాలిని తెలియజేసారు. పని ఒత్తిడి నుండి వెంటనే బయటపడి మనస్సును ప్రశాంతముగా ఉంచుకొను మార్గాలను, అలాగే సిబ్బందికి మనోధైర్యం పెంపొందే పలు మార్గాలను సూచిస్తూ, పాజిటివ్ థింకింగ్ కలిగి ఉండాలని, రోజులో కొంత సమయం ధ్యానం చేయడానికి కేటాయించాలని తెలిపి, దానివలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.డీ.సీ.పీ (ఏ.అర్) కె.సుబ్రమణ్యం, ఏ.సి.పి (ఏ.అర్) ఆర్.పి.ఎల్ శాంతి కుమార్, ఏ.రాఘవేంద్ర, టీ. భగవాన్ అర్.ఐ(అడ్మిన్) ఆర్ఐలు పాల్గొన్నారు.

## లబ్బూరు వద్ద 310 కిలోల గంజాయి పట్టివేత....

### ముగ్గురు ఒడిశా గంజాయి స్మగ్లర్లు అరెస్ట్ - నిందితులను రిమాండ్‌కు తరలింపు - పట్టుకున్న గంజాయి విలువ రూ.6లక్షల 20 వేలు



ముంచంగిపుట్టు, మే 31, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు, మండలం జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు జంక్షన్ వద్ద అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ముగ్గురు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి ప్యాకెట్లు, గంజాయి, అక్రమ రవాణాకు ఉపయోగించిన బొలేరో పికప్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రావడంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాలతో మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ లబ్బూరు జంక్షన్ వద్ద బుధవారం ఉదయం స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేస్తూ ఉండగా ఒడిశా రాష్ట్రం మల్కన్‌గిరి జిల్లా నుంచి లబ్బూరు జంక్షన్ మీదుగా ఒడిశా కొర్రాపుట్టు వెళ్తున్న బొలెరో పికప్ వ్యాన్‌ను ఆపి తనిఖీ చేయగా పుష్ప సినిమా మాదిరిగా పికప్ వ్యాన్ కింద భాగంలో గంజాయి ప్యాకెట్లు ఉండడాన్ని గుర్తించారు. గంజాయిని 2కెజీల చొప్పున ప్యాకింగ్ చేసిన 155 ప్యాకెట్లను, ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని ముగ్గురు గంజాయి స్మగ్లర్లు ఒడిశాకు చెందిన వారేనని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. ఈ తనిఖీలో ఎఎస్ఐ తిరుపతిరావు, ముంచంగిపుట్టు పోలీసులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

## అక్కడ కొలువైన అమ్మవారికి శిరస్సు ఉండదు.. ఎందుకో తెలుసా...



విశాఖపట్నం, మే 31, ప్రభాతవార్త

సాధారణంగా మనం ఏ గుడికి వెళ్లినా దేవుడి విగ్రహాలు దర్శనమిస్తుంటాయి. ఆ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం కనిపిస్తుంది. కానీ విశాఖ జిల్లాలోని ఆ గుడిలో మాత్రం అమ్మవారికి శిరస్సు ఉండదు. ఇంతకీ అక్కడ అమ్మవారికి శిరస్సు ఎందుకు ఉండదు. అందుకు గల కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం... మనలో ఎవరైనా గుడికి వెళ్తే ఎవరైనా కొబ్బరికాయ కొట్టడం, పండ్లను, పువ్వులను, చీరలను, పట్టు బట్టలను, నైవేద్యాల వంటి వాటిని సమర్పించడం చూస్తూ ఉంటాం. అలాగే ప్రతి ఆలయంలోనూ విగ్రహానికి శిరస్సు నుంచి పాదాల వరకు పూర్తి రూపం ఉంటుంది. కానీ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ జిల్లాలో మాత్రం కొలువైన అమ్మవారి విగ్రహానికి శిరస్సు అనేదే ఉండదు. ఆ స్థానంలో ఓంకారం అనే రూపంలో దర్శనమిస్తుంది. విచిత్రం ఏంటంటే.. ఈ ఆలయంలో కొలువైన అమ్మవారి పాదాల దగ్గర శిరస్సు ఉంటుంది. ఈ అమ్మవారికి కేవలం బిందెడు పసుపు నీళ్లను సమర్పించుకుంటే చాలు.. భక్తుల కోరికలన్నీ తీర్చేస్తుందని చాలా మంది నమ్ముతారు. ఈ సందర్భంగా అంతటి విశిష్టత ఉన్న శ్రీ ఎరుకుమాంబ ఆలయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడుంది. ఈ అమ్మవారి ప్రత్యేకతలేంటి.. ఇక్కడ అమ్మవారి శిరస్సు ఎందుకని పాదాల దగ్గర ఉంటుంది. ఈ అమ్మవారికి పసుపు నీళ్లను మాత్రమే ఎందుకు సమర్పిస్తారనే పూర్తి విశేషాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### సత్యం చెప్పే తల్లిగా..

హిందూ పురాణాల ప్రకారం, అమ్మలగన్న అమ్మ ఆది పరాశక్తిగా పరిగణిస్తారు. అమ్మవారికి అనేక రూపాలున్నాయి. అమ్మవారు ఒక్కో గ్రామంలో ఒక్కో రూపంలో కొలువై ఉంటారు. అంతేకాదు అమ్మవారు కొన్ని ప్రాంతాల్లో స్వయంభువుగా వెలిసి భక్తుల కోరికలను తీరుస్తూ మనకు దర్శన భాగ్యం కలిగిస్తారు. అలాంటి అమ్మవారిలో ఒకరే విశాఖపట్నం జిల్లా అక్కయ్యపాలెం సమీపంలోని దొండపర్తిలో వెలసిన శ్రీ ఎరుకుమాంబ అమ్మవారు. ఈ అమ్మవారు మూడో శతాబ్దంలో వెలిసినట్లు పెద్దలు చెబుతారు. కేవలం విశాఖ వాసులకే కాకుండా ఉత్తరాంధ్రలోనే ఈ అమ్మవారిని సత్యం చెప్పే తల్లిగా శ్రీ ఎరుకుమాంబను కొలుస్తారు.

### గౌరీ స్వరూపంగా..

ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారి వెనుక భాగంలో శ్రీ చక్రం ఉందని భక్తులు చెబుతారు. ఈ అమ్మవారిని గౌరీ స్వరూపంగా భావిస్తారు. ఒకప్పుడు రైల్వేస్టేషన్ పక్కనే ఉన్న వైర్‌లెస్ కాలనీలో ఎరుకుమాంబ అమ్మవారు పూజలందుకునే వారని స్థానికులు చెబుతున్నారు. అయితే రైల్వేస్టేషన్ నిర్మాణ సమయంలో ఆ గ్రామాన్ని వదిలి అందరూ వెళ్లిపోయారు. ఆ సమయంలో అమ్మవారిని గ్రామస్తులందరూ అక్కడే వదిలేసి వచ్చారు. అయితే భక్తులు ఎక్కడ ఉంటారో.. తాను అక్కడే ఉంటానని అమ్మవారికి కొందరికి కలలో కనిపించి చెప్పారని స్థానికులు చెబుతుంటారు.

### శిరస్సు ఎందుకు ఉండదంటే..

స్థానికులు తెలిపిన వివరాలు, స్థల పురాణం ప్రకారం.. గౌరీ స్వరూపమైన ఈ అమ్మవారి విగ్రహాన్ని ఎద్దులబండి మీద ఉంచి తీసుకొస్తున్నప్పుడు.. అది ఆగిన చోట అమ్మవారికి ఆలయం కట్టాలని అప్పటి పెద్దలు నిర్ణయించుకున్నారట. ఆ సమయంలోనే అమ్మవారి విగ్రహం నుంచి శిరస్సు వేరు పడిందట. అలా వేరు పడిన శిరస్సు అతికించేందుకు ప్రయత్నించినా అస్సలు సాధ్యపడలేదట. ఆ సమయంలో భక్తులు అమ్మవారిని వేడుకొంటుండగా.. తన కాళ్ల దగ్గరే శిరస్సు పెట్టి.. కంఠం దగ్గర పసుపు నీళ్లు పోస్తే చాలు చల్లని దీవెనలు అందిస్తానని ఎరుకుమాంబ అమ్మవారు భక్తులకు చెప్పారట. అప్పటి నుంచి ఆ గుడికి వెళ్లిన ప్రతి ఒక్కరూ బిందెడు నీళ్లను సమర్పించుకుంటూ తమ మొక్కులు తీర్చుకుంటున్నారు.

### కలియుగ దేవతగా..

కలియుగంలో ప్రజల సంక్షేమాన్ని కోరుతూ వెలసిన దేవతల్లో ఎరుకుమాంబ ఒకరు. ఈ అమ్మవారికి బుధవారం రోజున పవిత్రమైన పసుపు నీళ్లను ఎవరైతే సమర్పిస్తారో.. వారి కోరిన కోరికలన్నీ ఖచ్చితంగా తీరుతాయని నమ్ముతారు. అందుకే ఉత్తరాంధ్రతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఇక్కడ కొలువై ఉన్న అమ్మవారికి స్నానోత్సవ వేడుకలలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందుతారు. అంతేకాదు వివాహ సమస్యలతో ఇబ్బంది పడే వారు కళ్యాణ యోగం పొందుతారని చాలా మంది నమ్ముతారు.

### ఆలయ దర్శనం ఎప్పుడంటే..

ఇక్కడ కొలువైన అమ్మవారికి ప్రతి బుధవారం ఉదయం 10గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు తిరిగి మధ్యాహ్నం 3గం.ల నుంచి సాయంత్రం 5:30గం.ల వరకు స్నానఘట్టాల పూజను ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం గురువారం రోజున ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. ప్రతి నెలా మూడో గురువారం ఎరుకుమాంబ ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారు.

01-06Pg5 exHMNWJQE:Layout 1 6/1/23 12:41 AM Page 1



# రూ.17 వేల కోట్ల విలువైన 2 వేల నోట్లు వచ్చాయి : ఎస్‌బిఐ

**న్యూఢిల్లీ, మే 31:** రూ.వేల నోటును చలామణిలో నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నెల 19న ప్రకటన విడుదల చేసిన ఆర్‌బిఐ 24వ తేదీ నుంచి నోట్ల మార్పిడికి అవకాశం కల్పించింది. దీంతో జనం తమ దగ్గర ఉన్న పెద్ద నోట్లను బ్యాంకుల్లో మార్చుకుంటున్నారు. ఇందులో ఎక్కువ శాతం మంది బ్యాంకు ఖాతాదారులు రూ.2వేల నోట్లను డిపాజిట్ చేయడానికే మొగ్గు చూపుతున్నారని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. ఆర్‌బిఐ నిర్ణయంతో ఈ వారం రోజుల్లో రూ.17 వేల కోట్ల విలువైన పెద్ద నోట్లు ఎస్‌బిఐకి వచ్చాయని పేర్కొంది. ఇందులో సుమారు రూ.14 వేల కోట్ల విలువైన నోట్లను ఖాతాదారులు డిపాజిట్ చేయగా మిగతా రూ.3 వేల కోట్ల విలువైన నోట్లను ఖాతాదారులు డిపాజిట్ చేయగా మిగతా రూ.3 వేల కోట్ల విలువైన నోట్లను మార్చుకున్నారని వివరించింది. నోట్ల మార్పిడి, డిపాజిట్‌లకు సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఉండడంతో బ్యాంకుల్లో డిపాజిట్లు పెరుగుతాయని బ్యాంకు రీసెర్చ్ వింగ్ అంచనా వేసింది. దాదాపు 80 శాతం ఖాతాదారులు రూ.2 వేల నోట్లను డిపాజిట్ చేస్తుండడంతో షెడ్యూల్ వాణిజ్య బ్యాంకుల పరంగా బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీ లక్ష కోట్లకంటే గణనీయంగా పెరుగుతుందని ఎస్‌బిఐ రీసెర్చ్ వింగ్ పేర్కొంది.




# మోడీజీ దేవుడికే పాఠాలు చెప్పగల ఘనుడు

## అమెరికాలో రాహుల్ వ్యంగ్యాస్త్రాలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, మే 31:** అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిజెపి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోడీ ప్రభుత్వం భారత ప్రజలను భయపెడుతోందని, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. ఇక ప్రధాని మోడీ దేవుడికే పాఠాలు చెప్పే ఘనుడంటూ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. కాలిఫోర్నియాలోని శాంటా క్లారాలో యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాలో పలువురు కార్యకర్తలు, విద్యావేత్తలతో రాహుల్ చర్చా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్, ప్రధాని మోడీపై విమర్శల వర్షం కురిపించారు. అంతా తమకే తెలుసు అని ప్రజలను నమ్మించే వ్యక్తులు భారత్‌లో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. వారు శాస్త్రవేత్తలకే శాస్త్రాన్ని బోధిస్తారు. చరిత్రకారులకు చరిత్రను వివరిస్తారు. సైన్యానికి యుద్ధాన్ని నేర్పిస్తారు. వారు దేవుడితో కూర్చుంటే విశ్వం ఎలా పనిచేస్తుందో వివరించగల సమర్థులు, ప్రధాని నరేంద్ర మోడీ అందుకు గొప్ప ఉదాహరణ. ఒకవేళ మోడీ ఆ భగవంతుడి పక్కన కూర్చుంటే, ఈ ప్రపంచం ఎలా పనిచేస్తుందని దేవుడికే చెప్పగలరు. అప్పుడు భగవంతుడు కూడా తాను సృష్టించిన విశ్వం ఏంటా అని గందరగోళానికి గురవుతారు' అంటూ రాహుల్ ఎద్దేవా చేశారు. బిజెపి ప్రజలను భయపెడుతోంది. ప్రభుత్వ దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. ప్రజలతో మమేకమయ్యేందుకు అవసరమైన అన్ని సాధనాలను బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రించింది. ఒకప్పటి రాజకీయ వ్యూహాలు ఇక పనిచేయవని అర్థమైంది. అందుకే భారత్ జోడో యాత్రను చేపట్టా. నా యాత్రను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎంతగానో ప్రయత్నించింది. కానీ అవి ఫలించలేదు. మా యాత్రకు మరింత ఆదరణ దక్కింది. ఆ ప్రయాణంలో 'నేను ఎన్నో విషయాలను నేర్చుకున్నా' అని రాహుల్ గాంధీ వివరించారు. వారం రోజుల పర్యటన నిమిత్తం రాహుల్ గాంధీ మంగళవారం అమెరికా చేరుకున్నారు.' మొహబత్ కి దుకాణ్' పేరుతో కాలిఫోర్నియాలో ఆయన ఈ కార్యక్రమం నిర్వహించారు. వాషింగ్టన్, న్యూయార్క్‌లనూ రాహుల్ పర్యటించనున్నారు. అక్కడ ప్రవాసభారతీయులతో ఆయన ముచ్చటించనున్నారు. అమెరికా చట్టసభ ప్రతినిధులు, ఇతర రంగాల ప్రముఖులతో ఆయన చర్చలు జరపనున్నారు. జూన్ 4న న్యూయార్క్‌లోని మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ఆయన ప్రసంగించనున్నట్లు కాంగ్రెస్ వెల్లడించింది.



# శాంతికి భగ్నం కలిగించే చర్యలను కఠినంగా అణిచివేస్తాం

## ప్రత్యేక గిరిజన రాష్ట్రం మణిపూర్ ప్రాదేశిక సమగ్రతకు విఘాతం

## సుస్థిర శాంతిస్థాపనకు పౌరసంఘాలు కలిసిరావాలి

## కుకీ, మైతీ తెగల నేతలతో కేంద్ర మంత్రి అమిత్‌షా చర్చలు




**గువాహతి, మే 31:** మణిపూర్‌లో కొనసాగుతున్న హింసాకాండను అదుపుచేసేందుకుగాను జరుగుతున్న రాష్ట్రప్రభుత్వ కార్యాచరణను మరింత వేగవంతంచేసి ఇరువర్గాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆదేశాలు జారీచేసారు. తన నాలుగు రోజులపర్యటనలో భాగంగా అమిత్‌షా మణిపూర్‌లోని సరిహద్దు పట్టణం మోరేను సందర్శించారు. భారత్ మైన్మార్ సరిహద్దుల్లో ఈ పట్టణం ఉంది. నెలరోజులుగా కొన సాగుతున్న జాతుల వైరం, ఉద్రిక్తతలను పరిగణనలోనికి తీసుకుని అల్లర్లు జరుగుతున్న ప్రాంతాలన్నింటినీ హోంమంత్రి సందర్శించారు. ఇప్పటివరకూ ఈ ఘర్షణల్లో 80 మంది చనిపోయారు. అతేకాకుండా రెండుజాతులమధ్య చెలరేగిన వైరం సర్దుబాటుచేసేందుకు ఇంఫాల్‌లో మంత్రి విడతల వారీగా సమావేశాలునిర్వహించారు. కుకీ, మైతీ తెగల నాయకులతోను, ఉన్నతస్థాయి సెక్యూరిటీ అధికారులు, మణిపూర్ కేబినెట్‌తో కూడా పాల్గొని ఈ ఉద్రిక్తతల పరిష్కారంపై చర్చించారు. అలాగే శాంతిస్థాపనకోసం మణిపూర్‌లో అఃలపక్ష సమావేశం కూడా నిర్వమించారు. మొత్తం ఇప్పటివరకూ తొమ్మిది సమావేశాలునిర్వహించిన అమిత్‌షా తక్షణమే సుస్థిర శాంతినెలకొల్పేందుకు అన్నివర్గాలు సహకరించాలనికోరారు. సరిహద్దుపట్టణం మోరేను పర్యటించిన మోడీ కుకి సివిల్‌సొసైటీ నాయకులతో చర్చలుజరిపి ప్రస్తుతం అక్కడ ఉన్న భద్రతా చర్యలపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత కాంగ్పోక్పి జిల్లాలోపర్యటించారు. ఈ ప్రాంతంలోనే కుకి తెగలు అత్యధిక జనాభా ఉంది. అలాగే మైతీ తెగకు చెందినవారి గ్రామాలుకూడా ఉన్నాయి. ఈఘర్షణల్లో భారీగా దెబ్బతిన్న జిల్లాకూడా ఇదే. రెండుతెగలకు చెందిన ఆరాధ్యమందిరాలు, ఇరువర్గాల భవనాలు కట్టడాలను కూడా ధ్వంసంచేసారు. ఓపక్క అమిత్‌షా చర్చలుజరుపుతుండగానే రాష్ట్రంలోకొన్ని చోట్ల అల్లర్లుజరిగాయి. కల్లోలితకారులు, సెక్యూరిటీ దళాలమధ్య కాల్పులుజరిగాయి. కాక్‌చింగ్‌జిల్లాలోని సుగ్ను ప్రాంతంలో ఈ కాల్పులుజరిగినట్లు నివేదికలందాయి. ఇంఫాల్ తూర్పు ప్రాంతంల్లోఇ సాగోల్మాంగ్ ప్రాంతంలోను ప్రత్యేక దాడులు జరిగాయి. ఒక గిరిజన సాలిడారిటీ మార్చి సందర్భంగా గతనెలలో ఈ ఘర్షణలు ఎగిసిపడ్డాయి. మైతీతెగను ఎస్టీజాబితాలో చేర్చాలని, తమకు ఎస్టీహోదా కల్పించాలని డిమాండ్‌చేసారు. అక్కడినుంచే ఘర్షణలు పెరిగి తుపాకులమోత ఎక్కువయింది. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో పాటు ఆశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్‌భల్లా, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్‌కుమార్ దేకా కూడా ఉన్నారు. మణిపూర్‌కేబినెట్ సమావేశం తర్వాత ఐదు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకోవాలని భావించారు. రాష్ట్రంలో ముందు సాధారణపరిస్థితులు నెలకొల్పడం, శాంతిభద్రతలను మెరుగుపరచడం, పునరావాస రక్షణ చర్యలు పర్యవేక్షణ, హింసలో మృతుల కుటుంబాలకు పరిహారం, ప్రసార సౌకర్యాలను తిరిగి పునఃప్రారంభించి విషప్రచారాన్ని కట్టడిచేయాలనినిర్ణయించారు. శాంతికి భగ్నం కలిగించే చర్యలను కఠినంగా అణిచివేయాలని ఈ హింసకు మూలకారణాలను సిబిఐ దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు. పదిమంది గిరిజన ఎమ్మెల్యేలు ఈసందర్భంగానే గిరిజనులకోసం ప్రత్యేకరాష్ట్రం కావాలని కోరారు. అయితే మణిపూర్ ప్రాదేశిక సమగ్రతలో రాజీపడే ప్రశ్నేలేదని అమిత్‌షా వారికి స్పష్టంచేసారు

. గిరిజన ప్రాబల్యం అధికంగా ఉన్న చురచంద్‌పూర్‌జిల్లాలో షా పర్యటించి హింసను కట్టడిచేసేందుకు పౌరసంఘాల నాయకులు సహకరించాలని కోరారు. రాష్ట్రంలోని గిరిజన తెగలకు 20 టన్నుల బియ్యం వెంటనే పంపిస్తామని అన్నారు. పర్యటించిన ప్రతిచోటా ప్రజలనుంచి పౌరసంఘాలనేతలనుంచి శాంతిస్థాపనకు అవసరమైన సూచనలు సలహాలను స్వీకరించారు.

# ధ్రువ్ హెలికాప్టర్లకు క్లియరెన్స్ పునరుద్ధరించిన సైన్యం

**న్యూఢిల్లీ, మే 31:** భారత సైన్యంలో ధ్రువ్ హెలికాప్టర్లకు క్లియరెన్స్‌ను సైన్యం పునరుద్ధరించింది. దాదాపు నెలరోజులుగా ఈ దేశీయ హెలికాప్టర్లను సైన్యం వినియోగించడం లేదు. తాజాగా కొన్ని షరతులతో కూడిన క్లియరెన్స్‌ను జారీ చేశారు. దీంతో కేవలం కొన్ని పరిమిత, అత్యవసర ఆపరేషన్ల కోసం మాత్రమే దీనిని వినియోగించే అవకాశం ఉంది. అంతేకాదు. ఈ హెలికాప్టర్లను పూర్తిగా తనిఖీలు చేసి అవసరమైన ఫిట్‌నెస్ ధృవీకరణ లభించిన తర్వాత మాత్రమే ఎగరాలని నిబంధనల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం సైన్యం వద్ద దేశీయంగా తయారుచేసిన 145 ధ్రువ్ హెలికాప్టర్లు ఉండగా వాయుసేన వద్ద 70, నౌకాదళం వద్ద 18, కోస్టుగార్డ్ వద్ద 20 వరకు ఉన్నాయి. తాజా నిబంధనల ప్రకారం హెలికాప్టర్లకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ నుంచి ఫిట్‌నెస్ లభించిన తర్వాతే వినియోగంలోకి తీసుకురావాల్సి ఉంటుంది. మే 4న జమ్ముకశ్మీర్‌లో జరిగినధ్రువ్ హెలికాప్టర్ ప్రమాదంలో ఒక టెక్నిషియన్ మృతి చెందగా ఇద్దరు పైలట్లు గాయపడ్డారు. ఈ ప్రమాదం తర్వాత నిబంధనల ప్రకారం సైన్యం ధ్రువ్‌ల వినియోగాన్ని తాత్కాలికంగా నిలిపివేసింది. అంతకు ముందే రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో నౌకాదళం, కోస్టుగార్డ్ కూడా నెలరోజుల పాటు ధ్రువ్‌ల వినియోగాన్ని నిలిపివేశాయి. ధ్రువ్ హెలికాప్టర్లు భారత సాయుధ దళాలకు ప్రధాన సాధనంగా ఉన్నాయి. సియాచిన్, లద్దాఖ్ వంటి అత్యధిక ఎత్తైన ప్రాంతాల్లోని సైనికులకు ఇవి సేవలు అందిస్తున్నాయి.

# నేను మళ్లీ అధికారంలోకి వస్తే ఆ హక్కు ఉండదు: ట్రంప్

**వాషింగ్టన్, మే 31:** అక్రమ వలసదారులకు అమెరికాలో జన్మించే చిన్నారులకు లభించే పౌరసత్వ హక్కును తాను అధికారంలోకి వస్తే రద్దు చేస్తానని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. రిపబ్లికన్ పార్టీ తరపున 2024 అధ్యక్ష ఎన్నికల బరిలోకి దిగేందుకు అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న అభ్యర్థుల్లో ట్రంప్ ముందున్న విషయం విదితమే. తాజాగా ట్రంప్ ప్రచార వీడియో ఒక దానిని ఆయన కుమారుడు ట్రంప్ జూనియర్ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. ఈ విడియోలో బర్త్ రైట్స్ అంశాన్ని సీనియర్ ట్రంప్ ప్రస్తావించారు. వాస్తవానికి ఇది అమెరికా రాజ్యాంగానికి విరుద్ధం, చిన్నారులకు అమెరికాలో పుట్టుకతో లభించే పౌరసత్వాన్ని ఆ దేశ రాజ్యాంగం 140 సవరణతో అందించారు. దీనికి అమెరికా చట్టసభ 1868లో ఆమోదించింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టగానే తొలిరోజే ఈ హక్కును రద్దు చేస్తానని పేర్కొన్నారు. పుట్టిన పిల్లల తల్లిదండ్రుల్లో ఒకరికి అమెరికా పౌరసత్వం లేదా చట్టపరంగా అమెరికాలో నివసించే హక్కు ఉండాల్సిందేని ట్రంప్ జారీచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 2018లో ట్రంప్ ఇటువంటి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీచేయాలని ట్రంప్ భావించారు. కానీ తర్వాత ఆ దిశగా చర్యలు చేపట్టలేదు. జో బైడెన్ తీరును ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రస్తుతం రికార్డుస్థాయిలో వలసదారులు అమెరికాలోకి చొరబడుతున్నారని విమర్శించారు. పిల్లలకు పుట్టుకతో లభించే పౌరసత్వ హక్కు వలసదారులను ఎక్కువగా ఆకర్షిస్తోందన్నారు.



# హామీల ఫార్ములాతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్

## రాజస్థాన్‌లో ప్రధాని మోడీ



**అజ్మేర్, మే 31:** కాంగ్రెస్‌పార్టీ ఇస్తున్న హామీల ఫార్ములా అలాగే కొనసాగితే దేశం దివాలా స్థితికి చేరుతుందని ప్రధానిమోడీ పేర్కొన్నారు. మరో ఐదునెలల్లో ఎన్నికలకు వస్తున్న రాజస్థాన్‌పై బిజెపి ఫోకస్ పెంచింది. ఇప్పటికే రాజస్థాన్‌లో మూడుసార్లు పర్యటించిన మోడీ నాలుగోపర్యటనగా అజ్మేర్, పుష్కర్‌లలో జరిగిన ర్యాలీల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్‌ప్రభుత్వం హామీల ఫార్ములా కొనసాగిస్తోందని, ఇదే తీరులో కొనసాగితే ప్రభుత్వ స్థిరత్వం ఏమిటో పాలకులు చెప్పాలంటూ విమర్శించారు. బిజెపి జన్‌సంపర్క్ అభియాన్‌లో భాగంగా ప్రధానిమోడీ ఈ రెండుచోట్లా అవినీతికాంగ్రెస్ అంటూ ధ్వజమెత్తారు. కర్ణాటకలోని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ఐదు గ్యారంటీలు ఇచ్చిందని, చెపుతూ కాంగ్రెస్‌పార్టీ ఇపుడు కొత్తఫార్ములా చేపట్టిందని, హామీల ఫార్ములాతో వస్తోందని, అయితే వారు ఎక్కడా వారిచ్చిన హామీలను భర్తీచేసారా అని ప్రశ్నించారు. అదేజరిగితే దేశం మొత్తం దివాలా దిశకు చేరుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఆధ్వర్యంలోప్రారంభించారు. సాంఘికసంక్షే పథకాలు ఉచిత విద్యుత్‌నుంచి వంటగ్యాస్ చౌకధరలకే అందిస్తామని ప్రకటించారు. దీనిపై ప్రధానిమోడీ మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం కాంగ్రెస్‌పార్టీ దేశంలో పేదరికాన్ని నిర్మూలిస్తామని చెప్పిందని, ఇప్పటికయినా హామీ నెరవేర్చిందా ఆపార్టీ నిరుపేదలకు ఈ హామీతో ద్రోహంచేసిందని చెప్పుకొచ్చారు. పేదలను పేదలుగానే అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ నిరుపేదలను మభ్యపెడుతోందని అన్నారు. రాజస్థాన్‌ప్రజలు కూడా ఇలాంటి హామీలతో ఎక్కువ నష్టపోయారన్నారు. ఇపుడు రాజస్థాన్ పరిస్థితినే ప్రజలు గమనించాలని, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి, మంత్రులు వారిలో వారే కొట్టుకుంటున్నారని మోడీ ఎద్దేవాచేసారు. గడచిన తొమ్మిదేళ్లలో తమ ప్రభుత్వం ప్రజలసేవకే అంకితం అయిందని, సుపరిపాలన, పేదల సంక్షేమమే తమకు లక్ష్యమని ఆయన అన్నారు. తమ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ఒకేసారి చదువుతూ ఏకరువుపెట్టారు.

2014కు ముందు ప్రజలు అవినీతికి వ్యతిరేకంగా రోడ్లపైకి వచ్చారని, ప్రధాన నగరాల్లో ఉగ్రదాడులు ముమ్మరంగా సాగాయని, ఆనాడు కాంగ్రెస్‌పార్టీ రిమోట్‌కంట్రోల్‌ప్రభుత్వం నడిపిందని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీయే అవినీతి వ్యవస్థను వృద్ధిచేసిందని, ప్రజల రక్తం తాగుతూ అభివృద్ధిని దాచిపెట్టిందన్నారు. ఆనాడు రాజీవ్‌గాంధీయే స్వయంగా పేదలకు ఖర్చుచేసే వందపైసల్లో కేవలం 15 పైసలు మాత్రమే పేదలకు చేరుతోందనిఅన్న అంశాన్ని మోడీ ర్యాలీలో గుర్తుచేసారు. అంతకుముందు ప్రధానిమోడీ పుష్కర్‌ను సందర్శించారు. దేశంలోనే ఏకైక మందిరంగా ఉన్న బ్రహ్మ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు.

# ప్రపంచదేశాల్లో 68.95 కోట్లమంది వైరస్ బాధితులు

## 68.84 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 31:** ప్రపంచదేశాల్లో కరోనా ఛాయలు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. చిన్నచిన్నదేశాల్లో ఈవైరస్ జాడ ఇంకా ప్రజలను భయపెడుతూనే ఉంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.84 లక్షలమందిచనిపోయారు. మరో 38,124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 24.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.61 లక్షలమంది చనిపోయారు. మరో 5785 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.54 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.28 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికాదేశాల్లో 12.67 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.33 లక్షలమంది చనిపోయారు. 6209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.రికవరీలు 12.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.77 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.75 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమంది చనిపోయారు. మరో 15,368 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.12కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ వైరస్‌తో బాధపడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమందిచనిపోయారు. మరో 10,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.05 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,772 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4,79,281 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. 19 ద్వీపకల్పదేశాల్లో 1.43 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,093 మందిచనిపోయారు. రికవరీలు 1.42 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,49,258 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# ఐదునెలల కనిష్టానికి కీలకరంగాల వృద్ధి

**న్యూఢిల్లీ, మే 31:** భారత్‌లో కీలక రంగాల వృద్ధిఐదు నెలల కనిష్టానికి నమోదయింది. మార్చినెలనాటికి 3.6శాతంగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. మొత్తం ఎనిమిది మౌలిక వనరుల పరిశ్రమలు మార్చి నెలలో కేవలం 3.6శాతం మాత్రమే వృద్ధిని నమోదు చేసాయి. మొత్తం ఆరు కీలకరంగాల్లో వృద్ధి మందగించింది. సహజ వాయురంగంలో 2.8శాతం, చమురు శుద్ధి రంగ ఉత్పత్తుల్లో 1.5 శాతం, ఎరువులరంగంలో 9.7శాతం, ఉక్కుపరంగా 8.8శాతం, సిమెంట్ మైనస్ 0.8శాతం విద్యుత్ మైనస్ 1.8శాతం వృద్ధిని నమోదుచేసాయి. బొగ్గు ఉత్పత్తి మాత్రం 12.2 శాతంగా ఉంది. ముడి చమురు ఉత్పత్తి మెరుగు పడినా ఇప్పటికీ మైనస్ 2.8శాతంగానే ఉంది. 2023 ఆర్థిక సంవత్సరంలో కీలకరంగం వృద్ధి 7.6శాతంగా ఉంది. అంతకు ముందు సంవత్సరం 10.4శాతంగా ఉంటే ఈ ఏడాది భారీగా తగ్గింది. ముడిచమురు ఉత్పత్తి మైనస్ 1.7శాతంగా ఉంది. గడచిన 11 నెలలుగా ఉత్పత్తి మందగించింది. బొగ్గు ఉత్పత్తిపరంగా చూస్తే 14.8శాతం, ఎరువుల ఉత్పత్తి 11.3 శాతం ఉంది. 11 ఏళ్ల గరిష్ఠంలో బొగ్గు ఉత్పత్తి నమోదయింది. ఎనిమిదేళ్ల గరిష్టానికి విద్యుత్ ఉత్పత్తి 8.9శాతంగా ఉంది. ఎనిమిది రంగాలకు సంబంధించినంతవరకూ కేవలం బొగ్గు, ముడిచమురు ఉత్పత్తుల్లోనే కొంత సానుకూలత ఉందని ఇక్రా రేటింగ్స్ చీఫ్ ఎకానమిస్ట్ అదితినాయర్ అన్నారు.

# ప్రధాని హత్యకు కుట్ర కేసులో ఎన్ఐఎ దాడులు!

**న్యూఢిల్లీ, మే 31:** జులై 2022లో పాటాలో ప్రధాని నరేంద్ర మోడీని హత్య చేయాలన్న పిఎఫ్ఐ కుట్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్ఐఎ తాజాగా కర్ణాటకలోని 16 చోట్ల దాడులు నిర్వహించింది. ఈ కుట్రకు సంబంధించి పుట్టూరు, కుర్నాడక్, కుంబ్ర, తారిపాడ్పు గ్రామల్లో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసింది. అనుమానితులుగా మహమ్మద్ హారిస్, సాజిద్ హుస్సేన్, ఫైజల్ అహ్మద్, సంషుద్దీన్‌లను గుర్తించారు. గతేడాది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పిఎఫ్ఐపై చేసిన దాడుల్లో ఆ సంస్థ సభ్యుడు షఫీక్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. పిఎఫ్ఐ సంస్థ 12 జులై 2022 నాడు ప్రధాని మోడీని పాట్నాలో హత్య చేయడానికి కుట్రపన్నినట్లు దర్యాప్తు సంస్థ పేర్కొంది. అంతేకాకుండా పిఎఫ్ఐ మరిన్ని టెర్రర్ మాడ్యూల్స్, దాడులకు ప్లాన్ చేస్తున్నట్లు వెల్లడించింది. బుధవారం దక్షిణ కన్నడ జిల్లాలోని 16 చోట్ల ఎన్ఐఎ దాడులు చేసి ఈ కుట్రకు సంబంధించిన పలు పత్రాలను స్థానికుల సాయంతో వెరిఫికేషన్ చేసింది. పుత్తూరు, బెల్టంగాడి, వెనూరు వంటి ప్రదేశాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. పిఎఫ్ఐ ప్రతినిధులకు చెందిన ఇళ్లు, ఆఫీసులు, ఆసుపత్రుల్లో ఇవి జరిగాయి. గల్ఫ్ దేశాల నుంచి అందే సొమ్ముతో పిఎఫ్ఐ భారత్‌లో ఉగ్రవాదానికి పాల్పడుతోందనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ భారత దేశంలో పిఎఫ్ఐ హవాల నెట్‌వర్క్‌ను పెకలించేందుకు ఈ దాడులు ఉపయోగపడతాయని భావిస్తున్నారు. 2022లో పాట్నాలోని పుల్వార్ షరీఫ్ వద్ద ఐదుగురు వ్యక్తులు జాతి వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఈ దాడిలో చాలా కీలక పత్రాలు బయటపడ్డాయి. వీటిల్లో పిఎఫ్ఐ మిషన్ 2047 కూడా ఉంది. తాజాగా పిఎఫ్ఐ నెట్‌వర్క్ దక్షిణ కన్నడ జిల్లాలో ఉన్నట్లు అంచనాకు వచ్చి ఎన్ఐఎ ఈ దాడులు చేపట్టింది.




# పంజాబ్ కేబినెట్‌లోకి మరో ఇద్దరు ఎమ్మెల్యేలు



**చండీఘర్, మే 31:** పంజాబ్‌లోని భగవంత్‌సింగ్‌మాన్ ప్రభుత్వం కేబినెట్‌ను విస్తరించింది. ఆప్ ఎమ్మెల్యేలు గుర్మీత్‌సింగ్ ఖుదియాన్, బల్కార్‌సింగ్‌లను మంత్రివర్గంలోకి తీసుకుంది. గవర్నర్ బన్వారీలాల్ పురోహిత్ ఇద్దరు మంత్రులచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారంచేయించారు. ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్ ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. ముక్త్‌సర్‌జిల్లాలోని లాంబి స్థానంనుంచి ఖుదియన్ పోటీచేసి ఆప్ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రకాష్‌సింగ్ బాదల్‌ను ఆయన స్వస్థలంలోనే 11,396 ఓట్లతో ఓడించారు. 2021లో కాంగ్రెస్‌కు రాజీనామాచేసి ఖుదియన్ ఆప్‌లోచేరి మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలిచారు. బాల్కర్ సింగ్ కర్తార్‌పూర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. జలంధర్‌ప్రాంతంలోని రిజర్వుడు స్థానం కర్తార్‌పూర్. సింగ్‌మాజీ పోలీస్ అధికారికూడా ఆమ్ ఆద్మీపార్టీలో 2021లో చేరారు. పంజాబ్‌పోలీస్‌నుంచి రిటైర్ కాగానే ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. కర్తార్‌పూర్ అసెంబ్లీస్థానం జలంధర్ పార్లమెంటుస్థానం పరిధిలో ఉంది. అక్కడ జరిగిన ఉప ఎన్నికల్లోనే సుశీల్‌రింకు భారీ విజయంతో ఉప ఎన్నికలో గెలిచారు. 14నెలల మాన్ ప్రభుత్వం మూడోసారి మంత్రివర్గాన్ని విస్తరించింది. 2022 జులైలో మాన్‌ప్రభుత్వం మొదటి విస్తరణలో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకుంది. ఈ ఏడాదిజనవరిలోకూడా సీనియర్ ఆప్ నేత పాటియాలా రూరల్ ఎమ్మెల్యే డా.బల్బీర్‌సింగ్‌ను కేబి నెట్ మంత్రిగా ఎంపికచేసారు. ఫౌజాసింగ్ సరారి రాజీ నామాతో బల్బీర్‌సింగ్‌కు స్థానం కల్పించారు. ఇక మంగళవారం ఇందర్‌బీర్ సింగ్ నిజ్జర్ వ్యక్తిగత కారణాలపై రాజీనామా చేసారు.

పంజాబీ దినపత్రికఅజిత్ ఎడిటర్ ఇన్‌ఛీఫ్ బర్జిందర్‌సింగ్ హాందర్దకు మద్దతుగా నిలిచినందుకుగాను నిజ్జర్ విమర్శలు ఎదుర్కొన్నారు. జంగ్ ఇ ఆజాది స్మారక నిర్మాణం జలంధర్‌లో చేపట్టాల్సి ఉంది. ఇందు కోసం 315 కోట్లను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలపై ఇపుడు అజిత్ ఎడిటర్ఇన్‌ఛీఫ్ విజిలెన్స్ నిఘాలో ఉన్నారు. అందువల్లనే నిజ్జర్‌రాజీనామా చేయడంతో గవర్నర్ ఆమోదం తెలిపారు.

# మా వాటా జలాలు మాకివ్వాల్సిందే

## మహారాష్ట్ర సిఎం షిండేకు కర్ణాటక సిఎం సిద్ధరామయ్య లేఖ



**బెంగళూరు, మే 31:** మహారాష్ట్ర, కర్ణాటక మధ్య జలాల పంపిణీ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. వరనా, కొయినా రిజర్వాయర్ నుంచి కృష్ణానదికి 2.00 టిఎంసిల జలాలు, ఉజ్జయిని రిజర్వాయర్ నుంచి భీమా నదికి 3.00 టిఎంసి నీటిని వదలాల్సిందిగా సంబంధిత అధికారుల ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేకు ఒక లేఖ రాశారు. ఉత్తర కర్ణాటకలోని ప్రజలు, పశువుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు తక్షణం ఈ జలాలను విడుదల చేయాలని సిద్ధరామయ్య ఆ లేఖలో కోరారు. కర్ణాటకకు మహారాష్ట్రతోనే కాకుండా పొరుగున్న ఉన్న తమిళనాడుతోనూ జలవివాదాలు ఉన్నాయి. కావేరీ జలాల అంశం తమిళనాడు, కర్ణాటక మధ్య ఉండగా, కృష్ణ జలాల షేరింగ్ వివాదంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఉన్నాయి. చిరకాలంగా ఉన్న ఈ సమస్యలను పరిష్కరిచేందుకు కేంద్రం, సుప్రీంకోర్టు, హైకోర్టులు, కేంద్ర జలవనరుల కమిషన్, కావేరీ రివర్ మేనేజిమెంట్ అథారిటీ, కావేరీ వాటర్ రెగ్యులేషన్ కమిటీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నాయి. ఇది చాలా క్లిష్టమైన అంశం కావడంతో పాటు భాగస్వామ్య రాష్ట్రాల్లోని లక్షలాది మంది రైతులపై ప్రభావం సైతం ఉంటుంది. గత యేడాది సెప్టెంబర్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చొరవ తీసుకుని, నదీ జలాల పంపిణీకి సంబంధించి సంయుక్త పరిష్కారాన్ని దక్షిణాది రాష్ట్రాలు కొనుగొనాలని కోరారు. తిరువనంతపురంలో జరిగిన 30వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, లెఫ్టినెంట్ గవర్నర్లను ఉద్దేశించి అమిత్ షా ఈ సూచన చేశారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణను కోరారు. ఈ సమావేశంలో మొత్తం 26 అంశాలపై చర్చ జరగగా 9 అంశాలు పరిష్కారమయ్యాయి. 17 అంశాలపై మరోసారి చర్చించేందుకు నిశ్చయించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్‌కు సంబంధించిన 9 అంశాలున్నట్లు సమావేశానంతరం విడుదల చేసిన ఒక ప్రకటన పేర్కొంది.

# జ్ఞానవాపి మసీదుకేసులో వారణాసి కోర్టుకే విచారణ బాధ్యతలు

## మసీదుకమిటీ సవాల్ పిటిషన్‌ను తిరస్కరించిన హైకోర్టు



**వారణాసి, మే 31:** గ్యానవాపి మసీదులో హిందూ శివలింగానిన ఆరాధించేందుకు అనుమతించాలన్న పిటిషన్‌పై ఈ విచారణ స్థానిక కోర్టులోనే కొనసాగుతుందని, వారణాసి కోర్టు విచారణ పూర్తిచేస్తుందని అలహాబాద్‌హైకోర్టు స్పష్టంచేసింది. బుధవారం మసీదు కమిటీ దాఖలుచేసిన పిటిషన్‌ను తిరస్కరించింది. ఈ మసీదులో హిందూ మహిళలు కొందరు గ్యానవాపి మసీదులో ఉన్న దేవుళ్లను ఆరాధించేందుకు అనుమతించాలన్న కోర్టు అనుమతిని వారణాసి కోర్టు విచారణచేస్తుందన్నారు. అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ, సున్నీ వక్ఫ్‌బోర్డులు హైకోర్టులో ఈకేసును డిస్మిస్‌చేయాలని పిటిషన్ దాఖలుచేసారు. 1991 ఆరాధనమందిరాల చట్టం ప్రకారం ఈ పిటిషన్ చెల్లదని, సెంట్రల్ వక్ఫ్‌బోర్డు చట్టం 1995 ప్రకారం కూడా చెల్లదనం అందువల్ల ఈ పిటిషన్‌ను కొట్టివేయాలన ఇకోరారు. వీరి పిటిషన్ వారణాసి జిల్లా కోర్టు జడ్జి నిర్ణయానికి వ్యతిరేకంగా ఉంది. అంతకుముందు ఇదే అభ్యంతరాలను వారు కేసులో దాఖలుచేస్తే జిల్లా జడ్జి తిరస్కరించారు. రాఃసింగ్‌మరో తొమ్మిది మంది ఈ కేసును వారణాసి కోర్టులో దాఖలుచేసారు. గ్యానవాపి మసీదరులో ఉన్న శృంగార్‌గౌరి మాతను నిత్యం పూజించేందుకు అనుమతించాలన ఇకోరారు. దీనితో అక్కడినుంచే వివాదం మొదలయింది. అలహాబాద్‌కోర్టు ఈ వాదనలను విన్నతర్వాత 2022 డిసెంబరు 23వ తేదీ తన తీర్పును రిజర్వులో ఉంచింది. 2021 ఏప్రిల్‌నుంచి ఈ గ్యానవాపి మసీదు వివాదం చెలరేగుతోంది. వారణాసి కోర్టు పురావస్తుసర్వేశాఖను సమగ్ర సర్వేనిర్వహించాలని ఆదేశించింది.

# విఫలమైన నిఘా ఉపగ్రహ ప్రయోగం

**ప్యాంగ్యాంగ్, మే 31:** ఉత్తర కొరియా తొలిసారి చేపట్టిన నిఘా ఉపగ్రహ ప్రయోగం తీవ్ర భయాందోళనకు కారణమైంది. ఈ ప్రయోగం విఫలం కావడంతో ఆ రాకెట్, ఉపగ్రహ శకలాలు ఎక్కడొచ్చి మీద పడతాయోనని దక్షిణ కొరియా వణికిపోయింది. ఉత్తరకొరియా అధికారికంగా ఈ ప్రయోగం విఫలమైన విషయాన్ని బుధవారం వెల్లడించింది. ఉపగ్రహాన్ని తీసుకెళుతున్న రాకెట్ తొలి, రెండో దశల సమయంలో థ్రస్ట్‌ను కోల్పోయినట్లు పేర్కొంది. తమ శాస్త్రజ్ఞులు ఈ వైఫల్యానికి గత కారణాలను అధ్యయనం చేస్తున్నారని తెలిపింది. ఈ శకలాలు కొరియా ద్వీపకల్పంలోని ఉత్తరం వైపు సముద్ర జలాల్లో పడినట్లు వెల్లడించింది. కిమ్ సైనిక విస్తరణ చర్యలకు ఇది పెద్ద ఎదురుదెబ్బ. బుధవారం ఉదయం 6.29 సమయంలో ఉత్తరకొరియాలోని ఈశాన్య ప్రాంతంలోని తాంగ్‌ఛాంగ్-రీ లోని ప్రధాన అంతరిక్ష కేంద్రం నుంచి ఈ ప్రయోగం చేపట్టిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రాకెట్ కూలిపోయే సమయంలో అసాధారణ గమనంలో ప్రయాణించిందని వెల్లడించారు. దీనిపై అమెరికాతో సమన్వయం పెంపొందించుకొన్నట్లు తెలిపారు. కొన్ని రాకెట్ శకలాలను కూడా దక్షిణ కొరియా స్వాధీనం చేసుకొంది. మరోవైపు జపాన్ స్పందిస్తూ, ఏ వస్తువు కూడా అంతరిక్ష కక్ష్యలోకి చేరుకోలేదని వెల్లడించింది. ఉత్తరకొరియా రాకెట్ ప్రయోగించిన విషయం తెలియగానే దక్షిణ కొరియా, జపాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ హెచ్చరికలు జారీచేశారు. సియోల్ ప్రజలకు స్పీకర్లలో, ఫోన్ సందేశాల ద్వారా హెచ్చరించింది. మరోవైపు జపాన్ ఒకినావాలో క్షిపణి హెచ్చరిక వ్యవస్థను సిద్ధం చేసింది.



ఈ ప్రాంతం ఉత్తరకొరియా రాకెట్ గమనమార్గంలో ఉండడంతో ఈ చర్యలు తీసుకొంది. ప్రజలను భవనాలు, అండర్‌గ్రౌండ్‌ల్లోకి వెళ్లమని హెచ్చరికలు జారీచేశారు. ఉత్తరకొరియా ప్రయోగాన్ని అమెరికా తీవ్రంగా ఖండించింది. ఇది ఐక్యరాజ్యసమితి ఆంక్షలకు వ్యతిరేకంగా బాలిస్టిక్ క్షిపణి టెక్నాలజీని ఉపయోగించడమే అని పేర్కొంది. దీపై జాతీయ భద్రతా సలహా మండలి ప్రతినిధి ఆడమ్ హోడ్స్ మాట్లాడుతూ అధ్యక్షుడు జో బైడెన్, నేషనల్ సెక్యూరిటీ టీమ్ అమెరికా మిత్రదేశాలు, భాగస్వాములతో సమన్వయం చేసుకొంటున్నారని వెల్లడించారు.

01-06Pg7exHMNWJQE:Layout 1 6/1/23 12:42 AM Page 1



# డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా పథకం ట్రాక్టర్లు, హార్వెస్టర్లు సిద్ధం

## 2న గుంటూరులో రైతులకు పంపిణీ చేయనున్న సిఎం జగన్



సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పంపిణీ చేయనున్న ట్రాక్టర్లు, హార్వెస్టర్లను పరిశీలిస్తున్న గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు మే 31, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిచే ఈనెల 2న తేదీన డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవ పథకం కింద ట్రాక్టర్లు, హార్వెస్టర్ల పంపిణీకి సంబంధించి గుంటూరు మిర్చియార్డులో ఉంచిన ట్రాక్టర్లు, హార్వెస్టర్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు.. ఏలూరు, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు సంబంధించి జిల్లా వారీగా ట్రాక్టర్లను వరుస క్రమంలో ఉంచాలన్నారు. లబ్ధిదారులకు, వాహన డ్రైవర్లకు బస ఏర్పాట్లు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం,మంచినీరు., రాత్రి భోజనం సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వీరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చూడాలన్నారు.

ఈకార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ ఎం.వెంకటశివరామిరెడ్డి, జడ్పీ సిఇఒ జె,మోహనరావు, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, మార్కెటింగ్ ఏడీ రాజబాబు, డిపిఒ కేశవరెడ్డి, డిసిఒ వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాలక ప్రతిపక్షాల వాగ్వాదం

## - 45 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఎక్కడ పనిచేస్తున్నారో చెప్పగలరా!?



జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ప్రతిపక్ష, పాలకపక్ష సభ్యుల వాగ్వాదం

**జగ్గయ్యపేట, మే 31 ప్రభాతవార్త:** మున్సిపల్ యంత్రాంగం పనితీరులపై పాలక, ప్రతిపక్ష కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పారిశుద్ధ్యం, విద్యుత్, ఇంజనీరింగ్, పట్టన ప్రణాళికశాఖ, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్, ప్రతిపక్ష తెలుగుదేశం కౌన్సిలర్లు కూడా ప్రభుత్వ యంత్రాంగం పనితీరులపై విమర్శనాత్మక బాణాలు సంధించారు. పాలకపక్షం మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహావేశాలు వ్యక్తంచేయటం, అవకతవకలు జరుగుతున్నాయని, కౌన్సిలర్లపట్ల అలక్ష్యం ప్రదర్శిస్తున్నారంటూ ఆరోపణలు చేయటం గమనార్హం. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం చైర్మన్ రంగాపురం రాఘవేంధ్ర అధ్యక్షతన జరిగింది. అధికార వైఎస్ఆర్‌సిపి, ప్రతిపక్ష టిడిపి కౌన్సిలర్లు ఇంజనీరింగ్, శానిటేషన్, పట్టణ ప్రణాళికా విభాగాల నిర్వాహకులైన అధికారులు, సిబ్బందిపై మండిపడ్డారు. కౌన్సిలర్ వట్టెం మనోహర్, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు సభలో ఇంజనీరింగ్ శాఖ, పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళికశాఖ అధికారుల పనితీరులపై పలు ఆరోపణలుచేశారు. ఇంజనీరింగ్ శాఖలో ఏర్పాటుచేసుకున్న 45 మంది కార్మికులు ఎవరి దగ్గర, ఏమి పనులు చేస్తున్నారు, మున్సిపాల్టీకి వారి వలన ఏమాత్రమైనా ప్రయోజనం ఉన్నదా అంటూ కౌన్సిలర్ వట్టెమ మనోహర్ నెల రోజుల క్రితం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించిన తీరుగానే తిరిగి ప్రస్తుత సమావేశం కూడా అదే ప్రశ్నను ఇంజనీరింగ్ అధికారులకు సంధించారు. ఎవరు ఎప్పుడు ఎక్కడ పనిచేస్తున్నారో వివరాలు ఇస్తారా, వారి అటెండెన్స్ రిజిష్టర్ మెయింటైన్ చేస్తున్నారా, ఎలాంటి మున్సిపల్ విధులకు హాజరుకాకుండానే వారు వేతనాలు పొందుతున్నారంటూ మండిపడ్డారు. కౌన్సిలర్, వైఎస్ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ మాట్లాడుతూ అభివృద్ధికి మారుపేరుగా ప్రభుత్వవిప్ ఉదయభాను హయాంలో నియోజకవర్గంలో, పట్టణంలో కోట్లాది రూపాయల నిధులతో పనులు జరుగుతున్నాయని, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం తాతయ్య తన హయాంలో చేసిందేమీ లేకపోగా చిల్లకల్లు రోడ్డు విస్తరణలో అధికారులను బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. అంతకు ముందు కో-ఆప్షన్ సభ్యులు ఎం చైతన్యశర్మ కూడా అభివృద్ధి కార్యక్రమాలు ఉదయభాను నేతృత్వంలోనే జరుగుతున్నాయంటూ చేసిన వ్యాఖ్యలకు టిడిపి కౌన్సిలర్లు పేరం సైదేశ్వరరావు, కన్నెబోయిన రామలక్ష్మి, కంచేటి గీతారాణి, వెంకట్ ప్రతిఘటించారు. సభలో ఇరుపక్షాలు పెద్దస్వరంతో వాదులాడటంతో గంద్రగోళ పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. కళ్ళుండి చూడలేని కబోదులు అంటూ వైస్‌చైర్మన్ ప్రభాకర్ మండిపడ్డారు. సభను శాంతపర్చేందుకు చైర్మన్ రాఘవేంద్ర శ్రమించాల్సి వచ్చింది. మున్సిపల్ పంపుల నుండి కలుషిత నీరు వస్తోందని కౌన్సిలర్ రామలక్ష్మి ప్రశ్నించగా వాటర్ వర్క్స్ యూనిట్ వద్ద మూడు చోట్ల పైపులకు మేజర్ లీకులు ఏర్పడ్డాయని, వాటిని మరమత్తు చేస్తున్నారని చెప్పారు.

పట్టణంలో అనధికార లేఅవుట్లు పెరిగిపోతున్నాయని, తద్వారా మున్సిపాల్టీకి దాదాపు కోటి రూపాయలకు పైగా ఆదాయం కోల్పోతుందని, పట్టణ ప్రణాళికశాఖ యంత్రాంగం ఏమి చేస్తుందంటూ కౌన్సిలర్ మనోహర్ విచారం వ్యక్తంచేశారు. శాంతినగర్ ఏరియాలో దాదాపు 150 అడుగుల ఎత్తున జాతీయ జెండా స్తూపం ఏర్పాటు చేసేప్రయత్నం అభినందనీయమని చైర్మన్ రాఘవేంద్రను అధికారపార్టీ కౌన్సిలర్లు ప్రశంశించారు. పలువులు కౌన్సిలర్లు తమ వార్డుల్లో నెలకున్న సమస్యలపై ప్రశ్నించారు.

సమావేశంలో కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, పలు విభాగాల అధికారులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

కాగా పట్టణంలోని జగ్గయ్యపేట చేపలు, మాంసం విక్రయశాల వద్ద నెలకున్న డ్రైనేజీని పరిశీలించిన చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర దాదాపు రూ.5 లక్షల నిధులతో కాల్వపునర్నిర్మాణం చేస్తామన్నారు.

# కోనసీమ రైల్వేలైన్‌కు రాష్ట్ర వాటా కోరుతూ వినతులు



**విజయవాడ, మే 31, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోనసీమ జెఏసీ కార్యవర్గం తాడేపల్లిలో కార్యలయంలో కలసి కోనసీమ రైల్వే లైన్‌కు రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇప్పించవలసినదిగా బుధవారం కోనసీమ జెఏసి సంఘం కోరటం జరిగింది. సానుకూలంగా స్పందించిన సజ్జల రామకృష్ణారెడ్డి నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ వినతి పత్రాల సమర్పణ కార్యక్రమంలో కోనసీమ జెఏసి చైర్మన్ వివిఎస్ దివాకర్, కన్వీనర్ బండారు రామోహన్‌రావు, కో కన్వీనరు మంత్రిప్రగడ వేణుగోపాల్, డాక్టర్ మంగళంపల్లి అరుణ్‌కుమార్, డాక్టర్ మధుర నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చేనేతలను దత్తత తీసుకుంటా : నారా లోకేష్

**జమ్మలమడుగు, మే 31, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చేనేతలను దత్తత తీసుకుంటానని నారా లోకేష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సుంకులాంబ దేవాలయం వద్ద చేనేతలతో నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తల్లీ, చెల్లిని రోడ్డు మీదకు గెంటేశాడు జగన్.. తల్లి లాంటి కడప జిల్లాకు కూడా అన్యాయం చేశాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చేనేతలను దత్తత తీసుకుంటానని వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. చేనేత క్లస్టర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక బ్రాండింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ.110 కోట్ల రుణ మాఫీ చేసింది టీడీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవగుడి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ శివనాథరెడ్డి, చేనేత నాయకులు తిరుమల కొండయ్య తదితరులు పాల్గొన్నారు. గిరిజనులను ఆదుకోవాలని లోకేష్‌కు వినతి చిటిమిటిచింతలలోని గిరిజన తాండా ప్రజలు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేసి తమను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వారు లోకేష్‌తో మాట్లాడుతూ జీవో నెం 52 రద్దు చేయాలన్నారు. 2007లో బ్రహ్మణి స్టీల్ ఫ్యాక్టరీకి మా ప్రాంత వ్యవసాయ భూములను ఇచ్చామని వారు భూమి పాసుపుస్తకాలను తీసుకొని నామమాత్రపు పరిహారం చెల్లించారన్నారు. 15 సంవత్సరాలు గడుస్తున్నా ఇంత వరకు ఫ్యాక్టరీ నిర్మించలేదన్నారు. ఎస్టీ కార్పొరేషన్ నిధుల నుంచి వాహనాల లోన్లు మంజూరు చేయాలని కోరారు. 700 మంది ప్రజలు ఉన్న మా తాండాని పంచాయతీగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బి.హనుమంతు నాయక్, కృష్ణా, నరసింహా, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమంగా మోడీ పాలన

- 9 యేళ్లలో టిడిపి, వైఎస్సార్సీలు రాష్టానికి ఏం చేశాయి?
- అభివృద్ధిపై బహిరంగ చర్చకు ఇరు పార్టీలు రావాలి
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 31 ప్రభాతవార్త:** దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తన పాలన ప్రారంభించి తొమ్మిదేళ్లు పూర్తయింది. ఈ 9 ఏళ్లలో దేశంలో సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమం,అభివృద్ధే ధ్యేయంగా ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి కొనియాడారు.బుధవారం నగరంలోని ఓ ప్రముఖ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన దేశంలో జరిగిన 9 ఏళ్ల అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 2014 వరకు దేశాన్ని పాలించిన యుపిఏ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయి అభివృద్ధిని మరచిందన్నారు.అదే మోడీ పాలన ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.9 ఏళ్ల మోడీ సుపరిపాలనపై దేశ వ్యాప్తంగా 30 రోజుల పాటు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం నిర్వహిస్తామన్నారు.గతంలో ఐదేళ్లు పాలన సాగించిన టిడిపి కానీ,ప్రస్తుతం నాలుగేళ్లుగా పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వం కానీ రాష్ట్రంలో అభివృద్ధి చేసింది శూన్యమన్నారు.తామే దేశ వ్యాప్తంగా లక్షల కి.మీ రోడ్లు వేశామని,ఏపిలో జగన్ ప్రభుత్వం ఎన్ని రోడ్లు వేసిందో చెప్పాలన్నారు.మోడీ జాతీయ విద్యా విదానం తీసుకొస్తే ఈ రాష్ట్రంలో జగన్ అమలు చేయలేదని మండిపడ్డారు.రాష్ట్రంలో అప్పులు ఫుల్ అభివృద్ధి నిల్ అంటూ ఎద్దేవా చేశారు.రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ఏపిలో ఉండేది తక్కువ,ఢిల్లీలో ఉండేది ఎక్కువ.ఎందుకంటే ఆయన ఆర్థిక శాఖా మంత్రిగా కాకుండా అప్పుల శాఖా మంత్రిగా మారిపోయాడు కాబట్టని గేలి చేశారు.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలన్నీ కేంద్ర పథకాలేనని,ఈయన పేరు మార్చి తాను ఇచ్చినట్లు ప్రజలను మభ్య పెడుతున్నారని జగన్‌పై మండిపడ్డారు.ప్రస్తుతం తిరుపతిలో నిర్మిస్తున్న ఫైఒవర్(శ్రీనివాస సేతు) సైతం కేంద్రం,టిటిడి ఇచ్చిన నిధులతో నిర్మాణమవుతుంది తప్ప వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు.ఏపిలో అన్ని వ్యవస్థలపై దాడులు చేయడం ఈ ప్రభుత్వానికి ఆనవాయితీగా మారిందన్నారు.ఆఖరికి మీడియాపై కూడా దాడికి దిగడం సిగ్గుచేటన్నారు.తాము అధికారంలోకి వస్తే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన వాగ్ధానాలన్నీ నెరవేరుస్తామని బీరాలు పలికిన జగన్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి నాలుగేనాలుగేళ్లు పూర్తయినా ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ధ్వజమెత్తారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండే జర్నలిస్టులకు హౌస్ సైట్ ఇస్తామని చెప్పి చివరికి వారిని సైతం సైతం మోసగించాడని ఛీత్కరించారు.వివేకా హత్య కేసు విషయంలో తాము అనుమానితుడిగా ఉన్న అవినాష్‌రెడ్డికి సహాకారం ఉంది కాబట్టే అరెస్ట్ కావడం లేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.అతనికి సహాయం చేయవలసిన అవసరం బిజెపికి లేదని,తప్పు చేసినవారు శిక్ష అనుభవించక తప్పదన్నారు.9 ఏళ్ల పాలనలో బిజెపి ఈ రాష్టానికి ఏం చేసింది,5 ఏళ్ల పాలనలో టిడిపి,నాలుగేళ్ల పాలనలో వైసిపిలు ఏం చేశాయో తిరుపతి నడిబొడ్డున బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.వైసిపి,టిడిపిల మేనిఫెస్టోలు ఒక డ్రామా అంటూ కొట్టిపారేశారు.జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి శ్రీలంక లాగా చేశాడు.రేపు అధికారంలోకి వస్తామని చెప్పే చంద్రబాబు రాష్టాన్ని మరో పాకిస్థాన్ చేస్తాడా అంటూ ప్రశ్నించారు.రాష్ట్రంలో పాలన గాలికొదిలి ఎంత సేపూ ప్రతిపక్ష నేత చంద్రబాబును ఎలా జైలుకు పంపాలా అంటూ రాత్రి పగలు జగన్ ఆలోచిస్తున్నాడని,ఆ పని మాని రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. టిడిపి,వైసిపి లాంటి ప్రాంతీయ పార్టీల శకం ముగిసిందని, ప్రస్తుతం ఏపిలో బలమైన పార్టీలు బిజెపి,జనసేనలేనని ఆయన స్పష్టం చేశారు.టిడిపి,వైసిపి పార్టీలను రాబోవు 2024 ఎన్నికల్లో ప్రజలు కోల్డ్ స్టోరేజీలో ఉంచడం ఖాయమని జోస్యం చెప్పారు.ఈ సమావేశంలో రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ కోలా ఆనంద్‌కుమార్,జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి,నాయకులు వరప్ర సాద్,రాటకొండ విశ్వనాథ్, ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంజినీరింగ్‌లో కొత్త పోకడలు

ప్రొఫెసర్ ఎస్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. జెఎన్టియుకె 9వ స్నాతకోత్సవం బుధవారం ఉదయం యూనివర్సిటీ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాంతా బయోటెక్స్ లిమిటెడ్ మాజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కెఐ వరప్రసాద్ రెడ్డి విచ్చేశారు. రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ విశిష్ట అతిథులుగా హాజరు కాగా ఉపకులపతి ప్రొఫెసర్ జివిఆర్ ప్రసాదరాజు స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. గ్రీన్కో గ్రూప్ సిఈఓ, ఎండి అనిల్ చలమలశెట్టికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రసాదరాజు మాట్లాడారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, విజయాలు, నూతన ఆవిష్కరణలు, నూతన నిర్మాణాలు, కొత్త కోర్సులు, కొత్త పిజి ప్రోగ్రామ్‌లు, పరిశోధన అంశాలు, అవార్డులు, పబ్లికేషన్లు, వసతులు, నూతన భవన నిర్మాణాలు, బిఓఎస్ సమావేశాలు, ఎంఓయులు, క్రీడాంశాలు, సెమినార్లు, వర్క్‌షాప్‌లు, కాన్ఫరెన్స్‌లు గురించి వివరించారు. ఎంతోమంది మేధావులను, పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలను ప్రపంచానికి అందించిన ఘనత కెఎన్ఆయుకెకు దక్కిందన్నారు.జాతీయ విద్యా విధానం- 2020కు అనుగుణంగా భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకుని, సాంప్రదాయ ఇంజనీరింగ్ విద్యను విస్మరించకుండా గ్లోబల్ ఇంజనీర్స్‌లు నోబుల్ ఇంజనీర్స్‌గా తీర్చిదిద్దేందుకు వృత్తిపరమైన, మేధో సంపత్తి హక్కులు వంటి అంశాలను పాఠ్యాంశాలలో చేర్చడం జరుగుతుందన్నారు. ప్రయోగ పద్ధతి విద్యకు ప్రాధాన్యత కల్పించటానికి ఇంటరెషిన్స్, ఇండస్ట్రీయల్ టూరు తప్పనిసరిగా చేశామన్నారు. జెఎన్టియుకె యూనివర్సిటీ ముఖ్యంగా సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్ మరియు మ్యాథమెటిక్స్ విభాగాల్లో విద్యను ప్రోత్సహించడానికి వినూత్నమైన కోర్సులను అందించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. జెఎన్టీయుకె స్నాతకోత్సవంలో గ్రీన్కో గ్రూప్ సిఈఓ చలమలశెట్టి అనీల్‌కు డాక్టరేట్ గవర్నర్ చేతులమీదుగా ప్రధానం చేశారు.

**అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా మనదేశం**

ప్రపంచంలో ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా మనదేశం సాంకేతిక అభివృద్ధిలో ముందుకు సాగుతోందని రాష్ట్ర గవర్నర్ నజీర్ పేర్కొన్నారు.మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలాం జీవితం చాలా మంది విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని,భారత రాష్ట్రపతిగా ఆయన అనేక మంది హృదయాలను హత్తుకున్నారని పీపుల్స్ ప్రెసిడెంట్‌గా ప్రసిద్ధి చెందారన్నారు. ఆయన పేదరికం నుండి వచ్చినందున ఒకరి భవిష్యత్తును మార్చడంలో విద్య యొక్క శక్తి ఆయనకు తెలుసునని, పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య కీలకమని ఆయన నమ్మారన్నారు. ప్రపంచంలో సాంకేతిక పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్య స్థానాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉందన్నారు. ప్రపంచంలోసాంకేతిక పెట్టుబడులకు అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాలలో భారతదేశం మూడవ స్థానంలో ఉందన్నారు. గత పది సంవత్సరాలలో పరిశోధనాభివృద్ధిపై స్థూల వ్యయం మూడు రెట్టు పెరిగిందని రెసిడెంట్ ఫైలింగ్ 9వ స్థానంలో ఉందన్నారు. జెఎన్టీయుకె యూనివర్సిటీ న్యాక్‌ప్లస్ గ్రేడ్ సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ దీనికి కృషి చేసిన ప్రతీ ఒక్కరిని ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. దేశానికి ఎడ్యుకేషన్ హబ్‌గా ఆంధ్రప్రదేశ్ నిలుస్తుందని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దేశ సమగ్ర అభివృద్ధికి ఇంజనీరింగ్ విభాగం ఎంతో కీలకమైందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నవరత్నాల్లో భాగంగా జగనన్న విద్యాదీవెన ,జగనన్న వసతి దీవెన, అమ్మఒడి పథకాలను విజయవంతంగా విద్యార్థులకు అందిస్తూ విద్యకు పెద్దపీట వేశారని వైఎస్సార్ స్పోర్ట్స్ ఇనెంటివ్ స్కీమ్, కార్పొరేషన్ల ద్వారా విదేశీ విద్య స్పాన్సర్షిప్, గ్లోబ్ సమ్మిట్, స్టార్టప్లు వంటివన్నీ సామాన్యుడు ఆర్థిక భారం లేకుండా చదువుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి నిర్వహిస్తుందని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. తొమ్మిదవ స్నాతకోత్సవంలోభాగంగా 144 పిహెచ్ అవార్డులు, 66 బంగారు పతకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, మంత్రి దాడిశెట్టి రాజా,

సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు,రాజకీయ పార్టీల నాయకులు చలమలశెట్టి సునీల్, దవులూరి దొరబాబు, రెక్టార్ ప్రొ కెవి రమణ, రిజిస్ట్రార్ ప్రొ ఎల్ సుమలత, ఓఎస్ఓ ప్రొ డి.కోటేశ్వరరావు,డైరెక్టర్లు , స్పెషల్ ఆఫీసర్లు , మాజీ ఉపకులపతులు, ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఉపకులపతి జెఎన్టీయుకె కళాశాలల ప్రిన్సిపాల్స్, పాలక మండలి సభ్యులు,విద్యావేత్తలు, జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, ప్రొఫెసర్లు, విభాగాధిపతులు, టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, వివిధ కళాశాలల అద్యాపకులు, పిహెచ్ అవార్డు గ్రహీతలు, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, బిజెపి మధ్య క్విడ్ ప్రోకో

## ప్రభుత్వం మీ కనుసన్నల్లోనే నడుస్తోంది

## మరి ఎందుకు రోడ్డు విస్తరణ చేపట్టడం లేదని

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను ప్రశ్నించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



బుధవారం జగిత్యాలలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన రెడ్డి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అన్ని రంగాలలో మోసపోతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంది రాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మాస్టర్ ప్లాన్ ఉప సంహరణను స్వాగతిస్తున్నామన్నారు. న్యాయ స్థానంలోని వివాదాలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఏం చర్యలు చేపట్టారో శ్వేత పత్రం ప్రకటించాలన్నారు. నాలుగున్నరేళ్లుగా యావర్‌రోడ్డు విస్తరణకు ఎందుకు చొరవ చూపడం లేదన్నారు.మాస్టర్ ప్లాన్ ఉపసంహరణ కోసం మే 8న ప్రభుత్వానికి విన్న వించి,మే 28న మాస్టర్‌ప్లాన్ ఉపసంహరణ జీవో జారీ చేయించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ యావర్‌రోడ్డు విస్తరణకు జూన్ 14,2021న ఉత్తర్వులు జారీ చేసిన నేటికి విస్తరణ పనులు చేపట్టడం లేదని ప్రశ్నించారు.2018 ఎన్నికల్లో రోడ్డు విస్తరణ ప్రధాన అంశంగా చర్చకు లేవనెత్తారు.నాలుగున్నర ఏళ్లు గడుస్తున్న విస్తరణ చేయడంలేదని అన్నారు.

సిఎం కెసిఆర్ ఎక్కడికి వెళితే అక్కడ వరాలు ప్రకటిస్తున్నారు కదా జగిత్యాల వచ్చినప్పుడు యావర్ రోడ్డు విస్తరణ కోసం రూ.100 కోట్లు ప్రకటన చేపిస్తే పరిష్కారం అయ్యేది కదా అని అన్నారు.బిజెపి టిఆర్ఎస్ మధ్య గతంలో ఉన్న మైత్రి బంధం కొనసా గుతోందని వీరు ఇరువురి మధ్య అంతర్గత ఒప్పందం ఉందని బిజెపి నాయకులే అంటు న్నారన్నారు.లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఆధారాలతో వెలుగు చూస్తున్నా సిబిఐ మెతక ధోరణి బిజెపి బిఆర్ఎస్ మైత్రికి నిదర్శనం అన్నారు. లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై నిన్న,మొన్నటి వరకు బండి సంజయ్,అరవింద్ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.ప్రజలు విజ్ఞులని అన్ని గమనిస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.ఈటల రాజేందర్ వాస్తవ దృక్పథంతో మాట్లాడారని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్స మాత్రమే బలమైన పార్టీ అని,రాహుల్ గాంధీ భారత్‌జోడో యాత్ర కాంగ్రెస్ బలోపేతానికి మరింత దోహద పడింది.పిసిసి పిలుపు మేరకు జూన్ 2న జిల్లా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి తెలంగాణ ప్రధాత సోనియాగాంధీకి గ్రామ గ్రామాన క్షీరాభిషేకం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం,పిసిసి కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కండ్లపల్లి దుర్గయ్య,పిసిసి ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ చాంద్‌పాషా,పుప్పాల అశోక్,చందా రాధా కిషన్, లక్ష్మణరావు, మామిడిపల్లి మహిపాల్, లైసెట్టి విజయ్ పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలి

## వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై రైతులకు వివరించాలి: మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



నాగవరం రైతువేదికలో అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,మే31,ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జూన్ 3వ తేదీన జరిగే రైతు దినోత్సవం వేడుకలు జిల్లాలో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం నాగవరం తాండ రైతు వేదిక దగ్గర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసి పర్యవేక్షించారు. రైతువేదికలో రైతు దినోత్సవ సంబరాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని విశ్లేషించి పంట కాలాన్ని ఒక రోజు ముందుకు జరపడంపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం రైతు దినోత్సవం రోజు ఉంటుందన్నారు. ఒకప్పుడు తెలంగాణ రైతులు బీడుపారి మన ప్రాంతం గుండానే కృష్ణా గోదావరి పారుతూ తెలంగాణ ప్రాంతానికి సాగు, తాగునీరు దొరికేది కాద న్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాక ప్రశ్నించే గొంతుకలకు తాళం వేస్తు కల్వకుర్తి లిఫ్ట్ , కాళేశ్వరం, తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషనన వంటి ఎన్నో పనులు పూర్తి చేసుకుని తెలంగాణ రైతాం గానికి సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీరు ఇస్తున్నామన్నారు. త్వరలో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేసి సస్యశ్యామలం కాబోతుందని ఇలాంటి విజయాలను గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో సాధించి పదో సంవత్సరంలో అడుగి డుతున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను రైతు దినోత్సవ వేడుకల నుండే ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. 5వేల మంది రైతులకు సరిపడ అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్సవాలకు వచ్చే రైతులు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్‌లలో, నడుచుకుంటూ డప్పు , నృత్యాలతో ర్యాలీగా రాను న్నట్లు తెలిపారు. రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ సాయిచంద్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, కో ఆపరేటివ్ అధికారిని కాలి క్రాంతి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# నేడు ముగియనున్న పిజిఇసెట్-2023 పరీక్షలు రెండో రోజు 85 శాతం హాజరు నమోదు

**హైదరాబాద్, మే 31, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీ క్షలు ప్రశంతంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు జరిగిన పరీక్షకు 85 శాతం మంది హాజరయ్యారు. సోమవారం పరీ క్షలు ప్రారంభం కాగా మంగళ, బుధవారాలు కొనసాగాయి. నేటి(గురువారం)తో ముగియ నున్నాయి. ఎంఈ, ఎంటెక్, ఎం ఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పీబీ) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగాయి. నేడు పరీక్షలతో పీజీ ఈసెట్- 2023 పరీక్షలు ముగియనున్నాయి.

# నైటీలో వచ్చి చోరీ సికింద్రాబాద్‌లో బెడిసి కొట్టిన సెక్యూరిటీగార్డ్ ప్లాన్

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త:** అతడు ఒక సెక్యూరిటీ గార్డు..మొబైల్ షోరూమ్‌లో చోరీ చేయాలని పథకం వేశాడు. తనపై అనుమానం రాకుండా ఉద్యోగానికి ముందే సెలవు పెట్టాడు. తనను గుర్తుపట్టకుండా ఉండేందుకు సోదరి నైటీలో వచ్చి దుకాణం తాళం పగులగొట్టి మొబైల్ ఫోన్లు దొంగిలించాడు. చివరకు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతని వద్ద నుంచి రూ.8.28లక్షల విలువైన 37 రియల్ మీ ఫోన్లు, ఒక ట్యాబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ మహంకాళీ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను ఏసిపి రమేష్, ఇన్‌స్పెక్టర్ కావేటి శ్రీనివా సులు, ఎస్ఐ శ్రీకాంత్ మీడియాకు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపల్లెకు చెందిన మంకాల యాకయ్య అలియాస్ వినయ్ (28) తండ్రి చనిపోవడంతో ఉపాధి కోసం తల్లి సోదరితో కలిసి ఐదేళ్ల క్రితం నగరానికి వచ్చాడు. కంటోన్మెంట్ తాడ్‌బండ్, బాపూజీనగర్‌లో నివాసముంటూ సికింద్రాబాద్ ఎస్‌డి రోడ్డులోని ఎమరాల్డ్ హౌస్‌లో నైట్ సెక్యూరిటీగార్డ్‌గా పనిచేస్తున్నాడు. ఏడాది క్రితం అతని సోదరి ప్రేమవివాహం చేసుకొని వెళ్లిపోవడంతో తల్లితో కలిసి ఉంటున్నాడు గతంలో యాకయ్య రియల్ మీ మొబైల్ షోరూమ్‌లో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేశాడు. ప్రస్తుతం పనిచేస్తున్న ఎమరాల్డ్ హౌస్ మొదటి అంతస్తులో కూడా రియల్ మీ షోరూమ్ ఉంది. అందులో సిసి కెమెరాలు పనిచేయడం లేదని తెలుసుకుని చోరీ చేయాలని పథకం వేశాడు. పక్కా ప్లాన్‌తో మే 28వ తేదీ రాత్రి 12.30 గంటలకు అతని సోదరి నైటీని ధరించి దుకాణం వద్దకు వెళ్లాడు. దుకా ణానికి మరో వైపు మూసివేసి ఉన్న షట్టర్ తాళం పగులగొట్టి లోపలికి వెళ్లాడు. ట్యాబ్‌తో కలిపి 27 సెల్‌ఫోన్లు చోరీ చేసి సొంతూరు వెళ్లిపోయాడు. మే 29వ తేదీ ఉదయం మొబైల్ షోరూమ్‌లో చోరీ జరిగినట్లు స్టోర్ ఇన్‌ఛార్జీ మహ్మద్ యూసుఫ్ మహంకాళీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అక్కడి పరిసరాల్లో ఉన్న సిసి కెమెరాల రికార్డులను స్వాధీనం చేసుకుని పరిశీలించగా నైటీలో ఒక మహిళ వచ్చి నట్లుగా గుర్తించి దర్యాప్తు ముమ్మరం చేశారు. అక్కడ ఉండే సెక్యూరిటీ గార్డులను కూడా విచారించారు. ఇందులో భాగంగా యాకయ్యపై అనుమానం వచ్చి ఆ దిశలో దర్యాప్తు చేపట్టిన పోలీసులు మంగళవారం మహబూబాబాద్ ఇజల్లా మడిపల్లెలో నిందితుడిని అదుపులోకి తీసుకుని అక్కడే దాచిన సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

## చేపల చెరువు లీజుకు బహిరంగ వేలం



ఇచ్ఛాపురం, మే 31, ప్రభాతవార్త

గత ఏడాది కాలంగా వివాదస్పదంగా ఉన్న మున్సిపల్ చేపల చెరువు లీజు వ్యవహారం ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. చేపల చెరువు లీజుకు బహిరంగ వేలం వేయాలని కౌన్సిల్ తీర్మానించింది. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 5 చేపల చెరువులు ఇన్‌లాండ్ ఫిషర్‌మెన్ కోపరేటివ్ సొసైటీకి లీజుకు ఇవ్వాలని అనే అంశంపై మూడుసార్లు రభస జరిగి వాయిదా పడింది. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సింహాద్రి లక్ష్మీనారాయణ కౌన్సిల్ ముందు తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మూడుసార్లు వాయిదా పడడంతో బహిరంగ వేలం వేయాలని చెప్పడంతో ఆ మేరకు కౌన్సిల్ ఆమోదించింది. 11 నెలలుగా లీజు ప్రక్రియ ఆలస్యం కావడంతో మున్సిపల్ ఆదాయానికి గండి పడిందని 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి చెప్పారు. కొళాయి పన్నులు చెల్లిస్తున్నా మళ్లీ చెల్లించమని నోటీసులిస్తున్నారని తానుకూడా ఓ బాధితురాలినని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. గత రెండేళ్లుగా వైఎస్సార్ కళ్యాణ మండపం అభివృద్ధి చేసి లీజుకు ఇవ్వాలని కోరుతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని కమిషనర్ ఎన్.రమేష్‌ను ప్రశ్నించారు. స్వేచ్ఛావతి సంబరాల సమయంలో వంద గంటలు 5 రోజులపాటు జెసిబి వినియోగించినట్లు తప్పుడు లెక్కలు చెబుతున్నారని కౌన్సిలర్లు ఇన్‌చార్జ్ ఎఇ కామేష్‌ను నిలదీశారు. రోజుకు 20 గంటలు జెసిబి ఎలా వినియోగిస్తారని 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్నాయకులు, వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి, 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్, 23వవార్డు కౌన్సిలర్ గువ్వాడ ప్రదీప్‌కుమార్‌లు ప్రశ్నించారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని కౌన్సిలర్ తేజేశ్వరరావు కోరారు. 8వ వార్డులో రేషన్‌కార్డుల సమస్యలు పరిష్కరించాలని జనరల్‌బాడీ సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యేలా చూడాలని కౌన్సిలర్ మధుమూర్తి కోరారు. బెల్లుపడ కాలనీలో కొళాయిల ద్వారా నీరు రావడం లేదని, ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా చేయడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారని కౌన్సిలర్ ప్రదీప్‌కుమార్ ప్రశ్నించారు. మున్సిపాలిటీలో తరచూ మోటార్లు కాలిపోవడానికి ఎంబిసిలు, కటౌట్లు లేవని ఇన్నేళ్లకు సాంకేతిక లోపం గుర్తించడం వల్ల ఇప్పటి వరకు ప్రజాధనం వృధాకు ఎవరు బాధ్యత వహిస్తారని 9వ వార్డు కౌన్సిలర్ బచ్చు జగన్ అధికారులను నిలదీశారు. 3వ వార్డులో రోడ్లు, కాలువలు ఎలాగూ వేయడం లేదని కనీసం వీధిలైట్లయినా వేయాలని కౌన్సిలర్ పత్రి తవిటయ్య ప్రశ్నించారు.

## ముగిసిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు




ఇచ్ఛాపురం, మే 31, ప్రభాతవార్త

స్థానిక వైఎస్సార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన జిల్లాస్థాయి తైక్వాండో పోటీలు ముగిసాయి. సుమారు 110 మంది ఈ పోటీల్లో పాల్గొనగా వీరిలో రాష్ట్రస్థాయికి ఎంపికైన వారికి విజయనగరం జిల్లా కొత్తవలసలో జూన్ 2 నుంచి 4 వరకు పోటీలు జరుగుతాయని కోచ్ దుర్గాప్రసాద్ చెప్పా రు. విజేతలకు వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సి లర్ కాళ్ల దిలీప్‌యాదవ్, బి.కృష్ణయ్య, పిలక విజయభాస్కర్‌రెడ్డి, వల్లంపాటి శ్రీరాం, తదితరులు పాల్గొ న్నారు. కేడెట్ విభాగంలో బాలుర విభాగంలో కె.ధర్మతేజ, సి.హెచ్.గిరి, జీవన్, తదితరులు, బాలికల విభా గంలో కె.తేజేశ్వని, బి.సునీత, ఎస్.జ్యోషిక, విజేతలుగా నిలిచారు. సబ్‌జూనియర్ విభాగంలో ఎల్.అవి నాష్, ఎం.తిలక్‌రోషన్, చందు, బాలికల విభాగంలో ధన్యశ్రీ, తపస్వి, సాయి, విజేతలుగా నిలిచారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దువ్వాడ వాణి



టెక్కలి, మే 31, ప్రభాతవార్త

మండలం బన్నువాడ గ్రామంలో మొదటిరోజు టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిని దువ్వాడ వాణి శ్రీని వాస్ గడపగడపకు మన ప్రభు త్వం కార్య క్రమాన్ని ప్రారం భించారు. వైఎస్సా ర్‌సీపీ నాయకులు, సచివాల య ఉద్యోగులు, వాలంటీర్లు, సంబం ధిత అధికారులతో కలిసి గడపగడపకు వెళ్లి వారికి ఈ ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి అందించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల ద్వారా ఎన్నో సబ్సిడీ స్కీంలు ద్వారా ప్రజలకు జగనన్న ఈ ప్రభుత్వంలో చేయాల నుకున్న మంచి ఆయన కృషిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లారు. జగనన్న ఇచ్చిన మాట కోసం ఎన్ని అవాంత రాలు వచ్చిన ఎదుర్కొని ఈపథకాలను అమలు పరిచారని తెలిపారు. సీనియర్ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న సీనియర్ నాయకులు, వివిధ కార్పోరేషన్ చైర్మన్లు, నియోజకవర్గ ఎంపీపీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, వైస్‌ఎంపీపీ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### అభాగ్యులకు అండగా
## అభయం సేవా సంఘం



టెక్కలి, మే 31, ప్రభాతవార్త

మందస మండలం సందిగాం అనే మారుమూల గిరిజన గ్రామానికి చెందిన సవర దంగువ అనేవ్యక్తి టెక్కలి ప్రభుత్వ హాస్పిటల్‌లో బుధవారం చని పోయాడు. చనిపోయిన తన భర్తను ఎలా తమ ఊరికి తీసుకెళ్లాలో తెలియక హాస్పిటల్ బయట ఏడుస్తుంటే అది చూసిన వాళ్లు మా అభయం సేవా సంఘం దృష్టికి తేవడంతో వెంటనే స్పందించి వాళ్లతో మాట్లాడి సహాయం చేస్తామని చెప్పారు. ఉద్దానం సేవా సమితి అంబులెన్స్‌ను వారిని సంప్రదించి ఆయిల్‌కి ఎంతైనా మా అభయం సేవా సంఘం ఇస్తుందని తెలిపి ఆ పార్థివ దేవహంను వాళ్ల ఊరు చేరేలా సహాయం చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమం మేమున్నాం అని సహాయపడిన ఉద్దానం సేవా సమితి అంబు లెన్స్ సభ్యులను అభయం సేవా సంఘం ప్రతినిధులు అభినందించారు.

## గోడపత్రిక విడుదల

ఆముదాలవలస, మే 31, ప్రభాతవార్త

మెండ విమలమ్మ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక షిలోహు ప్రార్థన మందిరం, చిట్టెమ్మ క్వార్టర్స్, ఆమదాలవలస గేట్‌లో అధ్యక్షులు మెండ శామ్యూల్, శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జూన్ 1 గురువారం జరగనున్న యేసుక్రీస్తు రక్షణ సువార్తసభ, సంస్థ 7వ వార్షికోత్సవం, మెగా వైద్యశిబిరం నిమిత్తం ప్రార్ధన, వాల్‌పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక దైవజనుడు యెషయా, సిజెఎసి అధ్యక్షులు రాదా విజయ్‌కుమార్, నియోజకవర్గ అధ్యక్షులు జార్జ్ ముల్లర్, మండల అధ్యక్షులు కృపవారం, సెక్రటరీ శ్యామ్, ఆంధ్ర బాపిస్ట్ సంఘ అధ్యక్షులు కృపరావు, నియోజకవర్గం సేవకులు సుమారు 40మంది పాల్గొని ప్రార్ధన చేశారు.

## అన్ని సంఘాలు ఏ గ్రేడ్‌లోనే ఉండాలి : ఎంఎంఎస్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి



ఆముదాలవలస, మే 31, ప్రభాతవార్త

మండలంలో గల అన్ని పంచాయతీల్లో గల మహిళా స్వయంశక్తి సంఘాలన్నీ ఏ గ్రేడ్‌లోనే ఉంటేటట్లు సిబ్బంది పర్యవేక్షణ ఉండాల ని మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ తమ్మినేని ధనలక్ష్మి సూచించారు. మండల సమాఖ్యలో ఎపిఎం కూర్మా రావు ఆధ్వర్యంలో జరిగిన విఓఎల సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రాజెక్టు డైరెక్టర్ సూచనల మేరకు అన్ని సంఘాలు విధిగా సమావేశాలు నిర్వహించుకోవాలని, సభ్యుల అవసరం మేరకు పొదుపులో నుంచి అంతర్గత రుణాలు వాడుకుని వాయిదాల ప్రకారం తిరిగి సక్రమంగా చెల్లించుకుంటూ సభ్యురాలు వారి సంగ్రహ పట్టికలు తయారు చేసుకోవాలని తెలిపారు. పుస్తక నిర్వహణ ఎప్పటికప్పుడు జరిగేలా సంబంధిత విఓఎలు, సిసిలు బాధ్యత వహించాలని ఆదేశించారు. ప్రతి సంవత్సరం రికార్డులన్నింటినీ ఆడిట్ చేయించుకుని లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టికలను సభ్యులందరికీ మహాజనసభలో వివరించాలని, ఏరోజుకు ఆరోజు షెడ్యూల్ ప్రకారం మొబైల్ బుక్ కీపింగ్ జరిగేటట్లు చూడాలని, సంఘాల గ్రేడింగ్‌కు విఓఎ పూర్తి బాధ్యత వహించాలని ఎపిఎం కూర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యాలయం బేరర్స్‌తో పాటు మండలంలో గల విఓఎలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బొడ్డేపల్లి రాజగోపాలరావు విగ్రహావిష్కరణ



నందిగాం, మే 31, ప్రభాతవార్త

రాజకీయ దురంధరుడు, స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం కొత్త రోడ్డులో ఏర్పాటు చేసిన రాజగోపాలరావు విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర రెవెన్యూశాఖమంత్రి ధర్మాన ప్రసాదరావు, జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ బి లాట్కర్, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, మాజీకేంద్రమంత్రి కిల్లి కృపారాణి, బొడ్డేపల్లి సత్యవతి, రాజగోపాలరావు కుటుంబ సభ్యులు పాల్గొని విగ్రహావిష్కరణ చేపట్టారు. అనంతరం శాంతి సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర పశుసంవర్ధక శాఖమంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, దువ్వాడ వాణి, అందవరపు సూరిబాబు, పలువురు ఎంపీపీ జెడ్పీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమాసర్వేశ్వర దేవాలయం విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న పేరాడ



నందిగాం, మే 31, ప్రభాతవార్త

కోటబొమ్మాళి మండలం వింజాంపాడు గ్రామంలో శ్రీఉమాసర్వేశ్వర దేవాలయం విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ హాజరయ్యారు. ఆయనతో పాటు కోటబొమ్మాళి జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరమణరావు, ఎంపీపీలు రోణంకి ఉమామల్లయ్య, నడుపూరి శ్రీరామ్మూర్తి, నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, సింగు పురం వినోద్, హనుమంతు తేజ, గుంట సోమేష్, పలువురు ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు



సోంపేట, మే 31, ప్రభాతవార్త

సోంపేట మేజర్ పంచాయతీలో గల మంగళవీధి, గాంధీనగర్ వీధుల్లో గ్రామపంచాయతీ మరియు రోటరీక్లబ్ సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోంపేట మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, మేజర్‌పంచాయతీ సర్పంచ్ నగిరి ప్రభావతి, ఆర్థికంగా సహకారం అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రంలో ఎంపీపీ దాసుతో వైస్‌సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్లు కోల తిరుపతి, యుగంధర్, సకలాబత్తుల లక్ష్మి, జానకి, నెహ్రూ, గంగాధర్, మనోజ్, శ్రీనివాస్, ఫణీంద్ర, రవి, శంకరరావు, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

సోంపేట, మే 31, ప్రభాతవార్త

సోంపేట మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపీడీఓ బి.వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ బి.ప్రమీల పాల్గొన్నారు.



## ఆలయ ప్రతిష్టలో పాల్గొన్న కేంద్ర మాజీ మంత్రి

టెక్కలి, మే 31, ప్రభాతవార్త

బుధవారం టెక్కలి భవానీనగర్‌లో వాకాడ శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులు నిర్మించిన శివదుర్గ మరకత లింగేశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి, కర్మకర్తలు వాకాడ బ్రదర్స్, గుప్తా, శంకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకాకుళం వార్త 25

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు వాలంటీర్లు



కోటబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా,సంక్షేమ సారథులుగా గ్రామ వాలంటీర్లు తమ సేవలను అందిస్తున్నారని జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు రొక్కం సూర్యప్రకాశరావు, సర్పంచ్ కోతి చిన్నారావులు అన్నారు. బుధవారం మండలంలోని కురుడు పంచాయతీ సచివాలయం పరిధిలోని వలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారిరువురు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా పింఛనుదారులకు 1వ తేదీనే పింఛను బట్వాడా చేసి వారి మన్ననలు పొందుతున్నారని అన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు గూర్చి తెలుపుతూ అందుబాటులో ఉండడం గొప్ప విషయమన్నారు. ఈసన్మాన కార్యక్రమంలో ఎంపీటీసీ చుక్క లోకనాధం, విద్యాకమిటీ ఉపచైర్మన్ దండాసి సింహాచలం, వార్డు సభ్యురాలు ఆదిలక్ష్మి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వార్డు సభ్యులు,వైసీపీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**జర్జంగి సచివాలయంలో:**

మండలంలోని జర్జంగి సచివాలయంలో బుధవారం ఆ పంచాయతీ సర్పంచ్ అధ్యక్షతన జర్జంగి, కస్తూరిపాడు, దుప్పలపాడు, విశ్వనాధపురం పంచాయతీల వలంటీర్లుకు వందనం కార్యక్రమంలో భాగంగా వలంటీర్లుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యులు దుబ్బ వెంకటరావు, సీనియర్ నాయకులు అన్నెపు రామారావులు వలంటీర్ల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, సర్పంచ్‌లు గురువెల్లి సూర్యప్రకాష్, విశ్వనాధపురం సర్పంచ్ ప్రతినిధి పంకు సింహాచలం, మాజీ సర్పంచ్ ఎస్.వినోద్, జీడు రామారావు, కార్యదర్శులు చైతన్య, గోవిందు, సృజన, సచివాలయం సిబ్బంది, స్థానికపెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రాజగోపాలరావుకు తెలుగుదేశం పార్టీ నేతల నివాళి



కోటబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త

బొడ్డేపల్లి రాజ గోపాలరావు శత జయంతి ఉత్సవాల్లో భాగంగా కొత్తరోడ్డులో ఏర్పాటు చేసిన విగ్ర హానికి టీడీపీ నేతలు బుధవారం నివాళులు అర్పించారు. కార్య క్రమంలో ఎంపీ కింజ రాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్య నారాయణ, మాజీ విప్ కూన రవి కుమార్, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మిదేవి, ఇచ్ఛా పురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి చింతు సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు సీర రమణయ్య, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పిఎంజె బాబు, చిట్టి మోహన్, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు బలగ చెంగలరావు, రాష్ట్ర తెలికుల సాధికార కమిటీ సభ్యులు వెంకట రామరాజు, రాష్ట్ర జంగం సంఘ సభ్యులు విభూది సూరిబాబు, జిల్లా బీసీ సోషల్ మీడియా కన్వీనర్ బుక్క యుగంధర్, మాజీ సర్పంచ్ పేడాడ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు వినియోగం ఆరోగ్యానికి హానికరం



నరసన్నపేట, మే 31, ప్రభాతవార్త


ప్రస్తుత తరుణంలో వివిధ రూపాల్లో పొగాకు వినియోగం నేడు కొనసాగు తుందని దాని వలన ఆరోగ్యానికి హానికరం తప్పదని ఉర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి గణపతిరావు తెలిపారు. బుధవారం పొగాకు నిషేధిత దినోత్సవం సందర్భం గా నరసన్నపేట మండలంలోని కోమర్తి ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు వినియోగాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించాలని అప్పుడే ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా సమాజంలో కొనసాగుతారని తెలిపారు. దీనిపై అవగాహన పరిచేందుకు గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆరోగ్య కార్యకర్తలతో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ

కోటబొమ్మాళి, మే 31, ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ వింజాంపాడు గ్రామమంతా ఆధ్యాత్మికం శోభతో నిండుకుందని రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ అన్నారు. దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజైన బుధవారం ఆయన దేవతామూర్తులను దర్శించుకున్నారు. చిన్న గ్రామం అయినప్పటికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఆలయాల నిర్మాణాలకు ముందుకు వచ్చిన స్వర్గీయ చంద్రయ్యమాస్టారి సతీమణి రమణమ్మను ఆయన అభినందించారు. అలాగే వారి కుటుంబ సభ్యులు నూక సత్యరాజు ప్రశం సించారు. అక్కడి పురోహితుల ఆశీర్వాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం వందలాది మంది భక్తులు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో ఈయనతో పాటు కోట బొమ్మాళి, నందిగాం ఎంపీపీలు రోణంకి ఉమామల్లేశ్వరరావు, నడుపూరి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, అన్నెపు రామారావు, పేడాడ వెంకటరావు, నూక సత్యరాజు, బమ్మిడి గణపతి, ఎస్.వినోద్, హనుమంతు తేజేశ్వరరావు, ఉపాధ్యా యులు లకినేని కరుణాకర్, ఆలయ నిర్మాణ కర్తలు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**CHANGE OF NAME**
I, Service No:16126725P, Rank : NK, Name: KUTIKUPPALA KAMESWARA RAO of unit : 7 ENGR REGT, PIN : 914007, C/o 99 APO have changed my mothers name from KUTIKUPPALA BHARATI to KUTIKUPPALA BHARATHI, vide affidavit dated : 29.05.2023 sworn before Notary P.S.V.SATYA RAMESH, Srikakulam.



# మోహిత్‌ను మధ్యలో డిస్టర్బ్ చేసిన పాండ్యా

## ఏకిపారేసిన క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్

**అహ్మదాబాద్:** చివరి ఓవర్‌లో మొదటి మూడు నాలుగు బంతులు అద్భుతంగా బౌల్‌చేస్తే మధ్యలో హార్ధిక్ పాండ్యావచ్చి మోహిత్‌శర్మను డిస్టర్బ్‌చేసాడని గుజరాత్ టైటాన్స్ ఓటమిపై సునీల్ గవాస్కర్ పాండ్యాను ఏకిపారేసాడు. బౌలరు సరయిన దిశలో వెళుతున్నపుడు అనవసర సలహాలు దేనికి, దూరంనుంచి చూసి మనం ఆతడు అలా బౌల్‌చేస్తున్నాడు. ఇలా చేస్తున్నాడు అని విశ్లేషణలుచేస్తాం. సదరు బౌలర్ ఫామ్‌లో ఉంటే ఎవరైనా అంతవరకే ఆగిపోవాలి. ఆతడి దగ్గరికి వెళ్లి సలహాలుసూచనలు ఇవ్వడం సరికాదు. పాండ్యా అక్కడికి వెళ్లగానే మోహిత్‌ముఖమే మారిపోయింది.

ఆతడు బిత్తరచూపులు చైసాడు. ఆ వాటర్ బాటిల్ ఎందుకో అని టీమిండియా దిగ్గజం సునీల్ గవాస్కర్ అన్నాడు. చివరిమ్యాచ్‌లో పాండ్యా తీరు ఎంతమాత్రం సరికాదన్నాడు. దీనివల్ల వరుసగా రెండోసారి ఛాంపియన్ కావాలనుకున్న జట్టు పూర్తిగా షాక్ తిన్నదని చెప్పాడు. చివరి ఓవర్‌లో గుజరాత్‌పేసర్ మోహిత్‌శర్మ చేతికి కెప్టెన్ పాండ్యా బంతి ఇచ్చాడు. మొదటి బంతిని సరైన యార్కర్‌గా మిలిచిన మోహిత్ దూబేకు పరుగుతీసే ఛాన్స్ ఇవ్వలేదు.

రెండోబాల్‌కూడా యార్కరే ఈసారి దూబే ఒకే ఒక్కపరుగుతీసాడు. మూడో బంతికి కూడా అద్భుత యార్కర్‌సంధించి సిఎస్కే ఫ్యాన్స్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించాడు. అంతలోనే హార్ధిక్‌పాండ్యా వచ్చి మోహిత్‌తో గుసగుసలాడాడు. తర్వాత బంతిని జడ్డూ సిక్సర్గఆ మలిచాడు. విజయానికి ఒక్కబంతికి నాలుగుపరుగులు అవసరం అయితే జడ్డు బౌండరీ బాది సిఎస్కేను ఛాంపియన్‌గా నిలిపాడు. అందుకే సునీల్ గవాస్కర్ చివరి ఓవర్ హైడ్రామాపై పాండ్యాను తిట్టిపోసాడు.

# ప్లేయర్లకు కాసులు కురిపించిన ఐపిఎల్ అవార్డులు!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ విజేత జట్టుకు ప్రైజ్‌మనీ 20 కోట్లు వస్తే ఫైనల్‌లో రన్నరప్‌గా నిలిచిన గుజరాత్ జట్టుకు 13 కోట్లు వచ్చిన సంగతి తెలిసిందే. క్వాలిఫయర్2లో ఓడి మూడోస్థానంలోనిలిచిన ముంబయి ఇండియన్స్ ఏడుకోట్లు దక్కించుకుంది. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఓడిన లక్నో సూపర్‌జెయింట్స్ 6.5 కోట్లు సొంతంచేసుకుంది. ఇక ఈ సీజన్‌లో 17 మ్యాచ్‌లు ఆడి 890 పరుగులుచేసిన గుజరాత్ ఓపెనర్ శుభమన్‌గిల్ అత్యధిక పరుగులుచేసిన ఆటగాడిగా ఆరెంజ్‌క్యాప్‌సొంతంచేసుకున్నాడు. దీనితో ఆతడికి 15 లోలు వచ్చాయి. అత్యధిక వికెట్లుతీసి పర్పుల్‌క్యాప్‌సొంతంచేసుకున్న మహ్మద్‌షమీకి రూ.15 లక్షలు దక్కాయి. ఈసీజన్‌లో అవార్డు గ్రహీతలు వివిధ విభాగాల వారీగా భారీగానే నజరానాలు పొందారు. రాజస్థాన్ బ్యాటర్ యశస్విజైస్వాల్ ఎమర్జింగ్‌ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ గెలుచుకని పది లక్షలు సంపాదించాడు. ఆర్సీబీకి చెందిన గ్లెన్ మాక్స్‌వెల్ ఎలక్ట్రిక్ స్ట్రైకర్ ఆఫ్‌ది టోర్నీగా నిలిచి పదిలక్షలు సాధించాడు. గేమ్‌ఛేంజర్ ఆఫ్‌ది సీజన్ శుభ్‌మన్‌గిల్ 10 లక్షలు సంపాదించాడు. సీజన్ మోస్ట్ వాల్యూబుల్‌ప్లేయర్‌గా గిల్‌కు పదిలక్షలు లభించాయి. అత్యధిక ఫోర్లుకొట్టిన ప్లేయర్‌గా గిల్‌కు పదిలక్షలు వచ్చాయి. లాంగెస్ట్ సిక్స్ ఆఫ్‌ది సీజన్ ఫాఫ్ డుప్లెసిస్‌కు పదిలక్షలు దక్కాయి. సీజన్‌లో బెస్ట్ క్యాచ్‌కు రషీద్‌ఖానకు పదిలక్షలు, ఫెయిర్‌ప్లే అవార్డు ఢిల్లీకేపిటల్స్ టీమ్‌కు పదిలక్షలు, బెస్ట్‌పిచ్, గ్రౌండ్ ఆఫ్‌ది సీజన్ ఈడెన్ గార్డెన్స్, వాంఖేడే ముంబయి స్టేడియాలకు రూ.50 లక్షలుచొప్పున లభించాయి. ఇక సిఎస్కేలోని సూపర్‌స్ట్రైకర్ ఆఫ్ ది ఫైనల్‌కు లక్ష, గేమ్‌ఛేంజర్ ఆఫ్‌ది ఫైనల్‌లో గుజరాత్ సాయిసుదర్సన్‌కు లక్ష, మోస్ట్ బాల్యూబుల్‌ప్లేయర్ ఆఫ్‌ది ఫైనల్ సాయి సుదర్శన్‌కు లక్ష రూపాయలు లభించాయి. అదే సాయిసుదర్శన్‌కు మరోలక్ష రూపాయలు సూపర్‌ఫోర్స్ ఆఫ్‌ది ఫైనల్‌కు లభించాయి. లాంగెస్ట్ సిక్స్ ఆఫ్‌ది ఫైనల్ సాయిసుదర్శన్‌కు లక్ష, క్యాచ్‌ఆఫ్‌ది ఫైనల్ కెప్టెన్‌దోనీకి లక్ష, ప్లేయర్ ఆఫ్‌ది ఫైనల్ డెవాన్‌కాన్వేకు లక్షరూపాయలు లభించాయి.

## డాట్‌బాల్‌కు 500 మొక్కలు

### బిసిసిఐ కొత్తకార్యాచరణకు సంపూర్ణ మద్దతు




**న్యూఢిల్లీ:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనిచెపుతూ బిసిసిఐ కొత్త వ్యవస్థను అమలులోకి తెచ్చింది. ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌లో ప్రతిడాట్‌బాల్‌కు 500 చెట్లు నాటాలని ప్రకటించింది. గుజరాత్ టైటాన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌తో ఐపిఎల్ 16 సీజన్‌ముగిసింది. ప్లే ఆఫ్స్‌లో ఎన్ని డాట్‌బాల్స్ నమోదయ్యాయి? ఎన్నిమొక్కలు నాటాల్సి ఉంటుందో బిసిసిఐ వివరాలను బట్టిచూస్తే లక్షల్లోనే ఉన్నాయి. సిఎస్కే, గుజరాత్ టైటాన్స్‌మధ్య జరిగిన క్వాలిఫయర్ వన్‌లో 84 డాట్‌బాల్స్ వచ్చాయి.

ముంబయి ఇండియన్స్, లక్నో సూపర్‌జెయింట్స్‌మధ్య జరిగిన ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఇరుజట్ల బౌలర్లుకలిపి 96 డాట్‌బాల్స్‌వేసారు. గుజరాత్‌ముంబయి మధ్యజరిగిన క్వాలిఫయర్2లో 67 డాట్‌బాల్సవేయగా చెన్నై,గుజరాత్‌మధ్య జరిగిన ఫైనల్‌మ్యాచ్‌లో కేవలం 45 డాట్‌బాల్స్ నమోదయ్యాయి. ఈ లెక్కన ప్లే ఆఫ్స్‌లోని నాలుగు మ్యాచ్‌ల్లో మొత్తం 292 డాట్‌బాల్స్‌నమోదయ్యాయి. అంటే 292 డాట్‌బాల్స్‌కు 500 మొక్కలుచొప్పున బిసిసిఐ మొత్తం 1.46 లక్షలమొక్కలు నాటాలి. ఈ డాట్‌బాల్స్‌లో సింహభాగం ఆకాశ్‌మధ్వాల్, మహ్మద్‌షమీ, రషీద్‌ఖాన్, మతీశాపతిరణలదే. బిసిసిఐ చేపట్టిన ఈ కొత్త కార్యాచరణకు అన్ని వర్గాలనుంచి మద్దతు లభిస్తోంది. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలుచేపట్టాలనికోరుతున్నారు. ఐపిఎల్‌ఫైనల్‌లోచెన్నై సూపర్‌కింగ్‌స చివరి బంతికి విజయం సాధించి ఐదో టైటిల్‌ను ముద్దాడిన సంగతి తెలిసిందే.

## 45రోజుల్లో కొత్తకమిటీ వేయకపోతే సస్పెన్షన్!

### రెజ్లర్ల ఆందోళనకు ప్రపంచ సమాఖ్య మద్దతు

**న్యూఢిల్లీ:** భారత రెజ్లింగ్‌సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టుచేయాలని అగ్రశ్రేణి రెజ్లర్లుచేస్తున్న ఆందోళనలకు ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య సంపూర్ణ మద్దతుప్రకటించింది. గతనెలరోజులుగా ఢిల్లీలో స్టార్ రెజ్లర్లు చేస్తున్న ఆందోళనలను ఎవరూ పట్టించుకోకపోవడంపై యుడబ్ల్యుడబ్ల్యు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. అలాగే రెజ్లర్లపై పోలీస్ చర్యను తీవ్రంగా ఖండించింది. టాప్‌స్టార్లపై పోలీస్‌జులుంపై విచారం వ్యక్తంచేసింది. గడచిన కొన్నినెలలుగా భారత్‌లోని రెజ్లర్ల నిరసన కార్యక్రమాలు నిశితంగా గమనిస్తోందని ప్రకటించింది. గతంలోప్రకటించినట్లుగా 45రోజుల్లోగా డబ్ల్యు ఎఫ్ఐకి ఎన్నికలు నిర్వహించి కొత్త కార్యవర్గం ఏర్పాటుచేయకపోతే సస్పెన్షన్ వేటు తప్పదని ప్రపంచ రెజ్లింగ్ సమాఖ్య హెచ్చరించింది. ఆ తర్వాత రెజ్లర్లు నిష్పాక్షికంగా తటస్థ జెండా కిందకు వస్తారని, రెజ్లర్లనిరసనల దృష్ట్యానే ఈసారి ప్రపంచ రెజ్లింగ్‌సమాఖ్య న్యూఢిల్లీలోనిర్వహించాల్సిన ఆసియా రెజ్లింగ్‌పోటీల వేదికను మార్చాలని నిర్ణయించినట్లు యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ప్రకటించింది.



## కోకిలా బెన్ ఆసుపత్రికి ధోనీ

**ముంబయి:** చెన్నై సూపర్‌కింగ్స్‌కెప్టెన్ మహేంద్రసింగ్‌దోనీ త్వరలో ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలోచేరి తన మోకాలి గాయానికి సంబంధించి పలు టెస్టులుచేయించుకోవాలని నిర్ణయించాడు. టెస్టులకు సంబందించిన రిపోర్టులు వచ్చాక ధోనీ సర్జరీకి వెళతాడా లేదా అనేదానిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుంది. ఐపిఎల్‌లో మోకాలి గాయంతో బాధపడుతున్నా కెప్టెన్‌కూల్ జట్టు విజయానికి విశేష కృషిచేసాడు. చేపాక్ మైదానంలో సిస్కే చివరిలీగ్‌మ్యాచ్ ముగిసాక ధోనీ మైదానం అంతా కలియతిరిగాడు. అభిమానులవైపు సియెస్కే జెర్సీలు విసిరాడు. ఈ క్రమంలో దోనీ తన మోకాలికి ఒక క్యాప్ ధరించి కనిపించాడు.

ఇందుకు సంబంధించి ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.ఇటీవలే ఇర్ఫాన్‌పఠాన్ దోనీని మర్యాదపూర్వకంగా కలిసాడు. అప్పుడు కూడా ధోనీ తన మోకాలికి క్యాప్‌ధరించి కనిపించాడు. గాయం నుంచి త్వరగా కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు. శరీరం సహకరిస్తే వచ్చే సీజన్‌కు అందుబాటులో ఉంటానని ధోనీ సూచనప్రాయంగా చెప్పాడు.

## టిటిడి ఆలయంలో ఐపిఎల్‌ట్రోఫీతో సిఎస్కే పూజలు



**చెన్నై:** ఐపిఎల్ 2023 విజేతగా నిలతిచిన చెన్నై సూపర్‌కింగ్స్ మేనేజ్‌మెంట్ సభ్యులు టైటిల్‌ట్రోఫీని తీసుకుని చెన్నైలో టిటిడి నిర్మించిన వెంకటేశ్వరస్వామి గుడికివెళ్లిప్రత్యేక పూజలునిర్వహించారు. ట్రోఫీని ఆ దేవదేవుడి పాదాలచెంత ఉంచి పూజలునిర్వహించారు. గతంలో ముంబయి ఇండియన్స్ ఐపిఎల్ టైటిల్ గెలిచిన సమయంలోకూడా నీతా అంబానీ శ్రీకృష్ణుడి ఆలయానికి వెళ్లిట్రోఫీకి పూజలునిర్వహించారు. తమజట్టు ఐదో టైటిల్ గెలవడంఆస్వామి కృపవల్లనేనని సిఎస్కే మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్ నుంచి తిరిగి రాగానే దైవదర్శనానికి వ ఎళ్లారు. టినగర్‌లోని తిరుమల తిరుపతి ఆలయంలో ఐపిఎల్ ట్రోఫీకి పూజలునిర్వహించారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్‌అవుతోంది. అయితే ట్రోఫీతో గుడికి అనవసరం అని కొందరు చెపుతుంటే మరికొందరు వెళితే తప్పేంటని ప్రశ్నిస్తున్నారు. చెన్నై జట్టు ఈసారి ఫేవరేట్స్‌కాకపోయినా టైటిల్ గెలిచిందని గుర్తుచేస్తున్నారు. ఈసారి ఆరంభంలో ఓటములు ఎదురైనా కీలక ఆటగాళ్లు గాయాలబారినపడినా ధోనీసేన సమిష్టి పోరాటంతో టైటిల్ గెలిచింది. సిఎస్కే విజయాన్ని ద్రవిడ మోడల్ విజయం అంటూ డిఎంకె మంత్రులు వేడుకలు నిర్వహించారు. ఐపిఎల్‌ట్రోఫీని చెన్నైకి తెచ్చాక టిటిడి ఆలయంలో వెంకటేశ్వరస్వామి ముందు ఉంచి పురోహితులు ప్రత్యేకపూజలు నిర్వహించిన వైనాన్ని విడియోలు తీసి సోషల్‌మీడియాలో పోస్టులు వెల్లువెత్తించారు సిఎస్‌కేఫ్యాన్స్.

# వాణిజ్యం

## పసిడి ధరలకు యుఎస్ డెట్ సీలింగ్ ఎఫెక్ట్

**వాషింగ్టన్, మే 31:** అమెరికా డెట్ సీలింగ్ ఒప్పందం ఇప్పుడు చాలా కీలకంగా మారింది. ఈ క్రమంలో దాని ప్రభావం బంగారం ధరలపై కూడా భారీగా ఉంటుందని తెలుస్తోంది. అంచనాల ప్రకారం, రానున్న కాలంలో దాదాపు 25శాతం మేర పెరగొచ్చని ఒక అంచనా. డెట్ సీలింగ్ ఖరారు తర్వాత గోల్డ్ ధరలు పెరుగుతాయని గ్లోబల్ స్థూల-పెట్టుబడి సంస్థలో పోర్ట్‌ఫోలియో మేనేజర్ వెల్లడించారు. నిపుణుల అంచనా ప్రకారం, ఇకపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకుంటాయని తెలుస్తోంది. ఈ క్రమంలో గ్లోబల్ బ్యాంకులు తమ విదేశీ నిల్వల కోసం బంగారంపై ఎక్కువ మొగ్గు చూపుతాయని, బ్యాంకులు తమ బ్యాలెన్స్ షీట్‌లో గోల్డ్ హోల్డింగ్‌ల వాటాను చారిత్రక సగటు 40శాతానికి పెంచినట్లయితే, బంగారం ధర ఔన్స్‌కి 25శాతం పెరిగి 2500 డాలర్ల వరకు పెరగవచ్చని తెలుస్తోంది. ఇదే సమయంలో డెట్ సీలింగ్ చర్చలు పరిష్కారానికి వస్తున్న తరుణంలో మార్కెట్లో సెక్యూరిటీల



ధరలు తగ్గుతాయని, ఇదే క్రమంలో బ్యాంకులపై ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలుస్తోంది. దీర్ఘకాలంలో వడ్డీరేట్లు కూడా పెరిగే అవకాశం ఉంది. 1971లో గోల్డ్‌స్టాండర్డ్ ముగిసిన తర్వాత కూడా సెంట్రల్ బ్యాంకులు బంగారాన్ని కొనుగోలు చేయడం కొనసాగించిన విషయం విదితమే. అయితే విదేశీ సెంట్రల్ బ్యాంకులు మళ్లీ తమ వైఖరిని మార్చుకున్నాయి. బంగారానికి కొనుగోలుదారులుగా ఉన్నారు. దీనికి తోడు ద్రవ్యోల్బణం సమయంలో అనేక మంది పెట్టుబడిదారులు తమ డబ్బును బంగారం వంటి సేఫ్ మార్గాల్లోకి మళ్లించడం కూడా గోల్డ్ ధరల పెరుగుదలకు కారణంగా నిలిచింది.

## అన్‌రిజిస్టర్డ్ అడ్వయిజర్లకు సెబి వార్నింగ్

**ముంబై, మే 31:** పెట్టుబడిదారుల ఇన్వెస్ట్‌మెంట్‌ను సురక్షించడం కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సందర్భోచితంగా పలు నిర్ణయాలు తీసుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి సంచలన మార్పువైపు అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. సెబి వద్ద రిజిస్టర్ కాకుండా ఇన్వెస్ట్‌మెంట్ సలహాలు ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇండియన్ కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ పరిధిలో నమోదు కాని పెట్టుబడి సలహాదారులపై కొరడా ఝుళిపించేందుకు సెబి రెడీ అవుతున్నట్లు కూడా సమాచారం. ఇందుకోసం కొన్ని ప్రత్యేక నిబంధనలు



అమలు చేసేందుకు సెబి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చైర్ పర్సన్ మధాబి పూరి బుచ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయి. ముంబైలో అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా కొత్త కార్యాలయాన్ని ప్రారంభం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధాబి మాట్లాడారు. సెబి వద్ద రిజిస్టర్ కాని ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైసర్స్‌ను అడ్డుకునేందుకు ఏదైనా విధానం ఉందా అని పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు ఆమె స్పందించారు. 'సమ్‌తింగ్ కుకింగ్. వెయిట్ ఫర్ సమ్ టైమ్' అంటూ కొత్త నిబంధనలు ప్రవేశపెట్టనున్నట్లు హింట్ ఇచ్చారు. రెగ్యులేటర్ వద్ద నమోదు కాకుండా సలహాలు ఇస్తున్న ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు, ఫైనాన్షియల్ ఇన్‌ఫ్లూయెన్సర్‌లపై సెబి కఠినంగా వ్యవహరిస్తోంది. మోసపూరిత విధానాల ద్వారా ప్రజలసొమ్మును ఇష్టం వచ్చినట్లు వివిధ స్టాక్స్‌లోకి మళ్లించడం ద్వారా సలహాదారులు లబ్ధి పొందడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

## మూడో వంతుకు తగ్గిన ట్విట్టర్ విలువలు: ఫిడెలిటీ

**వాషింగ్టన్, మే 31:** గత యేడాది కార్పొరేట్ ప్రపంచంలో అత్యంత చర్చనీయాంశంగా మారిన అంశాల్లో ట్విట్టర్ కొనుగోలు ఒకటి. బిలియనీర్ ఎలాన్ మస్క్ ఈ కంపెనీని 44 బిలియన్ డాలర్లకు సొంతం చేసుకున్నారు. కానీ దాని విలువ ఇప్పుడు కొన్న మొత్తంలో మూడో వంతుకు పడిపోయినట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ ఫిడెలిటీ తెలిపింది. ఈ ఫిడెలిటీకి స్వయంగా ట్విట్టర్‌లో ఈక్విటీ వాటాలున్నాయి. ట్విట్టర్ తాను చాలా ఎక్కువ ధర పెట్టి కొన్నానని స్వయంగా ఎలాన్ మస్క్ గతంలో అన్నారు.



ఇటీవల ఓ సందర్భంలో మాట్లాడుతూ, ట్విట్టర్ విలువ తాను కొన్న మొత్తంలో సగం కూడా ఉండదని బాహాటంగానే చెప్పారు. తాజాగా ఫిడెలిటీ అదే చెప్పింది. అయితే ట్విట్టర్ విలువను ఎలా లెక్కగట్టారనే విషయాన్ని మాత్రం ఫిడెలిటీ వెల్లడించలేదు. ఫిడెలిటీ తొలుత ట్విట్టర్‌లోని తమ వాటాల విలువను కొన్ని ధరతో పోలిస్తే గత నవంబరులో 44 శాతానికి తగ్గించింది. డిసెంబరు, ఫిబ్రవరి వాటాల విలువ మరింత తగ్గినట్లు తెలిపింది. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసే నాటికే కంపెనీ ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉంది. మస్క్ చేతికి వచ్చిన తర్వాత అవి మరింత ఎక్కువయ్యాయి. ట్విట్టర్‌లో ఆయన చేసిన మార్పుల నేపథ్యంలో కొన్ని కంపెనీలు వాణిజ్య ప్రకటనలు ఇవ్వడం ఆపేశాయి. దీంతో అడ్వర్‌టైజ్‌మెంట్‌ల ద్వారా వచ్చే ఆదాయం 50శాతానికి పడిపోయిందని మస్క్ స్వయంగా అప్పట్లో ప్రకటించారు.

## ఎస్‌బ్యాంకు లోగో మార్పు

**ముంబై, మే 31:** కస్టమర్లకు చేరువయ్యే దిశగా ప్రైవేట్ రంగ ఎస్‌బ్యాంకు మార్కెటింగ్‌పై మరింతగా దృష్టిపెడుతోంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి ప్రకటనలపై 30శాతం అధికంగా వెచ్చించనున్నట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిపుణ్ కౌశల్ తెలిపారు. జూన్ 20 నుంచి ప్రారంభించే ప్రచార కార్యక్రమాలు ఈ ఆర్థిక సంవత్సరం ఆఖరు వరకు కొనసాగనున్నట్లు ఆయన వివరించారు. తమ రిటైల్ కార్యకలాపాలు కీలక స్థాయికి చేరుకున్నాయని, ఇకనుంచి లాభదాయకత పెరగగలదని చెప్పారు. ఎస్ బ్యాంకు కొత్త లోగోను ఆవిష్కరించిన సందర్భంగా కౌశల్ ఈ విషయాలుతెలిపారు. స్వల్ప మార్పులతో ఎస్ బ్యాంకు తమ కొత్త లోగోను ఆవిష్కరించింది. బ్యాంకు ప్రస్తుత ప్రస్థానాన్ని ప్రతిబింబిస్తూ టిక్ స్థానంలో పైకెగిరేపక్షిని తలపించేలా మార్పులుచేశారు.




## రెనాల్ట్ ఇండియా అమ్మకాలు రయ్..రయ్..

**ముంబై, మే 31:** ఫ్రెంచ్ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ ఇండియా విక్రయాల్లో సరికొత్త మైలురాయిని అధిగమించింది. దేశంలో 9 లక్షల వాహనాల విక్రయాలను అధిగమించినట్లు రెనాల్ట్ ప్రకటించింది. తద్వారా ఈ ఘనతను సాధించిన దేశంలోని స్మాలెస్ట్ అండ్ ఫాస్టెస్ట్ కార్‌మేకర్ల లో ఒకటిగా అవతరించింది. గత ఫిబ్రవరిలో 8 లక్షల సేల్స్ మార్క్‌కు చేరింది. త్వరలోనే కొత్త డస్టర్ లాంచ్‌కు సన్నద్ధమవుతున్న క్రమంలో ఈకీలక విక్రయ మైలురాయిని చేరుకోవడం విశేషం. పదకొండేళ్ల క్రితం 2012లో భారత దేశంలోకి ఎంట్రీ ఇచ్చింది రెనాల్ట్. కైగర్, ట్రైబర్, క్విడ్‌లాంటి కార్లతో కస్టమర్లను ఆకట్టుకుంటోంది. ముఖ్యం




గా 2015లో క్విడ్ రాకతో మరింత పాపులర్ అయింది. ప్రస్తుతం భారతదేశంలో సేల్ అవుతున్న మూడు రెనాల్ట్ కార్లలో క్విడ్ ఒకటి. త్వరలోనే డస్టర్ ఎస్‌యువిని భారత మార్కెట్‌లో లాంచ్ చేయనుంది. అంతేకాకుండా రాబోయే సంవత్సరాల్లో భారత దేశంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండియా తమకు టాప్ 5 మార్కెట్‌లలో ఒకటి. గత కొన్నేళ్లుగా దేశంలో బలమైన మార్కెట్‌ను సాధించామని రెనాల్ట్ ఇండియా ఆపరేషన్స్ కంట్రీ సిఇఒ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్‌రామ్ మామిళ్లపల్లె తెలిపారు.

## షియామీతో ఫోన్‌ల తయారీకి డిక్సన్ డీల్


**న్యూఢిల్లీ, మే 31:** ప్రముఖ ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీ డిక్సన్ టెక్నాలజీస్ చైనా మొబైల్ ఫోన్ బ్రాండ్ షియామీతో భాగస్వామ్యం చేసుకోనున్నట్లు తెలిసింది. షియామీ ఫోన్‌ల తయారీతో పాటు ఎగుమతుల కోసం ఇరు సంస్థల మధ్య భాగస్వామ్యం కోసం చర్చలు జరుగుతున్నాయని, అవి ముగిసిన అనంతరం భాగస్వామ్యం గురించి అధికారికంగా



వెల్లడించనున్నట్లు డిక్సన్ టెక్నాలజీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. భారత ఎలక్ట్రానిక్ తయారీ రంగం పుంజుకుంటున్న ధోరణి సానుకూలంగా ఉంది. దేశీయంగానే కాకుండా గ్లోబల్ బ్రాండ్లు కూడా మొబైల్ ఫోన్ తయారీ, సరఫరా కోసం గణనీయంగా పెట్టుబడులను పెడుతున్నాయి. రానున్న కొన్నేళ్లలో దేశీయ ఎలక్ట్రానిక్ తయారీ పరిశ్రమ మరింత సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని డిక్సన్ టెక్నాలజీస్ వైస్ చైర్మన్, మెడీ అతుల్ బి లాల్ అన్నారు. షియామీ ప్రస్తుతం భారత స్మార్ట్‌ఫోన్ మార్కెట్లో విజయవంతమైన బ్రాండ్‌గా కొనసాగుతోంది. నాణ్యత, ట్రాక్ రికార్డ్ ద్వారా దేశంలోని వినియోగదారుల నుంచి మంచి ఆదరణ ఉంది. ముఖ్యంగా కేంద్ర మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా సంస్థ కార్యకలాపాలను నిర్వహిస్తోందని ఆయన వివరించారు. ఇరు సంస్థల మధ్య భాగస్వామ్యం కుదిరించిన తర్వాత డిక్సన్ ఈ యేడాది ఆగస్టు నాటికి ఉత్పత్తిని ప్రారంభించాలని భావిస్తోంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 31:** స్టాక్ మార్కెట్లలో నాలుగు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు రోజంతా అదేబాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల మద్దతు లభించలేదు. ఫలితంగా నెలసిరీస్‌కు మార్కెట్లునష్టాలతో ముగింపు పలికాయి. అమెరికాలో అప్పుల పరిమితి పెంపు బిల్లు బుధవారం రాత్రి ఓటింగ్‌కు రానుండడంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో అప్రమత్తత నెలకొంది. చివరికి సెన్సెక్స్ 346.89 పాయింట్లు క్షీణించి 62,622.24 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 99.45 పాయింట్లు నష్టపోయి 18,534.40 పాయింట్ల వద్ద నిలిచింది.



భారతీఎయిర్‌టెల్, ఏసియన్‌పెయింట్స్, టెక్‌మహీంద్రా, టాటా మోటార్స్ కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టైటాన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.